శ్రీకృష్ణలీలాతరఙ్గిణి

ఆంధ్రతాత్పర్యసహితము

నారాయణతీర్థప్రణీతము

Q22
35G6N

శ్రీ సత్యనారాయణ బుక్ డిపో,
బుక్సెల్లర్సు అండ్ పబ్లిషర్సు,
రాజమండ్రి.

180.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Q22 5520
35G6N
Narayana Tirtha.
Krishna lilatarangini

U VISHW... DHYA
...AN JNANA ... NDIR
...RARY
...di Math, Va...asi
...5520......

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Q22
35G6N

5520
H.—10-6

SHRI JAGADGURU VISHWARADHYA JNANAMANDIR
(LIBRARY)
JANGAMAWADIMATH, VARANASI

Please return this volume on or before the date last stamped
Overdue volume will be charged 1/- per day.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

Q22 5520
35G6N
Narayana Tirtha.
Krishna lilatarangini

...U VISHW... DHYA
...AN JNANA MANDIR
...RARY
...i Math Varanasi
...5520......

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ.

ఆంధ్ర తాత్పర్యసహితము.

శ్రీ రామా బుక్ డిపో
బుక్ సెల్లర్స్ & స్టేషనర్స్,
4000,
(బకింగ్.)

శ్రీ సత్యనారాయణబుక్ డిపో,

బుక్ సెల్లర్సు, & పబ్లిషర్సు

రాజమండ్రి.

శ్రీ చింతామణీప్రెస్సునందు ముద్రింపబడియె,

రాజమండ్రి.

1936

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

All Rights Reserved.

Q22
35G6N

విషయసూచిక

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR,
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 5520

విషయము.		పుట
ప్రథమతరఙ్గము.		
మంగళాచరణము	,,	1
అధికారినిరూపణము	,,	9
ప్రబంధప్రతిపాద్యకథాసంగ్రహము	,,	,,
కథాప్రారంభము	,,	11
అశరీరవాణీశ్రవణము	,,	12
కంసప్రతిజ్ఞ	,,	,,
దేవకీవసుదేవుల కారాగృహప్రవేశము	,,	13
భూదేవి భగవంతుని శరణంబు వేఁడుట	,,	14
శ్రీమన్నారాయణుసన్నిధికి సనకాదు లేతెంచుట	,,	16
బ్రహ్మాదులు భగవంతుని స్తుతించుట	,,	20
శ్రీకృష్ణావతారఘట్టము	,,	24
బ్రహ్మాదులు కృష్ణు నుతించుట	,,	25
దేవకీవసుదేవులు కృష్ణుస్తుతించుట	,,	27
వసుదేవుడు భగవత్ప్రేరణచే కృష్ణుని గోకులమునకు జేర్చుట		30
దుర్గావిలాసము	,,	33
ద్వితీయతరఙ్గము.		
బాలలీలాకథాసంగ్రహము	,,	37
నందయశోదాదులు రామకృష్ణుల లాలించుట	,,	38
గర్గాచార్యుఁడు బాలురకు నామకరణము నేయుట	,,	43
యమళార్జునభంజనము	,,	60
తృతీయతరఙ్గము.		
వత్సపాలనావర్ణనము	,,	68
రామకృష్ణులు గోవులఁ గాచుట	,,	,,
విషయము.		పుట.
చతుర్థతరఙ్గము.		
కథాసంగ్రహము	,,	91
బలరామకృష్ణులు గోవులం బాలించుట	,,	93
కాళీయమర్దనము	,,	96
శ్రీకృష్ణుఁడు కాళీయుని రక్షించుట	,,	100

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విషయము.		పుట.
శ్రీరామకృష్ణులు ఖరాదిరాక్షసులం జంపుట	,,	,,
భాణ్డీరకవర్ణనము	,,	102
ప్రలంబాఘబకాదివధ	,,	104
దావానలభక్షణము	,,	107
పఞ్చమతరఙ్గము		
కథాసంగ్రహము	,,	110
గోపీవస్త్రాపహరణము	,,	,,
శ్రీకృష్ణగోపీసంవాదము	,,	113
గోవర్ధనోద్ధరణము	,,	116
ఇంద్రకామధేనువులు శ్రీకృష్ణుని నుతించుట	,,	119
షష్ఠతరఙ్గము.		
కథాసంగ్రహము	,,	125
శ్రీకృష్ణగోపీసమాగమవర్ణనము	,,	,,
శరదృతువర్ణనము	,,	127
గోపిక లన్యోన్యము సరససల్లాపంబు లాడుట	,,	129
కృష్ణుఁడు గోపికలకు నీతిమార్గ ముపదేశించుట	,,	131
గోపికలు కృష్ణు నుతించుట	,,	133
శ్రీకృష్ణుఁడు గోపికలం బరిగ్రహించుట	,,	139
సప్తమతరఙ్గము.		
కథాసంగ్రహము	,,	142
శ్రీకృష్ణుఁడు గోపికలకుఁ దత్త్వోపదేశము సేయుట	,,	144
రాసక్రీడావర్ణనము	...	150
అష్టమతరఙ్గము.		
కథాసంగ్రహము	...	167
గోపికాగీతలు	...	,,
శ్రీకృష్ణుని యంతర్ధానము	...	171
కృష్ణాన్వేషణము	...	,,
శ్రీకృష్ణసాక్షాత్కారము	...	178
రాధాకృష్ణసంవాదము	...	185
గోపికలు కృష్ణ[illegible]		187
రాధ గోపికలకు శ్రీకృష్ణుని పరతత్త్వముం జెప్పుట	...	190

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నవమతరఙ్గము.

కథాసంగ్రహము ... 195
కంసాక్రూరసంవాదము ... ,,
అక్రూరుఁడు బృందావనమున కేతెంచుట ... 198
అక్రూరుఁడు కృష్ణుని సేవించుట ... 202
అక్రూరుఁడు రామకృష్ణుల మేల్కొల్పుట ... 206
శ్రీకృష్ణుఁడక్రూరునితోడ మథురాపురికి వేంచేయుట ... 207
మథురాపురీవర్ణనము ... 213

దశమతరఙ్గము.

కథాసంగ్రహము ... 216
మధురాపురీపౌరస్త్రీలు రామకృష్ణుల వర్ణించుట ... 217
శ్రీకృష్ణుఁడు కుబ్జ ననుగ్రహించుట ... 219
శ్రీకృష్ణుఁడు కువలయాపీడాదుల వధించుట ... 224
దేవతలు కంససభం జేరిన శ్రీకృష్ణుని నుతించుట ... ,,
కంసవధ ... 226

ఏకాదశతరఙ్గము.

కథాసంగ్రహము 228 గోపికోద్ధవసంవాదము... 235
రామకృష్ణులు సాందీపనియొద్ద విద్యాభ్యాసముచేయుట... 237
కాలయవనాదివధ ... 239

ద్వాదశతరఙ్గము.

కథాసంగ్రహము ... 245
భీష్మకుఁడు సభలో రుక్మిణీకల్యాణమునుగూర్చి యాలోచించుట ,,
రుక్మిణీ మనోనిశ్చయము ... 248
రుక్మిణి శ్రీకృష్ణునకు బత్త్రిక నంపుట ... 252
రుక్మిణీవిరహము ... 267
రుక్మిణీస్వయంవరము ... 259
కృష్ణుఁడు రుక్మిణిని రథముపై నిడుకొని ద్వారక కేఁగుట ... 264
లగ్నాష్టకము ... 266
రుక్మిణీకల్యాణము ... 270
శ్రీకృష్ణుఁడు జాంబవతి మున్నగువారలఁ బెండ్లియాడుట... 276
మంగళము ... 281

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఓం

శ్రీకృష్ణ పరబ్రహ్మణేనమః

శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ

ప్రథమతరఙ్గము.

ఆంధ్ర తాత్పర్య సహితము.

గణపతిస్తవము.

శ్లో. హిమగిరితనయాపత్యం హేమాచలచాపసముదితం తేజః,
కిమపి మహాత్తమమాద్యం స్మర్తవ్యం విఘ్నతిమిరహరణాయ.
గిరిరాజసుతాసూనుః కరిరాజవరాననః,
పరిపంథిగణధ్వంసీ సురసేవ్యో విరాజతే 2

తా. పార్వతీదేవికి కుమారుడైన వాడవును, మేరువు ధనువుగాగల ఈశ్వరునికి సంతోషము నిచ్చినవాడవును నీవు మహాత్ముడవయ్యును మూలపురుషుడవయ్యును, విఘ్నములనియెడు చీకట్లను బాపుటకై ఏనుగుముఖముతో పార్వతీదేవి కుమారుడవై జననమంది శత్రువులనెడు క్రూరుల సంహారణం బొనర్చి దేవతలచే సేవింపబడుచున్న ఓ విఘ్నేశ్వరా! నీకు నమస్కరించుచున్నాను.

(సౌరాష్ట్రరాగము—అటతాళము, మోహన-చాపు.)

ప. జయజయ స్వామిన్ జయజయ
అ. జయజయ జితవైరి వర్గప్రచండ
జయజయ గజముఖ జయవక్రతుండ
1. మూషకవాహన మునిజనవంద్య
దోషరహిత దైతాసురబృంద
శేషభూషణ శైవవారిధిచంద్ర
పోషితపరిజన పుణ్యైకకంద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. అద్రిసుతాసుత అనవద్యచరిత
భద్రభక్తభవ భయహర ముదిత
మద్రోధిత బుజు మస్తకసహిత
సద్భావసరసిజ సముదితవినుత

3. లంబోదర ధీర లావణ్యసార
కంబుసుధానిధి కర్పూరగౌర
సాంబసదాశివ సత్కృతిచతుర
సామవేదగీత సకలాధార

4. శక్రాదిసురగణ సన్నుతచరణ
శాతకుంభమణి దివ్యాభరణ
ధీకృతఘనవిఘ్న తిమిరావరణ
ధీరనారాయణ తీర్థపుకరణ

తా॥ సత్పురుషుల మాటలు దీవ్రముగా వినువాడవును, ఏనుగుముఖము వంటి ముఖముగలవాడవును, ఎలుకవాహనముగలవాడవును, మహిమచేత సంపన్నుడవైనవాడవును, ఏవిధమైనదోషముల నంటనివాడవును, రాక్షసమూకలను బోకార్చినవాడవును, సర్పాభరణములు గలవాడవును, శివమతాంబుధికి చంద్రునివంటివాడవును, భక్తపోషకుడవును, పుణ్యములకు మూలకారణుడవును, హైమవతీపుత్రుడవును, కొదువలేని చరిత్రగలవాడవును, కల్యాణవంతులగు భక్తులకు పాపములు భయములు దీర్చి సంతోషమునిచ్చువాడవును, రుద్రునివలన బుట్టినచక్కని తల గలవాడవును, యోగ్యమైన రూపముగలవాడవై బ్రహ్మాదులు నిసుతించుటకు సంతసించినవాడవును, గొప్పకడుపు గలవాడవును, మహైశ్వర్యస్థుడవును సుందరమునకు ముఖ్యమైన వాడవును, శంఖము చంద్రుడు పచ్చకర్పూరములతో సమానమగు దేహకాంతిగలవాడవును, ఉమామహేశ్వరులను గొనియాడ సామర్థ్యము గలవాడవును, ప్రపంచమంతటికి నాధారుడవనియును, సామవేదము నిన్నుగొనియాడుచున్నది. ఇదియునుంగాక దేవేంద్రుడు మున్నుగాగల దేవతులచే నుతినొందిన పాదములు గలవాడవును, హేమమయ రత్నాభరణాలంకారుడవనియును, గొప్పలగు విఘ్నములనియెడు చీకట్లను దొలగింప సమర్థుడవగు నీవు శోభాయుక్తమగు నారాయణతీర్థులనెడు మహాత్ముని బ్రోచుచుండెడు గణాధిపా నీకు జయమగుగాక.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అమృతకలశహస్తం శ్రీపతేర్యానకేతుం
సురరిపుతిమిరారిం సోమసూర్యాదిగీతమ్,
అమితబల మశేషప్రాణినాం ప్రాణభూతం
గమనుశుభాంగం భావయామ్యాప్తకామమ్. 3

తా॥ అమృతకలశము హస్తమునందుగలవాఁడును లక్ష్మీనాథుడైన మహావిష్ణు
వాహనమున్నూ. జాప్రటాయున్నూ అయ్నివాఁడున్నూ రాక్షసులనియెడు చీఁక
ట్లకు సూర్యుఁడైన వాఁడును. చంద్రసూర్యాదిమహా మండలములచేతఁగొని యాడఁబడిన
మితములేని బలముఁగల వాఁడును. సర్వప్రాణులకుఁ బ్రాణరూపమగువాఁడును
ద్యోవే శుభకరమగు శరీరముగాఁగలవాఁడును అగు, గరుత్మంతుని. నాకోరికల
కై మనస్సున నిల్పి ప్రార్థించుచున్నాను.

. వైనతేయం విరాజంతం విష్ణువాహన ముత్తమమ్,
వైకుంఠాశ్రయమామ్నాయకాయం గాయామికామదమ్

తా॥ వినతకుఁగుమారుఁడై ప్రకాశించుచు, మహావిష్ణువుకు నుత్తమవాహనమై
పురమందు వాసమొనర్చుచున్నట్టియు వేదరూపముగలవాఁడునై యున్నగరు
గోరిక లొసంగుటకైఁ బ్రార్థించుచున్నాఁడను.

శ్రీ ముఖారిరాగము - అటతాళము.

ప. శ్రీనారాయణవాహన-శ్రిత మునిజనమండలపావన
అ. వినతావరతనయ వేదాంగశుభకాయ
వివిధవిశ్వాలయ వీర మూంపాలయ
1. సకలజగత్ప్రాణదాయక-సుర నన్నుతసర్వవినాయక
వికటాసురరిపువిదారక-విశ్వ విపులకల్యాణవిధాయక
అకళంకశీతికంఠ ఆశ్రితవైకుంఠ
వికచకమలతుండ విగతమోహకాండ
శకలితపాషండ శత్రుహర ప్రచండ
అధికబలోద్దండ అద్భుతదోర్దండ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. అశుభతిమిరచండభాస్కర-సామ విశదఘోషపక్షభాసుర
మశకీకృతసకలాసుర-మంజు మణిరశనాశేషశుభకర
అసురభయంకర అమృతకలశహార
కుసుమనిచయభార క్రూరభుజగహార
అనదృశాచలాకార ఆశ్రితశుభకర
లసదరుణాధర లీలామయశరీర

3. నిరవధికామలపరాక్రమ-నిత్య నిర్మలఖలదురతివిక్రమ
మురరిపుచరణాబ్జసంభ్రమ-ముని నారాయణతీర్థమతిరమ
అరవిందలోచన అఘబంధమోచన
సురరిపుశాసన సోమరవినయన
పరిజనపాలన పామరవిదళన
గురుకృతసేవన గోకులభవన

తా॥ మహావిష్ణువునకు వాహనమైనవాఁడా, యోగి జనులఁ బాలించువాఁడా, వినతా దేవికి శ్రేష్ఠమైనకుమారుఁడా, వేదములయ్యే వే శుభకరమైన శరీరముఁ గాఁగల వాఁడా, సమస్త విశ్వములకుఁ గృహమైనవాఁడా, శూరుఁడవగు ఓగరుత్మంతా. నన్ను పాలించుము. సర్వలోకములకుఁ బ్రాణముల నిచ్చువాఁడవై దేవగణముచేఁ బ్రార్థితుఁడవై విహంగములకెల్లనుఁ బ్రభువైనవాఁడవై, శత్రు రాక్షసులనుఁ బరిమార్చినవాఁడవై ప్రపంచమునకు విస్తారమగు మంగళముల నిచ్చెడువాఁడవై, కళంకములేని తెల్లనికంఠముఁగలవాఁడవై, విష్ణు దేవుని ఆశ్రయించినవాఁడవై, వికసించిన తామర పద్మమును ముక్కున ధరించినవాఁడవై, సమస్త మోహములను సంహరించినవాఁడవై, పాషండమతమును భిన్నపఱచినవాఁడవునై విరోధులను సంహరించుటయందు తీవ్రముఁగలవాఁడవునై, మిక్కిలి బలముచేతను ఉద్దండుఁడవై, ఆశ్చర్యకరమగు బాహు పరాక్రమముఁ గలవాఁడవునై అమంగళము లనియెడు అంధకారమునకు తీవ్రకిరణములతోఁ గూడిన సూర్యుఁడవును సామవేదనాదముతోఁ గూడిన రెక్కలుఁగలవాఁడవును సకల రాక్షసులను దోమలుఁగా భావించినవాఁడవును, సొగసైన రత్నములతోఁగూడిన మొలనూలుఁ గలవాఁడవును, శుభముల జేయువాఁడవును, రాక్షసులకు భయముఁ గలిగించు వాఁడవును, అమృత కలశమును హరించినవాఁడవును, పుష్పసముదాయమును, ధరించువాడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వుసు, భయంకరమగు సర్పహారములుగలవాడవును, సమానములేని గొప్ప పర్వతము
పంటి ఆకారముగలవాడవును ఆశ్రయించినవారికిసకమును జేయూరక్షేయు వాడవును
ప్రకాశమానమగు ఎఱ్ఱని అధరోష్ఠముగలవాడవును లీలలచే నిండియున్న దేహము
గలవాడవును అంతములేని నిర్మలమైన పరాక్రమము గలవాడవును, నాశనము లేని
వాడవునుమాలిన్యరహితుడవును, పాపములనుజయించినవాడవును, మహావిష్ణుపాదార
విందములయందు భక్తిగలవాడవును, నారాయణ తీర్థులను మునియొక్క బుద్ధియందు
సంచరించువాడవును, పద్మములవంటి నేత్రములుగలవాడవును పాపపాశములను సంహ
రించినవాడవును, రాక్షసులకు నాజ్ఞసేయువాడవును, చంద్రసూర్యులను నేత్రద్వయము
గాగలవాడవును, సేవకజనులను పాలించువాడవును, పామరములను గొట్టెడువాడవును,
పితృజనులను పూజించువాడవును, దేవగణమునకు నాశ్రయమైనవాడవును, ఐన, గరు
త్మంతా! నాయీప్సితము లీడేర్చుటకై, నిన్ను భజించుచున్నాడను.

శ్లో. ప్రహ్లాదనారదపరాశరపుండరీక
వ్యాసాంబరీషశుకశౌనకభీష్మదాల్భ్యాన్,
రుక్మాంగదార్జున వసిష్ఠవిభీషణాదీన్
పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి. 5

తా॥ ప్రహ్లాదుడు నారదుడు పరాశరుడు పుండరీకుడు వ్యాసుడు అంబరీషుడు శుకుడు శౌనకుడు భీష్ముడు దాల్భ్యుడు రుక్మాంగదుడు అర్జునుడు వసిష్ఠుడు విభీషణుడు మొదలగు పుణ్యపురుషులైన భాగవత శ్రేష్ఠులను నెల్లప్పుడును స్మరించుచున్నాడను.

శ్లో. నీలాచలవరసిలయం నిఖిలజగన్నాథ మేక మాకలయే,
నీరధివటతరునికటం నిజసేవకబృందహితవిధాతారమ్. 6

తా॥ మహార్ణవ తీరమందుంగల నీలగిరి యందలి మహావటమూలమందు నివసించి భక్తులకు నభీష్టము లొసంగిన సర్వలోక నాథుండగు జగన్నాథ స్వామిని భజించుచున్నాడను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. సౌరాష్ట్రరాగము - త్రిపుటతాళము.

ప. సుభద్రాబః భద్ర సుదర్శనసహిత

అ. ఇభరాజతారక ఈశ మామవ దేవ

1. లవణజలధితీర లలితనీలాచల
నవమణిపరిశోభి నవ్యదివ్యభవన

2. వటవిటపినికట వరసింహాసన
నిటలాక్షవిధికృత నిత్యమంగళాచరణ

3. మార్కండేయజలధి మధ్యగణేశహిత
దుర్గతిహర అష్ట దుర్గాపరివేష్టిత

4. పతితజనపావన పరమదివ్యమంగళ
అతికరుణాకర అద్భుతమహాప్రసాద

5. జగన్మోహనమంటప జయశబ్దబహుళ
జగదేకనాయక జితసురారిమండల

6. వినతాతనయసేవ్య వినతమంగళకర
విదళితభవబంధ వేదవనసంచార

7. నారదాదిమునిగేయ నామధేయ సుఖద
నారాయణానంద తీర్థభావితానంద

తా॥ సుభద్రాదేవితోను బలభద్రునితోను, సుదర్శన చక్రముతోను గూడు కొనియున్నవాడవును ఉప్పుసముద్రతీరమునంగల ప్రకాశమానమగు నీలాద్రియందు నవరత్నములచే ప్రకాశించుచున్న నూతన భవనమందు నున్న వాడవును వటవృక్షమూలమందుంగల శ్రేష్ఠమైన సింహాసనమందు గూర్చుండి బ్రహ్మరుద్రులచే పాదపూజలుంగొనుచున్నవాడవును మార్కండేయ మనుజలరాసి మధ్యనున్న గణేశుని దుర్గతిని మాన్పి అష్టదుర్గలచే పరివేష్టింప జేసినవాడవును. నిజాచారదూరులగు పరమ పాతకులను పావనము జేయువాడవును. నిత్యమంగళ స్వరూపుడవును, కరుణకు మేర లేని సముద్రమైనవాడవును ఆశ్చర్యకరమగు వరముల నిచ్చువాడవును జగత్తులను

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మోహింపజేసెడు మంటపమందు గూర్చున్నవాడవును, జయస్వనుల కాధారమగు ననేక నామములుగలవాడవును జగములన్నింటికి నొక్కడవే నాథుడైనవాడవును, అనేక అసురుల జయించినవాడవును, గరుత్మంతునిచే సేవింపబడినవాడవును, పరిణామము లొనర్చువారికిశుభములు సేయువాడవును పాపబంధములను దృంచువాడవును వేదాటవియందు విహరించువాడవును (వేదార్థమైనవాడు) నారదాది మహామునులకు ననుకూల నానారూపములు గలవాడవును, సౌఖ్యముల నొసంగువాడవును, నారాయణ తీర్థులను మునివరునికి నానందమిచ్చువాడ వునగు-ఓ-జగన్నాథస్వామి! నన్ను గాపాడుము"

శ్లో. సర్వజ్ఞాన క్రియాశక్తిం సర్వయోగీశ్వర ప్రభుమ్,
సర్వవేదమయం విష్ణుం ప్రభవిష్ణుముపాస్మహే. 7.

తా॥ సమస్తమును తెలిసికొని నిఖిలకార్యములను జేయుచున్నవాడవును, సమస్త యోగివర్యులకు ప్రభునైన వాడవును సర్వవేదములయొక్క వేద్యరూపము గాగలవాడవును సర్వలోకములను నిండియున్న ఓ-మహావిష్ణుమూర్తీ! నిన్నుధ్యానించుచున్నాడను.

౮. నాటరాగము - జంపెతాళము.

ప. జయజయ రమానాథ జయజయధరానాథ.
అ. జయజయవరాహపురి శ్రీవేంకటేశ-జయజయ
1. నిగమగోచర నిత్య నిర్మలానందఘన
విగళితమహామోహ విమలవిజ్ఞాన
ఖగయానసంచార ఖండితాసురనికర
సకలగుణసంపన్న సత్యపరిపూర్ణ
2. మధుసూదనానంత మాయయా కృతభువన
విధుదివాకరనయన వేదాంతభవన
విధిముఖసురేంద్రనుత విపులకల్యాణయుత
విమలయోగిధ్యేయ వివిధమునిగేయ
3. ముచనరకసంహార మూఢమతిజనదూర
సరిజనశివంకర పరావరశరీర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నుద్ధరించి కృపారసముతో గాపాడిన దేవా! ఈశత్రుభారమును తొందరగా నివారించి రక్షింపుము. దివ్యకాంతు లీనుచున్న రత్నకుండలములు గలవాడవును నాగేంద్రునియందు శయనించియున్నవాడవును, అణిమాద్యష్టైశ్వర్యములచే ప్రకాశముగలవాడవై మణీస్థగితమగు దివ్యమంటపమందు నివసించుచు గరుడవాహనారూఢుండవై యోగుల హృదయములనియెడు గృహములయందు నివసించుచు బలరామునకు తోడబుట్టినవాడవై శత్రువులకు భయంకరుండవగుచు బరిపూర్ణమైన సుఖములకు సముద్రమైనవాడవును నరకాసురునికి శత్రువైనవాడవును అర్జునుని బాలించినవాడవును, సనుద్రుని రక్షించినవాడవును హరివగువాడవును, నీభక్తుడగు నారాయణ తీర్థుల రక్షించుచున్న శ్రీమన్నారాయణా నన్ను గాపాడుము.

—♦ బ్రహ్మాదులు భగవంతుని స్తుతించుట. ♦—

శ్లో. ఇతి వివిధవచోభిః ప్రార్థయంత్యాం ధరణ్యా
మఖిలభువనమిత్రం శత్రుహంతార మీశమ్,
విధిముఖసురవర్యాస్తుష్టువుర్విష్ణు మాద్యం
నిఖిలనిగమవేద్యం స్వార్థసంసిద్ధి హేతుమ్. 25

తా॥ ఈప్రకారముగా ననేకరీతులగా భూదేవి ప్రార్థించుచుండగా, అచ్చటనున్న బ్రహ్మాదిదేవతు లందరును, సమస్త భువనములకు పాతుడైనట్టియు శత్రునాశనుడైనట్టియు, సర్వమునకు బ్రభువైనట్టియు, సర్వవేదములచేతను దెలియబడునట్టియు, సమస్త కోరికలు నొసంగువాడైనట్టి శ్రీమన్నారాయణుని ఇట్లు స్తుతి జేయుచున్నారు.

శ్లో. క్షీరాబ్ధిమధ్య భుజగేంద్రమహాసనాయ
దేవాయ నాభికమలోదితపద్మజాయ,
యోగీంద్రభావ్యగగనామలనిత్యబోధ
భూమాభిధాయ పురుషాయ నమః పరస్మై. 26

తా॥ పాలసముద్రమునందు పన్నగాసనమున గూర్చునియుండి సృష్టికర్తయగు బ్రహ్మను తన నాభిపద్మమునందు బుట్టించి సనకసనందనాది మాహాయోగి గణములచే నుపాసింపబడుచు జగములను రక్షించెడు మహాపురుషుడగు పరమేశ్వరుని కొరకు నమస్కరించుచున్నారము,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧౫. శంకరాభరణ (ఆనందభైరవి) - రాగము - త్రిపుటతాళము.

ప. నారాయణాయ నమో మాధవాయ

అ. నాగేంద్రశయనాయ నందితాఖిలలోకాయ

1. నాభికమలజనితవిధిముఖాయ-నూతనజలధరాభాయ
నానాచరాచరనారీనరరూపాయ
నారదాదిమునివర్యవందితఘనమాయాయ

2. అగణితగుణగణాయ ఆగమగేయాయ-విగళితభయశోకాయ
గగననిర్మలబోధగంభీరభావాయ
భగవద్భక్తహృదయపద్మభానురూపాయ

3. కరధృతరథచరణకంబుపంకజ-కౌమోదకీశార్ఙ్గాయ
నిరవద్యగళశోభినిజకౌస్తుభభూషాయ
పరిహృతపరపక్షపక్షిరాజవాహాయ

4. జగదేకనాథాయ జాతమదనాయ-జితవైరిమండలాయ
నిగమనిశ్శ్వాసాయ నిత్యానందరూపాయ
నిరుపమగోకులనీతనవనీతాయ

5. ఆమయాదివిరహితాయాఖిలమాయాయ - కామకోటిసుందరాయ
నామరూపరహితాయ భూమస్వరూపాయ
సోమసూర్యనయనాయ సామగానగేయాయ

6. వారిజలోచనాయ వాసుదేవాయ-పరమునిపారిజాతాయ
కరుణాకరభక్తకారుణ్యసారాయ
నారాయణతీర్థనతచరణాబ్జాయ

తా॥ లక్ష్మీనాథుఁడైనట్టియు నాగేంద్రునియందు శయనించునట్టియు, సర్వలోకములచేత వందనములఁ బొందునట్టియు, బొడ్డుతమ్మియందు బ్రహ్మనుఁ బుట్టించినట్టియు, క్రొత్తదగు నీలమేఘము వంటి కాంతిగలట్టియుఁ వివిధములగు చరాచరములైన స్త్రీ పురుష రూపములైనట్టియు, నారదుఁడు మున్నగు మహామునులచే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వందనర్హమగు గొప్పమాయనుఁ గల్పించినట్టియు, లెక్కించుటను నలవిగా గుణసముదాయముఁ గలిగినట్టియు వేదములచేఁ దెలియబడునట్టియు, సమస్త భయములు దుఃఖములనుఁ ద్రుంచిన ట్టియు, ఆకాశమువంటి నిర్మలమైన రూపమును అన్యాసా మగు ఉద్దేశముఁ గలిగినట్టియు, భక్తులయొక్క హృదయములను పద్మములను సూ దైనట్టియు, హస్తములయందు చక్ర-శంఖ-గద-పద్మ-శార్ఙ్గములను ధరించినట్టి మహాప్రకాశ యుక్తమగు కౌస్తుభమణినిగలమందుఁ ధరించినట్టియు, శత్రునాశనుఁడై గరుత్మంతుఁడయ్యేవే వాహనము గాఁగలట్టియు, జగములన్నింటికి నీవు యొక్కరుఁ వేనాథుఁడైనట్టియుఁ మన్మథునికి తండ్రియైనట్టియు, శత్రుసముదాయమునుఁ జయిం నట్టియుఁ తన నాసికము వలన విడిచిన వేదములుఁ గల్గినట్టియు, ఎల్లవేళలను సంతో షముతో నుండెడు రూపముఁగలట్టియు, సమాన రహితమగు గోవులపలనంగ న వెన్నను భక్షించునట్టియు, ఎట్టిరోగ వికారాదులు బొందని మాయస్వరూ దైనటియు, కోటి మన్మథుల సౌందర్యముఁగల్గినట్టియు, ఒకనామము ఒకరూప గాని వాఁడనట్టియు, ప్రపంచక స్వరూపుఁడైనట్టియు, చంద్రసూర్యులను నేత్ర యముగాఁ గొన్నట్టియు. సామవేద గీతములచే గ్రహింపఁ దగినట్టియు, పద్మ య్యేవే నేత్రములు గాఁగలట్టియు, వసుదేవుని పుత్రుఁడైనట్టియు, మునిశ్రేష్ఠు కోరికల నొసంగుటకు కల్పవృక్షమైనట్టియు, భక్తులయడల కరుణాసముద్రము జూపునట్టియు, నారాయణతీర్థుల వారిచే పూజింపబడుచున్న పాదార విందము గల, శ్రీపరమేశ్వరునికొఱకు నమస్కారములుఁ జేయుచున్నాము.

శ్లో. ఇతిస్తుత్వా జగన్నాథం కృతాంజలిపుటాస్సురాః,
ముహుర్ముహుర్నమంతస్త మూచుశ్చాత్మహితం వచః.

తా॥ ఈక్రమముగా, దేవతు లెల్లరు, చేతులుఁ జోడించి, స్తోత్రముఁజేయు మాట మాటకు వందనము లొనర్చుచు తమ ఆత్మ హితార్థమగు వాక్యముల వచించుచున్నారు.

శ్లో. భగవా నపి తా నాహ భక్తినమ్రా నసౌ సురాన్,
అవతీర్ణ యదోర్వంశే కరిష్యామి హితం తు వః. ౨

తా॥ ఈప్రకారము వంచిన సిరస్సులుఁ గలవారై భక్తియుక్త మగు వందన లుఁ జేయుచున్న దేవతులను పరమేశ్వరుఁడు క్రిగంటుచూపులంజూచుచు, అమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లారా వెరవకుఁడు, నేను యదువంశజుఁడనై, మీకోరిక ప్రకారముఁగా మీకు మేలు సేయుదును, అనిపలికెను.

౨౧. ఇత్యేవం భగవతో వాసుదేవస్య వదనసుధానిధిగలితాం స్ఫుటతరపదరసమనోహరాం వచనసుధాధారాం సురభూసురబలాధారాం శ్రవణాంజలిపుటైః పాయంపాయం- శనైః శనైః స్వస్వభవనాభిముఖాః-తచ్చరణస్మరణచంద్రికాపనోదితశోకమోహానలాంధకారాః - చతురాననాదయస్సర్వే గీర్వాణాః-కరతలకలితకపిత్థోపమం స్వకార్యం మన్వానాస్సంపూర్ణమనోరథాః-స్వస్వభవన మావివిశుః. 29

తా॥ ఇట్లు, వినఁబడుచున్న పరమేశ్వర వదన సుధానిధివలనఁ జారుచున్న వాక్సుధారసములను, బ్రహ్మ మొదలగు దేవతులెల్లరు తమ్మ తమ్మ వీనులనియెడు అంజలులతో (దోసిళ్ళతో) దృప్తిదీరం గ్రోలుచు నేటితో పరమేశ్వరుని చరణ స్మరణ మనెడు చంద్రికిరణములచేఁ తమకుఁగల దుఃఖమోహాదు లనెడు మహాంధకారము తొలగినదనియును, బ్రహ్మానంద పదవి యగు తమభావికార్యము అరచేతిలో వెలఁగపండు రీతిగాఁ గన్పించుచున్న దనియును నిశ్చయించుకొని, మహా సంతోషముతో వారి వారి ఆళ్రమములకుం జనిరి.

శ్లో. దదౌ కంసాయ దేవక్యాశ్శిశుం ప్రథమజం నృపః,
అష్టమం స రిపుం మత్వా దదౌ కంసఃపునశ్శిశుమ్. 30

తా॥ దేవకీదేవియందుఁ బుట్టిన ప్రథమబిడ్డను వసుదేవుడు కంసుని కివ్వఁగా వీఁడు నాకు శత్రువుఁగాడు అష్టమ శిశువు నే వధింతును బొమ్మని ఆబిడ్డనుఁ దోకొనవుండెను.

శ్లో. తద్వృత్తం నారదో జ్ఞాత్వా త్వరయా కంసమందిరమ్,
సమాగతో నిమిత్తజ్ఞశ్శిశూనాం నిధనం ప్రతి. 31

తా॥ ఈసంగతి నారదముని దెలిసికొన్నవాఁడై ఈశిశువుల సుచింపఁగా ర్యావహానుగాని త్వరగా కంసుని గృహమున కరుదెంచుచు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧౬. దరువు - పంతువరాళిరాగము - రూపకము.

నారాయణ నారాయణ-నారాయణ్లేతిసతతం,
వారంవారం గాయన్ భక్త్యా నారదోఽయం విరాజతే.

తా॥ ఇట్లు, నారాయణ స్మరణ మొనర్చుచు నారదుం డేగుదెంచెను.

అథ-కంసం- ప్రతినారదవచసమ్—

తా॥ కంసునితో నారదుం డిట్లనియె.

శ్లో. అష్టానామష్టమస్త్వేతు నవిశేషోస్తి కశ్చన
ఉపేక్షసేకథంమూఢ యత్కర్తవ్యం కురుష్వతత్, 32
శ్లో. ఏవముక్తోనారదేన షట్సుతానవధీత్ఖలః
సంకర్షణస్తురోహిణ్యా మాసీత్తో యోగమాయయా 33

తా॥ ఓకంసా! దేవకీ అష్టమ గర్భమేగదా నీకు శత్రువుయని తక్కిన శిశువులను మూర్ఖత్వముచే జంపకుంటివేని వీరందరు నొకరి కొకరు సహాయములై నిన్ను వధియింతురని చెప్పిపోయెను. ఆకారణముచే తనచెల్లిలికి గల్గిన ఆర్గురు బిడ్డలనుం జంపెను. ఏడొవ గర్భమైన శిశువును భగవంతుడు తన యోగమాయచే వసుదేవుని రెండొవపత్నియగు రోహిణీ గర్భమందుంచి ఆమాయవేపల్లెలో నందుని భార్యయగు యశోదగర్భమునం బ్రవేశించెను.

అథభగవదావిర్భావః—

—◆ శ్రీకృష్ణుని అవతారము. ◆—

౧౭. దరువు – మధ్యమావతీరాగము - ఆదితాళము.

శంఖచక్రగదాపద్మ శార్ఙ్గీ కిరీటకుండలీ,
శ్రీవత్సకౌస్తుభీదివ్య పీతాంబరోవిరాజితే.

తా॥ శంఖచక్రగదాద్యాయుధముల హస్తములంధరియించి, శ్రీవత్సము కౌస్తుభామాణిక్యము వక్షమందుగల్గినటువంటియుంచలి స్వర్ణాంబరముతో ప్రకాశించుచుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. హరిరథనిజశక్త్యా మూర్తిమాస్థాయ దేవః,
ప్రకటితనిజరూపః ప్రాదురాసీన్ముకుందః,
యదుకులనరగేహే దేవకీగర్భవాసా,
ద దిత మమరబృందం దేవమస్తాదనంతత్. 34

తా॥ శ్రీమన్నారాయణుకు తనశక్తి మూర్తీభవించిన దని లోకమునకు వెల్ల డించినట్లు మహామహిమాన్వితరూపముతో యదువంశ మహారాజ్ఞియగు దేవకీదేవి గర్భమందున దేవబృందముయొక్క దుఃఖ నివారణార్థమై జననమందెను.

బ్రహ్మాదులు కృష్ణు నుతించుట.

శ్లో. కల్యాణం వితనోతు కస్తుభమణిం కంఠేదధానశ్శిశుః,
కల్యాణీమపి, మేకరోతు శ్శుభదాం వాణీం, ప్రవీణాంధియం,
దేవక్యానసుదేవ మూదవపతే-శ్శంఖరథాఙ్గీ-గదీ
పద్మీనందకశార్ఙ్గచాపమకుటీ పీతాంబరః కుండలీ

తా॥ కల్యాణ దాయకమగు దేహముతో కంఠమందు కౌస్తుభ మణియును హస్తములయందు శంఖచక్రగదాపద్మ శార్ఙ్గాది ఆయుధములతోడను కిరీట భుజకీర్తులతోడను యాదవాధీశ్వరుండగు వసుదేవ దేవకుల యం దుదయించిన ఓ! దేవా మామనస్సులు నిన్ను స్మరించినట్లును మావాక్కులు నిన్ను గీర్తించునట్లును మాహస్తములు మున్నుగాగల అవయవముల నున్న మాదేహములు మీ సేవలయం దుపయోగించునట్లును గ్రహింపుమని ప్రార్థించుచున్నారము.

౧౫. కల్యాణిరాగము ఆదితాళము.

ప. జయ జయ శ్రీనివాస	జయ జీమూతాభ-జయజయ
అ. భయకారణవినాశ	భక్తమానసనివాస
1. కమలదళనయన	కనకమయవసన
రమణీయచంద్రానన	రంజితభువన
కమలావల్లభ దీన	కామితఫలసిద్ధాన
కామకోటిసమ	మోహన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మంజులకంజవదన మహామోహమథన
మంగళఫలదాన వశానీంద్ర బృందాధీన

2. సుందరచరణార వింశమణినూపుర
మంజులముక్తాహార మందరధర
కుందరదన సుర వందిత మనోహర
చంద్రికాసమస్మేర బాల
నీరదఘననీల పారా వారవిహార హరి
పాలిత భూరావి లోకనికర

3. విపులపుండరీకాక్ష విశ్వసంత్రాణదక్ష
అపహృతాసురపక్ష ఆర్త సంరక్ష
తాపసజనరక్ష తారణాధ్వరదీక్ష
ఆపదుద్ధార కటాక్ష
అశేషదుష్టశిక్ష నానానిగమలక్ష
నారాయణతీర్థపక్ష శ్రీగోకులసంరక్ష

తా॥ లక్ష్మీదేవికి నివానమైనట్టియు, నీల మేఘమువంటి కాంతితో గూ దేహము గలిగినట్టియు, సర్వభయములను బోగొట్టునట్టియు, భక్తులయొక్క పద్మములయందు నివసించునట్టియు, తామరపుష్పరేఖలవంటి నేత్రములు గల్గినట్టి బంగారవు వస్త్రమును ధరించినట్టియు సుందరమైన చంద్రునివంటి ముఖము గల్గినట్టియు, సర్వభువనములను రంజింపజేసినట్టియు లక్ష్మీదేవికి పెనిమిటియై దీన లకోర్కెలు దీర్చునట్టియు, కోటిమంది మన్మథులతో సమానమగు మోహనాకా ము గల్గినట్టియు, సుందరమైన తామరపద్మమువంటి ముఖము గలట్టియు మోహాసు ఖండించినట్టియు, శుభకరములను నిచ్చునట్టియు మునివర్యులకు స్వాధీనమగునట్టి మణిస్థగితమగు అందియలుంగల సౌందర్యమైన పాదములు గలట్టియు, కాంతివంతమ గు ముత్యాలహారములం ధరించినట్టియు మందరగిరిని మూపున ధరించినట్టియు, మొగ్గలవంటి దంతపక్తి గలట్టియు దేవతా గృహములయందు మనోహర రూపము నున్నయట్టియు వెన్నెలవంటి మందహాసముతోను నూతనమగు నీలమేఘ కాంతి దేహముతోను మహాసముద్రమందు సంచరించుచుండునట్టియు, సమస్త లోకముల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరిపాలించుచున్నట్టియు, గొప్పలగు తామరపద్మములవంటి నేత్రములుఁ గల్గినట్టియు, ప్రపంచమునకు సమస్తబలముం నిచ్చునట్టియు, సర్వరాక్షసులను వధియించి ఆర్తులై యాశ్రయించిన భక్తుల రక్షించునట్టియు, తపస్సంపన్నులగు మహాత్ముల రక్షించునట్టి యు, యజ్ఞాది క్రతువులను నిర్విఘ్నముగాఁ గొనసాగఁజేసి ఆపదలంబొందుచున్న వారల నుద్ధరించునట్టి కోఁగంటి చూపులుఁ గల్గినట్టియు, సమస్త క్రూరరాక్షసులను సంహరించునట్టియు, వేదములనెడి సుస్వరూపముఁ గల్గినట్టియు నారాయణతీర్థు లనెడి భక్తునికి లక్ష్యమైనట్టియు గోవులనుఁ గాపాడుచుండెను;-ఓ సర్వేశ్వరా! నీకుఁ జయము సగాక.

శ్లో. దేవక్యాశ్శిశుభావ మేత్య భగవాన్ నారాయణః శ్రీపతిః
సర్వజ్ఞానమహావిభూతిసహితస్సత్ప్రార్థనైః కర్మభిః,
ఆదిత్యేందుసహస్రకోటిసదృశా భాసా గృహం భాసయన్
పిత్రోస్స్నేహసుధామహోదధిశశాంకో౽యంహరిర్గీయతే.

తా॥ శ్రీమన్నారాయణుఁడైనట్టియు, లక్ష్మీనాథుఁడైనట్టియు సర్వజ్ఞానస్వరూపుఁడై మహదైశ్వర్యములతోఁ గూడియున్న భగవంతుఁడు బ్రహ్మాది దేవతులగు యోగ్యులచే ప్రార్థింపఁబడ్డవాఁడై కర్మయుక్తుఁడై దేవకీదేవికిఁ బిడ్డఁడై వెయ్యికోట్లు సూర్యచంద్రులకాంతితో తన జన్మగృహమగు కారాగృహమునుఁ బ్రకాశింపజేయుచు, తల్లిదండ్రులగు దేవకీవసుదేవుల సంతోషమనెడు సుధాసముద్రమునకుఁ జంద్రుడై పుట్టి వారలచేఁ గీర్తింపఁబడుచుండెను.

—♦ దేవకీవసుదేవులు కృష్ణు స్తుతించుట. ♦—

౧౬. కేదారగౌళరాగము-ఆదితాళము.

ప. మంగళాలయ మామవ దేవ పంకజాసనభావితభావ
1. దేవకీవసుదేవతనూజ దివ్యకిరీట దళితభవబీజ
సర్వయోగివిచింత్యపదాబ్జ సంగతాఖిలసాధుసమాజ
2. అపరిమితానందబోధస్వరూప అతికరుణాకరధృతచాప
కపటదైత్యహర ఖండితపాప కనకాంబరధర కలితకలాప
3. మకరకుండలకేయూరవిభూష మనసిజశతకోటిమంజులవేష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వికచకమలసన్నిభవిపులాక్ష విమలహృదయగోపాలకరక్షణ
4. కలితరుచిరకౌస్తుభకమనీయకంఠ కరుణారసభరమిళితవైకుంఠ
పరిపాలయభువి భాగ్యవితరణ గురుభక్తనారాయణతీర్థశరణ

తా॥ సర్వ కల్యాణములకు ఆశ్రయమైనవాఁడవును, మాకు దేవుఁడైన వాఁడవును, బ్రహ్మకైనను దెలియం దరముగాని మహిమగలవాఁడవును, దేవకీ వసుదేవుల పుత్రుఁడైనవాఁడవును; దివ్యమైన కిరీటము శిరస్సునందుఁగలవాడవును, పాపబీజములను నాశనముఁ జేయువాడవును, సమస్తమైన యోగిజనులచే కొని యాడఁబడు పాదారవిందములుఁ గలవాడవును, సాధుజనులతో స్నేహముఁగలవాడవును, పరిమితములేని ఆనందబోధయే స్వరూపముఁ గలవాడవును, మిక్కిలి కరుణచేత సముద్రుఁడవైనవాఁడవును, హస్తమందు చాపమును ధరియించినవాఁడవును, క్రూరదనుజులను హతమొనర్చినవాఁడవును, పాపములను ఖండించినవాడవును, బంగారువస్త్రమును ధరియించినవాఁడవును, సర్వరత్నమయమగు భూషణములుఁ గలవాఁడవును, కర్ణములకు మకరకుండలములు భుజములకు భుజకీర్తులుఁ గలిగి నూరుకోట్ల మన్మథులతో సమానమగు సుందర రూపము గలవాఁడవును, పుష్పించిన పెద్ద తామరకమలములవంటి నేత్రములుఁ గలవాఁడవును, స్వచ్ఛమైన హృదయముతో యాదవులను రక్షించెడువాఁడవును, కౌస్తుభమణితోఁగూడియున్న సుందరమైన కంఠముఁ గలవాఁడవును, కరుణయనెడి సముద్రముతోఁగూడిన వైకుంఠనిలయుఁడవును సమస్తభాగ్యములను నిచ్చెడి ఓ భగవంతుఁడా! నీయందు గొప్పభక్తిఁగల నారాయణ తీర్థుల రక్షించునట్లు రక్షించుము.

శ్లో. అలౌకిక మిదం రూప మాలోక్యానకదుందుభిః,
హరేస్సభార్యః ప్రోవాచకంసాద్భీత స్త్వనన్యధీః.

శ్లో. సర్వాధార రమాపతేఽథ భవతాతచ్చింతనీయం విభో
యత్కర్తవ్య మశేషశేషవిభునా బ్రహ్మణ్యరక్షావిధౌ,
ఏవం రూప మమానుషం మునివరధ్యేయం సమాచ్ఛాదయ
స్వామిన్మానుషబాలభావ మధునాసందర్శయాస్మాన్ ప్రతి. 31

తా॥ భూలోకవ్యతిరేకమైన దివ్యరూపము నంగల భగవంతుని భార్యసమేతుఁడైన వాఁడును, కంసునివలన భయముఁ గలవాఁడును, అగుపసుదేవుఁడు కన్నులపండువు గాఁజూచి యితరవాంఛలయందుబుద్ధిపోనీయక పరమభక్తితో నమస్సిరమ్కరించినవాఁడై, సర్వప్రపంచ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రకునకు నాధారుఁడైన లక్ష్మీనాయకా! బ్రహ్మాదులను రక్షించెడు వృత్తిఁ గలవాఁడవై మహామునివర్యులచేఁ జూడఁబడిన నీరూపమును మాయానృతమానసినగు నామాంసబక్షు లచేఁజూడ నశక్యుఁడనై యుంటిని. గావున మానవబాలునిరూపమును ధరియించి మాయానదలంపేర్చి మమ్మానందింపఁ బ్రార్థించుచున్నాఁడను.

౨౦ ముఖారిరాగం ఆటతాళము.

ప. రక్ష రక్షాసురశిక్ష రాజీవదళాయతాక్ష
అ. అక్షీణకృపాకటాక్ష ఆశ్రితపక్షసంరక్ష
1. సర్వమనోరథాధ్యక్ష సర్వలోకావనదక్ష
సర్వవేదాంతైకలక్ష సర్వయోగీంద్రసంరక్ష
2. అప్రమేయబలవీర్య అనుపమమహౌదార్య
అపరిమితగాంభీర్య అవ్యయాఖండితైశ్వర్య
3. అచ్యుతానంద గోవింద అత్యంతనిర్మలానంద
విచ్యుతసంసారకంద విశ్వమంగళ ముకుంద
4. పతితజనపావన పంకజసుందరానన
పతగపతివాహన పండిత పరిపాలన
5. తాపకరూప ముదారం ధారయ శాంతసంసారం
దర్శయ మానుషాకారం దేవ బాలకశరీరం
6. చింత యాథ యద్విదేయం చేతసా చిర మనుభావ్య
అంతరాయో మాభూ దద్య ఆగమబృందసంవేద్య
7. అద్యమే జన్మసాఫల్యం అద్యమే వంశనైర్మల్యం
సద్య ఏవ సమజని సంభూతే త్వయి భూమని
8. కల్మికల్మషనాశనం కామితఫలనిదానం
నారాయణీయచరితం నారాయణతీర్థగీతం

తా॥ తక్కువఁగానీ దయతోఁ గూడిన కీగంటిచూపులుగల వాఁడవును, నిన్నాశ్రయించినవారి పక్షమందుండెడు వాఁడవును, సమస్తకోరికల నిచ్చెడి ప్రభు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వును, సర్వలోకములను బోషించుటకు శక్తిఁగలవాడవును, సమస్త వేదార్థములకు రూపమైనవాఁడవును, సమస్తయోగిపశ్యులను సంరక్షించెడు వాఁడవును, అసహాయమగు బ సంపత్తిఁగలవాడవును, ఉపమానరహితమైన (సాటులేని) ఉదారసాహసముఁ గలవాడవును, పరిమితములేని గంభీరముఁగలవాఁడవును, అంతములేనట్టి ఐశ్వర్యముఁగలవాఁడవును, నాశనములేని సంతోషము గలవాఁడనై గోవులకు విందొనర్చెడు వాఁడవును, అంతములేని నిర్మలమైన ఆనందముతోఁ గూడియున్న వాఁడవును, సంసారాది బాధలను నివారించువాఁడవును, లోకమునకు శుభకరుఁడవై నిధి విశేషమగు ముకుందమైనవాఁడవును, భక్తులయినవారి పాతకములఁ బోగొట్టెడువాఁడవును, తామర పద్మములవంటి చక్కని ముఖముఁ గలవాఁడవును, గరుడవాహనముగలవాడవును నిన్ను దెలియుజ్ఞానము గలవారల గాపాడువాడవును, అగమ్యగోచరమైన రూపముగలవాడవును, సంసారబాధలను బాపువాడవును ఐన ఓపుండరీకాక్షుడవైన దేవా! నీవీదివ్యరూపమును విసర్జించి మానవబాలుని రూపమును ధరియించి, తరువాత మమ్ములను రక్షించెడు కార్యము త్వరలో నాలోచించుము. వేదములచేత దెలియఁగల మహిమలుగల నీకుదెలియని కార్యములేదు. నీవు నాయందు జన్మించుటచే నాజన్మయును నావంశమును పావనమై సఫలత నొందినవి. అంతేగాక సర్వలోకములు నిర్మలమై మంగళకరములైనవి. మేము కల్మష నాశముగలవాండ్లమై మాకోరికలం బొందుటకు ఆధారముగలవాండ్లమై నారమ నారాయణతీర్థవర్యులచే భజింప బడుచున్న శ్రీమన్నారాయణా! రక్షించురక్షించు.

—◆ వసుదేవుడు భగవత్ప్రేరణచేఁ గృష్ణుని గోకులమునకు జేర్చుట. ◆—

శ్లో. ఇతి నిగదతి తస్మిన్ యాదవేంద్రే సభార్యే
భవభయతిమిరారిర్దేవకీభాగధేయమ్,
సకలనిగమగుహ్యాం దర్శయన్ స్వీయభావం
పరమకరుణయాతౌ సాంత్వయన్నేత దాహ.

తా, ఇట్లు భార్యయగు దేవకీదేవి సమేతముగా వసుదేవుడు ప్రార్థించుచుండగా సంసారభయము లనియెడు చీకట్లను బాపు సూర్యుడగు వాడును, దేవకీదేవికి భాగ్యరాశియై పుట్టిన సమస్తవేదములందున్న రహస్యమనియెడు స్వరూపముగల భగవంతుండు తన దయను పూర్ణముగా దెలియునటుల కటాక్షించుచు నిజోద్దేశమును జెప్పెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨౧. పూరికల్యాణిరాగము [సావేరి] — ఆదితాళము.

ప. అవధారయ మా మీశ్వరం దేవాదిదేవం - అవధా

అ. తవ తాత తపసా సంతోషితోఽహం

తావకతనయాత్మనా వనా సమపతీర్ణాఖిలసారం

1. ఆగమాంతైకమానక మనన్యభావం

అగణితలోకనాయకం

విగళితమోహ మేకం విమలయోగితారకం

గగనాకారక మేకం గతాగతనివారకం

2. మథురాపురం సమానయ మామకయోగ

మాయామిహ నిధాపయ

అథ గోకులే నయ మాఽనవద్యానందాలయం

విధినా కృతనిలయం వివిధయోగిసుగేయం

3. సంకర్షణాఖ్య మవ్యయం సాధువిధేయం

సంభూత మాశ్రితాభయం

శృంగారాదినిలయం శ్రీరామనామధేయం

సంగతం మత్సహాయం సర్వలోకాభ్యుదయం

4. సురవైరిభూరిసంకులం ధరణీతల మిద ను

సురహరణోద్యమం

పరిభావయ మామితి పరమాత్మగీత మిహ

వరనారాయణతీర్థవిరచిత మేత దితి

తా. వసుదేవా! నేను దేవతులు మున్న గాగల సర్వ ప్రాణికోట్లకు ఆదిదేవుడనగు ప్రభువును పూర్వము మీరు నన్నుగూర్చి తపమాచరించినందున సంతోషించి మీకోరిక ననుసరించి మీకు నేను ఈజన్మమందు సంపూర్ణ మహిమతో దివ్యరూపము స పుత్రునిగా జన్మించితిని. నారూపమును ప్రభావమును వేదములయందును ఉపనిషత్తులయందును గనవలసినదే గాని ఇతరమార్గముచే గనజాలరు. గణింపరాని లోకము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లన్నింటికిని ప్రభునైనవాడనున్నూ నామాయామోహమును సంహరించుటకు నేనేశ
నితరము లేదు. యోగిజనులను తరింపజేయ సమర్థుడనగు తారకబ్రహ్మము నేనే ఆకాశ
వలె నంతటను నిండియున్నవాడను ఆఆకాశమునకు యేదోషములున్నూ యెట్లంటక
నో అట్లునే నన్నేమియు, నేనేమిటిని అంటను. మధురాపురముతో సమాన
నందుని పురములో నాతని భార్యయగు యశోదాగర్భమందు నాయాజ్ఞచే యోగ
యస్త్రీ శిశువై జనించినది గావున ఆ యశోదప్రక్కలో నన్ను నుంచి ఆమాయ
దోణినివచ్చి ఈదేవకీదేవి యొద్ద నుంచుము. అచ్చట నందుని యింటగల నీకొం
భార్యయైన రోహిణీదేవి గర్భమందు నాయంశముగ నాకన్న మున్నగనే ఉదయి
నపుత్రుడు గలడు. ఆతడు సర్వభూతములయందు సంచరించువాడును మిగ
బలసంపన్నుడు గావున బలరాముడను పేరుతో నొప్పియున్నవాడు. అంతే గా
నాతడు ఆశ్రితులభయము దీర్చువాడును సాధుజనులకు విశేషమును శృంగార
ప్రధానుడును సమస్తలోకములకు శుభముల నొసంగువాడును సంకర్షణుడను పే
గలవాడును, నాశనము లేనివాడును, నాకు సహయుద్ధుడై జనించినవాడును దేవత
కు శత్రువులగు రాక్షసాంశచే జన్మించిన రాజులను రాక్షసులను బరిమార్చుటకు న
మించియున్నవాడు ఇట్లుబాడుచున్న నారాయణ తీర్థయోగీంద్రుని రక్షిం
గలవాడు.

శ్లో. సుప్తేషు కంసదూతేషు ద్వారే హ్యుద్ఘాటితేషు చ,
మదాజ్ఞయా యమునయా దత్తమార్గేణ మాం నయ.

తా. ఓవసుదేవా! కంసుని దూతలు గాఢనిద్రా పరవశులైయున్నవారు కార
గృహ ద్వారములెల్ల నాయాజ్ఞచే దెరువబడియుండుటయే గాక యమునానది గూడ
మార్గమొసంగును గావుననన్ను గొనిపొమ్ము.

శ్లో. ఇతి కథితవతీత్వాగే తథైవ
ప్రణయవశా దకరోద్వసు ప్రవీరః,
సుఖ మధివసతిస్మ గోకులాఖ్యాం
హరి రఖిలాంతర చిత్రభోఽపి మాయా.

తా. ఈప్రకారముగా చెప్పిన భగవద్వాక్యాను వర్తియై వసుదేవుడు శ్రీకృష్ణ
ని గోకులమందు యశోదపొత్తిలనునిచి అచ్చటంగల మాయను దోణిని రాగా నచ్చట
భగవంతుడు మాయామానసి యాఘంబున సుఖముగా నభివృద్ధి నొందుచుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

—◆ మర్గావిలాసము ◆—

అథ మధురాయాం య ద్వృత్తం త దుపవర్ణ్యతే—

౧. స ఖలు నరపతే రుగ్రసేనస్యాగ్రిమసూనుః- సమధిగతాసు
ర ప్రకృతికః- కంసాసురనామా- అవిన యదుర్విభావ్యగర్వమ
దాంధకారపరిభూతవివేకదర్శనః- పరిహృతకాలనేమికళేబ
రోఽప్యపరిహృతతద్వాసనాజాలపరివేష్టితః- నిజపరిజనై స్స
త్వర మవబోధిత స్సన్ - అతిమందగతి ర ప్యమందగతిః-
దేవక్యా స్త్వష్టమో గర్భః కంసమృత్యు రిత్యశరీరవాక్యం
స్మృత మనుసంధధానో - వేగతో వసుదేవమందిర మిందిరా
సుందర మాజగామ.

తా॥ అదియట్లుండగా నిచ్చట మధురాపురమునందు ఉగ్రసేన మహారాజు పెద్ద కుమారుడగు కంసుడు మహాపాపాత్ములగు రాక్షస స్వభామగలవాడై వినయశూన్యుడును దుష్టచేష్టితుడును మహాగర్వ యుక్తుడై మదముచే జ్ఞానశూన్యుండై పూర్వజన్మమునకాల నేమియను రాక్షసజన్మహరించి ఈజన్మమున మానవధీశ్వర పుత్రుండై పుట్టినను పూర్వజన్మవాసన విడువక నారాక్షస కృత్యమునే జూపుచుండెడువాడు, ఇచ్చటకారా గృహమందున్న వసువుచే దేబడిన యోగమాయ యను స్త్రీశిశువు రోదనము వినిన తోడనే తమచే నిచ్చట గావలియుంపబడిన శేవకులా వార్తదెలుప నాకంసుడు దేవకీ దేవి ఎనిమిదావ గర్భము తనకు మృత్యువని ఆకాశవాణిచే వినినవాక్యము జ్ఞప్తికి వచ్చి తల్లిడిల్లి తత్తరముతో గడగడ వడకుచు దేవకీవసుదేవులున్న కారాగారము కడకరుదెంచెను.

శ్లో. భాగినేయీ మసౌ దృష్ట్వా దుష్టాత్మా తత్ర మందిరే,
గృహీత్వా పాద మేతస్యాః క్షేప్తుం భూమా మనో దధే.

తా॥ అయింటనున్న మేనకోడలిని మహాతీవ్రముతో జూచి అదుష్టుడైన కంసుడు ఆశిశువుయొక్క పాదములు బట్టి నేలకు గొట్టుటకు ప్రయత్నించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. పదా సంతాడ్య కంసం సా యోగమాయా సుదుర్ణయమ్,
అంతరిక్షం గతా విష్ణో ర్దుర్గా భూత్వా స్తుతాఽమరైః

తా. అంత నాశిశువు వానిచేతినుండి విడిపించికొని అంతరిక్షమునకు పై ఆశ్చర్యకరమును భయంకరమునగు మహాశక్తిస్వరూపమును గరియించెను. అంత నుండి దేవతలు ఇట్లు స్తుతించిరి.

శ్లో. దుర్గే దుర్గతహారిణి త్రిజగతాం సర్గాదిసిద్ధార్థకే
స్వర్గాదీష్టఫలప్రదాననిపుణే త్రాయస్వ నశ్శంకరి,
సా త్వం సర్వజనాంతరాంతరచిదంశావన్యసిద్ధాత్మికా
సా రాసారవివేకదృష్టివిదితా సర్వైకసాక్షాత్మనా.

తా: ఓ దుర్గాదేవీ! నిన్నాశ్రయించిన వారి దుర్గతుల నడంచి మూడులోకము లయందున్నవారలకును సృష్టిస్థితిలయములకు కర్తవును, స్వర్గాది పదవులనిచ్చెడి దాతవు ను, సర్వప్రాణులయందు ప్రకాశించెడి దేవతవును, సమస్తసుఖములకు నాలపట్టు దానవును, సారాసారవివేకము గల్గించుతల్లివి నీవొక్కతివే! తదన్యు లెవ్వరును లేరు గావున మమ్ము గాపాడుము.

౨౨. అహిరి [కాంభోది] రాగము - చాపు [అట] తాళము.

ప. జయ జయ దుర్గే జితవైరివర్గే

అ. వియదనిలాదివిచిత్రసర్గే

1. సుందరతరచరణారవిందే
సుఖపరిపాలితలోకబృందే
నందసునందాదియోగివంద్యే
నారాయణసోదరి పరానందే

2. సరసమణినూపురసంగతపాదే
సమధిగతాఖిలసాంగవేదే
నరకిన్నరవరసురబహుగీతే
నందసుతే నిఖిలానందభరితే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. కనకపటావృతఘనతరజఘనే
కల్యాణదాయిని కమనీయవదనే
ఇనకోటిసంకాశదివ్యాభరణే
ఇష్టజనాభీష్టదాననిపుణే
4. అనుదయలతామసచ్చిదానందలతికే
ఆలోలమణిమయతాటంకధనికే
నానారూపాది కార్యసాధనికే
నారాయణతీర్థభావితఫలకే

తా. వైరివర్గమును జయించునట్టియు, ఆకాశవాయువ్వాది పంచభూతాత్మకను గు జగముల విచిత్రముగా సృష్టించినట్టియు, చక్కనగు తామరపద్మములవంటి పాదములుఁగలట్టియు, లోకములన్నింటిని సౌఖ్యముగా బాలించుచున్నట్టియు, సనకసనందనాది యోగివర్యులచే పూజింప బడుచుట్టిన్నయు శ్రీమన్నారాయణుడగు శ్రీకృష్ణుని తోడబుట్టినట్టియు పరలోకానందము లొసంగునట్టియు. మహాకాంతులీనెడు రత్నములచే నిర్మింపబడిన అందెలు మొదలగువానిచే నొప్పియున్న పాదములుగలట్టియు, సమస్తవేదములయొక్క రహస్యమయ్యే వేస్వరూపముగా గలట్టియు, సురనరకిన్నరాదులచే శ్రేష్టముగా పాడబడుచున్నట్టియు నందుడనియెడు యాదవోత్తమునికిం గూతురైనట్టియు, సమస్తానందములతో నిండియున్నట్టియు, బంగారువస్త్రముచే గట్టబడిన గొప్పకటిప్రదేశము గలట్టియు, శుభముల నిచ్చెడు సుందరమైన ముఖము గట్టియు, కోటిమంది సూర్యులకాంతిగల్గి దివ్యమైన అలంకారములు ధరించియున్నట్టియు భక్తులకుగోర్కె లొసంగుటలో నేర్పు గల్గినట్టియు, భక్తులకు నీదయయనె ఫలముల నొసంగుటలో యోగ్యమైన యానందవల్లినైనట్టియు, మెరుపులీనెడు వజ్రపు కమ్మలచే ప్రకాశించుచున్న కర్ణయుగ్మము గల్గినట్టియు, నానావిధములగు కార్యములకు సాధన కర్తనైనట్టియు, నారాయణ తీర్థుల వుద్దేశములను ఫలింప జేసెడు ఓదుర్గాదేవీ! నీకు జయమగుగాక.

శ్లో. ఇత్యాదిగీర్భిర్గీర్వాణగణైర్గీతా ప్రసాద్యతాన్,
సా వైష్ణవీతి విఖ్యాతా త్రిషు లోకేషు పూజ్యతే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా॥ ఈప్రకారముగా దేవతలచే గానపూర్వకమైన స్తుతుల నొనర్చుచు: ఆదుర్గవైష్ణవి యన్నామముతో మూఁడులోకములచేతను పూజింపబడుచుం:

శ్లో. దురంతచింతా గ్రాహేణ గ్రస్తోఽయం కంసకుంజరః,
అలబ్ధశరణోఽస్వస్థ స్సదనం స్వీయ మాగతః.

ఈప్రకారముగు ఆదుర్గాదేవి పరిభావమునకు కంసుఁడు అఖండమగు వి: మునుఁ బొంది అందుకు దగు సాధనమునుఁ దిక్కునుం గానక స్వస్థతలేని (చ: మగు) మనస్సుఁ గలవాఁడై తన గృహమునకు జనెను.

గద్య.

ఇతి శివరామానందతీర్థపాదసేవక శ్రీనారాయణతీర్థవిర
చితాయాం- శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం శ్రీకృష్ణ
ప్రాదుర్భావవర్ణనం నామ ప్రథమతరఙ్గ
స్స మా ప్త ః.

ఇది ప్రథమతరఙ్గము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వితీయతరఙ్గము

బాలలీలా కథాసంగ్రహము.

శ్లో. నందగోప శ్చ గోప్య శ్చ యశోదా రోహిణీసుతౌ,
రామకృష్ణౌ తయో స్సఖ్య ర్లాలనం రామకృష్ణయోః.
గర్గాచార్యా భిగమనం తయోర్నామకృతిస్తతః,
పూతనాశకటాదీనాం మర్దనం తదనంతరమ్.
నవనీతాదిచౌర్యం చ యశోదాయై నివేదనమ్,
యశోదయా కృతం కృష్ణస్యాహ్వానం ప్రణయాన్ముహుః.
ఉలూఖలే దామబంధో యమళార్జునభంజనమ్,
యక్షాభ్యాం చ కృతం స్తోత్రం విశ్వరూపప్రదర్శనమ్.
యశోదయా కృతం స్తోత్రం బాలభావ ప్రదర్శనమ్,
ఇత్యేవం బాలలీలాయాః కథాసంగ్రహ ఈరితః.

తా॥ ఇందుఁగల కథాసంగ్రహ మేమనఁగా, నందుఁడు యశోదాదేవి గోపికలు మున్నగు వారలు బలరామకృష్ణులను లాలన మొనర్చుటయు గర్గుఁడను ఆచార్యులచే నామకరణము లొనర్చుటయు, కంసునిచేఁబంపబడిన పూతన శకటాసురుఁడు మున్నగు ఘోరరాక్షసులను వధించుటయు, అనంతరమున వెన్న పాలు పెరుగు మొదలగునవి గోపికలయిండ్ల దొంగిలించుటయు, ఆగోపికలు ఈదొంగతనమును యశోదతో విన్నవించుటయు, యశోదాదేవి కుమారుని యందుగల ప్రేమచే నేమియు ననలేక మాటిమాటికి బిలిచి త్రాళ్ళచే రోటినిగట్టి ఆరోటితోకూడా మద్దిచెట్లకుంగట్టిన వానివిరుచుట యక్షులు స్తోత్రముసేయఁగా విశ్వరూపమునుచూపుట యశోదచే స్తోత్రము సేయఁబడి బాలునిగా దర్శన మిచ్చుట మొదలగు నీ శ్రీకృష్ణుని బాలలీలా జాలమంతయు నీద్వితీయ తరంగమందు క్రమముగా జెప్పఁబడియున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

—◆ నందయశోదాదులు రామకృష్ణుల లాలించుట. ◆—

నందస్యాగమనమ్—

౧. భైరవిరాగము - ఆదితాళము.

గోష్ఠే రసుగతో నిత్యం గోబృందాని విచారయన్
గోపాలకస్వామీ నంద గోపో మహాన్ విరాజతే

తా. యాదవప్రభువగు నందుఁడు తనకుఁ గల అనేకగోవుల మందలనుఁ గా డుచుండెడు గోపబాలురను గోవులను జాగ్రతగాఁ జూచుచుండెను. ఆతని భా యగు యశోదయందుఁ గల్గిన స్త్రీశిశువును వసుదేవుఁడు గొంపోయి తనపు శిశువగు శ్రీకృష్ణుని యశోదయొద్ద నుంచినది దెలియక నంద యశోద లిర్వు దము కీపురుష శిశువే జననమయ్యె నని యనికొనుచుం డెంచుచుండిరి. కృష్ణు నందుని యింట దివ్యతేజో విగ్రహుండై పెరుగుచుండెను.

౨. మధ్యమావతీరాగము - ఆదితాళము.

వల్లవయువతికదంబం ఆయాతి వరమరుణాధరబింబం
శృంగారవిలసితపృథులనితంబం విఖ్యాతవివిధవిలాసవిదం
కరధృతదధిదుగ్ధ కమనీయఫలజాత
నిరుపమ సంతోష నీలకుంతలమిహ

తా. యశోదాదేవికిఁ బుత్రసంతానమైనదని తెలిసికొని ఈశిశువునుఁ జూచు కై మాణిక్యములవంటి యఱ్ఱనగు అధరములుఁ గల్గినట్టియు, శృంగార రసము గుప్పి చెడు గొప్పపిరుదు ద్వయములుఁ గల్గినట్టియు, అనేక విలాసములతో గూడినని మంగళాంగములుఁగల గోపిక లెల్లను పాలు పెరుగు వెన్న నేయి మొదలగు వానిలో నింపిన కలశములును వివిధములగు మధురఫలములనుఁ బట్టుకొని నందుని గృహము కు సంతోషముతో వచ్చుచుండెను.

శ్లో. పరం పరస్మా దసిపాత్రకర్మ
క్రమేణ వేద్యం కరణై రవేద్యమ్,
నిజేచ్ఛయా ప్రాప్తమనుష్యవేషం
సుతం యశోదా సుఖ మాప దృష్ట్వా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. పారంపర్యాయముగా రాబఙ్గ సుకర్మగాని దుష్కర్మగాని తెలియకపో యినను, దానికాలము వచ్చినపుడు అనుభవములో తెలియక మానదు. ఈనంవయూ శోదలు పూర్వజన్మమందు నెట్టి తపమూ చరించిరో ఈజన్మమందు సర్వజ్ఞుడగు సర్వేశ్వరుడు మానవవేషముతో వీరలకు బుత్రుడై సమస్తసౌఖ్యముల నిచ్చుటకు జన్మించెను.

శ్లో. ప్రభాతే గోకులే నందగేహే గోకులవాసినః,
ఆవిర్భావం హరేస్శ్రుత్వా వివిశుర్నందమందిరమ్.

తా. ఈశుభవార్త తెల్లవారే టప్పటికే ఆగ్రామవాసు లెల్లరను విని పరమోత్సాహములో నందుని గృహమునకువచ్చిరి.

౧. అవతీర్ణేభగవతి గోకులభూమిభాగే తత్రత్యచందనమందార నాగపున్నాగచంపకాశోకవనవరసాల ప్రముఖాః కుసుమఫల సంపదో దివ్యసౌగంధగంధితదిఙ్మండలాః విగళితమాధ్వీజరీ సంచరన్మత్తమధువ్రతఝుంకారాలంకారరమణీయ కుసుమఫలభారానతశాఖాభిః అవనీగతాభిః అత్యంతభక్తినమ్రా ఇవ భగవతో వాసుదేవస్య సాష్టాంగలక్షణం ప్రణామంకుర్వాణాః; తత్రత్యమాధవీజాజిమల్లికాదిలతాః సంతతమందపవన స్పందనవిగళితకుసుమభారైః అవతీర్ణస్య శ్రీభగవతోనారాయణస్య పరమప్రేమలక్షణం భక్తిమాతన్వంత్యః పుష్పాంజలింసమర్పయంత్యఇవ స్వకీయప్రార్థనయా సురభూసురకార్యార్థం క్షీరమహోదధేః గోకుల మవతీర్ణస్య శ్రీనివాసస్య సంతోషాయాంతరానీత క్షీరసాగరపయోధరాధరేయం అసంఖ్యాతగోమావధ రేతి సాధుభి రుత్ప్రేక్షితాగావః ఖగమృగనారీనరాదయః సర్వేచ జనాః సంప్రాప్తస్వస్వసంపదో బభూవుః,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. సర్వశుభదాయకుండగు భగవంతుఁడు గోకుల స్థలమందు నాఁ
నందున భూమండల మెల్లనుంగల చందనమందార పారిజాతచూత పోతాది సకల
ములను సిగిర్చి పూఁచి ఫలియించి ఆభారముచే భూమికి వంగి శిశురూపధా
యీభగవంతునికి సాష్టాంగ నమస్కారము లొనర్చుచున్న వాయనునట్లున్నవి.
జారుచున్న మకరందమును పానముఁ జేయుటచే మదించిన తుమ్మెదల ఝం
నినదంబులుచే నిరంతర మీభగవంతుని బాడుచున్నవి. ఇంతేగాక నెచ్చటజా
మల్లెమొల్ల సురపొన్నమున్నగు పుష్పలతలెల్లను మదనూపుత సహాయంబును
తమకుంగల సంతానంబులనియెడు పుష్పంబులచేఁ బూజసేయు విధంబున
వ్వలుగా నేల రాల్చుచున్నవి. తనను ప్రార్థించిన దేవతలయొక్కయు మహర్షి
క్కయు కార్యనిర్వహణమునకై సముద్రము విడిచి భగవంతుఁడు యిచ్చట నా
టచే తనకు నివాస స్థానమగు పాలసముద్రిమందున్న భూదేవి అచ్చటనుండక
గోరూపధారియై యీనందనగరమున కరుదెంచి శ్రీకృష్ణునిచే పాలింపఁ బ
సంతసించుచున్న ట్లనేక గోవులమందలచేఁ బ్రకాశించుచున్నది. ఇంతేఁగాక
గు స్త్రీపురుష జనములును ఖగమృగ పన్నగాది జంతు సంతతులును పరమాన
తో విరాజిల్లుచుండెను.

శ్లో. అన్యోన్యం వ్రజనార్యో నందస్యాంతఃపురే శిశుం దృష్ట్వా,
ఇతి జగు రావిర్భూతం లక్షణత స్సద్ధి వైష్ణవం తేజః.

తా. నందుని యంతఃపురమందు నున్న పిల్లవానినిఁ జూచి, గోపికలు ఒకరి
నొకరు-ఈమహామూర్తి శ్రీమహావిష్ణుతేజముచే బుట్టినవాఁడు గాని సామాన్యమా
డు గాఁడని దెల్పుకొనుచున్నారు.

3. కాంభోదీరాగము - అటతాళము.

ప. శ్రీపతి మిహనందగోపగృహే పశ
అ. మాగత మాకలయే: అయే సఖి- ఆగతమాకలయే
1. పరమపురుషచిహ్నం భద్రద మనధారయ
పద్మాంకుశాదిరేఖం- అయే సఖి- పద్మాంకుశాదిరేఖం
పరిపూర్ణభావం ప్రకటీకరోతి దివ్య
పాణిపదాబ్జగతం భజదార్తిహార మమోఘం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. పశ్య పశ్యాధునా పాదపబృందాని
విశ్వస్య మే వచనం. అయే సఖి. విశ్వస్య మే వచనం
భృశ మివ భూవహా దిశిదిశి సఫలాని
భవ్యసుగంధికుసుమై రతినిబిడాని జాయంతే

౩. అరవిందలోచనే ఆవిర్భవతి జగ
దతితరా మిహ రమతే. అ యే సఖి. అతితరా మిహ రమతే
నిరుపమానందనిత్యబోధస్వరూపం
పర మనుగీత మిదం నారాయణతీర్థయతినా.

తా. ఓసఖీ! ఇప్పుడీనందుని గృహమందు యశోదకుఁ గల్గిన శిశువు సామాన్య మానవుఁడు గాఁడు సుఁడీ! ఏమనఁగా ఈశని పాదములయందు హస్తములయందు పర మపురుషుఁడగు భగవంతునికింగల పద్మకులిశాద్యనేకమంగళ కరమగు రేఖలుఁ గలవు చూడుడు. అందుచే నతని భగవత్స్వరూపముఁ జెప్పకనే జెప్పుచున్నది. ఇంతేఁగాక ఈమహాత్ముని జన్మమువలన సమస్త వృక్ష జాలములు మహోజ్వలముగా చిగిర్చి పుష్పించి ఫలించి మహోన్నతముగా విరాజిల్లుచున్నవి. లోకమంతటను శుభకరము నగపడుచు లక్ష్మీనంతమై శాంతమును బొందియున్న యీకారణములచే నీతఁడు భగవంతుఁడే గాక నితరమని తలంపరాదు. ఇట్లు, నారాయణతీర్థుల వారుఁగొని యాడుచున్నారు.

శ్లో. కరిష్యామశ్శిశో రస్య మంగళాచరణం వయమ్,
స్మరిష్యామః పరం దైవం లక్ష్మీనారాయణౌ ముదా.

తా॥ కాఁబట్టి మనమిప్పుడు ఈబిడ్డఁడై వెలసిన పరమాత్మునికి మంగళ రూపమ స్మరణ పూర్వకమైన పాటలనుఁ బాడి ఆపరమాత్మయగు లక్ష్మీనారాయణుల ననుగ్రహమునుఁ బొందుదము రండు.

౮. కేదారగౌళ రాగము - ఆదితాళము.

ప. కలయ కల్యాణాని నారాయణ
అ. బలభద్రావరజాయ నారాయణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. సరసిజనయనాయ సకలలోకహితాయ
నరలోకసంభవాయ నారాయణ
శరదిందు వదనాయ శతమన్మథసమాయ
నిరవధికరుణాయ నారాయణ

2. నందగోపసుతాయ నగరాడ్ధీరాయ
సుందరచరణాయ నారాయణ
ఇందిరామందిరాయ ఈప్సితఫలదాయ
చందనాదిగంధితాయ నారాయణ

3. గురుతరకరుణాయ గోకులభూషణాయ
పరిజనపాలనాయ నారాయణ
నిరుపమసుందరాయ నీలమేఘప్రభాయ
పరమపురుషలక్షణాయ నారాయణ

4. నవపల్లవకరాయ నవమణిభూషితాయ
కవిజననాయకాయ నారాయణ
అవనీవల్లభాయ ఆశ్రితవత్సలాయ
శివనారాయణతీర్థ సంసేవితాయ

తా. తామరపద్మములబోలు కన్నులుగలట్టియు, సమస్త నరలోక హితము జేయుట కొరకు, మానవలోకమందు బుట్టినట్టియు, శరత్కాల చంద్ర ముఖముగల్గినట్టియు, నూరుమంది మన్మథులతో సమానరూపము గల్గినట్టియు, మీరిన కరుణ గల్గినట్టియు. నంద యశోదలకు కుమారుడైనట్టియు హిమవత్ సమానమగు ధైర్యశాలియైనట్టియు, సౌందర్యయుతమైన పాదములు గల్గినట్టియు దేవికి గృహమైనట్టియు, భక్తుల కోరికల నిచ్చునట్టియు, మంచిగంధము మున్నగు ... ములవంటి వాసనగలట్టియు, గొప్పదయగల్గినట్టియు, గోకులమునకు అలంకార మైనట్టియు, భక్తజనులను పాలించుచున్నట్టియు, సాటిలేని సౌందర్యముగ ... నీలమేఘమువంటి కాంతిగల్గినట్టియు, పరమేశ్వరుని దివ్యచిహ్నములు గ... లేతచిగుళ్లవంటి హస్తములు గలినట్టియు, వజ్రవైడూర్యాది నవరత్నములచే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

...న భూషణములు ధరించినట్టియు, కవీశ్వరులగు విద్వజ్జనులకు నాయకుఁడవైనట్టియు, ...హాదేవికి నాథుఁడైనట్టియు, ఆశ్రితులయెడఁ బ్రేమగల్గినట్టియు, నారాయణతీర్థయతివరునిచే ...వింపఁబడుచున్న బలభద్రానుజుఁడవైన ఓస్వామీ! నీకుగల్యాణమగుఁగాక"

౧. ఇత్యేవం గోకులపురవరనార్యః వాసుదేవ ముకేశజగతా
మాదికర్తారం నారాయణ మవతీర్ణ మజానంత్యః విష్ణుమా
యాపిమోహితాః మానుషశిశు మివ మత్వా తస్యాయు
రారోగ్యైశ్వర్యాభివృద్ధయే కృతస్వస్త్యయనాః తతోన్య
మివ నారాయణం ప్రార్థయామాసుః. ప్రాగేవ వాసుదేవ
సంకర్షణాఖ్యో రోహిణేయో గోపీభి స్సంవర్ధిత స్తత్రవిహ
రతిస్మ.

తా. ఈ విధముగా ఆగోకులనగరమందున్న స్త్రీలెల్లరు జగత్కర్తయగు శ్రీమ...న్నారాయణుఁడే తన మాయా మోహితులగు యీమానవ శిశురూపముగా జన్మించె ...ని ఆతనికి ఆయురైశ్వర్యాభివృద్ధికై స్తోత్రపూర్వకమగు మంగళములు పాడుచుం ...రి. అంతకు పూర్వమే సంకర్షణాఖ్యచే వసుదేవుని భార్యయగు రోహిణీదేవి గర్భ...మందు నుదయించి యశోదాగృహమందు అభివృద్ధినొందుచుండెను.

—◆ గర్గాచార్యులు బాలురకు నామకరణము సేయుట. ◆—

...థ గర్గాచార్యాగమనమ్ —

౨. మధ్యమావతీ రాగము - ఆదితాళము.

నిర్గతమోహతిమిరో నిర్మలమానసో నిత్యం
స్వర్గాపవర్గానికారీ గర్గాచార్యో విరాజతే

౧. గర్గోపి నిర్గతమోహతిమిరపటలో దివ్యదృష్టి స్తయో ర్బల
భద్రకృష్ణనామనీ నందేన కిల కారయామాస.

తా. మాయామోహములనుఁ జయించినవాఁడును, ఎల్లప్పుడును నిర్మలమైన ...స్సుఁగలవాఁడును, పూర్వజ్ఞాన మహిమగల గర్గాచార్యులు నందుని గృహమునకు ...చెంచి ఈశిశువులయొక్క మహిమ నెఱింగినవాఁడవుటచే బలభద్ర శ్రీకృష్ణ నామ ...లీయుర్వరకొసంగెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. కంసేన ప్రేరితా కాచిత్పూతనా శిశుఘాతినీ,
కృష్ణం స్తనంధయం మత్వా తస్మై స్తన్యవిషం దదౌ.
తద్భావం సర్వవిద్ జ్ఞాత్వా స్తన్యపానమిషేణ తామ్,
జఘాన సా పతద్భూమౌ దర్శయంత్యాసురీం తనుమ్.
తతో దృష్ట్వా జగన్నాథం గోపబాల మివ స్థితమ్,
చక్రుస్స్వస్త్యయనం తస్య గోపగోప్యోఽపి తం జగుః.

తా. కంసునిచే ప్రేరేపింపఁబడి బాలురను జంపితినియెడు పూతనయను రాక్షసిస్తన్యము వలన కృష్ణుని జంపు తలఁపుయత్నముతో దనస్తనములయందు విషము ధరియించికొని సుందరమగు రూపముతో నందుని గృహమునకు వచ్చి శ్రీకృష్ణునకావిష దుగ్ధములం గుడుపుటలో సర్వజ్ఞుఁడైన యాభగవంతుఁడా సంగతి నెఱింగి స్తన్యములకు మారుగా నారాక్షసి ప్రాణములంగొనియెను. అంత నాపూతన స్త్రీతనమగు రాక్షసి రూపముతో నేలంగూలెను. ఆవిషయమంతయు వచ్చుటంగల గోపగోపికలుఁజూచి భయాశ్చర్య యుక్తులై బాలుని కావిపత్తును తప్పించినందులకు నెన్నటికిని అట్టి యాపదలు రాకుండుటకును భగవంతుని స్తుతియించిరి.

౹౹ నాదనామక్రియారాగము - జంపెతాళము.

ప. మంగళాని తనోతు మధుసూదన స్సదా
గంగాధరోఽపి తవ సాపి గంగా

అ. శృంగారవారిధే శ్రీవత్సకౌస్తుభా
లంకార శిశుభావ భయవిభంగ

1. అస్తు తే భద్ర మిహ దుస్తరభవాంభోధి
విస్తరభయాపహార వస్తుసుఖద
కస్తూరికాతిలకవిస్తీర్ణఫాల జగ
దస్తితాపాదక సదాస్త్రరహిత

2. అక్షీణసంపదిహ రక్షతు ధరేయ మథ
శిక్షతు హరిస్తవ విపక్షనిచయం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దక్షిణామూర్తి రపి దాక్షిణ్య మావహతు
వీక్షితాం త్వాం సకలసాక్షి సదయం

౩. దుర్గాణి వారయతు దుర్గా సరస్వతీ తే
భర్గోఽపి భర్జయతు పాపవర్గం
సర్గాదిసకలసంసర్గసాధక మిహా
మార్గస్సదాఽవతు త వాపవర్గం

4. పరిపూర్ణబోధరస పరిపంథిహార సరస
నిరవధికసంపదం దిశతు భూమా
విరచిత మిదంతు శివనారాయణానంద
తీర్థేనపరమపురుషార్థ ఫలినా

తా. సర్వమంగళ స్వరూపుడైన మధుకైట భాది రాక్షససంహార కుఁడగు శ్రీహ
రియును, గంగను ధరియించిన శివుడును, సర్వకలుష హారిణియగు గంగాదేవియును,
ఎల్లప్పుడును నీకు శుభము లొసంగుగాత. శృంగార రసమునకు సముద్రమువంటి
వాఁడవును శ్రీవత్సమనియెడు చిహ్నముచేతను కౌస్తుభ మాణిక్యముచేతను అలంకరిం
పబడిన వక్షముఁగలవాఁడా! మానవ బాలుని రూపము నొంది పాప భయరహితుఁడవై
న ఓస్వామీ! నీకుకళ్యాణమగుగాత. దాటశక్యముగాని సంసార సాగరమువలని భీతిలేని
మార్గమునిచ్చెడువాఁడును, కస్తూరీతిలకము ఫాలమందుగలవాడును, జగత్తు లన్నింటిని
బోషించుచున్న పరమేశ్వరుడు నిన్ను నిరంతరము రక్షించుగాత. కొదువలేని సర్వసంప
దయుక్తమైన భూదేవి నిన్ను నిత్యము బోషించుగాత, నీకు విరోధులగు వారలను శ్రీ
హరి సంహరించుగాత! దక్షిణామూర్తియనే పరమేశ్వరుఁడు నీయెడల దాక్షిణ్యము
చూపుగాత! సూర్యభగవానుడు పూర్ణమైన దయతో నిన్ను జూచుగాత! నీకుఁగల్గిన
అసాధ్యములను దుర్గాదేవియును వాణిదేవియును వారింతురుగాత! నీపాపములను
ఈశ్వరుఁడు నివారించుగాత! ప్రపంచ సంబంధమగు సర్వసాధనములయందును నీకు
నసాధ్యము లేకుండునటుల గృహ్య దేవత యెల్లప్పుడును సహాయమై యుండుగాత!
నీకు అనుకూలమైన జ్ఞానము నొసంగి విఘ్నములను శత్రువులఁ దొలఁగించి రసయుక్త
మగు పరిపూర్ణసంపదలను భగవంతుఁ డొసంగుగాత! ఇట్లు పరమపురుషార్థమును
శివనారాయణ తీర్థులవారిచే సూచింపబడెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గ. సా ఖలు నందగోపమహిషీ యశోదాఖ్యా సకలలోకాధార మనాధార మపరిమితమహిమాన మ ప్యాత్తమహిమాన మవకల్ప్య స్వాంక మారోప్య విద్యుత్పుంజమధ్యాభివ్యక్త నూతనజలధరవద్విద్యోతమానం శ్రీకృష్ణం కరకమలాభ్యాం ముఖాభిమర్శనం కృత్వా భూతితిలకకరణాదినా ప్యాశీర్భి స్సంవర్ధయామాస

తా. యదుపుంగవుఁడగు నందుని భార్యయైన యశోదాదేవి సర్వలోకములకు నాధారుఁడైనవానిని ఏఆధారములేనివానిగాను, పరిమితములేని మహిమలతోఁ గూడి యున్న వానిని మహిమా విహీనుని గాను, ఆబాలుని దలచికొని తన తొడలపైఁ గూర్చుండబెట్టుకొని మెఱుపుల సముదాయముతో గూడియున్న నూతనముగా పాకిన నీలమేఘ కాంతులొప్పియున్న ఆబాలునికి నవరత్న కీలితములైన ఆభరణములు లలాటమందున పీడాపరిహారార్ధమై విభూతి రేఖయును హస్తములయందు బాహువులయందు వక్షముయందునను పూర్వాచార ప్రకారముగా. మంత్రపూరితములగు రక్షబంధములొనర్చి మంగళాశీర్వాదయుక్తములగు పాటలుఁ.బాడుచుండెను.

శ్లో. నిహతే శకటే పద్భ్యాం తృణావర్తేచ మర్దితే,
కృష్ణేన విష్ణునా సోఽయం స్వస్థః క్రీడతి బాలవత్.

గ. అథ జానుచరాభ్యాం రామకృష్ణాభ్యాంసహాయశోదాయా ఆగమనం గీయతే—

తా. ఒకానొకప్పుడు కంసప్రేరితుఁడైన యొక రాక్షసుడు పెద్దబండియై వచ్చి నందునియింట బాలుఁడైయున్న శ్రీకృష్ణుని జంపుటకై పైకిఁ దొర్లబోవ వాని నొక్కతన్ను దన్ని తూలునట్లొనరించెను. మఱియొక సమయమున యీకృష్ణుఁ డాడికొనుచుండగా తృణావర్తుడను యొక రాక్షసుఁడు సుడిగాలి రూపమునవచ్చి యీబాలుని వియన్మార్గమునగా నెత్తికొని పోవ వాని కంఠమునుంబట్టి నేలకుం గొట్టిచంపి యథాప్రకారముగా చెలికాండ్రతోఁ గలిసి తాను మహావిష్ణువైనను బాలక్రీడలచే రామకృష్ణు లిర్వురును యశోదాదేవిచే మనన్నలం బొందుచు సామాన్యులవలెనే ఆనందించుచుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౭. ద్విజావంతీ రాగము - ఆదితాళము.

నందగేహినీ మందకామినీ
సుందరాననా యశోదా సురమోహినీ
నందితామరీ నీలకబరీ మందం
మంద మాయాతి మధురభాషిణీ
లోకనాయకం యోగితారకం
బాలక మథ యాతి భగవంతం కృష్ణం
అంబుజాననం అబ్జలోచనం
కంబువర్ణమపి శ్రీ రామనామానం

తా. అట్టి మహనీయ లోకనాయకుఁడైనట్టియు, యోగిజనులకుఁ గన్పడువాడును బాలుఁడై యున్న భగవంతుండగు శ్రీకృష్ణుని యొక్కయు చంద్రునివంటి ముఖమున్ను, కలువలవంటి నేత్రములుఁ గలిగి తెల్లనగు శంఖమువలె ప్రకాశించెడు శరీరము గల బలరామ మూర్తియొక్కయు. సుందరమగు మధుర భాషణములను (చెప్పు ముద్దుమాటలను) వారియొక్క భాగ్యమును పొందినదియును, సౌందర్యమైన ముఖముఁ గలదియును, దేవతలచేత మోహింపదగిన చక్కదనము గలదై, ఆదే వగణముచే ప్రార్థనలంగొనదగిన నీలమణితో సమానమైన జడముడిఁగల యశోదాదేవి మిక్కిలిగా నానందించుచు నాబాలుర ననుసరించి తిరుగుచుండెను

అథ యశోదాసుత మాహ —

ద్వి సకలలోకాధార సచ్చిదాకార
ప్రకటితాగమజాల షడ్వర్గిలోల
అగణిత గుణగ్రామ ఆత్మాభిరామ
మృగమదాంకితఫాల మిత్రానుకూల
ఖగరాజవాహన గతభవమోహ
నగరాజవరధీర నానావిహార
వికచవారిజనేత్ర విస్ఫురద్గాత్ర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శకలితాసురజాల	శాంత్యైకమూల
భగవన్భయాపహార	భక్తమందార
నిగమశీర్షారామ	నిత్యాప్తకామ
సకలసన్నుతగుణ	సాధుసంత్రాణ
మకరధ్వజాకార	మంజుళహార
కలితకౌస్తుభశోభ	కాలమేఘాభ
బలభద్రకృతఖేల	బాలగోపాల
మదనగోపాల సర్వ	మానితశీల
ముదమేహి దేహిసుత	మునిబృందవంద్య
సారసాక్ష ముకుంద	సచ్చిదానంద
తీరనారాయణ	తీర్థసుగీత

తా: బలభద్రునితో గూడి ఆడుచుండెడి పరమాత్ముండగు శ్రీకృష్ణునిఁ గా ఆనందముతో నిట్లుగొనియాడుచుండిరి. సకల లోకములకు నాధారుఁడవును నిర్మల ఆనందస్వరూపుఁడవును వేదములచేత గొనియాడఁబడెడువాఁడవును, లక్ష్మీదేవియొ మనస్సునుఁ జలింపజేసెడువాడవును, లెక్కింపఁగూడని కలిగినట్టి సుగుణముల కాలవా వాడవును, సమస్త హృదయములయందు సంచరించువాడవును, కస్తూరి తిలకము ప్రకాశించుచున్న లలాటముఁగలవాడవును, నీయందు భక్తిగల హితులకు ననుకూ వును, గరుడవాహనము గలవాడవై సంసారమోహమువలన రాబడిన పాపము సంహరించిన వాఁడవును హిమవంతునితో సమానమగు స్థైర్యముఁగలవాడవును, సమ లోకములయందున విహరించెడు వాఁడవును. వికసించిన తామరపద్మములవంటి వి మగు కన్నులుగలవాఁడవును, ప్రకాశమానమగు శరీరము గల్గినవాఁడవును, దుర్మా లగు రాక్షసులను సంహరించినవాఁడవును, శాంతమునకు ముఖ్యకారణుఁడవును, ఈఁడవై సమస్తభయములనుఁ ద్రుంచెడువాఁడవును, భక్తజనులపాలిటి కల్పవృక్ష పంటివాడవును, వేదములయొక్క అగ్రభాగములయందు నున్నవాడవును, ఆర్త భక్తుల కోర్కెల నిచ్చెడువాడవును, నుతింపదగిన గుణములు గలవాడవును, భక్తజన కాధారుఁడవును, మన్మథునితో సమానమగు స్వరూపము గలవాడవును, సుందరము న పుష్పహారములచేతను కౌస్తుభ మాణిక్యముచేతను ప్రకాశించు వక్షభాగము గలవా వును, నీలమేఘ కాంతిగల దేహముఁగలట్టియు, బలభద్రునితో నాడుచుండెడు బాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వసు గోపాలా! మన్మథాకారమైన గోపాలుడా! యోగ్యమైన చర్యలుగలవాడవై మాకందరికి సంతోషము నిచ్చెడు ముద్దులబాలుడా! మునిసముదాయముచే బ్రార్థింపబడు పద్మలోచనా! మహానంద స్వరూపా! బుద్ధిమంతుడగు నారాయణ తీర్థులవారిచే గొనియాడబడుచుండెడు నారాయణమూర్తీ.

శ్లో. జానుభ్యాం పాణిపద్మాభ్యాం వ్రజంతం నందనందనమ్.
ఆనందయంత మబలాస్సబలం పరమం జగుః

తా. ఇట్లు నంద నందనుండగు శ్రీకృష్ణుడు పాదములు మోకాళ్ళు నేలమోపి దోగాడుచు బలభద్రసహితుడై యాడుచుండఁగా జూచుచున్న గోపిక లెల్లలు నిట్లు ఆనందముతో పాడుచుండిరి.

౮. మోహన (నవరోజ్) రాగము - చాపుతాళము.

ప. మాధవ మాధవ కృష్ణ మంగళాలయ శ్రీకృష్ణ
అ. సాధకఫలద కృష్ణ సబల శ్రీకృష్ణ

1 నందనందన ముకుంద సుందర ముఖారవింద
నందితగోపి కాబృంద నతజనానంద
ఇందిరాహృదయానంద ఇందువదన గోవింద
మందరధర సునంద వంద్య సానంద

2 దివ్యకస్తూరీతిలక దీనజన పరిపాలక
భవ్యయోగిభయవారక భక్తోద్ధారక
అవ్యభూతిదాయక అగణితలోకనాయక
నవ్యనవనీతరసిక నంద బాలక

3 చారునూపుర కోమల చరణ బాలచాపల
సరససద్గుణజాల సంగీతలోల
నీరదనీల నిర్మల నిత్యశుద్ధాగమమూల
నారాయణతీర్థపాల నత జనాలోల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఓసంవత్సమేతుండవగు కృష్ణా! సర్వమంగళముఖవ నాటపట్టగులక్ష్మి కి నాథుడైన శ్రీమన్నారాయణుడవునగు నీవు భక్తవరుల కోరిక లొసంగుటకై దున్నితో గూడి నందునికి కుమారుడవై సుందరమైన ముఖపద్మము గల్గి గోపికల నుతియింపబడుచు భక్తుల నానందింప జేయుచున్న లక్ష్మీదేవి హృదయాలంకా గువాడా! చంద్రునివంటి ముఖముగల శ్రీమన్నారాయణ మూర్తీ! మందరా ధరించినవాడా! సనకసనందనాది మహాత్ములచే నుతియింప బడుచున్న ఆనం రూపము గలవాడా! దేదీప్యమానమగు కస్తూరీతిలకముచే బ్రకాశించెడు ము గలవాడా? దీనులను పాలించెడువాడా! గొప్పయోగపురుషుల భయములను నివా చువాడా! భక్తజనుల నుద్ధరించువాడా! నాశనములేని సంపదల నిచ్చెడువా సమస్తలోకములకు నాథుడైనవాడా! మృదుమధుర యుక్తమగు వెన్నను భక్షించె వాడా! నందుడను గోపరాజుకు కుమారుడైనవాడా! సుందరమైన అందెల తోగూడిన పాదములు గలిగి బాలక్రీడ లొనర్చెడువాడా! రసయుక్తమగు యో గుణములచే నొప్పియున్నవాడా! గానమందు మహాప్రీతిగల్గినవాడా! నల్లమేఘ వంటి నిర్మలమగు దేహముగల్గి నాశనరహితములగు వేదములకాధారమై నారాయణ లనియెడి భక్తునివహులకు నానందించువాడా!

శ్లో. ఇతస్తతస్సంచరంతం జగన్మోహనవిగ్రహమ్,
కరాభ్యా మథ జానుభ్యాం లాలయంతి వ్రజాంగనాః

తా. ఈమోస్తరుగా జగన్మోహనాకారుడయి హస్తములతోను మోకాళ్ల తో గాడుచున్న శ్రీకృష్ణుని అచ్చటంగల గోపిక లెల్లరు మహామోహితులై లా మొనర్చు చుండిరి.

రా. యదుకులకాంభోదిరాగము - ఆదితాళము.

ప. ఏహి ముదం	దేహి శ్రీ	కృష్ణ కృష్ణ
పాహి గో	పాలబాల	కృష్ణ కృష్ణ
1. నందగోప	నందన శ్రీ	కృష్ణ కృష్ణ-యదు
నందన	భక్తచందన	కృష్ణ కృష్ణ
2. కలభగతిం	దర్శయ శ్రీ	కృష్ణ కృష్ణ - తవ
కర్ణా	చలయ శ్రీ	కృష్ణ కృష్ణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3 ధావ ధావ మాధవ శ్రీ కృష్ణ కృష్ణ - నవ్య
నవనీత మాహార శ్రీ కృష్ణ కృష్ణ
4 విక్రమబలం దర్శయ శ్రీ కృష్ణ కృష్ణ - విధి
శక్రాది సన్నుత శ్రీ కృష్ణ కృష్ణ
5. భవ్యనట నం కురు శ్రీ కృష్ణ కృష్ణ - బల
భద్రస హోదర శ్రీ కృష్ణ కృష్ణ
6. చంచలమణి కుండల శ్రీ కృష్ణ కృష్ణ - చారు
చంపకనాసా మౌక్తిక శ్రీ కృష్ణ కృష్ణ
7. కుంకుమపం కిల దేహ శ్రీ కృష్ణ కృష్ణ - భక్త
శంకర చర , శ్రీ కృష్ణ కృష్ణ
8. సాధు సాధు కృత మిహ కృష్ణ కృష్ణ - లోక
సాధక హితాయ శ్రీ కృష్ణ కృష్ణ
9. నారదాది మునిగేయ కృష్ణ కృష్ణ - శివ
నారాయణ తీర్థవరద కృష్ణ కృష్ణ

తా. ఓశ్రీకృష్ణా! నిన్ను బ్రార్థించుచున్నాము. నీకు దాసులమై యుంటిమిటురమ్ము. గోవులబాలించెడు బాలుఁడా! నందయశోదలకుకుమారుఁడవై యదువంశమునందుఁబుట్టినవాఁడా! భక్తులపాలిటికల్పవృక్షమైనవాఁడా! ఏనుఁగుగున్నవలె నడచిరమ్ము. అదిగో, అచ్చట వెన్నముద్దయున్నది దానిఁ భక్షింపుము. నీబలపిక్రిమాది చర్యలకుబ్రహ్మేంద్రాది దేవతులు నుతింపుచున్నారు. బలభద్రునితోఁగూడికొని నీకర్ణముల యందునను చంపంగి పూవువంటి నాసికయందు సిరిగల మణికుండములును సుందరమైన మౌక్తికమణియును గలుగునట్లు నొక్కసారి భక్తులను సుఖము నిచ్చెడి పాదయుగముతో కుంకుమపువ్వు గలిపిన మంచిగంధమలందిన నీదివ్యదేహము మెఱయునట్లు నొక్కసారి నృత్యముఁగావించి మాహృదయానంద మొనర్పుము. నీవు విధాయకమైనపని సజ్జనుల మనంబులకానందము నొసంగుటయేగదా! నారదాది మహామునులచేఁ బ్రార్థింపఁబడి రక్షించువాఁడా! నారాయణ తీర్థులకు వరము లిచ్చెడువాఁడా!

శ్లో. విన్యస్యైకం భువి భువనభృత్పాద మేకం చ హస్తం
మాత్రాచాను ప్రణిహిత మథ స్వాదు హైయఙ్గవీనమ్,

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హస్తే గృహ్ణన్ సకలజగతాం సారభోక్తా ఽహ మాత్మే
త్యాచక్షాణో విహరతి జగన్మోహనో నందసూనుః

తా. నందునిపుత్రుడగు శ్రీకృష్ణుడు జగన్మోహనమైన రూపములో ఉ
చే నుట్టిపైనుంచబడిన వెన్నపాత్రను దొంగాడుచూవచ్చి యొక పాదమును యొ
స్తమును నేలమోపి రెండో హస్తముతో నుట్టిపైనున్న వెన్నపాత్రనందుకొని భ
చుండెను. దాని నాలోచింపగా శ్రీమన్నారాయణుడనగు నేను సమస్తభు
యందుంగల సారాంశమెల్ల నిట్లే భుజింపుచుంటినని దెల్పుచున్న వాడని తె
చున్నది.

౧. తథావిధ మిహగోపరమణీచిత్తమత్త మాతంగమహాసీయాలా
నభూతం శ్రీకృష్ణం నందగోపమహిషీ స్వసుతమివలాలయం
తీద మాహ.

తా. ఈవిధముగా నాటలాడుచు గోపస్త్రీలహృదయము లనియెడి మదపు
గులకు గట్టుగంబమైయున్న ఆదిపురుషుడైన నారాయణుని పుత్రునిగా భావి
శోదాదేవి ముద్దుమోహములనుం జూపుచు నిట్లనియెను.

౧౦. ఆనందభైరవీ (తోడి) రాగము - చాపు (ఆది తాళము.

ప. ఏహి ముఖం మమ దేహి-జగన్మోహనకృష్ణ మాం పా
అ. ఏహి సమాహితదీనజనావనమోహరహితమునిముక్తి వితర
1. కమ యకౌస్తుభ శోభ-కర కలితనవనీత ఘనాభ
సముదితగోకులకలభ-సర్వ సహమానయతివర్యసులభ
అమరేంద్ర వల్లభ అసురసుదుర్లభ-విమతమదవిభఙ్గవీరపద్మ
2. చరణజానుకరైరలంతే-బహు సంచరణేన గోపాల
కరధృతనవనీతకబళం తవ కర్దమంమాకురువిమలం
పరిపూర్ణనిజకామపాతకగణభీమ- వరనూపురాభరణవసుధ
3. కంకణకేయూరభూష-కనక కింకిణీకృతబహుఘోష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుఙ్కుమపఙ్కిలవేష-కుటిల కున్తళగోకులభూష
కిఙ్కరహుతకరకీర్తి సుధాకర మఙ్గళకరనారాయణతీర్థతోష

తా. ఓజగన్మోహనాకారుఁడవగు కృష్ణా! నాప్రార్థనవిని నన్నురక్షించుము. నిన్ను శరణమువేడిన దీనులరక్షించువాఁడవును. సమస్తసంసారసంబంధములఁ దొలగించువాఁడవును నిన్నుగూర్చి జపించెడు మునిశ్రేష్ఠులకు ముక్తి నిచ్చెడివాఁడవును, సుందరమైన కౌస్తుభమణిచే బ్రకాశించువాఁడవును, మృదుమధురములుఁగల వెన్నముద్దను హస్తమందునంగలవాఁడవునై నీలమేఘకాంతిచే బ్రకాశించుచున్న వాఁడవును, గోకులమందు సంతోషముతో విహరించుచుండెడు కుంజరగమనముఁగలవాఁడవై నిన్నుధ్యానించెడి మునులకు శులభుఁడవైనవాఁడా! రాక్షసులను సంహరించి దేవేంద్రుని రక్షించినవాఁడా! దుష్టజనులఖండించుటలో మహావీరుఁడైనవాఁడా! పద్మమయ్యెడి నాభిగాగలవాఁడా! చాలసేపటినుండి పాదములు మోకాళ్ళు హస్తములు నొచ్చునట్లాడుచుంటివి నీహస్తమందుఁ ధరియించిన పరిశుభ్రమైన వెన్నముద్దను బురదనుఁగానివ్వకుము. సమస్తకోరికలచేతను నిండినవాఁడవై పాపములను సంహరించినవాఁడవును. పాదములయందు అందెలును మువ్వలును కంఠహారములును కిరీటభుజకీర్తులయొక్క రాపిడిచే బంగరురవములుఁ జెలంగం జేయుచున్న ఆటలచే భూమికి నలంకారము నిచ్చుచున్నవాఁడా! కుంకుమపువ్వు మున్నగు సుగంధములచే నలంకరింపఁబడ్డవాఁడా! ఉంగరములుగా దిరిగి తుమ్మెదలగుంపువలెఁ బ్రకాశించు ముంగురులుంగూడిన లలాటముఁ గలిగి గోకులమునకు అలంకారమై నారాయణ తీర్థులను రక్షించెడు కీర్తిచేచంద్రుఁడవైన ఓకృష్ణా! యిటురమ్ము.

శ్లో. లాలయంతీ యశోదా సా నందస్య మహిషీ సుతమ్,
చరంతం కర్దమభువి త్వరయా జగృహే హరిమ్.

తా. ఇట్లు లాలించుచు ఆనందుని భార్యయగు యశోద బురదనేల నాడుచున్నతిన కుమారుఁడైన శ్రీకృష్ణుని బహుతొందరగా నేగి పట్టుకొనెను.

గ. అయం హి పరమాత్మాపరమప్రేమాస్పదతయా పరమానంద ఘనః-స్వభక్తానుగ్రహచికీర్షయా స్వేచ్ఛయాప్రాప్తగోపబాలకవిగ్రహః శనైశ్శనైః గోపబాలైస్సహ పద్భ్యామేవ సంచరన్ - అనంతకల్యాణగుణరత్న లీలాకల్లోలాస్పదతయా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అత్యంతసౌందర్యరసజలనిధి రపారకరుణాసుధానిధి రిహ
జయతి భగవాన్ నందకుమారః తస్య నవనీతచౌర్యాదిలీలా
సక్తస్య సబలస్య చోరశిఖామణేః ఆగమనం గీయతే

తా. ఈపరమాత్ముఁడగు యీబాలుఁడు లోకమందుఁగల సమస్త ప్రేమకు నెక్కుడగు ప్రేమనిచ్చుచు అత్యధికమగు ఆనందయుతుఁడై తనభక్తుల ననుగ్రహ బుద్ధితోఁ గూడినవాఁడై తన ఇచ్ఛామాత్రమున గోపబాలునిఁగా నవతరించి క్రమముగాఁ దోగాడుటమాని తన యీడువారింగూడి కొద్దికొద్దిగా పాదములు మోపి నడచుచు. అనంతకల్యాణ గుణరత్నాకరుండగు భగవంతుని యవతారమగుటం జేసి మానవబాలుఁడై జన్మించినను అఖండ సౌందర్యరాశియై తన యాకారమును జూపరుల కరుణానుధారస బింబమాయనం బ్రకటించుచు తనతోడి బాలురవెంబు చికొని వెన్న పాలు మున్నగు పదార్థములం దొంగిలించుటకు నారంభించెను.

౧౧. ముఖారిరాగము - ఆదితాళము.

ప. కృష్ణం కలయ సఖి సుందరం - బాల
అ. కృష్ణం గతవిషయ తృష్ణం జగత్ప్రభ-
విష్ణుం సురారిగణ జిష్ణుం సదా - బాల
1. నృత్యంత మిహ ముహు రత్యంత మపరిమిత
భృత్యానుకూల మఖిల సత్యం సదా - బాల
2. ధీరం భవజలధి పారం సకలవేద
సారం సమస్త యోగి తారం సదా - బాల
3. శృంగారరసభర సంగీతసాహిత్య
గంగాలహరీఖేల సంగం సదా - బాల
4. రామేణ జగదభి రామేణ బలభద్ర
రామేణ సమవాప్త కామేన సదా - బాల
5. రాధారుణాధర సుధాపం సచ్చిదానంద
రూపం జగత్త్రయ భూపం సదా - బాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

6. దామోదర - మఖిల　　కామాకరం ఘన
శ్యామాకృతి మసుర　　భీమం సదా - బాల
7. అర్థం శిథిలీకృతా　　నర్థం శ్రీనారాయణ
తీర్థపరమపురు　　షార్థం సదా . బాల

తా. ఓమిత్రులారా! మహాసుందరుడైన శ్రీకృష్ణునిజూచితిరా! ఈకృష్ణు సమస్త సంసారబంధములనుఁ బాపువాడునై జగత్తును సంతృప్తిగా నుద్భవింపంజేయుచు దేవశత్రువులగు రాక్షసుల శిక్షించువాఁడై తననృత్యమనెడు నటనమును మాటిమాటికిం గనుపరచుచు తమదాసులకు నానందము నొసంగుచున్న సత్యస్వరూపుడతఁడే సుమీ! ఈతడు మహాధైర్యము గలవాడై పాపసముద్రమును దాటించువాడు సమస్తవేదాగమముల యొక్క సారాంశమైన వాఁడును సమస్తమైన యోగములయందు నిపుణులగు మహామునులను తరింపజేయువాఁడును శృంగారరసముతో నిండియున్న సంగీతసాహిత్యములతోఁ గూడిన ప్రబంధార్థములనియెడు గంగాతరంగములయందు లీలలాడువాఁడును సర్వజగత్తులను బోషింప సమర్థతఁ గలిగిన జగములకు శుభకరుఁడైనట్టియు మహాబలయుక్తుడై కల్యాణవంతుడగు బలరామునితోడం గూడి సమస్తకోర్కెలం దీర్చుకొనుచు తనచక్కదనమును మోహించి చిన్నతనమునుండియు ముద్దుమోహములం జూపెడు మేనయత్తయగు రాధాదేవియొక్క యోగనగు అధరమందుంగల అమృత పానముచే నెల్లవేళలను ఆనందించుచున్నవాఁడును స్వర్గమర్త్య పాతాళములకుఁ బ్రభువైనవాడును సమస్తపుష్పమాలలచే నలంకరింపబడిన పొట్టగలిగి సకలకోరికలకు మాటపట్టయి నీలమేఘచ్ఛాయచే విరాజిల్లెడు శరీరముగలిగియు రాక్షసులైన శత్రువులకు భయంకరుడై గన్పట్టువాఁడును సమస్త కామితార్థాది చతుర్విధ ఫలపురుషార్థస్వరూపుడును సమస్తమగు అనిష్టములను బోఁగొట్టువాఁడునై నారాయణ తీర్థులకు పురుషార్థమైన వాడీతడే సుమా.

న ఖలు మహానుభావో లీలయా పరికలితాఖిలాండకోటి
బ్రహ్మాండనాయకో మధుసూదననామా వ్రజపురవరసుందరీ
పరివేష్టితో వశీకృతమహామాయోపిమాయాపరవశో బాలక
ఇవ లీలావినోదం దర్శయన్ - కలభగమనకలభాషణకమలే
క్షణమృదుమందహాసాదివిలాసైః నిజపరిజనానానందయన్ -
సకలలోకసంరక్షణే జాగరూకస్సన్ స్వకీయపరబ్రహ్మభావ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మనుసందధానో నందగోపమందిరే నందసూను రివ
విహరతిస్మ.

తా. సమస్తబ్రహ్మాండములును దన ఆటలలో బొమ్మరిండ్లోయనునట్లు రచేసిన మహానుభావుడగు పరమేశ్వరుడయ్యును మాయనవతీర్ణుండై యావృతుండగు గోపబాలుండై గోపస్త్రీలచే బరివేష్టితుండగుచు ఆగోపాంగనలయలకు లోనగువానివలెం దోచుచు వాండ్లతో లీలావినోదముగా క్రీడించుచు లో యేనుఁగువలె గమనమును కోకిలవంటి పలుకులును పద్మమాలికలనంపగిన పులును మహామృదుత్వమగు చిరునగవులును మున్నగు మోహనీయమైన చర్యలచే సమీపజనులను సంతసింపఁ జేయుచు తనకు ముఖ్యమగు వృత్తియైన లోకరక్షణమునుమంతయేని మఱపుఁగొనక తన సర్వేశ్వరత్వమునుంజడనీయక యే! నందునిబాలుఁడై వర్తించుచుండెను.

శ్లో. వ్రజభువినందకుమారే వ్రజ బాలబృందకుముందపూర్ణేన్దో,
విహరతి తస్యచరిత్రం వ్రజపురనార్యో జగుర్యశోదాగ్రే.

తా. గోపబాలురనియెడి కలువపుష్పములకు పూర్ణచంద్రునివలె సంతోషమిచ్చుచున్న యానందకుమారుఁడగు శ్రీకృష్ణుఁడు తన యీడుబాలురతో గూడి చేయుచున్న దుండగపు చేష్టలెల్లను ఆయూరంగల గోపకాంతులెల్లరు యశోదతో నిట్లు విన్నవించిరి.

౧౨. కేదారగౌళరాగము - ఆటతాళము.

ప. కలయ యశోదేతవ బాలం ఖలబాలకఖేలనలోలం
1. అపహృతబహుతరనవనీతం అనుపమలీలానటనకృతం
కపటమానుషబాలకచరితం కనకకందుకఖేలననిరతం
2. పథిపథిలుంఠితదధిభాండం పాపతిమిరశతమార్తాండం
అధిబలోద్ధృతజగదండం ఆనందబోధరస మఖండం
3. మల్లబాలక ఖేలనచతురం మనసిజకోటిలావణ్యాధరం
కల్యాణగుణనవమణినికరం కమనీయకౌస్తుభ మణిశేఖరం
4. నవనీతచోరబాలక చరితం నందాదివ్రజపుణ్యతరుఫలితం
ధ్రువపదఫలమేత దతిలలితం భువినారాయణతీర్థయతిభణితం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఓ యసోదాదేవీ! నీకుమారుడు దుష్టబాలురతో నాటలాడుచు మాయిం
డ్లలోనున్న వెన్న యంతయు దొంగిలించికొనిపోయి ఉపమించుటకు తరముగాని ఆట
లాడుచు బంగారు బంతులతో నెల్లప్పుడును నాడుటంజేసి నీతనిఁజూడగా సామాన్య
మనుష్యునిగాఁ దోచడు. శ్రీమన్నారాయణుఁడే కపటవేషముతో బుట్టిన మానవబాలు
నిగా గనబడుచున్నాఁడు. మాటిమాటికి మా పెరుగుకుండలన్నియుం బగులగొట్టినను
ఈతని నేమని దండించుటకును ఈతని జూడఁగా పాపములను చీకట్లను బోనడంచెడు
సూర్యుని భాతినిం దోచుచుండును. యింకా మహాబలయుతుడయిన వరహామూర్తి తన
కోఱలయందు జగత్తును ధరియించినట్లు గన్పట్టుచుండును. ఆనందరసము నాతనిగాం
చి నప్పుడెల్లను మాకునఖండము గా బొడముచుండును. తానతిమృదువగు అంగములతో
కోటిమన్మథ స్వరూపుఁగా నున్నను మహామోటువాండ్రైన జట్టీలతో పట్టుబట్టి గెల్చు
చుండును. శుభకరమగు గుణములచే నికరమైన మాణిక్యమువలె నుండుటచే కౌస్తుభా
లంకారుడగు నారాయణుఁడుగా దోచుచున్నాడు. వెన్నదొంగయగు నీబాలుని చరిత్ర
ము నాలోచించగా నందుడు మున్నగు యాదవప్రముఖుల పుణ్యమనెడు వృక్షమున
పండిన మధురఫలమని జెప్పవచ్చును. మోక్షాపేక్షకులకు నిశ్చలమైన స్థానమీతడే అ
యినట్లీతని చరిత్రయేఁ జెప్పుచున్నది. నారాయణ తీర్థులకు భూమియందుగల పట్టు
గొమ్మ యీతఁడే.

౧. అయి సఖి యశోదే - తవ తు యశోదాత్వ మన్వర్థయన్-భగ
వాన్ గోపబాలపరివేష్టితో - బలభద్రసహాయః - తత్రతత్రా
సక్యసంస్పర్శోన్నతగృహనిబద్ధేషు శిక్యేషు సంచితగోరస గ్ర
హణోపాయానభిజ్ఞాన్ గోపబాలాన్ ప్రతి - తదుపాయనిచయ
మాచారత శ్శిక్షయన్ - ఆరురుక్షూని వారూఢ యోగీ -
తత్రత్యదధిదుగ్ధనవ. తాదిక మాకంఠ మాపియాన్యా నపి
పాయయన్ - తత్రత్యగోపబాలబిడాలాదిభ్యోనిక్షిపన్- క్వాపి
క్వాపి కరపల్లవకలితవేత్రాదినా విరచితశిక్య భాండవివరాన్ని
స్సరంతీర్దుగ్ధదధిధారాః-స్వయంపిబన్న న్యానపి పాయయన్ -
భాండాని చా స్ఫోటయన్ - విశ్వాత్మా నిత్యసిద్ధవిపులతరప
రానందరసతృప్తోపి స్వేచ్ఛయా పరిగృహీ తమూర్తిమత్తయా
గోరసపరితృప్తః స్వయ మన్యాంశ్చతర్పయన్ - ముఖ్యప్రాణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఇవ వాగాదీ న శ్రాంతో విశ్రాంతిస్థాన మితరేషాం నిజాన్ను
స్నహా సానంద మిహా విహరతి నందసూనుః

తా. ఓసఖీ! నీకు యసోదయను నీపేరు చక్కగా సార్థకమునకుఁ దెచ్చె (యశోదయనగా కీర్తినిచ్చునది) అట్టి దివ్యనామమునకు అనర్థమునీకొడుకుగలుఁగఁజే చున్నాడు. ఏమనగా యాదవబాలురను వెంటబెట్టుకొని తన అన్నయగు బలభద్రు సహాయ్యముఁ జేసికొని యాదవుల యిండ్లలలో బ్రవేశించి అందుఁడు పాలు పెరుగులను దొంగిలించుటలో మహాయోగి తమ శిష్యులకు పరతత్వ బోధామృతము పానముజేయించునట్లుగా నాబాలురకెల్లను పాలు వెన్న పెరుగులతో నిండియు కుండలుఁగల యుట్లు తమకందకయున్నను అందునట్లు నొకని నెక్కించుట మున్న సాధనములచే నందకొని కంఠపూర్తిగాఁ ద్రావి ఆబాలురకును అట్లునేఁ ద్రా యింకను మరికొన్ని చోట్లనుట్లపైనున్న చట్లకుఁ గర్రతో రంధ్రములువైచి అం జారెడు పాలు పెరుగలను దోయిళ్ళందాని ఆబాలురచేఁ ద్రావించి తునకాకును బగులఁగొట్టి పోవుచుండును. దీని నాలోచించగా నిత్యానందరసామృత పానమొన చుండెడి ఆదినారాయణుండు తమ ఆశ్రితులకుఁగూడ నాయానందామృతమందే సంగుం గావున నట్లే నీకుమారుఁడును తన సహచరులగు బాలురకుఁగూడ తాము వించు గోరసామృతమునే యిచ్చుచున్నట్లు వెల్లడగు చున్నది. ఇదియు నుంగాక డను భగవత్ప్రీతినిధి తనతో పాటుఁగా సర్వేంద్రియములకును అన్నపానీయా మలచే నెట్లు తృప్తినొందించునో అట్లనే తనతోనున్న బాలురనుగూఁడ దృప్తి దించు చున్నాడు.

శ్లో: వీథ్యాంవీథ్యాం వ్రజభువి సుఖం సంచరంతం ముకుందం
మధ్యేమధ్యే ఘృతదధిపయః పాయయంతం పిబంతత్,
బుద్ధా బుద్ధా వహామహా మితి స్వాంత మాభాసయంతం
భూయోభూయః సుత మనునయంత్యాహచేదంయశోదా.

తా. ఆగోకుల మందుంగల ప్రతివీధియందునను యీప్రకారముగా శ్రీకృ డు మధ్యమధ్యను గోపగృహములలోఁ జొరబడి నెయ్యి పెరుగు పాలు మొదలగు భక్షింపుచు తోడిబాలురకు భక్షింపజేయుచు సుఖముగా పంచరించు సమస్త యందుంగల సాక్షిస్వరూపము నేనే యను మహాత్ముని తనకు కుమారునిగా భా యశోదయిట్లు బిలుచుచుండెను,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧౩. కాంభోదీరాగము - చాపుతాళము.

ప. ఆయాహి మాధవ మాధవ - హే కృష్ణ - ఆయాహి

1. సంగవసమయేఽతీతే సవితరి మధ్య మాగతే
మంగళాచారోచితే త్వయి
అంగజసలిలావృతే అధిక శ్రమసంయుతే
ఆంగజ ఖేలనై రలంతే

2. చంద్రమండలసమానచారుదధిఖండఫేన
సాంద్రనవనీతాద్యాహారం
మందిరే మమ గృహాణ మంజునూపురాభరణ
సుందర సుఖయ సాదరం

3. పల్లవా దతికోమలపాదపంకజయుగళ
మల్లి కాజాజిసుగంధిత
ఫుల్లపంకేరుహదళభూరినేత్ర సుకపోల
వల్లవీమానసాలంకార

4. ఆలోలమణికుండల అనవద్యమౌక్తికజాల
బాలభావ - ఖేలనలోల
నళినసుందరనాభ నవనీతాహారవిలోభ
నారాయణతీర్థసులభ

తా. ఓలక్ష్మీనాథ స్వరూపుఁడవగు కృష్ణా! యిటురమ్ము నాయనా! ఉదయ కాలముదాటి సూర్యబింబము ఆకాశమధ్య గతుఁడగుచున్నాడు. శుభాచారములుఁ గల నీవు (పరిశుద్ధముగా స్నానాలంకారములతోనున్న నీవు) నీదేహమంతటనుఁ జమటలు గ్రమ్ముకొని చాలాఆయాసపడుచుంటివి. ఇంతటితో నాటలంజాలించి రమ్ము. చంద్రమండమువలెఁ బ్రకాశించుచున్న పెరుగు గడ్డయును దాని మీఁగడయును స్వచ్ఛమైన వెన్నయును సిద్ధపఱచియుంటిని వానినిం దినుటకు గృహమునుఁగూర్చి నీపాదములయందుఁగల సుందరమై మణియుక్తములైన ట్టిబంగారు అందియలు మ్రోయునటుల సుందరగమనముంజూపి నన్నాదరించుము. లేతయగు నెట్టిని చిగుళ్ళవంటిపాద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ము లనియెడి పంకజములుఁ గలవాఁడా! మల్లి, జాజి, మొదలగు పుష్పగంధ ... గూడిన వికసితపద్మములతో సమానమగు విశాలనేత్రద్వయముఁ గలిగి సుం... జ్రిములవంటి చెక్కిళ్ళతోఁ గోపస్త్రీల మనస్సులకు అలంకారమైనవాఁడా! ... చున్న మణికుండములును నాసాగ్రముక్తామణియును మాణిక్యహారాదులుఁ ... రూపుఁడవై బాలురతోఁ గ్రీడించుచున్న పద్మమువంటి సుందరముఁగల నా... డిన కృష్ణా! వెన్నఁ దినుటయందఖండ ప్రీతిఁగలిగి నారాయణ తీర్థుల ... వాఁడా యిటురమ్ము.

శ్లో. ఇత్యేవం ప్రార్థయంతీ సా గోవిందం నందనందనమ్,
యశసా పూరయంత్యేషా యశోదా సా నయద్గృహమ్

తా. ఆగోవిందుఁడైన నందనందనుని ఈప్రకారముగాఁ బిలచి యశో... పూర్వకముగాఁ దన గృహమునకుఁ దోడుకొనివచ్చెను.

శ్లో. ఆనీయ స్వగృహం బాలం సబలం బాలవత్సలా,
నీలమేఘనిభాకారం యశోదా సమతోషయత్.

తా. నీలమేఘముతో సమానమగు చాయగల ఆకృష్ణుని బలరామ... యసోద మహాప్రేమతోఁ బిలిచికొని తన యింటఁ బ్రవేశపెట్టి మధుర... చేఁ దృప్తినొంగించి సంతోషించుచుండెను.

యమళార్జున భంజనము.

శ్లో. కదాచి దాద్ధత్య మనంతవీర్యే
హఠా విలోక్యాప్రతిమం యశోదా,
బబంధ దామ్నా త్రమ శేషబంధు
ములూఖలే బాలవిలాసలోలమ్.

తా. ఒకానొకనాడు మహాబలసంపన్నుఁడగు శ్రీకృష్ణుఁడు చెప్ప... గములను తనబాల క్రీడలయందుఁ జేయుచుండుటచిని అతనిని లోకబంధు... తెలియక నెచ్చటికిం బోకుండునటుల నాయసోదాదేవి రోటికిం గట్టివై...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. ఆకృష్యోలూఖలం తస్మాద్యమళార్జునమధ్యగః,
బభంజ బలవాన్ కృష్ణస్తావర్జునతరూ హరిః

తా. ఇట్లు రోటికిం గట్టబడిన శ్రీకృష్ణుఁడా రోటినీడ్చికొనుచు నాసమీపమునంగల జంటగాఁ బెరిగిన మద్దిచెట్ల నడుమనుంచి తనబలముంజూపుచుం బోవ నా మద్దులు మూలములతోఁ గూడఁగూలెను.

శ్లో. నారదమునివరశాపాద్యమళార్జునవృక్షభావమాపన్నౌ,
యక్షసుతౌ నవిచిత్రం దామ్నా బద్ధోఽప్యమోచయద్బంధాత్.

తా. నారదుని శాపముచే నలకూబరుఁడు మణిగ్రీవుఁడు అను యక్షకుమారు లిద్దరు మద్దిచెట్లుగాఁ బెరిఁగి యుండిరి. ఇప్పుడీ రోటికిం గట్టఁబడిన శ్రీకృష్ణునిచేఁ బెకలింపంబడి తమశాప విముక్తినింబొంది యప్పటియట్లు యక్షరూపములం జెంది తమకట్లవుట్టకు విచిత్రమును బొందిరి. ఉత్తములగువారలు తాము బంధింపఁబడినను సహించి పరబంధనలను మాన్పుస్వభావము గలవారలై యుండును.

అథ శాపవిముక్తయో ర్యక్షసుతయో రాగమనం గీయతే—

౧౮. కాంభోదీరాగము - అటతాళం

వృక్షభావబంధముక్తౌ కృష్ణేన యక్షసుతా వనురక్తౌ
లక్షితవిషయవిరక్తౌ సతతం లక్ష్మీపతిపాదభక్తౌ
ప్రక్షీణకల్మషభారతయా హరి భక్తిసుధారసగిరముద్గిరన్తౌ

తా. వృక్షరూపము నొందించిన నారదశాపము శ్రీకృష్ణుని యనుగ్రహముచే విముక్తినొంది యక్షులై నిలిచిన యానలకూబరమణిగ్రీవులిద్దరును శ్రీకృష్ణునిపాదములయందుఁ భక్తిఁగలవారై సమస్తవిషయములను మరచి తామదివరకు దుర్విషయములచేతనే శాపబద్ధులైరి గావున మరల వానినిం జెందక నిర్మలమైన భక్తియుక్తులై శ్రీకృష్ణుని నిర్మలమనస్సులతో ధ్యానించిరి.

శ్లో. తం తుష్టువతు రత్యంత సంతుష్టౌ దివ్యసుందరౌ,
కుబేరతనయౌ యక్షౌ దామోదర మరిందమమ్,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. కుబేరుని పుత్రులైన యానలకూబరమణి కంధరులు తమకు
మోచనమునకు సంతసించి ఆదివ్యను పరమూర్తియగు శ్రీకృష్ణుని ఇట్లు స్తుతించిరి.

౧౫. కల్యాణీరాగము - ఆదితాళము.

ప. దామోదర తావక పర భావ మహం సదా జానే

అ. శ్యామధామన్ భూమన్ సామాదిసర్వనిగమవాసం జానే

1. పుండరీకపురమధ్య పురుషభావేనసిద్ధం
చండభానుకోటిప్రకాశం చిద్ఘనాకాశం
పండితపరిభావితం పాపసంఘవివర్జితం
ఖండితమాయావిలాసం కారణమఖండరసం

2. సత్యకామాదిగుణకం సర్వహృదయాభాసకం
నిత్యమంగళనివహం నిర్గతమోహం
ప్రత్యయబాధితశోకం ప్రతిభాతసర్వలోకం
మృత్యుజన్మాదివిరహం సత్యలోకాదిసర్వదేహం

3. కమలాసనాదిగీతం కామయానాదిఫలితం
శ్రీమదశేషవిభవం ధీరానుభావ్యం
సమరసతయా నిత్యం విమలయోగివిదితం
అమరరమ్యశ్రీగోకుల కమనీయగోపాలశరీరం

4. నరకభయవారకం నామరూపనిర్వాహకం
పరిపూర్ణానందదాయకం భక్తతారకం
సురగురుగీతమేకం సూదితాసురనాయకం
వరనారాయణతీర్థ వందితపాదపద్మకం

తా. ఓకృష్ణా! నీవు పరమేశ్వరుడవని నేనెఱుంగుదును. ఓశ్యామలా నీవు సామాది సర్వవేదములయందునను నిండియున్నవాడవని నేనెరుంగుదును. కాశమధ్య పురుషస్వరూపుడ వీవేయని యును కోటిసూర్యులతో సమానమగు కాంతి గలవాడవును మహాకాశమువలె యేకళంకమునుం జెందనివాడవును లగు మహాత్ములకు దెలియ దగినవాడవును, సమస్తపాపములను ఖండించువాడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యశోదను ప్రకృతి నంటనివాడవును, ఆనందసముద్రుడు ఆదిభూతుఁడవును, ఎల్లప్పుడును మంగళములతో గూడియున్న వాడవును, కామాది దుర్గుణముల ఖండించినవాడ కోరికలను సత్యమునుఁ బాలించుటలో విఘ్నములేక సమస్త జీవులయందుం బ్రకాశించు చున్న వాడవును, దుఃఖములను సంహరించి సమస్తలోకముల యందుఁ బ్రవేశించు చున్నవాడవును, సత్యాది చతుర్దశభువనము లయ్యేవే శరీరముగాగలిగి చావుపుట్టు లేకఁ బ్రకాశించుచున్న వాడవనియును బ్రహ్మాది దేవతులచే బ్రార్థింపబడి వారికిఁ వలసిన కామగమనకామ రూపాదిమహిమల నిచ్చినవాఁడవును, సమస్త విభవముం గి పండితులకు మహాత్ములకు దెలియుచు వాడవును, శాంతాది సత్యస్వభావము నెల్లప్పుడునుండి స్వచ్ఛమైన యోగిపరులకు ప్రసన్నుఁడవైన వాడనయ్యును స్వర్గ ల్యమగు నీగోకులమందు సుందరమైన గోపబాలుని రూపము ధరియించి యిచ్చటం నరకాసురాదులచే గర్వితమైన భూభార మాప్పుటకై శ్రీమన్నారాయణుఁడవైన నీవే రూపమున జన్మించి భక్తవరులకు బరిపూర్ణానందము నొసంగుటకై బృహస్పతి న దేవాచార్యులచేఁ బ్రార్థితుండవై రాక్షస వధ యొనర్చుచు నారాయణ తీర్థ చే ప్రార్థింపబడిన పాదపద్మములు గల సర్వేశ్వరుడవు నీవేయని మేమెరుంగు ము.

శ్లో. దేవం బ్రహ్మపురాంతస్థం పుండరీకాంతరస్థితమ్,
చిదాకాశం జగద్బీజం వాసుదేవం త మాశ్రయే

తా. ఓకృష్ణా! బ్రహ్మయొక్కయు శివునియొక్కయు హృదయకమలములయందు వసించియున్న వాడవును స్వయం ప్రకాశము గలిగి జ్ఞానానంద స్వరూపుఁడవగు రమాత్మా! నీవిప్పు డీవసుదేవపుత్రుడవై జన్మించినను జగత్తులన్నింటికీ మూలబీజ న వాఁడవనియే తెలిసికొని నిన్ను మేమాశ్రయించుచున్నాము.

శ్లో. భగవతియమళార్జునస్వభంగం
కృతవతిగోకులవాసిభిర్యశోదా,
సపదినిజకృపావిముక్తబంధం
హృదిపరిరభ్యచకారమంగళాని.

తా. ఇట్లా భగవంతుడగు శ్రీకృష్ణుఁ డామద్దిచెట్లను గూల్చిన తరువాత నా రవానులతో గలసి స్వగృహమునకేగ యశోద తన పుత్రుని గట్టినకట్లను విప్పివైచి ఆ దరముతో నెత్తిముద్దాడుచూ మంగళము లొసంగెను.

CC-0. Jangamwadi Math Collection, Digitized by eGangotri

౫. అథ కదాచి దరవిందలోచనే భగవతి వాసుదేవే గోపబాలబృందపరానంద సుధామహోదధిపూర్ణ శశా స్వకుక్షిపరిరక్షితానేకకోటిబ్రహ్మాండనాయకే కృత్రిమ బాలచాపలేనసందర్శితమృద్భక్షణాదిచరితే సుచరితే వి దీయలీలావిలసితతచ్చరితం-బలభద్రముఖా దాకర్ణ్య స్వ లహితైషిణీ దండోద్యతకరాసంతాడయం తీవతత్సవిధ తాయశోదా భయా దివ ముఖవిదారణం కుర్వతి త సకల మపి జగదండ మాత్మరం సవిస్మయమాలోకయ

తా. అయ్యెడ నొకప్పుడు పద్మలోచనుండైన భగవంతుడగు వాసుదే రామునితోడంగూడి గోపబాలురనిరెడి మహాసముద్రమునం గనుబడుచున్న చంద్రునివలె నానంద సుధారసమును గురియించుచు నాడుకొనుచుండి తాను హ్మాండములను కుక్షిం ధరియించి రక్షించుచున్న వాడైనను కపటమానవ దాల్చి బాల్యచాపలముచే మన్ను తిను దినువానిగా గనుబడ నాచర్య బలరా యసోదవినినదై తన కుమారుని క్షేమమునుగోరి దానిని మాన్పింప నాత్మయం గలిగియున్నను పైకిగోపముం గలదానివలె జేతనొక బెత్తముంగొని కన్ను డింపబోవ నాబాలుడు భయపడువానివలె నోరుదెరువ నాముఖద్వారమునం ని యుదరమునంగల సమస్తజగత్తులుం గన్పించెను. అంతనాయసోద మహో యై జూచెను.

శ్లో. కర్తారం సర్వలోకానాం మాయామానుషబాలకమ్,
కుక్షౌ సంరక్షితాశేష ముచ్చైః స్తౌతీతి సాదరమ్.

తా. అట్లు చూచినదై ఈబాలుడు సమస్తలోకములను కుక్షినిం రక్షించుచున్న శ్రీమన్నారాయణుండే గాని వేరనందగదు. యీకపట యున్నవాడని నిశ్చయించి ఈప్రకారముగా స్తోత్రము జేయుచున్నది.

౧౬. శంకరాభరణరాగము - త్రిపుటతాళము.

ప. హరి మీడే శ్రీహరి మీడే-దేవం-హరి మీడే
అ. గురుతరాసురభారహర మహ మీడే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. అఖిలాండకోటి బ్రహ్మాండనాయక మిహ నిఖిలభువనకర్తారం
ప్రకటితనిజవిశ్వరూప మనామయ మఘటితఘటనాకారం
2. స్వర్ధామమస్తకసూర్యచంద్రనయననిశ్వసితమోహ మహం
వర్ధితాఖిలవేదవాచ మాశాశ్రుతి మనిలాసు మఖిలదేహం
3. విశ్వహృదయదేశవిపులమహీచరణశాశ్వతానందఘనం
నిశ్వసితాగమనిర్మలవిజ్ఞాననిత్య కల్యాణనిదానం
4. భక్తజనసమూహభద్రదం భవభయముక్తమమరమృదుగీతం
ముక్తసంగమునీంద్రముక్తిదాననిపుణమూలమాగమబోధితం
5. తరణిశశిమండలకోటికోటిభాస్వరమరవిందభవకారణం
హరిభక్తశివనారాయణతీర్థకృత మిద మఖిలపాతకహరణం

తా. సకలమగు బ్రహ్మాండకోట్లకు నాథుడైన వాడవును, సర్వలోకములను సృష్టించువాడవును, సమస్తవిశ్వస్వరూపుడవైన నీవు యేమియును లేనివాడవై అన్నిటిం జేయుటలో సంబంధములేని దానినిం గూడ సంబంధింప జేయుచున్నవాడవై స్వర్గమే శిరస్సుగాను చంద్రసూర్యులనే నేత్రములుగ వేదములే వచనములుగ దిశలనే కర్ణములుగా వాయువునే జీవునిగా బ్రహ్మాండమే స్వరూపముగా ఉశ్వాసనిశ్వాలయందు ఆగమము లుదయింపం జేయుచు భూమియే పాదములుగా నిత్యానందమే మేలములుగా నిరంతరశుభములకును నిర్మలమగు జ్ఞానమునకును ఆటపట్టయి సమస్తపాపములను ఖండించి భక్తవరుల కల్యాణములొసంగుచు వారి సంసారసంబంధమగు భయములను బోగొట్టిన వాడవును, ఇంద్రాదిదేవతలచే నెల్లప్పుడును నుతిగీతములం బడయువాడవును, సంగరహితులగు మునివరులకు మోక్షమునిచ్చువాడవై వారలకు వేదాంతమును బోధించువాడవును కోటికోట్లసూర్యచంద్రమండలములతో సమానమగు ప్రకాశముగలవాడవై బ్రహ్మదేవుడు సర్వప్రాణులకు సృష్టికర్తయైనను వానిజన్మకు కారణుడైనవాడవై నీభక్తుడైన నారాయణతీర్థులచే వినుతింపబడుచున్నవాడవై భూభారకులగు రాక్షసుల సంహరించువాడవును, స్వప్రకాశుడవగు శ్రీమన్నారాయణా! నిన్ను స్మరింపుచున్నాను.

శ్లో. గోవింద ఘటయానందం పరమామ్నా యగోచర,
శ్రీనందతనయా శేషయోగిధ్యేయపదాంబుజ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. వేదములచేతఁ దెలియబడువాడా! నందునికి బుత్రుడైనవాడా సు
గిజనులచే బ్రార్థింపబడుచున్న పాదారవిందములుగల ఓ కృష్ణా! నాకా
నొసంగుము.

౧౭. కాంభోదీరాగము - జంపెతాళము

ప. గోవింద ఘటయ   మానంద మమృత మిహ
అ. శ్రీనందతనయ బహు   యోగీంద్రసురవినుత
1. అగణితగుణగ్రామ   అపరిమితనిజకామ
నిగమపరమారామ   నిఖిలమోహవిరామ
నగధర ఘనశ్యామ   నతజనకుముదసోమ
అఘహరణ సర్వసమ   అసురమండలభీమ
2. పరమపురుషాశేష   పాల పరిజనతోష
పరిహృతాఖిలదోష   పతగవాహన శేష
పర్యంక మృదుభాష   పరమమంగళవేష
నిరవద్యగోపపురి   నియత వరమణిభూష
3. నవముక్తాహార   నందగోపకుమార
భవబంధనవిదూర   భద్రద సుఖాకార
అవనతజనాధార   అపరిమితశుభచార
నవనీత-చోరనర   నారాయణావతార
4. శరదిందుసమవదన   శతమన్మథసమాన
గురుతరానందఘన   కుందసుందరరదన
పరిపంథిగణదళన   పాలితాఖిల భువన
సరసనారాయణతీర్థ   సత్యఫలదాన

తా. భగవంతుడవగు ఓకృష్ణా! నాకు ఆనందమనియెడు అమృతమిమ్ము
నికి తనయుబవైతివేగాని నీవు పరమయోగులచేతను దేవతులచేతను నుతింపబడు
వాడవు గణనాతీతమగు గుణములకుపైవాడవై సమస్తకోరికలైనవాడవును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హంస విహరించువాడవును సమస్తమోహజాలమునుం గొట్టినవాడవును. మందరాద్రిని ధరియించిన నీలమేఘవర్ణుడవును భక్తులనియెడు కలువలకు పూర్ణచం[...]డైనవాడవును సమస్తపాపములను హరించువాడవును సర్వవస్తువులయందును సమవర్తనుడవును- దుష్టులగు రాక్షసులకు భయంకరుడవును, పరమభక్తులగు వారలఁబాలించుచు సేవకుల నానందింపజేయువాడవును, సమస్తదోషములం బోకార్చువాడవును - గరుడవాహనము గలవాడవును శేషుడయ్యే శైపాన్పుగాగలవాడవును, మృదువాక్కులతోఁగూడిన కల్యాణస్వరూపుడవును, ఈ[...]వేపల్లెకు నేకూటంక ములేని మణిభూషణమైనవాడవును, మేలైనముత్యాలహారములచే నలంకరింపబడినవాడవై నట్టినందయశోదలకు పుత్రుడగుకృష్ణా! నీవు సంసారబంధములనుం బాఱదోలి కల్యాణములొసంగెడు సుఖస్వరూపుడవు. నిన్ను బతించెడువారల కాధారమైనవాడా- అంత్యములేని శుభకరములగు ఆచారముగలవాడా శరత్కాలచంద్రునితోఁసమమగు ముఖబింబముగలవాడా నూర్వురుమన్మథుల తోఁసమానచక్కదనము గలవాడా, మిక్కిలిఆనందముతోఁగూడినగొప్పవాడా; మల్లిమొగ్గలవంటి చక్కనగు దంతపంక్తిగలిగి శత్రుసంహారణమొనర్చి సమస్తభువనములను పాలనముజేయువాడా, భక్తిరసయుక్తుడగు నారాయణతీర్థులను నిజముగా బాలించువాడా.

శ్లో. ఇత్యేవం ప్రార్థయంతీం తాం యశోదాం నందనందనః,
భూయ స్సందర్శయామాస బాలభావం స్వలీలయా.
ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం- శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
బాలలీలావర్ణనం నామ ద్వితీయతరఙ్గః.

తా. ఈవిధముగా నాయసోదాదేవి శ్రీకృష్ణునిం బ్రార్థింపఁగానంత నో నెప్పటియట్లు తన లీలచే బాలరూపమునుంధరియించెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తృతీయతరఙ్గము

కథానుక్రమణిక.

—॥ వత్సపాలనావర్ణనము. ॥—

శ్లో. అథాభినీయతే కృష్ణకృతం గోవత్సపాలనమ్,
అదౌ నంద స్తతో గోప్యో బలభద్ర స్తతో హరిః.
2. బలేన సహ కృష్ణేన వత్సానాం పాలనం కృతమ్,
కృతే వత్సాపహారే చ బ్రహ్మణా కృతసంస్తుతిః.
3. యజ్ఞపత్నీ స్తుతి శ్చాత్ర సంగ్రహస్తు తృతీయకే,
నందాద్యాగమనం పూర్వం గోపబాలై ర్బలేన చ.
సహైవాగమనం బాలకృష్ణ స్యాథానుగీయతే,

తా. ఈమూడవతరంగమందు వచ్చెడి కథ యేమనగా శ్రీకృష్ణ దూడలు పాలింపబడుట వర్ణింపబడును. అందుల ముందుగా నందుఁడు గ రాముడు కృష్ణుడును వత్తురు. బలభద్రునింగూడి శ్రీకృష్ణుడు లేగలంగ ఆసమయమందు బ్రహ్మదేవుఁడా వత్సములను హరించిన అందులకుశ్రీకృష్ణ మహిమనుగూర్చి బ్రహ్మ కృష్ణునిం బ్రార్థించుటయు యజ్ఞము జేయుగ భార్యలు శ్రీకృష్ణుని స్తుతించుటయు, యీమూడవ తరంగమునంగలదు. మొదలగు వారలు రాకమునుపే గోపబాలురతోను బలరామునితోను కృ యుండుటనుగూర్చి గానము సేయబడినది.

—॥ రామకృష్ణులు గోవుల గాచుట ॥—

నందగోప స్యాగమనమ్ —

౧. మధ్యమావతీరాగము - ఆదితాళము

గోపై రనుగతో నిత్యం గోబృందాని విచార
గోపాలకస్వామీ నంద గోపో మహా న్విరా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. గోపబాలురు నిరంతరం తన వెంటరాగా ఆవులమందలను గాపాడుచుండు కృష్ణుని చర్యలకు గోకులాధీశ్వరుడగు నందుఁడు ఆనందముతో ప్రకాశించుచుండెను

అథ గోపీనా మాగమనమ్—

౨. మధ్యమావతీరాగము - ఆదితాళము.

వల్లవయువతికదంబం ఆయాతి వర మరుణాధరబింబం
శృంగారరసపరిపృఞ్ఛలనితంబం విఖ్యాతవివిధవిలాసవిడంబం
కరధృతదధిదుగ్ధకమనీయఫలజాతం నిరుపమసంతోషనీలకుంతలమిహామ్.

తా. ఆయూరనుందు గోపస్త్రీలు మహాసుందరులగుటంజేసి ఎర్రనైనగు పెదవులతోను శృంగారరస మొలుకుచుండెను గొప్పపిరుఁదలతోడను గొనియాడదగిన విలాసములతోడను మంచి పెరుగు పాలు పండ్లు మొదలగువానిచే నలంకరింపఁబడిన హస్తపద్మములు గలిగి దీర్ఘములగు నల్ల మేఘతుల్యమగు తలవెండ్రుకలచే ప్రకాశించుచు నేవిధమైన దుఃఖమునులేక నిరంతరానంద యుక్తులయి యుందురు.

అథ బలరామ స్యాగమనమ్—

నాదనామక్రియారాగము - ఆదితాళము.

హాలీ బలీ చ ముసలీ లలితాంగదకుండలీ
నీలాంబరీ శ్వేతరూపీ బలభద్రో విరాజతే

తా. తెల్లని దేహముగల బలరామమూర్తి నల్లనివస్త్రము ధరియించి నాగలి రోకలియను యాయుధధారియై కిరీటభుజకీర్తులు రత్నకుండలములు గలిగి ప్రకాశించుచుండెను.

అథ శ్రీకృష్ణ స్యాగమనం దేవాంగనాభి ర్గీయతే—

౫ హుశేనిరాగము - ఆదితాళము.

ప. ఆలోకయే శ్రీ బాలకృష్ణం సఖి
ఆనందసుందర తాండవకృష్ణం
1. నవనీతఖండ దధిచోరకృష్ణం భక్త
భవపాశబంధ మోచనకృష్ణం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2\. నీలమేఘశ్యామ సుందరకృష్ణం - నిత్య
నిర్మలానందబోధ లక్షణకృష్ణం

3\. చరణనిక్వణిత నూపురకృష్ణం - కర
సంగతకనక కంకణకృష్ణం

4\. కింకిణీజాల ఘణఘణితకృష్ణం - లోక
శంకితతారావళి మౌక్తికకృష్ణం

5\. సుందరనాసామౌక్తిక శోభితకృష్ణం - నంద
నందన మఖండవి భూతికృష్ణం

6\. కంఠోపకంఠశోభి కౌస్తుభకృష్ణం - కవి
కల్మషతిమిర భాస్కరకృష్ణం

7\. వంశనాదవినోద సుందరకృష్ణం - పరమ
హంసకులశంసిత చరితకృష్ణం

8\. గోవత్స బృంది పాలకకృష్ణం - కృత
గోపికాజాల ఖేలనకృష్ణం

9\. నందసునందాది వందితకృష్ణం - శ్రీ
నారాయణతీర్థ వరదకృష్ణం

తా. ఇట్లు రామకృష్ణు లిర్వురు విహరించుచుండగా స్వర్గవాసులగు నలును గోకులవాసులగు గోపాంగనలును ఇట్లు వినుతిపూర్వకమగు గానము చున్నారు.

ఓసఖీ! యీ బాలకృష్ణుని జూడుము. ఆసౌందర్యము నొప్పుచున్న ని ఆనందనృత్యమును,యీతడేనుమీ. వెన్నపాలు పెరుగులనుదొంగిలించుచున్న ను భక్తులయొక్క సంసారబంధములను విదళించువాఁడును, నీలమేఘసమానమగు కాంతి గలవాఁడును, కలుషరహితమగు సుబోధకు లక్ష్యమైనవాఁడును, ర మగు బంగరుఅందెలచే మ్రోగెడు పాదద్వంద్వముగలవాఁడును బంగరుకడియ గూడిన హస్తములుగలవాఁడును, గజ్జెలమొలనూలు మున్నగు ఆభరణ నొప్పియున్న వాడును, నక్షత్రము లేమోయను సందియింపం దగిన గొప్పము హారములుగలవాఁడును, సుందరమగు నాసాగ్రమందు గొప్పముత్యముతో గూడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కిగలవాడును, నందునికిం గుమారునిగా జనియించి. ఆతనికి నష్టయిశ్వర్యముల నిచ్చిన వాఁడును, సుందరమగు తన కంఠము నందు గౌస్తుభమణియును ఆమ్నికి వన్నెలొందవెడి గళముగలవాఁడును, మహాకవులయొక్క పాపములనియెడు చీకట్లను సూర్యునివంటి వాడును, వేణునాదగానము చేయుటలో మహాప్రీతి గలవాఁడును, పరమహంసలగు మహామునులచే బొగడబడుచున్న చరిత్రగలవాడును గోవత్సములను బాలించుచు గోపస్త్రీలతో నాటలాడుచుండెడువాఁడును, సనకసనందనాది మునులచే వందనీయుడైన వాఁడును, నారాయణ తీర్థులకు వరములిచ్చెడు వాడీతడే సుమా.

శ్లో. నందసూను రథ గోపసూనుభి
ర్మండితేందువదన శ్శనై శ్శనైః,
ఖ్యాపయ న్నఖిలదీనబంధుతాం
వత్సపాలనవిధౌ స దీక్షితః.

తా. ఆనందనందనుడగు శ్రీకృష్ణుడు క్రమక్రమగా శుక్లపక్షచంద్రునివలె మహాప్రకాశమానముతో నభివృద్ధినొందుచు తన యీడు గోపబాలురతో విహరింపుచు దీనరక్షణ మిట్లు జేయుదునని వెల్లడించునటుల అనాథలగు లేగదూడలను సర్వసదుపాయములతో బాలించుచుండెను.

౧. అసౌ ఖలు భగవాన్ - అపరిమితకరుణారసాలవాలో భూమాఖ్యో నిజజనసంతాపహరణప్రవీణః, పరిగృహీతగోపకుమారభావ వేణువిషాణనినాదవిశేషైః, ఉపవనపరిమిళితాన్ ఆగమభాగవచోవిలాసై రివ పరతత్త్వపరిమిళితా నశేషయోగి చిత్తవృత్తిశేషానివా శేషగోవత్సాన్ -నిజకరకలితవేత్రసంచారవిలాసై ర్నియమేన సంచారయన్-సముదితమహోత్సాహసహసావలోకనభాషణాదిభిః అఖిలానపిగోపబాలానానందయన్ - వైమానికబృందనయనమహోత్సవో మోహాతీతవిశుద్ధబోధమూర్తి రపివిహారతి హారి రిహ దీనబంధుః

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఆభగవదవతారమూర్తియగు శ్రీకృష్ణుడు అఖండ కరుణాసాగరుడై వారలనందరికిని నిరంతరమును యేబాధలును లేకుండ సంతోషమునొసంగుచున్న గలవాడయి సమస్తమైన గోపకుమారులయొక్క మనస్సులను యెల్లప్పుడు తన యుండునట్లు జేసికొని వేణునాదముయొక్క శృంగినాదముయొక్క మనోహరమై చేతను వేదసారమగు వేదాంతబోధనచే యోగిజనులయొక్క హృదయములను ఎ దెట్లు జేర్చికొనుచుండునో ఆట్లనే అందుంగల యుపవనముల విహరించుచున్న లేగలను తన యొద్దకు రావించుచు వానిని తన చేతినున్న బెత్తముతో నాక్షి తనయొక్క మృదువాక్కులచేతను మందహాసముతోఁగూడిన వదనసుందరమ కరుణాసుధారసములంజిందెడు కనుజూపులతోడను, సమస్త గోప గోపికల వా జేయుటయేగాక విమానారూఢులగు వియచ్చరులకుగూడ నేత్రహృదయానందమ ర్చుచు విహరించుచుండెను.

శ్లో. వైమానికాః పరం తత్త్వం మత్వాగోపాలనందనమ్,
జగు ర్భక్త్యా గోవత్సానుచరం హరిమ్

తా. అట్టిసమయములయందు వియన్మార్గముగా విమానముపై విహరించు దు దేవగణంబా బాలుని పరమాత్మునిగా నెరింగి మాయామానుషరూపమై గోవత్సల లవెంటనంటి గాపాడుచున్న శ్రీకృష్ణునిట్లు నుతియించుచుండెను.

౫. ఐంకులవరాళిరాగము - రూపకతాళము

ప. కలయత గోపికా కారుణ్యరసపూర కాలమేఘాభిరామ
అ. చలదధరాంచిత చారుమురళీనాద కలితకైవల్యకామ
1. కుత్సితాసురతిమిరకోటి సూర్యమమరకుముదకుముదబాంధ
మత్స్యకూర్మాదిశ్రీమహనీయావిర్భావమామోల్లసితవై
సత్సుఖామృతజలధి సతతఖేలననిరతం సాధుజనాత్మదే
వత్ససంరక్షణం వాత్సల్యపరిపూర్ణం వల్లవబాలభా
2. అక్షీణసంపదా మాశ్రయమఖిలసం రక్షణదీక్షా
పక్షీశవాహనం పంకజభవభవ భావితభద్రాకారం
కుక్షిస్థబ్రహ్మాండ కోటివిరాజితం కుటిలకుంతలసుందరం
వీక్షణస్థముదిత. వివిధవిశ్వాకారం విమలవిజ్ఞానసారం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. కరసరోరుహగత కనకనిర్మితవలయ కమనీయతరవిగ్రహం
గురుతరహారాక్తక గుణమణిగణభారం గోపీసంతాపాపహం
సురరాజరిపువత్సా సురసూదనచరిత సులలితమతిసుగ్రహం
వరనారాయణతీర్థ వరణీయపరమార్థావరణ మోహవినిగ్రహం

తా. మహాకారుణ్య హృదయముచే గోపికలం గాపాడుచున్న నీలమేఘ నిభాంగుడును సుందరమైన మురళీనాదము అధరమందు చలింపజేయుచున్నవాడును, కైవల్యమును గోరువారికి నీప్సిదాయకుండును కుత్సితులగు రాక్షసులనియెడి చీకట్లకు కోటిసూర్యులతో సమానుగువాఁడును, దేవతులనియెడి కలువలకు చంద్రునివంటి వాఁడును, మత్స్యకూర్మాది దశావతారములు ధరించినవాఁడును, ఆత్మమాయచే జగత్తులన్నింటికి జననమలనొసంగువాడును, యోగ్యమగుసౌఖ్యములనియెడి అమృతవారాసినోలలాడుచున్నవాడును యోగులయొక్క హృదయపద్మములయందు జూడబడుచున్న పరమాత్మయినవాడును, గోవత్సములను గాపాడుచున్నవాడయి గొల్లపిల్లవాని రూపమును ధరియించి దయతోనిండియున్నవాడును, తననాశ్రయించిన భక్తులకు నాశనములేనిదివ్యసంపదల నొసంగి సంరక్షించెడు దీక్షగలవాఁడును, గరుడవాహనము నెక్కెడివాఁడును, బ్రహ్మపుత్రుడగునారదునిచే బ్రార్థితుఁడయి తనకల్యాణరూపమును జూపికాపాడినవాఁడును సమస్తబ్రహ్మాండకోట్లను దన గర్భమందు ధరియించి ప్రకాశించుచున్నవాఁడును, ఉంగరములవలె దిరిగియున్న ముంగురులతో గూడిన సుందరమైన లలాటము గలవాడును, చూడగల సమర్థులకు సమస్తభువనములనుఁ దనయందుఁ జూపువాఁడై స్వచ్ఛమగు జ్ఞానమునకు సారమైనవాఁడును, హస్తపద్మములయందు మణిస్థగితమగు బంగారుకడియములు గలవాఁడును, సుందరతరమైన రూపముగలవాఁడును, దేవేంద్రుని వైరియగు వత్సాసురుడనెడువాడు సమయమగునప్పుడు తనను జంపనూహించి గోవత్సమై తనగోవులమందలోనుండ నది గ్రహించి యా వత్సాసురుని వధియించినవాఁడును, లెస్సయగు బుద్ధిగల్గి సుందరమైన రూపముచే బ్రకాశించుచున్నవాఁడై నారాయణ తీర్థులనియెడి శ్రేష్ఠమైన భక్తునికి వరములనొసంగి పరమార్థమునకు ఆవరణమైనవాఁడై మోహబంధములను తొలగించిన ఆ శ్రీకృష్ణునిం జూడుడు.

శ్లో. యజ్ఞం యజ్ఞభుజం విష్ణుం గోపబాలై స్సమన్వితమ్,
దధన్నపూర్ణశిక్యాఢ్యం జగు ర్వైమానికా వనే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా॥ యజ్ఞరూపుఁడై యజ్ఞములయందు నొసంగబడిన హవిర్భాగము చెడు యీ శ్రీహరి గోవులఁగాయు బాలురంగూడి పెరుగన్నపు గిన్నెలుంగః ధరియించి అడవులం దిరుగుచుండుటంగాంచి వనమూనాథూథుల దేవగణము ర్గమునుండి యిట్లు స్తుతియించు చున్నారు.

౯. భైరవిరాగము-త్రిపుటతాళము.

ప. పశ్యత పశ్యత భగవంతం- గోప
బాలకశిక్య మపహరంతం
అ. రస్యధవళదధిమిళితాన్నపూరిత
రమణీయకలశ విశేషాశ్రితం
1. శరమారుతమానససమవేగవంతం
శతకోటిగోపబాల మపి లాలయంతం
సురుచిరపరిహాసనుధా ము ద్గిరంతం
సురలోక వనితాగణ మాకర్షయంతం
2. శాఖామృగలంఘనానుకరణచతురం
శ్యామసుందరాకార మతులవిహారం
అఖిలలోకాధార మిహ వత్సానుచరం
అధికసాహసోత్సహావీర్య ముదారం
3. ప్రణయకలహకోలాహల మతిసరసం
ప్రకటితనిజపరమానందవిలాసం
క్వణితకింకిణీఘుణంఘుణలలితలాస్యం
క్వాపి క్వాపి మధుమధురగీతరసాస్యం
4. సరసమసృణకబళ మిహ తు భుంజానం
సబలసకలగోప సఃఖిలనిదానం
తరళకుండలహార మతినర్మహాసం
వరనారాయణతీర్థహృదయవిలాసం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఆ భగవంతుడగు శ్రీకృష్ణునిఁ జూచితిరా! తనసన్నిధానవర్తులగు గోపకుమారులయొద్దం గల అన్నపు టుట్లనుగల మహోచ్చ్యమగు పెరుగునుంగలిపిన అన్నమును నెత్తికొని బాణముకంటెను వాయువుకంటెను మనస్సుకన్న వేగముగాఁ బరవిడుచు లెస్సయగు పరిహాసముతోఁగూడిన నవ్వుయందుంగల మకరందములనుఁ జిందుచు పైనుండి చూచుచున్న దేవతాస్త్రీలను ఆకర్షించుచు కపిపుంగవునివలెఁ గుప్పించి గంతులువైచుచు ఇంద్రనీలమాణిక్యముతో సమమగు దేహకాంతి దిశలం బ్రసరించునట్లు విహరింపుచు తాను సర్వలోకములకు నాధారుఁడైయుండియు గోవత్సముల ననుసరించి చరియించుచు మిక్కిలి సాహసము సంతోషము బలము ఔదార్యముఁ గలిగి హాస్యమునకై రసయుక్తముగా తనసాటిబాలురతోఁ గలహించుచు తనసంపూర్ణానందమును జూపుచు అందెలు గజ్జెలు కడియములనినదంబు లుల్లసిల్ల నృత్యంబొనర్చుచు అప్పటప్పటమృదుమధురములగు వేణునాదాది గానముచే వినోదమొనర్చుచ రసయుక్తమగు మధురాన్నములం భుజియించుచు బలరామునితోడను అనేకగోపబాలురతోడనుంగూడి కర్ణకుండలములును కంఠమందుంగల రత్నహారములుం గదలునటుల మనోహరమగు నవ్వులు నవ్వుచు శ్రేష్ఠమగు నారాయణతీర్థయతిహృదయవిలాసము నొసంగుచున్నవాఁ డీతడే సుమా!

శ్లో. ఆసీతం శిక్యభాండస్థం దధ్యన్నం గోపబాలకైః,
భుక్త్వా వనేచరన్ కృష్ణ స్త్వఘాసురముఖం యయౌ,

తా. గోపబాలురంగూడి తాము తెచ్చిన యుట్లయందుగల కుండలలోనున్న పెరుగన్నముల భక్షింపుచు ఆయాసవనములయందుఁ జరించుచు నచ్చటనొక కొండచిలువరూపమునం బడియున్న యఘాసురుడను వానినిం జూచెను.

శ్లో. అఘాసురముఖావిష్టా స్సవత్సా గోపబాలకాః,
ప్రాప్తమోహాపను త్తర్థం ప్రార్థయంతో జగుర్హరిమ్.

తా. నోరుదెఱచికొని పడియున్న యాకొండచిలువనోరు నొకకొండబిలముగాఁ దలచి గోవత్సములతోఁ గోపబాలురందరుగూడ నందుం బ్రవేశించి పోనుంబోను గొంతవడికది జంగరముఖంబుగా నెరింగి భయకంపిత హృదయులై సర్వరక్షకుఁడగు శ్రీహరి నిట్లుస్మరియించిరి.

శ్లో. పరమకరుణయా మాం పాలయ త్వాం ప్రపన్నం
నిజపరిజనకామం పూరయాచింత్య కీర్తే,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిరవధికకృపాబ్ధే నిర్మలానందమూర్తే
భయజలనిధిమగ్నం దీన ముత్తారయేశ.

తా. ఆపన్నులమైన మమ్ము కరుణాసాగరుఁడవైన ఓకృష్ణా! నీయొక్క భక్తుల కోర్కెల నొసంగి కాపాడుము. కీర్తియుతుడవైన వాడవు… లేని కృపకు సముద్రుఁడవైన వాడవును ఆనందమూర్తివగు ఓకృష్ణా! … గియున్న దీనులమగు మమ్ము నుద్ధరించెడి పరమేశ్వరుఁడవు నీవేసుమా.

౭. సౌరాష్ట్రరాగము—ఆదితాళము.

1. పరమకరుణయా మాం పాలయ	భక్తమనోరథం పూ…
పరిపంధిగణ మిహ వారయ	భయసాగరపతితంతా…
2. మధుకైటభాదివిజయాదర	మత్స్యకూర్మాదిరూ…
అధికదయావలోకసుందర	అప…మితానందసాగ…
3. అఖిలాండకోటిపరిపాలక	అనవద్యగోకులనాయ…
అఘాహరణ దుష్టనివారక	ఆశ్రితజనకసముద్ధా…
4. తరళమణిమకరకుండల	తాండవనటనకృతమ…
సరస పరిపాలితాఖండల	సాధుగోకులవరస్థం…
5. అవనిమండలభారఖండన	ఆశ్రితజనహృదయమ…
ధ్రువవిభూతిదానవిచక్షణ	శివనారాయణ తీర్థ…

తా. కరుణాసముద్రుఁడవైన ఓకృష్ణా! మమ్ము రక్షించుము. భక్త… కోరికలనిచ్చువాడవును, శత్రుసంహారకుడవును, సంసారమనెడి మహాభయ… సముద్రమునఁబడి తెరవుఁగానక నిన్ను వేడిన వారిని దరిఁజేర్చువాడవును, … లను రాక్షసులం దెగటార్చిన వాడవును, మత్స్యకూర్మాది దశావతారమ… విస్తారమగు దయతోఁగూడిన దృష్టిచే జగములనుద్ధరించిన సుందరమూర్తి… మితిలేని సంతోషమునకు సముద్రమైనవాఁడవును, సమస్తబ్రహ్మాండములకు… వైనవాడవును, కొదువలేని గోకులక్షేత్రమునకు ప్రభువైనవాడవును, పా… రించెడు వాడవును, దుర్మార్గులగు రాక్షసుల సంహరించు వాడవును, నిత్య…

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చిన భక్తుల నుద్ధరించు వాడవును, చలించుచున్న మణిమకరకుండలములుంగల్గి ఆనంద నృత్యమొనర్చు చున్నవాడవును, దేవేంద్రుని పాలించుచు గోకులక్షేత్రమందు నివసించు వాడవును, దుష్టసంహారణం బొనర్చి భూభరము నివారించుచున్న వాడవును భక్తజనుల హృదయములయందు ప్రకాశించువాడవై స్థిరమైన సంపదలనిచ్చు నారాయణతీర్థుల రక్షించెడి ఓకృష్ణా! మమ్ము గాపాడుము.

శ్లో. ఏవం స్తుత స్స గోవిందః ప్రవృద్ధ స్తమఘాసురమ్,
ఆస్ఫాట్య బాలైర్గోవత్సై స్సహ గోకులమాయయౌ.

తా. ఈప్రకారముగా స్తోత్రముచేయుచున్న గోపబాలుర మొరనాలించి ఆ శ్రీకృష్ణుడును ఆ రాక్షసుని నోటిమార్గముగా గర్భములో బ్రవేశించి ఆచిలువ దేహమునుఁ బగునంతశరీరమునుం బెంచి యాయఘాసురునింజంపి అందుంగల గోవులనుం గోపబాలురనుం దోకొని గోకులమున కరుదెంచెను.

శ్లో. కదాచి ద్గోవిపినే కలితమురళీనాదలలితే
సరామే గోవత్సా న్వనభువి సుఖం చారయతి వై,
విధి స్తత్సౌభాగ్యం నిరవధిక మాలోక్య కుతుకాన్
ముహూర్త్వాత్సాన్ బాలా నహర దజమాయాపరవశః.

తా. ఒకానొకప్పుడు ఆశ్రీకృష్ణుడు మహాలాలిత్యముగా వేణునాదమొనర్చుచు బలరామునితోడంగూడికొని లేగలనుం గాపాడుచు వనమందు విహరించుచుండగా బ్రహ్మదేవుడా కృష్ణుని మహిమపూర్ణముగా నెరిగిన వాడయ్యును హరిమాయావృతుడై మరల నామహాత్ముని మహిమంబెరుంగ నుద్దేశించి ఆలేగలను గోపకుమారులను గనుబడకుండం జేసెను.

శ్లో హృతేషు వత్సబాలేషు జ్ఞాత్వా విధివిచేష్టితమ్,
తన్మాత్రృస్తోషయామాస స్వయం వత్సాది దేహభాక్.

తా. బ్రహ్మదేవుడు చేసిన ఈకపటకృత్యమును శ్రీకృష్ణుడు గ్రహించినవాడై ఆగోవత్స గోపబాలకుల రూపమును దానుధరించి వారల తల్లులకు గనుబడుచు సంతోషము నిచ్చుచుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అథ బ్రహ్మాగమనం—

౮. నాదనామక్రియారాగము—ఆదితాళము.

ఆయాతి చతురాస్యో బ్రహ్మా సదసి
గాయ న్గాయర్ ధ్యాయ న్ధ్యాయర్ విష్ణుం చేతసి
దండకమండలుధారీ దానవవైరీ
అండబ్రహ్మాండవిధా తాఽఖిలజనయితా

తా. సమస్తలోక సృష్టికర్త్రయును రాక్షసహంతయును అగు నాబ్రహ్మ దండ మండలములం ధరించి బ్రహ్మాండనాయకుఁడగు శ్రీకృష్ణుని తన హృదయమంద పూర్వకముగా తన నాలుగుముఖములతో ధ్యానించుచు తానుఁజేసిన మాయక సెనోఁ జూచుటకై కృష్ణుని యొద్దకు వచ్చెను.

శ్లో. ఇత్థం భూతం హరిం దృష్ట్వా వత్సరాంతే విధిః స్వయమ్
సందర్శిత జగత్కోటిశరీరం స్తౌతి సాదరమ్.

తా. ఈబ్రహ్మ యిచ్చటికి వచ్చువరకు ఒకసంవత్సరముఁ గడచినను ఈ డు గోపబాల గోవత్సములుగా సంచరించు చుండుటయే గాక నీబ్రహ్మదేవు లకు నివియెల్లను అఖిల బ్రహ్మాండస్వరూపములుగా దోచుటచే నాశ్చర్యమా యిట్లు ధ్యానించెను.

౯. కురంజీ (భైరవీ) రాగము—ఆదితాళము.

ప. జయజయ గోకులబాల జయసకలాగమమూల
దయయా మాంగోపాలా దీనం పాలయ బాల
1. దేవ మయా చరిత మిదం దీనధియా అపరాధం
శ్రీవసుధాధవ కృపయా కేవల మిహ ధునీహి
2. ఈక్షే తావక దేహే ఈశ జగంతి నిరీహే
వీక్షాశిక్షితమోహే వేదాంతగమగేహే
3. జగదండకోటితనో జగదుదరాంతరసుతనో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అగణితసంజాతమనో అపరిమితాశ్రితధేనో

4. వితర మ య్యీశ్వర కరుణాం విఘటయ మోహావరణం

సతత మ్మే భవ శరణం సాధయ సంసృతితరణం

5. ఇతి విధినా పరిగీతం శ్రుతివచనా హరిచరితం

యతినారాయణకథితం యదుకులభూషణముదితం

తా. గోకులక్షేత్రమందు బాలుడవై జనించిన వేదములకు మూలకారణుడవైన ఓగోపాలమూర్తీ ! నీకు జయమగుగాక. దీనుడనగు వాడనున్నూ నీదివ్యమహిమనుఁ దెలియని యజ్ఞానినగు నాయపరాధమును మన్నించి రక్షింపుము. లక్ష్మీదేవికినీ ఈభూదేవికినీ నాథుడవైన శ్రీమన్నారాయణా ! నీశరీరమందు సమస్తదేవమానవాది జీవకోట్లచే విరాజిల్లెడి జగత్తులన్నింటిని జూడగల్గితిని. వేదములయొక్క అర్థస్వరూపుడవును దృష్టిమాత్రముచే సమస్త మోహపాశములం దొలఁగించెడువాడవును, అనంతకోటిజగస్వరూపుడవును, బ్రహ్మాండము లన్నియు గుక్షియందుఁ ధరించియున్నవాడవును, నీయొక్క సంకల్పమాత్రమున లెఖ్ఖలేని సృష్టికర్తలగు మనువులను గల్పించినవాడవై, భక్తగణమున నిట్లు గాపాడుచుందునను భావమువెల్లడించుటకై గోవులం గాపాడుచున్నవాడవును ఐన ఓఈశ్వరా ! నాయందు దయగలవాడవై నాయజ్ఞానమునుం దొలగించి ఎల్లప్పుడును నిన్ను శరణము వేడుచున్న నన్ను రక్షింపుము. అని ఈపరికారముగా వేదములయందు బ్రహ్మదేవుఁడు శ్రీకృష్ణుని స్తుతియించినందున ఆవిధమునను సరించియే నారాయణ తీర్థయతియునుం గీతావాక్యములతో గానము జేయుచుండెను.

శ్లో. లీలామానుషదేహం లక్ష్మీశం త్వాం ప్రసాదయేదేవమ్

సంసారార్ణవపతితం కంసరిపో మాం త్వముద్ధర త్వరయా.

తా. నటనకొఱకై మానవరూపమునుం ధరించిన ఓలక్ష్మీనాథుడవగు శ్రీమన్నారాయణా ! నీయొక్కదయనుగూర్చి వేడుకొనుచున్నాడను గావున నన్ను సంసారార్ణవమునుండి తొలగించి రక్షింపుము.

౧౦. మోహనం (రేగుప్తి) రాగము—ఆదితాళము.

ప. దేవ దేవ ప్రసీద మే- దేవకీవరబాల- దీనజనపరిపాల- దే.

1, లీలావినోదవిగ్రహ లక్ష్మీపతే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బాల మోహవినిగ్రహ బాలోన్నతే
కలితసేవకానుగ్రహ కామాకృతే
అలఘువీర్యపరిగ్రహ అఖిలాండపతే
ఖిలమునిబృందానుగ్రహ గోపాలకృష్ణ
బాల ఘననీ లాతిసుశీల హేమచేలా- నంత
లీ లాగమమూల శ్రీలోలాతివిశాలఫాల- బాలగోపాలకృష్ణ

2. శ్రీవత్సలక్షణాంచిత శ్రీభావిత
దేవగంధర్వసేవిత దివ్యాయుధ
గోవత్సగణసంవృత గోపాలవృత
అవ్యయ మునివందిత అచింతిత
భవ్యగోకుల నిరత గోపాలకృష్ణ
పీతాంబరవీత విదుశీ త్యాఖిలత్రాతా-ఘవి
ఘాతార్జున సూతామరగీతాగమజాతభాత-బాలగోపాలకృష్ణ

3. పూర్ణేందుమండలానన పురాతన
పూర్ణసువర్ణవాహన వరాసన
తీర్ణసంసార మోహన ధీరాయన
కర్ణకుండలశోభన కంజాసన
వర్ణితవీర్యవామన గోపాలకృష్ణ
నారాయణ ధీ రాగమశా రాఘవిదూ రాసమ
హా రారివిదా రామరవీ రాసంసారాపార-బాలగోపాలకృష్ణ

తా. ఓదేవకీదేవి కుమారుడవైన శ్రీకృష్ణా ! నీవు దీనులం బరిపాలించు
లీలామానుషరూపంబునం బుట్టిన ఓలక్ష్మీనాధా ! భక్తులరక్షించెడు గుణములు
యున్న మన్మధాకారుఁడా ! నీవు తక్కువగాని బలముఁగలవాడవును, సమస్త
నాయకుఁడవును, మౌని బృందములపాపములం బారదోలి అనుగ్రహించెడు వా
నీలమేఘసమానమగు దేహము గలిగి లోకపాలన దీక్షాదక్షుడవైన కనకాంబర
అంతములేని వేదాగమములకు మూలకారణుడవైన లక్ష్మీనాధుడవగు శ్రీమన్నా
ణా! గొప్పఫాలప్రదేశముగల శ్రీకృష్ణా ! శ్రీవత్సమనియెడు చిహ్నములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యున్న వాడవును, లక్ష్మీమనోహరుడవును, దేవగంధర్వాదులచే సేవింపబడెడు వాడవు
ను, శంఖచక్రాది మహదాయుధధారివి యును, గోవత్సములును, గోపాలురును, చుట్టి
'నియున్న వాడవును, (దేవతులు దేవాధీశ్వరులతో బరివేష్టింప బడ్డవాడవును) నాశ
ములేని వాడవును, మునులకు వందనీయుడవైన వాడవును, ఏవిధమైన విచారములును
లివాడవును, గోకులక్షేత్రమందు నివసించియున్న వాడవై స్వర్ణచేలమును ఉడిచివి
హ్మాది దేవతులకు శతృవులగు దుష్ట రాక్షసులను బరిమార్చుటకును అర్జునుడు నూతుడు
రతులు మున్నగు వారిచే బ్రార్థింపబడి వారలకు ఈప్సితదాయకుడవై ప్రకాశింప
ము నాతరించిన వాడవును, సంపూర్ణచంద్రమండలమువంటి ముఖముగలవాడవును,
పురుషుడవును, యౌవనుఁడగు గరుడుని వాహనముగా గలవాడవును, సుందరమైన
ఖముగలవాడవును, సంసారమోహాంధకారముం దొలగించెడు వాడవును, మహోద్ధై
తాలివియును కుండలములచే బ్రకాశించుచున్న కర్ణముఁ గలవాడవై బ్రహ్మాదిసురల
గొనియాడ దగిన బలముగలిగిన వామనావతారుడవైన వాడవును, సమస్త వేదాగమ
లసారమైన వాడవై సర్వపాపములం బాగదోలి అసమానమగు దుష్టశతృవులం
మార్చిన దేవవరుఁడా, సంసారసముద్రము నుత్తరింపనావయగు నోదేవతులకుఁ దేవు
సవాడవై నారాయణతీర్థుల గాపాడెడు కృష్ణా! నన్ను రక్షింపుము.

శ్లో. కర్పూరాభాకువలయదళశ్యామలౌ చాభిరామౌ
కల్యాణానాం సకలజగతా మాశ్రయౌ గోపబాలౌ,
భక్తిత్రాణాధ్వరవరవిధా దీక్షితౌ మోక్షహేతూ,
మాయాశక్త్యా విరచితతనూ రామకృష్ణౌ స్మరామి.

తా. కర్పూరము నల్లకలువయుంగలసినరీతిని తెలుపు నలుపు వన్నెలచేఁ బ్ర
కాశించు చున్నవారును లోకములను రక్షించుటకై యాదవవంశమందు బుట్టినవారును,
బలముఁ గలిగి క్రతువుల నెడు దీక్షనుంబూని పూజఁజేసెడు పుణ్యపురుషులకు
క్షమునిచ్చు వారును, ఆత్మమాయచే మానవరూపమునుఁ ధరియించిన బలరామకృ
ష్ణులను స్మరియింపుచున్నాను.

శ్లో. భగవంత మితి స్తుత్వా విధిః స్వం ధామ సత్వరమ్,
హరిణా గురుణా జ్ఞాతో యయౌ కృష్ణోఽపి గోకులమ్.

తా. భగవంతుఁడగు శ్రీకృష్ణుని ఇట్లు స్తుతించి బ్రహ్మదేవుఁడు కృష్ణుని
యొద్ద సెలవుంగొని తన లోకమగు సత్యలోకమునకుం జనెను. కృష్ణుడును దన తల్లి
దండ్రుల నివాసమగు వ్రేపల్లెకుం జనెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అథ యాజ్ఞికానా మాగమనమ్ —

౧౧. సౌరాష్ట్రరాగము — ఆదితాళము.

అరణిపాత్రపాలాశకుశ భారం వహంతో
ధరణితలే సతతం ధావంతో యాజ్ఞికా ఆయాంతి
పవిత్రపాణయో నిత్యం పశులక్షణవిదో
సవితృమండలాంతస్థం ధ్యాయంతో యాజ్ఞికాఆయాంతి
అహం పూర్వ మహం పూర్వ మితియజ్ఞకుశలా
గహనకర్మసామాదీని గాయంతో యాజ్ఞికా ఆయాంతి

తా. చేతులయందు అరణిపాత్రలును మోదుగమున్నగు సమిధలును యజ్ఞమునకు పనికివచ్చెడు సవ్యమైన పశువులనుం ధరియించికొని సూర్యుడు యగు శ్రీమన్నారాయణుని సామగానముచే ధ్యానించుచు పరమేశ్వరుని కీర్తించుటకు మహోత్సాహములో నీకీర్తువు నేను ముందుచేతును ముందుచేతునని పరుగులిడుచు యాజ్ఞికులెంచి యొకచో యజ్ఞము చేయం

అథ యజ్ఞపత్నీనా మాగమనమ్ —

౧౨. యదుకులకాంభోజి రాగము — ఆదితాళము.

యజ్ఞపత్నీబృందమధునాయాతియాగశాలామనింద్యకర్మవిజ్ఞానపూరిత శుద్ధమనసాసహ విశ్వాసపూర్వకనమ్రశిరసా
దివ్యసుందరంభవ్యకంధరం ధృతనవ్యపీతాంబరమద్భుత
చారుకబరీభారభరితందివ్య చామీకరాభరణగణభాసితం

తా. ఆయజ్ఞముఁజేయుచున్నవారి భార్యలుగూడ ఆయజ్ఞమునకు మగునటుల జ్ఞానయుక్తమైన పరిశుద్ధ మనస్సులుఁ గలవారలై భక్తితో యముతో ఆయజ్ఞేశ్వరునకు శిరస్సులు వంచినవారలై మహాసుందరములైన యందు పుష్పమాలికాది హారములుఁ గలిగి దివ్యమైన పీతాంబరములు బంగారముతో జేసిన ఆభరణములను ధరియించి సుందరమగు జడముడులం తమతమ భర్తలయొద్ద నిలిచియుండిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧. ఏవంయజ్ఞపత్నీసహితయజమానయాజ్ఞికప్రవర్తితేయజ్ఞకర్మణి సాక్షాద్యజ్ఞస్వరూపీభగవాన్ కందర్పదర్పమహాసర్పగరుడాయమానదివ్యమూర్తిధరోగోపబాలైస్సహశనైశ్శనైస్సంచరన్ చారయన్నపి గోవత్సాన్ తదుపవన దేశమాజగామ, తతః కదాచి ద్వత్సపాలనసమయే బాలా ఊచుః.

తా. ఈప్రకారముగా తమభార్యలతోడంగూడి యజ్ఞము జేయుచుండఁగా యజ్ఞస్వరూపుఁడగు పరమేశ్వరుండైన శ్రీకృష్ణుడు గోపబాలుర తోడంగూడి గోవత్సములను (దూడలను) మేపుచు ఆసమీపమందున్న వనములో మన్మథసౌందర్యముతో విహరించుచుండెను. అట్టిసమయములో నొకప్పుడు (దూడలమేపుసమయములో) శ్రీకృష్ణునితో గోపబాలు రిట్లనిరి.

శ్లో. వయమిహ విచరామో హ్యన్న మాకాంక్షమాణాః
కథ మిహ భగవన్నో బాలకానా మి హాన్నమ్,
ఇతి వనభువి పృష్టో బాలకై ర్బాలకృష్ణో
ప్యవద దిహ చ భూయా దన్న మత్యంత మృష్టమ్.

తా. ఓకృష్ణా ! మాకిప్పుడు క్షుద్బాధ మిక్కుటముగానున్నది. అన్నమందు నపేక్షగల్గియున్న మాకీవనమం దన్న మెట్లు సంభవించునని వేడుచున్న బాలురం గాంచి బాలకులారా భయపడకుడు. యీసమీపముననే మీకు మృష్టాన్నము లభించగలదని అందునొక బాలునిం బిలిచి యిట్లు వచించెను.

శ్లో. యజ్ఞశాలేయ మస్మాభి ర్దృశ్యతేవాన్నం హి లభ్యతే,
గచ్ఛ పృచ్ఛేజ్యశాలాయాం యజమానం చ యాజ్ఞికాన్.

తా. అదిగో అచ్చట యజ్ఞశాలగనఁబడుచున్నది అచ్చటకేగి ఆయజమానులను అడిగితిరేని తప్పకమీకు అన్నము నొసంగుదురు.

శ్లో. యది తేన ప్రయచ్ఛంతి యాచస్వాన్న మశంకితః,
తత్పత్న్యః ప్రతిజానంత్యో దాస్యంత్యన్నానితాఃస్త్రియః.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఒకవేళ నాపురుషు లీయకున్నను వారిభార్యలనడిగిన వారు
రగుటచే తప్పక మీకు అన్నము నిత్తురు.

శ్లో. యాజ్ఞికై ర్యజమానేన ప్రత్యాఖ్యాతశ్చ తైర్ద్విజైః,
యయాచే యజ్ఞపత్నీ స్తాః కృష్ణార్థే గోపబాలకః.

తా. అంతనాబాలుఁడు ఆయజ్ఞకర్తలను అన్నమునడిగి తిరస్కరింప
భార్యలయొద్దకేగి శ్రీకృష్ణుడు అన్నము గోరెనని అడిగెను.

శ్లో, సకృచ్ఛ్రవణమాత్రేణ స్వాద్వన్నాని బహూ న్యపి,
ఆదాయ తాః పరం కృష్ణం ముక్తసంగాః ప్రదుద్రువుః.

తా. కృష్ణునికి అన్నముఁ గావలెనను వాక్యము విన్నతోడనే మంచి
భక్ష్యభోజ్యపానీయాదులం గైకొని అదివరకు తాముజేయుచున్న పనుల
ఆస్త్రీలు అతిత్వరితగమనముతో గృష్ణునియొద్ద కరుదెంచిరి.

శ్లో. తత్ర గత్వా తు గోపాలం గోపీజనమనోహరమ్,
భోజయిత్వాఽథ సంతుష్టం విహితాఞ్జలయో స్తువన్.

తా. ఈప్రకారముగావచ్చి ఆగోపికా మనోహరుఁడగు శ్రీకృష్ణునిక
చి చేతులు జోడించి నిలువంబడి యిట్లు స్తోత్రము జేయుచుండిరి.

౧౩. మోహనరాగము—ఆదితాళము.

ప. బాలగోపాలకృష్ణ పాహి పాహి
అ. నీలమేఘశరీర నిత్యానందం దేహి
1. కలభసుందరగమన కస్తూరిశోభితానన
నళినదళాయతనయన నందనందన
మిళితగోపవధూజన మీనాంకకోటిమోహన
దళితసంసారబంధన దారుణవైరినాశన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. యజ్ఞ యజ్ఞసంరక్షణ యాదవవంశాభరణ
యజ్ఞ ఫలవితరణ యతిజనశరణ
అజ్ఞానఘనసమీరణ అఖిలలోకకారణ
విజ్ఞానదళితావరణ వేదాంతవాక్యప్రమాణ
౩. వ్యత్యస్థపాదారవింద విశ్వవందితముకుంద
సత్యాఖండబోధానంద సద్గుణబృంద
ప్రత్యస్తమితభేదకంద పాలితనందసునంద
నిత్యద నారాయణతీర్థ నిర్మలానంద గోవింద

తా. నీలమేఘమువంటి కాంతిగలిగి నిరంతరానందముతోఁగూడిన దేహముఁ గలవాఁడా, మదపుటేనుగుతో సమానగమనముఁ గలవాఁడవును కస్తూరితిలకముతో విరాజిల్లెడుముఖముఁగలవాఁడవును తామరపద్మముల వంటి విశాలనేత్రములుఁ గలిగినవాఁడవును నందునికుమారుఁడైనవాఁడవును గోపస్త్రీలతో గలసియుండెడువాఁడవును కోటిమన్మథులతో సమానమైన మోహనాంగము గలవాఁడవును సంసార బంధములను ద్రుంచినవాఁడా, కర్మఠులగు విరోధులం గొట్టినవాఁడా యజ్ఞస్వరూపుఁడవై యజ్ఞములను సంరక్షించెడువాఁడా, యాదవకులమునకు భూషణమైనవాఁడా, యజ్ఞఫలముల నిచ్చువాఁడా, మునిజనులకు శరణ్యమయినవాఁడా, అవివేకమనెడు మేఘములకు ప్రళయవాయువైనవాఁడా, సమస్తలోకములకు గారణభూతుఁడనైనవాఁడా అజ్ఞానమునుం బోగొట్టినవాఁడవై సుజ్ఞాన స్థానమైనవాఁడా, వేదార్థమునకు గురుతైనవాఁడా, తామరపద్మముల నోడించెడు పాదములుఁ గలవాఁడవై సమస్తలోకములచే స్తోత్రముచేయఁబడుచు సత్యబోధచే నానందించెడువాఁడవును యోగ్యగుణములను సముదాయముగా గలిగి సమస్తమగు రూపములకు మూలమయి సనకసనందనాదులచే ప్రార్థింపఁబడుచు పాలించెడు వాఁడవై నారాయణ తీర్థయతికి నానందము నిచ్చెడి నిత్యుఁడవగు ఓకృష్ణా! నీకునమస్కరించుచున్నాము.

శ్లో. యజ్ఞపత్న్యస్త మీశానం లీలాగోపాలవిగ్రహమ్,
ప్రసాదయంతి యం వేదా స్తత్పర్యేణామనంతి తే.

తా. వేదగోచరుఁడగు పరమేశ్వరుఁడీ గోపాలదేవుఁడేగదా ఇప్పుడు లీలార్థమై గోపబాలుఁడై జన్మించియున్నవాఁడని తెలిసికొని పూర్ణనమ్మకముచే నాస్త్రీలు మరల మరల నిట్లు స్తోత్రము జేసిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧౪. మోహన (రేగుప్తి) రాగము—అటతాళము.

ప. బాలగోపాల మా ముద్ధర-కృష్ణ పరమకల్యాణ గుణాకర

అ. నీరదనీలకళేబర-కృష్ణ నిరుపమకౌస్తుభకంధర

1. నందనందన భక్తచందన-సుర బృందరచితబహువందన
మందస్మితసుందరానన-కోటి మదనసుందర జగన్మోహన
ఇందిరామందిర-భక్త సుందరహృదయారవింద
భృంగ భక్తిమకరంద నందితగోపికాబృంద
తాంతాహతధై దత్తతాం-తకఝ్ణుతోధిమ్మిత్ణాంగిణతో ధిమ్మిరే-తకఝ్ణు
త్తోధిమ్మిధిమికిటతోధిమ్మిరే-తకఝ్ణుత్తోదిగణాంగంగిణత్తోం
గధిర్గుడుదధిర్గుడుదత్తుంగ - తోదిగిణంగత్తిరుతోంగ - తిర్గుడు
దధికితకిటదధిగిణతోం-బాలగో

2. యజ్ఞాదికర్మఫలప్రద-కృష్ణ యదుకులజాతసుఖప్రద
యజ్ఞసంరక్షణదీక్షిత-కృష్ణ యతిజనముక్తిదసువ్రత
తాధై య్యాధై ధత్తధా-కిటతకతఝ్ణుణ్ణాంకిణ్ణాం-తరికిటతరికిటధ్ధిమి
ధింధింధిమికిట-తోంగిటకిటత్తోంగతోంగిణ-కిణకిణధరిధిరి
ఝంతకతక- దిర్గుడుతకతకదిర్గుడుతక - గణపతిగురుశ్రీపతిషణ్ము
ఖ- జయజయజయ - ఝుంతరికిటతకతత్తోంగిటతోంగ - తక
గిణదినహతధిమితాతాధాం - తకదిర్గుడుతకదధిగిణతోం - దిన
హతధిమితాతాధాం - తకదిర్గుడుతకదధిగిణతోం
చింతితజనచింతామణిగణ సంతతసుఖసంతానప్రద
మంధరధరమంజుళమౌక్తిక నందితజన నందాత్మజ వర
బృందావనబృందారకగణ వందితపద వసుదేవాత్మజ
జయజయజయ- ఝుంతరికిటతకతత్తోంగిటతోంగి - తోకగిణదినహ
తధిమితాతాధాం-తకధిర్గుడుతకదధిగిణతోం-బాలగో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. అన్నమయాదిషుసంచసు త్వా - మంతరమానందవిగ్రహం
ఉన్నతఫలమామనంతితే జగ - దుదయలయాదిషు లక్షితం
తద్ధిత్వమేవాసి తద్ధిత్వమేవాసి - తత్సర్వమేతత్త్వమేవాసినూనం
దుత్తుఙ్గముక్తామణిప్రస్ఫురద్దివ్య-మత్తేభవద్యోగిచిత్తేస్ఫురంతం
నృత్యంతమత్యంతమానందమీడే - హితంత్వామహంత్వాము
హంత్వామహం- తధితకుకుదకుకుతతత్తకుకుధికుకు - తత్తత్తోంగు
తక్కిటకిటకుధరికిటతతోంగ-కిట్టకితకిటదధిగణతోం-బాలగో

4. సంతత మంత రవస్థితం-హృది సత్యవిజ్ఞానసుఖాకృతిం
అంతర్యామితయోదితం - యోగి చింతిత మాకలయామి తంత
ధిగ్గుడుధత్తాం- తత్తధిగ్గుడుధత్తాం - కిడతకతత్తరికితత్తరికిదోగుడు
దోగుడుతకధోంధోం- కుందకిటకిటధరికికుందత్తకుకుదరికి- ఢేకు
ఢేకుకుధరికిఢిక్క-ప్రభేదమిహ - ఝుకుఝుకుజరుఝణజయశీలనటన
మిహ-సకలజగదాదిం సకలమునిగీతం
సకలనిగమాంతజనితాంతమతివిదితం
తంపరమయోగిగణచింతితమఖండసుఖ
సంపద మపారమహిమాన మణిమాన మిహ
రంగత్తురంగమాతంగవరహంసగతి
మంజీరమంజురటనట మఖిలరంజనం
తధింతతధింతతకిటధిమిధిమిధిమితధీతకిటధిమితకిటధిమితకిట హంతధీం
తాహత్తధీంతాహత్తధిన్నాం - తాహత్తధీం - ధిన్నాధిన్నాహత్త
తాంధిన్నాధిన్నధీం - త్రాతాధిన్నధీం- తద్ధిన్నతకధిన్నుతాహత్తధి
న్నాం - కత్తరిడికత్తరిడి కాహులరెకాహులరె - కంజరిడికంజరిడి
దేహులరేరాహులరే
సంగీతసాహిత్యవిద్యావినోదపరగోవిందగోపాల
గోపీమనోహరే - మతిరస్తు రతిరస్తు మంగళం భవతు మమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తద్ధింతతద్ధింతతకిటధిమిధిమిధిమిత - ధీతకిటధిమికెకిటకి డ్తకతకిటదధిగణ
దోం-బాలగో

5. తారకసముముక్తహారకం భక్త-కారుణ్యరసపూరధారకం
నారదమునిక్షేమకారకం-ధీర-నారాయణతీర్థతారకం
తాంతాహతధణతాంథణాంధణతాం-ధణ్ణతాం
తద్ధిమ్మితద్ధిమ్మితాణ్డవాలోలం-రింఝురింఝురింఝుణరాధాలోలం
కుందకిటకిటథరికిగోపికాజారం-నగధరంతోధిత్త నవనీత-చోరం
త్వామహం కలయామి ధీర-మనామయం సకలకామదంభువి
సంతతమానన్దతాణ్డవాలోలం - సద్గుణమణిగణభూషణజాలం
సుందరగోకులబాలగోపాలం - సత్యప్రతిజ్ఞసంతానగోపాలం
విఖ్యాతసత్కీర్తివిజయగోపాలం - మందస్మితానన్ద మదనగోపాలం
కందర్పకోటికల్యాణగోపాలం - భక్తజనబృందప్రసన్నగోపాలం
సిద్ధజనసిద్ధాంత సిద్ధగోపాలం-మత్స్యావతారాది మహిమగోపాలం
తం త్వా మహం త్వా మహం

తద్ధితకుకుధికుకుతత్త త్తకుకుధికుకుత్త త్త-తోంగుతక్కిటకిటకుధరికి
టతధోంగ - కిడ్తకిటతకిటదధిగణధోం - బాలగో

5, ఝై ధరికిటతాహంధిత్తా-జేజేఝుంతరిదిగిధిగిదిత్తా-దిత్తరిదిగిదిర్గ
డుదిగిదిర్గుడుదిత్తా- తదిమితోదిమితోంగిటదిత్తాతత్తోంతత్తోం
గక్కిటతక్కిట- ధణధణతదిమిహిణ్ణం-ధళంగుతకతకదదిగిణధోం
స్వామినంవిచిత్రవనమాలినం - పతత్రిరాజగామినం
పరిపాలితగోధనం - భుజగపతిశాయినం - సదానందదాయినం
సమస్తవేదసాధనం - సనాతనం - బాలగోపాలకం - భజామి
రేహురేహురేరింఖణరింఖణ - కాహుకాహుకేకంజరికంజరి -
ఝుకుఝుకురోఝుణతజ్ఝగగిణ - ఢేకుఢేకు ఢేఢింకుకుఢింకుకు -

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఝంఝురుంఝురిహారిటకుమురింఖణ తక్కిటకిటతక దిక్కిటకిటతక - త్రొంగిట్టకిటత్తక నంగిట్టకిటతక తహాతత హాతదిమిత. ధణేకుదధిగిణతోం

॥బాల॥

తా. సమస్తకల్యాణగుణములకు నాటపట్టయినవాడవును నల్లమేఘముతో సమానమగు దేహముంగలవాడవును కౌస్తుభమణిచే నలంకరింపబడిన అసమానసుందరమగు కంఠము గల్గినవాడవును నందునికి బుత్రుడవై భక్తులపాలిటి కల్పతరువైనవాడవును, దేవతులచే అనేకవిధములుగా జేయబడి నమస్కారములు గలవాడవును చిరునవ్వుతో గూడియున్న చక్కనిముఖము గలిగి కోటిమన్మధుల మించిన మోహనాకారము గలవాడవును లక్ష్మీదేవికి గృహమయినవాడవై భక్తులయొక్క చక్కనగు హృదయకమలములయందుంగల భక్తియనెడు మకరందమును పానముజేయుచున్న తుమ్మెదయైనవాడవును గోపికలకు వందనీయుడైనవాడవును యజ్ఞములు మున్నగాగల సమస్తకార్యములకు ఫలమయినవాడవును యాదవులకు సుఖము నొసంగువాడవును యజ్ఞములను రక్షించెడు దీక్షఁబూనినవాడవును యోగిజనులకు ముక్తినొసంగెదనను వ్రతధారియైనవాడవును నిన్నుగూర్చి జపించెడువారలకు చింతామణివై సంతానాది సమస్తపదవుల నొసంగెడు వాడవును మందరాచలధారివియును ప్రకాశమానమగు ముత్యాలహారములుఁ గలవాడవును సమస్త జనులకు వందనీయుడైన వాడవును నందుని కుమారుడవై బృందావన విహారమొనర్చుచు దేవగణముచే నమస్కరింపఁబడుచున్న పాదారవిందములు గలిగినవాడవును వసుదేవుని పుత్రుడవైన ఓకృష్ణా! నీవు అన్నమయాది కోశములకు అంతర్వర్తివియై ఆనందించుచు అన్నింటికి నవీతముగానున్న ఫలస్వరూపుడవై జగత్తులం బుట్టింప రక్షింప శిక్షింపం గర్తవునై ఆజగత్తులన్నియును నీవయై దానియందుంగలసూక్ష్మ స్వరూపుడవై నీయందు వానినన్నింటినిం భరియించెడు స్థూలరూపుండవై యోగిజనుల చిత్తపద్మముల యందు నిర్మలమగు ముత్యమువలె స్వచ్ఛముగా నున్నవాడవగుచు వారలం దమ కరుణారసామృతంబునం బోషింపుచు నారదముని నారాయణ తీర్థయత్యాదుల రక్షించుచున్నవాఁడవును నృత్యమందునను రాధాదేవియందునను మిక్కిలి ప్రియముగలవాడవును గోపికలకు జారపురుషుడవును గోవర్ధనగిరిని ధరియించినవాడవును వెన్నదొంగవును ఆదిమధ్యాంతశూన్యుడవయ్యును సమస్తకోరికలనొసంగెడు ఆనందనృత్యము నొనర్చుచు యోగ్యగుణములచే బ్రకాశించువాడవును వజ్రవైడూర్యాదిమణిస్థగితమగు ఆభరణములు గలవాడవును మహాసౌందర్యవంతమగు గోకులక్షేత్రమందుంగల బాలగోపాలుఁడవును సప్త ... వును సమ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్తకార్యములయందుం జయముం గొనినవాడవాటచే విజయగోపాల నామకుండవ్వ చిరునవ్వుతో గూడిన ఆనందయుతుఁడవై మన్మధునిమించిన మోహనీయుఁడవై మదనగోపాలుఁడవైన వాడవును కోటిమన్మధరూపుడవాటంజేసి కల్యాణగోపాలు య్యును భక్తులకు నెల్లెడలను గనుపించువాడవాటచే ప్రసన్న గోపాలుడవయ్యును సి మనోరథ సిద్ధినొసంగువాడవాటచే సిద్ధగోపాలుడవయ్యును మత్స్యకూర్మాదిఅనంతా తారములనెత్తి మహిమం జూపినవాడవాటచే మహిమగోపాలుడవయ్యును దేవకు దేవుడవైనవాడవును సమస్తలోకములనుఁ బాలించువాడవును గరుడవాహనారూ వును గోవులబాలించువాడవును నాగేంద్రశయనుఁడవును ఎల్లప్పుడు ఆనందముతో నున్నవాడవును సకలవేదములకు సాధనపురుషుడవును ఆదిపురుషునైన ఓ బాలగోపాల నిరంతరము నిన్నుగూర్చి భజింపుచున్నారము.

శ్లో. స్తుత్వా తం యజ్ఞపురుషం యజ్ఞపత్న్యస్తదాజ్ఞయా,
పునః ప్రవివిశు ర్యజ్ఞశాలాం తద్గతమానసాః.

తా. ఇట్లు స్తుతియొనర్చి ఆయజ్ఞపురుషుడగు శ్రీకృష్ణుని విడువజాలక నా ష్ణాణస్త్రీలు సర్వము మరచియున్నను భగవంతుడగు కృష్ణుని యాజ్ఞను మీరజా కష్టతరముగా మరల యజ్ఞశాలకు జేరి.

శ్లో. యాజ్ఞికాస్తేఽపి తాః పత్నీః ప్రశస్య చ పునఃపునః
అంగీచక్రుర్భగవతో మహాత్మ్యా ద్గతకల్మషాః.

తా. అంతట నాకాంతలు భగవదానుగ్రహమునొంది వచ్చినవారిగా దెలిసి వారిభర్తలు ఆస్త్రీలను బొగడుచు నాదరించిరి.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరంగిణ్యాం శ్రీకృష్ణగోవత్సపాలనవర్ణనంనామ తృతీయతరఙ్గః.

ఇది తృతీయతరఙ్గము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చతుర్థతరఙ్గము

కథాసంగ్రహము.

శ్లో. గీయతే రామకృష్ణాభ్యాం కృతం గోపాలనం తతః,
నందాద్యాగమనం పూర్వం తత శ్చ బలకృష్ణయోః.
కాళీయమర్దనం నాగపత్నీస్తోత్రం తతః పరమ్,
ఖరాసురవధ శ్చాథ ప్రలంబస్య చ మర్దనమ్,
దావాగ్నిభక్షణం బాలస్తుతి రత్ర నిగద్యతే.

తా. బలరామశ్రీకృష్ణులు గోవులనుఁ బాలించుటయును నందుఁడు మొదలగువారలు రాకముందు ఆబలరామకృష్ణులు రావడము అందుకృష్ణుడు కాళీయుడను సర్పరాజును ద్రొక్కుటయును ఆనాగకాంతలు శ్రీకృష్ణుని స్తుతించుటయును ఖరాసురప్రలంబాసురాదుల వధయును దావానలమును మ్రింగుటయును బాలురు నుతియించుటయునుఁ గ్రమముగా నీచతుర్థతరఙ్గమందు వర్ణింపఁ బడియున్నవి.

అథ నందస్యాగమనమ్___

౧. సౌరాష్ట్రరాగము___ఆదితాళము.

గోపైరనుగత స్తో నిత్యం గోబృందాని విచారయన్
గోపాలకస్వామీ నంద గోపో మహాన్ విరాజతే.

తా. గోకులనాథుడగు నందుఁడు గోపజనులతోఁ గూడి గోవులమందలనుఁ గాచుచుండెను.

అథ బలభద్రస్యాగమనమ్___

౨. సౌరాష్ట్రరాగము___ఆదితాళము.

హలీ బలీ చ ముసలీ లలితాంగదకుండలీ
నీలాంబరీ శ్వేతరూపీ బలభద్రో విరాజతే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. బలవత్తరమగు నాగలియును రోకలియును ఆయుధములుగా ధరియించి సుందరములైన కుండలకేయూరహారాది దివ్యభూషణధరుండై తెల్లని దేహమునకు నల్లని వస్త్రమును గట్టి ప్రకాశించుచున్న బలభద్రమూర్తి వెంటనంటి వచ్చుచుండెను.

అథ శ్రీకృష్ణాగమనమ్—

3. నాదనామక్రియరాగము—ఆదితాళము.

శంఖీ చక్రీ గదీ పద్మీ శార్ఙ్గీ కిరీటకుండలీ
శ్రీవత్సకౌస్తుభీ దివ్య పీతాంబరో విరాజతే.

తా. శంఖచక్రాది దివ్యాయుధధారియై కిరీటకుండలకౌస్తుభమణిహారాది దివ్యభూషణములం ధరియించికొని శ్రీవత్సమనియెడి లాంచనముతోను బంగారువస్త్రముతోను బ్రకాశించుచున్న మోహనాకారుండైన శ్రీకృష్ణుడును తండ్రియగు నందుని వెంట నరుదెంచుచుండెను.

౪. నాదనామక్రియారాగము—చాపుతాళము.

ప. పాహిపాహి జగన్మోహన కృష్ణ పరమానంద శ్రీకృష్ణ
1. దేవకీవసుదేవనందన కృష్ణ దివ్యసుందర శ్రీకృష్ణ
2. నందయశోదానందన కృష్ణ ఇందువదన శ్రీకృష్ణ
3. కుంద రదనకుటిలాలక కృష్ణ మందస్మిత శ్రీకృష్ణ
4. కింకిణీరచితఘణంఘణ కృష్ణ క్రీడాలోల శ్రీకృష్ణ
5. కుంకుమపంకవిపంకిల కృష్ణ గూఢమహిమ శ్రీకృష్ణ
6. చంచళఝుళఝుళనూపుర కృష్ణ మంజుళవేష శ్రీకృష్ణ
7. తరళితకుండలమండిత కృష్ణ తాండవలోల శ్రీకృష్ణ
8. ధిక్కృతసురరిపుమండల కృష్ణ దీనపాలక శ్రీకృష్ణ
9. సాధు సాధు నటవేష శ్రీకృష్ణ సత్యసంధ శ్రీకృష్ణ
10. పాలితనారాయణతీర్థ కృష్ణ పరమపావన శ్రీకృష్ణ

తా. జగత్తులను మోహింపఁజేయువాడవును అఖండానందములో నొప్పియున్నవాడవును దేవకీవసుదేవులకు కుమారుడైనవాడవును దివ్యమైన సౌందర్యముగలవా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డవును నందయశోదలకు పుత్రుడైనవాడవును చంద్రునివంటి ముఖముగలవాడవును మల్లి మొగ్గలం బోలెడి పలువరుసగలవాడవును ఉంగరములవలె ముడుతలుగల ముంగురులతో విరాజిల్లెడు లలాటము గలవాడవును చిరునగవుతో ప్రకాశించెడు ముఖముగలవాడవును కింకిణీరవములతో ఘల్లుఘల్లుమనెడు అందెలు మువ్వలుగల పాదములతో నాటలాడువాడవును కుంకుమపువ్వు మొదలగు సుగంధములతో నలందబడియున్న శరీరము గలవాడవును ఎవ్వరికిని దరముగాని నుశీమగలవాడవును ఝళంఝళాయ మానమగు నాదములొప్పియున్న అందెలు కడియములుం గలవాడవును సుందరమైన రూపముం గలవాడవును చలించుచున్న కర్ణకుండలములు గలవాడవును నృత్యముసేయుటయందు ప్రియముగలవాడవును దుర్మార్గులగు రాక్షసులను జయించినవాడవును దీనజనులను శాసించువాడవును సాధుజనులను సాధువైన రూపముతో నటించువాడవును నిరంతరము నిజమందు వర్తించువాడవును నారాయణతీర్థుల పాలించెడు పరమపావనుఁడవైన ఓశ్రీకృష్ణా ! నిన్నుగూర్చి యెల్లప్పుడును ధ్యానించుచున్న వాడనుఁ గావున రక్షింపుము.

బలరామకృష్ణులు గోవులం బాలించుట.

౧. అథ కదాచిదేతౌ నందకుమారౌ- నిర్మలనిరుపమ రజతాంజన శిఖరిశిఖరసముత్తుంగ దివ్యమంగళసుందరాంగౌ - దుర్వినయ దుర్వీర్య గర్వపర్వత విషయవిపినసంచారి మహాసురమత్తమాతంగమహోదారి కేసరిణౌ - సంతతసముల్లసితకమలకు శేశయ కుముదకల్హారాది కుసుమ సౌరభ్యసౌభాగ్య భోగసమున్మిష దానందానుభవ దివ్యదర్శనైః హంసకారండవసారసచక్రవాకాదివివిధవిహంగమైరనుదిన ముదితమహోత్సాహ సాహస సమృద్ధసముచ్ఛృంఖలకలరవావబోధిత నిజానందావ ధీరిత బ్రహ్మలోకాదిసుఖై ర్నిజతటసమాగత సురవిటపిబృందైశ్చ సంతతపరిశోభమానాయాః కాళింద్యాస్తటభువి పర్యటంతౌ - కరతరకలితవేణువిషాణవేత్రౌ - నిరవధికకృపావలోకన హాసపరిహాసవిలాసై ర్నిజపరిజనానందయంతౌ - సకలలోక పాలకౌ విహ గోపాలౌ బభూవతుః. తేచ గోపబాలాః తదీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యవిలాసాపన్న సుధారస మాకంఠ మాపీ యాత్యంతతృప్త
తయా సముద్గిరంత ఇవ భగవ దనుగ్రహ ప్రతిబోధితసక
కలా స్తదీయకల్యాణగుణగణా నిత్థం గాయంతో వనస్థ
సుఖం చేరుః.

తా. ఉపమాన రహితమైనటువంటివిన్ని నిర్మలమైనటువంటివిన్ని రజితాద్రి గిరులయొక్క శిఖరములా యనునట్లు ఉన్నతములైనట్టియు దేదీప్యమానమగు దివ్యసుందర దేహములుగల బలరామకృష్ణు లిద్దరును ఒకానొక సమయము (అప్పటప్పట) దుష్టత్వముతో గూడియున్న వినయబల గర్వములనియెడి పర్వతసమేతమగు దుర్విషయములనియెడి యరణ్యములయందు సంచరించుచున్న దుష్టరాక్షసులనియెడి మృగములకు మహావీరసింహములై నిరంతరము పరమానంద యుక్తమగు తెల్లగలువలు నల్లకలువలు చెంగల్వలు తామరలు మున్నగాఁగల పుష్పసుగంధములచే సుఖసంకులంబొందుచు నానందించుచున్న హంససారస చక్రవాకాది వివిధ విహంగములచే విరాజిల్లుచు నెల్లవేళలను బ్రహ్మలోకానందము నొసంగుచుండెడి వివిధకుసుమ ఫలసుగంధభరితంబగు నిజకూలంబులుంగల కాళిందీనదీతీరముల విహరించుచు అగట్లయుదుంగల కల్పతరు సమానములైన చెట్లనీడలయందు విహరించుచు తమమృదుహస్తములయందు రత్నయుక్తమగుబంగారుకట్లుగల వేణుశృంగినాదములును చక్కని బెత్తములు గలిగి కృపాతరంగములచే విరాజిల్లుచుండెడి తమచూపులతో తమపరిజనుల విలాసయుక్తములగు పరిహాసవాక్యములచే నానందింపజేయుచు సకలలోకపాలన మిట్లనేసేయుచుంటిమని దెల్పుచున్నటులకో గణమును బాలించుచు ఆ బలరామకృష్ణులు తమవిలాసవాక్కుల యందుంగల అమృతరసము తమమిత్ర భృత్యాదులకు కంఠస్థమగునటుల భక్షింపఁజేయుచున్నందున వీరలు భగవత్స్వరూపులని సర్వజనులకు బోధపడుటచే సదరును అట్టిభావమునే మనస్సునిడికొని గానముఁజేయుచు సుఖప్రాప్తులై యుండిరి.

౨. మధ్యమావతీ రాగము—ఆదితాళము.

ప. కలయ వనభుని కామగతిం - కలభగమన మఖిలాత్మరతిం

1. రజతశైలశిఖరోపమకాయం-రమణీయమిహరామనామధేయం
సకలజలదరుచిరం గతమాయం-సకలవల్లవీజనభాగధేయం

2. లలితతరమురళీనాదవినోదం - లావణ్యరసపూరసరిదాస్పదం
అళికులమిళితతులసీబృందమోదం-ఆనందనటనసుందరపాదం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. దివ్యత్రిభంగిలలితతరగాత్రం - దేవాదివిరచితనుతిపాత్రం
భవ్యకటక కలకమనీయవేత్రం-భాస్కరకోటిప్రభంజనమిత్రం
4. సకృదవలోకనకృతజగదండం - సరసకుండలశోభిమృదుగండం
ప్రకటితబ్రహ్మాణ్డశతకోటితుణ్డం-ప్రాకృతాసురతిమిరమార్తాండం
5. రవితనయాతటసుఘటితఖేలం-రక్షితసకలగోకులబాలం
నవరసపరిపూర్ణగానవిలోలం - నారాయణతీర్థగీతసుశీలం.

తా. వెండికొండయొక్క శిఖరముతో సమానమగు బలరాముడును నీలమేఘములతో సమానమైన శ్రీకృష్ణుడును గోపికాజన మనోహరులైన వారలునై సుందరమైన వేణునాదము యందలి ప్రేమగలవారలై సుందరరసమునకు సముద్రులైనవారలై తుమ్మెదలచే నలంకరింపఁబడిన తులసీవనమందు విహరించు వారలును ఆనందనృత్యమొనర్చుచుండెడు చక్కని పాదములు గలవారలును మూడు వంపులతోఁగూడిన దేదీప్యమానమగు శరీరములు గలవారలును, (వేణునాదము మున్నగునవి సేయునెడ నిలుపబడుటలో కంఠమందున నొకవంపును నడుమునందున నొకవంపును కాళ్ళయందున నొకవంపును గలిగి వయ్యారముఁ జూపువారును) దేవతలుమున్నగాగలవారలచే నుతింపబడెడు వారలును తమ చెయ్య హస్తములయందు సుందరమైన బెత్తములుఁ గలవారలును కోటిసూర్యులతోను అసఖ్యాకమగు అగ్నులతోను సమమగు ప్రకాశముగల వారలును దృష్టిమాత్రముచే సమస్తబ్రహ్మాండములను గ్రహించు వారలును రత్నకుండలములచే ప్రకాశించుచున్న చెక్కిళ్ళు గలవారలును సమస్తబ్రహ్మాండములను తమనోటియందుననే జూపువారలును అజ్ఞానులై దుర్మార్గమున సంచరించెడు రాక్షసులను చీకట్లకు సూర్యునివంటి వారలును యమునానదీ తీరమున విహరించు వారలును గోకులక్షేత్రమునుం బాలించు వారలును నారాయణ తీర్థులఁగాపాడు వారలగుచు అనేకకామగమనములచే ఆవనభూములయందు మత్తమాతంగములవలె విహరించుచున్న బలరామకృష్ణులు మమ్ము గాపాడు గావుత!

శ్లో. గోవిందానుచరా స్సర్వే గోవిందాసక్తచేతసః,
గోవింద మనుగాయంతో సానందం ననృతు ర్వనే.

తా. ఆశ్రీకృష్ణునితో నున్న వారందరు ఆకృష్ణునియందు ప్రేమతోఁగూడిన మనస్సుగలవారలై తమ్ము తమ శరీరములను మరచి ఆయనతో పాటుగా గానము జేయుచు మహానందముతో వినుతు లొనర్చుచున్నారు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కాళియమర్దనము.

శ్లో. వినా తు బలభద్రేణ కృష్ణో గోపాలకైః స్సహా,
కాళియస్య హ్రదం గత్వా న్యపతత్ తజ్జలే బలాత్.

తా. బలభద్రుఁడు వెంటలేని యొకనాడు శ్రీకృష్ణుఁడు గోపబాలురంగూడి కాళింగుడను సర్పరాజ నివాసంబగు నొక్కమడుగు యొద్దకుజేరి ఆసర్పమునుం జంప టకై తలంచి ఆవద్దనున్న యొకచెట్టుపైనుండి ఆమడుగులోనికి ధుమికెను.

శ్లో. కాళీయ స్తద్ధ్వనిం శ్రుత్వా క్రోధసంరక్తలోచనః;
బబంధ కృష్ణం భోగేశ దదృశు స్తం వ్రజౌకసః.

తా. ఆధ్వనిని ఆకాళీయుఁడు వినినతోడనే మహాకోపముతో నన్నులెఱ్ఱజేయుచు తనగొప్ప దేహముతో నాకృష్ణుని బంధించగాఁ నచ్చటంగల గోపబాలురం డరు జూచిరి.

శ్లో. పశ్యత్సునందాదిషుగోపికాసు శ్రీకృష్ణమేవాఖిలమిత్రభూతం
తుష్టావరామస్సకలాత్మదర్శీ సర్వాత్మకం కృష్ణమనన్యదృష్టః

తా. నందుఁడు మున్నగాగల గోపకులెల్లరు ఆసమీపమందుననే యున్నవా గుటచే నావార్తవిన్నతోడనే ఆమడుఁగుయొద్దకువచ్చి కృష్ణునికాళీయుఁ డొనర్చుచున్న దానికేమియుం జేయనేరకఁ జూచుచుండ నందు సర్వజ్ఞుండగు బలరాముఁ డేకాగ్రచిత్తముతో నాకృష్ణు నిట్లు స్తుతియొనర్చెను.

ఓ. కర్ణాటసారంగ రాగము—ఆటతాళము.

ప. బంధనా న్మోచయ- కాళీయకృత—బంధనా న్మోచయ
అ. బంధనాన్మోచ యాత్మాన మనుపమ
బలమనుస్మర తావక మధునా
1. కారణం జగతా మఘౌఘవి- దారణంహి భవాః
దురితాశేషశోకమహీభార
వారణాయ కృతమానుషవేష శ్రీకృష్ణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. బాలచాపలతయా త వానఘ - లీలయాల మిహ
కాళియవిష మాశు వినాశయ
కలయ గోకులకళ్యాణ మథ భో
3. నందగోపమహిషీ త వేయ మ-నిందినీ జననీ
నంద మేవ మానందయ తా మపి
నందనందన సుందర శ్రీకృష్ణ
4. కృష్ణతత్త్వవిదాగీత మతి-వృష్ణిజనముదే
విష్ణుభక్తి శివనారాయణతీర్థ
విరచితం విపులానంద ముదితం

తా. ఓకృష్ణా! నీసామర్థ్య మెట్టిదిరో హా జ్ఞప్తికిఁ దెచ్చికొని యీకాళీయుని బంధనలను అతిశీఘ్రముగా విడిపించుకొనుము. నీవు జగదుత్పత్తిస్థితిలయములకు కారణభూతుఁడవయ్యును మహాపాపులచే బాధనొందుచున్న భూమిదేవియొక్క భారమును దీర్చుటకై మానవబాలునిగా జన్మించినందున ఆబాల్యచాపలమునుం జూపుచుంటివిఁ గాని యింతటితో నట్టివిలాసముం గట్టిపెట్టి యీకాళీయుని విషమునుఁ గర్వమునుం బోకార్చి తొందరగా గోకులరక్షణ మొనర్పుము ఇటుఁజూడుము మనతల్లి తండ్రులగు నందయశోదలు నీకైదుఃఖించుచున్నారు. అట్టిపెద్దలగు వారల దుఃఖముమాన్పి ఆనందము నొసంగుట మనకవసరము గావున వారల సంతోషింప జేయుచు యింకామరి కొందరగు మనమిత్రబాంధవాదులను గూడనట్లనే సంతసింపజేయుము. ఇది భక్తులందరికిం దెలియుటకై నారాయణతీర్థయతి రచించెను.

శ్లో. రౌహిణేయకృతం గీతం శ్రుత్వాస్ఫాల్య చ కాళియమ్,
పాతయిత్వా జలే నృత్య మకరో త్తస్య మూర్ధని.

తా. ఈప్రకారముగా బలరామునిచే నుతింపబడిన తోడనే శ్రీకృష్ణుడాకాళీయుని జలములో బడవైచి సిరస్సులయందు నృత్యము జేయుచుండెను.

అథ నాగపత్నీనా మాగమనమ్—

2. నాదనామక్రియారాగము—ఆదితాళము.

ఆయాతి నాగదారకదంబం ప్రతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాయాకలితలోకకదంబం
నందాదియోగిబృందచింత్యపాదం పరమా
నందైకకంద మాశ్రితవేదం
ఫణిఫణాసమర్పిదపాదారవిందం నిత్య
మణిమాదిభూతిద మఖండతానందం
కమనీయకాలమేఘాభిరామం గోప
కామినీబృందకలితకామం
నానావిచిత్రలీలావినోదం శ్రీ
నారాయణతీర్థాభయవరదం

తా. తనమాయచే లోకములన్నియు గప్పినట్టినయు నందుడు మొదలగు యోగులుచే ధ్యానింపబడుచున్న పాదములుం గలిగినట్టియు పరమానందమునకు మూలమైనట్టియు వేదములకు నాశ్రితుడైనట్టియు కాళీయుని ఫణముపైగలిగిన పాదములు గల్గినట్టియు యెల్లప్పుడు అణిమాద్యైశ్వర్యయుక్తుడైనట్టియు తక్కువలేని సంతోషయుక్తుండైనట్టియు నీలమేఘకాంతులచే విరాజిల్లెడు దేహకాంతిగలట్టియు గోపికలకు కామితములు నిచ్చునట్టియు నావిచిత్రలీలచే నానందించునట్టివాడై నారాయణతీర్థులకు నభయము నిచ్చువాడగు ఆశ్రీకృష్ణుడు తనభర్తయగు కాళీయు శిరములపై నృత్యమొనర్చుచు బలహీనునిగాం జేయుటగాంచి ఆనాగకాంతలు అద్దేవదేవుడగు శ్రీకృష్ణుని పొగడదొడంగిరి.

శ్లో. ఫణేషు తస్య నృత్యంతం క్షీణ శక్తే ర్మహా ర్మహుః,
భర్తృభిక్షాం ప్రార్థయంత్యో నాగపత్న్య జగుర్హరిమ్.

తా. కాళీయుడు బలహీనుడై పడియున్నప్పటికిని ఆశ్రీకృష్ణుడు దయదలంపక మాటిమాటికిని నృత్యముజేయుచునే యుండెను. అది గాంచి ఆనాగపత్నులు శ్రీకృష్ణునికి చేతులుజోడించి నమస్కరించినవారలై పతిభిక్షనొసంగుమని అనేకవిధములుగా వినుతులొనర్చుచుండిరి.

రా. ముఖారిరాగము — ఆదితాళము.

ప. దేవ కురు శిక్షాం దేహి పతిభిక్షాం
అ. దీనపరిపాలనాయ స్వీకురుదీక్షాం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. ఆగమైశ్శరణత మశేషలోకకారణం
ఆహు రాగమేన తత్త్వా మానంద మఖండితం
2. యోగిమతిభూషణా ఘూఘఘపరిశోషణ
భోగిశయన భువన భూ పాహి పతితం
3. జాతికులశరణ మ శేషజంతుతరణం
జాతం భవతాకృత మిత్యాగమవిదితం
4. సర్వజంతుసమతా సాధు తవ విదితా
సర్వబుద్ధిషు ప్రహితా సా చ వేదవిదితా
5. అజ్ఞాతవస్తు కి మస్తి విజ్ఞానస్య తే
ఆజ్ఞాపయ యదుచిత మస్మాకం జగత్ప్రభో
6. నాగపత్నీగీత మిదం నారాయణచరితం
యోగివరనారాయణ తీర్థ మతిఫణితం

తా. ఓదేవా ! నీవుదుష్టశిక్షణ శిష్టరక్షణ పరాయణుండవు గావున యింతటితో మమ్మురక్షించి మాకు పతిభిక్ష నొసంగుము. దీనులంబాలించువాడవౌటచే నీదీక్ష తప్పక వహింపవలయును. వేదములు నివసించుటకు నాటపట్టయిన వాడవును, సమస్తలోకముల సృష్టిస్థితిలయములకు కర్తవును సమస్తతత్వస్వరూపుఁడవును ఆద్యంతములు లేనివాడవును యోగులయొక్క మనఃపద్మములకు నలంకారుఁడవైనవాడవు నుసమస్తపాపములను, బోగొట్టువాడవును నాగేంద్రునియందు శయనించు వాఁడవును అయిన వోదేవా యీబలహీనుఁడైపడియున్న మాభర్తను రక్షించుము. సమస్తజాతుల కు శరణ్యుఁడవనియును సమస్తజంతువులం దరింపజేయుఁవాడవనియును నీస్వరూపమైనట్టి వేదములుఁ జెప్పుచున్నవి. సమస్తజంతుజాలమందునను సమబుద్ధిఁ గలవాడవును సాధువులఁ రక్షించువాఁడవనియును వేదములుఁ జెప్పుచున్నవి. జ్ఞానములేనిమాకు జ్ఞానమొసంగి యిక మేము సేయునదియేదియో, దెల్పి మాయభీష్టమొసంగి రక్షించుమో జగత్ప్రభో! ఈనాగపత్నులుస్మరించుట నారాయణ తీర్థులు రచించి స్మరించుచున్నాడు.

శ్లో. ఏవం స్తుతే జగన్నాథే నాగపత్నీభి రాదరాత్,
నమస్తే దేవదేవేతి ఫణీ ప్రాహ శనై శ్శనైః.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఈప్రకారముగా నాకాళీయుని భార్యలు నుతింపుచుండుటవిని ఆకాళీయుఁడును దీనవదనుఁడై హీనస్వరముతో ఓమహాత్మా ! నన్ను రక్షించు రక్షించు నమస్కారము లొనర్చుచున్నాడనని వేడెను.

శ్రీకృష్ణుడు కాళీయుని రక్షించుట.

శ్లో. శ్రీకృష్ణస్తం పరిత్యజ్య సాగరం గచ్ఛ నిర్భయః,
మత్పాదచిహ్న తఫణై రిత్యుక్త్వా గోకులం యయౌ.

తా. అంత నాకాళీయు విడిచిపెట్టి ఆశ్రీకృష్ణుఁడు కాళీయునిం గాంచి ఓయీ ! నీవిక నీపూర్వనివాసమగు సముద్రమునకుఁ బొమ్ము. నాపాదచిహ్నములు నీశిరస్సున నుంచితిఁ గావున అందు నీకేమియుం భయముండదని ఆజ్ఞయొసంగి తాను తనవారిం గలసి గోకులక్షేత్రమునకుం జనెను. (ఈకాళింగుడు పూర్వము సముద్రములో రమణకద్వీపములో నుండఁగా గరుడునిచే భయమిల్లుచుండెను. అందుకే కాళిందీనదికి రాకుండ నాగరుడునికి శాపముండుటచే నాకాళీయుఁడీ నదిమడుగున నివసించి యుండెను.)

శ్రీరామకృష్ణులు ఖరాదిరాక్షసులం జంపుట.

శ్లో. పరం గోపబాలై ర్మహత్తాళబృందం
క్రమేణ ప్రవిష్టౌ ఖలాన్ సంహరంతౌ,
ముదా రామకృష్ణౌ సఖేలం చరంతౌ,
ఫలైస్తోష యామాసతు ర్గోపబాలాన్.

తా. మఱియొక సమయమందు గొప్పతాళవనములో బలరామకృష్ణు లిద్దరును సహచరులంగూడి విహరించుచుండఁగా అచ్చటికి గాడిదెరూపమునుఁ ధరించినధేనుకాసురుఁడు మున్నుఁగాగల అనేకరాక్షసులరుదేర వారలంబట్టిబరిమార్చెను.

శ్లో. ఖరాసురవధం కృత్వా ఖగాధిపతివాహనః
నిరాయాసః పరానందో రమతే నందనందనం

తా. గరుడవాహనుఁడగు శ్రీకృష్ణుఁడా ఖరాసురాదుల ననాయాసముగా వధించుటలో ఆటలాడినట్లుఁ గనుపడినది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౯. తమేవ మసురకుసలకదళీవనోన్మూలనకేళికలాకుశలకలభమూర్తి ధరం నందకుమారం సర్వేచ గోపబాలాః సంపూర్ణమనోరథా ఇత్థం ప్రార్థయామాసుః.

తా. ఆరాక్షసు లనియెడు అరటితోటకు మదగజమా యనునట్లు ఆతాళవనవిహారమొనర్చుచున్న శ్రీకృష్ణునిఁ గాంచి సమీపవర్తులగు గోపబాలురిట్లు స్తుతించుచుండిరి.

౯. కాంభోజీరాగము—త్రిపుటతాళము.

ప. రామ సఖే కృష్ణ సఖే రమణీయ గోకులమథయామో

1. కమలబంధురిహ కమలమనుపతతి కమలినీ మలి సేవ విభాతి
కుముదబంధురపి కుముదమనుసరతి కుముదినీచ పరంపరిహాసతి.

2. శశధరం శనకై రనుపశ్యతి శర్వరీ వనితా నిజకాంతం
వశముపైతి వనితార్షుషబృందం వామమన్మథదాశస్యమందం.

3. అళికులం కమలోదరమిళితం అలఘుగీతరసామృతభరితం
కలయ గోధనమిహ సముదితం లలితవేణురవేణ త్వరితం.

4. రక్తచందనలేపనలోలా రాగిణీ పశ్చిమాభాతి బాలా
ముక్తలజ్జేవముపహు రతిచపలా ముంచతిపీటికారస మబలా.

5. చక్రవాకియుగళంచ విగళితం చారునీరనిరంతరమిళితం
వనజకంతవిగళితరవలలితం వనజబృందమధునైవముకుళితం

6. వారుణీసేవనా దబ్జమిత్రం వారుణో నీతవాన్నిజగాత్రం
తారకామలనిజదంతకాంత్యా తామసీ హాస తీతి విచిత్రం.

7. శృణ్వతా గోపబాలకగీతం శ్రీధరేణ గోకులమాయాతం
తృణచరానుసరేణ సముదితం ధీరనారాయణతీర్థసుఫణితం.

తా. ఓమిత్రవర్యులగు బలరామ కృష్ణులారా! మనము మనపల్లెయగు గోకులక్షేత్రమునకుఁ బోవుదమరండు. సూర్యుడు పశ్చిమాంబుధినిం జొరఁబడుచున్నవాడు. తామరకమలములు మాలిన్యమను [illegible] చుండెను. చంద్రోదయకా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లమగుచుండుటచే కలువలు వికసించి తక్కిన కమలాదులను పరిహసించుచున్నవి. తన ప్రియుఁడగు చంద్రుని రాకకై రాత్రియను కాంత నిరీక్షించుచున్నది. స్త్రీలనియెడి చాపలను మన్మథుఁడను జాలరిపట్టి బాధింపఁబూనియున్నాడు. ముకుళింపఁబడుచున్న కమల గర్భములనుండి తుమ్మెదలు వెడలిపోవ సంకించి తమ మధుర నాదములచే రొద జేయుచున్నవి. నీయొక్క వేణునాద మధురరసమునుం గ్రోలుచున్నను మనగోవులు గృహమునకుంబోవ త్వరపడుచున్నవి. సిగ్గునువిడిచి పశ్చిమదిక్కాంత రక్తచందనమునుం ధరియించి పతియగు సూర్యునిం గూడుటచే చపలమనస్కయై తన చంచలము జూపుచున్నది (పశ్చిమదిక్కు యెఱ్ఱనైనదని భావము) ఉదయమునుండియు నొండొంటిం బాయకున్న చక్రవాకపక్షులు జంటబాసినవి. వంకరలైన నాళములచేతను దళముచేతను ఒప్పియున్న పద్మములనుండి తుమ్మెదలు వెడలిపోవుటచే నచ్చట నిశ్శబ్దమైయున్నది. ప్రభాకరుఁడు పశ్చిమకాంతం గూడుటంజేసి తన దేహముఁ దానికంటె నెరుపుఁగావించికొనుటచే నానిశాకాంత నక్షత్రము లనియెడు దంతపఙ్క్తులుఁ గనఁబడునటుల నవ్వుచున్నది. గావున మనము యింతటితోఁ బురమునకేగుదము రండని వేడెడు బాలురతోఁగూడి రామకృష్ణు లిర్వురు పురమున కరుదెంచిరి. ఇట్లు నారాయణ తీర్థులుకొనియాడెను.

శ్లో. ఉషిత్వా గోకులే రాత్రౌ బలేన సహితః సుఖీ,
ఉషస్యుత్థాయ గోవింద శ్చోదయామాస గా వనమ్.

తా. ఇట్లు పురముం బ్రవేశించి బలరామకృష్ణు లిర్వురును ఆరాత్రిని గడిపి మరఛటిదినము ఉదయముననే ఆశ్రీకృష్ణుఁడు గోవులం దోలికొని వనమునకుం జనెను.

భాణ్డీరకవనవర్ణనము.

శ్లో. అద్య భాండీరకం నామ వనం యామో వయం ముదా,
ఇత్యాహ భగవా న్బలార్క బలం చ బలినాం వరమ్.

తా. అచ్చట తమ సహచరులగు గోపబాలురతోడను అగ్రజునితోడను శ్రీకృష్ణుఁ డిట్లనియె. ఇప్పుడు మనము భాండీరక వనమునకుఁ బోదుమురమ్మనియెను.

౧౦. సావేరీరాగము—ఆదితాళము.

ప. రామ రామ విచరామో వయం-రమ్యభాండీరకవన మధునా
రామ రవికిరణదూరం-రమణీయసరోవరబహుళం.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. చంద్రకాంతోపల మణివాలుక - చారుతరఝురీసుందరసలిలం
చన్దనచంపకతరుమన్దార-ఛాయాతిమిరసూర్యమణిజాలం
2. ఉన్నతతరుషుసమున్నతబలవ-త్పన్నగరిపుముఖనిహ్నుతవిహగాః
ఉన్మత్తాఇవసన్నద్ధాయుధి-మన్యస్తేముహురిహఖలుయోద్ధుం
3. నందనం వన మేత దుపమితం-నానారసఫలైరపి మధుసుధయా
మందమారుతస్పన్దనవిగళిత-మందారాదిశ్రీనందనకుసుమైః.
4. ముక్తాఫలసముద్రితవల్లీ - నక్తమధువ్రతశంసితవిభవం
త్యక్త్వాశంసద్దివివనమేతత్-చేతస్పృహయతిదివ్యవధూనాం.
5. స్వర్గారోహణసోపానపఙ్క్తిరివ-సురలోకావధిసుందరవిటపం
నిర్గళితోపమ మతిరమణీయం-నిహ్నుతసకలసంతాపవిభూతి.
6. బంధుప్రియమిదవబంభూనయమిహ-సంధత్తేఖలుసాదరమస్మాన్
మందస్మేరసుధామనుసేచన-మంగళపూర్వమహోవనదేశః.
7. నారాయణఫణితం రమణీయం - ధీరోదాత్తగిరా బలభద్రం
ఘోరాఘాఘనివారణమేత-నారాయణతీర్థార్యసుఘటితం.

తా. ఓబలరామా! మనమీభాండీరకవనమున విహరింతము రమ్ము. ఈవనమున దట్టమగు పత్రపుష్పములచే సూర్యకిరణములైనను జొర నేరకున్నవి. యింకా యిందు మహాసుందరములగు అమృతోపమానోదకములచే విరాజిల్లెడు సరోవరము లనేకము లున్నవి. చంద్రకాంత శిలారజమనందగిన యిసుకతోఁ గూడిపరివహించుచున్న సుంద రమగు జలములచేనొప్పియున్న ఆనకట్లున్నవి. ఇంతియేగాక నీకొలంకు గట్లపై మంచి గంధపు చెట్లును చంపంగి వృక్షములు మందారాది పాతరువులుం గలిగి వానినీడలచే చీ కటిగానుండి అందుంగల రాళ్లన్నియు సూర్యబింబములవలె ప్రకాశించుచున్నవి. పొడ వైన వృక్షములం గల ఫలపుష్పరసములొలుకుచుండుటచే వానిపై మందవాయువులు వీచుచుండుటచే నానుగంధమాఘ్రాణించు నెడ నిందున్ని నందనోద్యానము జ్ఞప్తికి వ చ్చుచుండును. మంచిముత్యములతోఁగూడిన బంగారులతలాయనునట్లు తెల్లనిపుష్పము లతో నొప్పియున్న పుష్పలతలుం గలిగి దేవతాంగనలకుం గూడ నిచ్చట విహరింప ని చ్ఛపుట్టినటులం జేయుచున్నది. భూలోకము నుండి స్వర్గమునకుంబోవ సోపానములుఁ గట్టిరాయనునట్లు ఆవనమందుంగల వృక్షములు భూమినుంచి ఆకాశమువరకు ఒకనిపై మరియొక కొమ్మవరుస...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వరాకకు ఆప్తులగు చుట్టములరాక కెదురుజూచెడి గృహస్తునికైవడి నిరీక్షించుచున్నది. ఇంతేగాక తమ నివాసస్థానమంతయు మకరందములచేఁ గలయంపిచల్లి పూమొగ్గల ముగ్గులచేనలంకరించియున్నది చూడుము. ఇట్లు శ్రీకృష్ణుఁడు గంభీరవాక్యములతో బుద్ధుని కెరింగించెనని నారాయణ తీర్థయతి గానమొనర్చెను.

శ్లో. గాయన్ గాయన్ వనభువి శనైర్గోపబాలైస్సమేతో
దేయం దేయం కరతల మితి ప్రీతిత స్తాడయం స్తత్,
పాయం పాయం సరసవచనాహ్లాదపీయూషధారాం
సోయం మాయా విహరతి ముహుర్మోహయన్ వేణుమీశః.

తా. ఆవనమందు శ్రీకృష్ణుడు పాటలఁబాడుచు సమవయస్కులగు గోపాలురతో విహరించుచు వారలను యొక్కొక్కప్పుడు చేతులు చాపుమని ఆచేతులలో తన చేతితోఁ జరచుచు తన రసయుక్తమగు వాక్కులయమృతంగల అమృతధారలం గురియుచు ఒక్కొక్కవేళ శరీరములు మరచునట్లు వేణుగానము మాయామోహ మొప్పునట్లు మాటిమాటికిం జేయుచుండును.

ప్రలంబాఘబకాదివధ.

శ్లో. క్రీడా మారబ్ధవాన్ కృష్ణో జయశీలాన్ పరాజితాః,
స్కంధేవహంతి యస్యాంతాం బాలకైస్సహ సంభ్రమాత్.

తా. అప్పుడు శ్రీకృష్ణుఁడు బాలురకొక యాటచు నియమించెను. ఆయాటకిద్దరిద్దరొక్కొకజట్టయి పోరాడి అందు నెవరు యోడిరో వారు గెలిచిన వానిని భుజముపై నెక్కించికొని కొంతదూరము మోయుట నిర్ణయింపఁ బడినది.

శ్లో. ప్రలంబో నామ గోపాలవేషధారీ మహాసురః,
పరాజితో రౌహిణేయం స్కంధేనోఢ్వా పలాయితః.

తా. అంత ప్రలంబాసురుఁడను నొకదనుజుఁడు గోపబాల వేషముతో బలరామునికి నోడి ఆబలరాముని తన భుజము పైనెక్కికొని కడువేగముగా బోవుచుండెను,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. సంకేతస్థాన ముల్లంఘ్య పలాయనపరో బలః,
మాం నయత్యేష కిం కార్యం వద కృష్ణేత్యభాషత.

తా. తన్ను నెత్తికొని నియామకస్థానమును దాటిపోవుచుండుటచే బలరాము డవమానించి కృష్ణునుద్దేశించి ఓకృష్ణా! వీడునన్ను హద్దుమీరి యెత్తుకపోవుచుండెను నేనిప్పుడేమిసేయవలయునో దెల్పుము అనెను.

శ్లో. వీర్య మావేదయన్ కృష్ణో బలభద్రస్య ధీమతః,
ఇద మాహ మహావీర్య మార్యం బలసమున్నతమ్.

తా. ఇట్లుకోరిన బలరామునికి శ్రీకృష్ణుఁడు బలభద్రునికిం గల సామర్థ్యము జ్ఞప్తికిదెచ్చి మిగుల గర్వించియున్న ఖలులను మన్నించుట ధర్మముగాదు. అని మరల నిట్లనియె.

౧౧. కాపీరాగము—అటతాళము.

ప. తావకం పరభావ మనుస్మర - తారకం స్మరతాం
అ. సేవకసంకల్పసిద్ధతనో పర - దైవత నరభావభావనయాలం
1. స్మర తవాతులబల మతివీర్యంసాహ-
సంచబలభద్రగాంభీర్యం
నరవపుర్ధర మసుర మిమంజహి-
నరవరాధికధైర్య దుర్వీర్యం
2. ఖేలనే సమయో నాయ మిహ బల-
నీలాంబర తవ భో
తాలనికేతనతాడయకుటిలంతవ-
ఖేలనమిత్ర మమరశత్రుభృత్యం
3. అఘటితంఘటయతితవమాయా-
అఖిలలోకజననీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

విఘటితభవబంధమూలమోహానిబద్ధ-
విపులబోధానందరసఘనజయభో

4. లోకబంధుఘణిత మేత దాశ్రిత-
శోకమూలహరణం
భక్తసంసిద్ధిసాధక శ్రీహరి-
భక్తనారాయణతీర్థాభరణం

తా. ఓబలరామా ! నీయొక్క అవతార మెట్టిదియో జ్ఞప్తికి దెచ్చికొనుము. నీవ
నన్నున అనుకున్నయట్లు జరగగలసామర్థ్యముగలపరతత్వస్వరూపుడవయ్యును ఇప్పుడీ
దుష్టనిగ్రహార్థమై మాయామానసివైతివి. నీవుసాటిలేని బలసంపన్నుడవు. నీతో సమా
మగు గంభీరసాహసాదులు మరియొకని కుండవు. అది జ్ఞప్తికి దెచ్చుకొనుము! వీడు గో
స్వరూపముదాల్చిన రక్కసుడు. వీడు మనతో నాడుటచే మిత్రుడని తలంపకుము. నీ
లాంబరమును తాలధ్వజమునుం గల బలభద్రా ! ఇట్టి కపటరాక్షసుని నాలసింప
సంహరించుము. నీమాయసర్వలోకములకు మాతృదేవతయైయున్నది. సర్వప్రాణు
లకును జన్మసమ్మంబంధమగు మోహబంధములు నివారింపదగినది. నీనామబోధయే ఆ
యున్నది. గావున నీవు సర్వజ్ఞుండవును సర్వశక్తివిశిష్టుడవుం గావున నీకొక టసా
ముండదు. లోకములకు బంధువగు నిన్ను నాశ్రయించినవారి దుఃఖములం బోకార్చు
నీకీ కార్యమెంతటిది. అని శ్రీహరి ప్రార్థించెనని నారాయణ తీర్థయతి కొనియాడె

శ్లో. జఘాన బలభద్రస్తం శ్రీకృష్ణేన ప్రచోదితః,
ప్రలంబం ముష్టినా మూర్ధ్ని ప్రలంబోఽపి పపాత చ.

తా. ఇట్లు శ్రీకృష్ణబోధ వినినతోడచే బలరాము డావప్రలంబాసురుని తల
తన పిడికిటిదెబ్బచే బొడిచిన ఆరక్కసుడు రక్తముం గ్రక్కికొని నేలపయిం బ
మరణించెను.

శ్లో. అఘాసురబకాసురప్రముఖకంసదూతాసురాః
హతాస్తు హరిణా గుణవ్యతికర ప్రసూతాః ఖలాః,
వనే విచరతాఘనే వకుళమంజరీపుంజకే
ద్రవన్మధుఝుకీచరద్భ్రమరకామవిద్ధా గుహా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. పొన్నలు పొగడలు మున్నగు సుగంధకుసుమములచే విరాజిల్లుచు మకరందప్రవాహవిహారమువలన నుత్తిలిన తమ్మెదలకు కామశాస్త్రము నెరింగించుచున్న వనమందు శ్రీకృష్ణుఁడు విహరించుచు నందుంగల కంసదూతలగు అఘాసురబకాసురులను నిరాయాసముగా సంహరించెను.

దావానలభక్షణము.

శ్లో. దృష్ట్వా దావానలం బాలాః కృష్ణ కృష్ణేతి చుక్రుశుః,
గృహీత్వాంజలినా కృష్ణో దావానల మభక్షయత్.

తా. ఆవనము కార్చిచ్చు దహించుచు శ్రీకృష్ణసహచరులందరి కోనంబోవుచుండ నాబాలురు కృష్ణా! కృష్ణా! రక్షించు రక్షించుమని రోదనేయుచుండ నాదావానలమునుం గాంచి శ్రీకృష్ణుఁడు దానిని తన దోసిలింబూని గ్రిక్కున మ్రింగెను.

శ్లో. జీర్ణో దావానలో యస్య జాఠరేణ మహాత్మనః,
బాలా స్తమస్తువః కృష్ణం వేదాంతై ర్యస్తు లక్ష్యతే.

తా. అంత నాదావాగ్ని శ్రీకృష్ణుని జఠరాగ్నిచే జీర్ణమయ్యెను. అట్టిమహిమనుంగాంచి బాలురెల్లరు ఆశ్చర్యముతో నావేదములచే నుతింపఁబడుచున్న శ్రీకృష్ణుని వినుతులొనర్చిరి.

శ్లో. శ్రీగోపాలక మేకమేవ పరమం దైవం సదా మానయే
శ్రీవత్సాంకితవక్షసం శ్రితజనాధారం సమారాధయే,
ఆమ్నాయాంతసరోజహంస మఖిలానందాత్మకం శాశ్వతం
కుక్షిస్థాఖిలలోకరక్షకమముం గీర్వాణగేయం ప్రభుమ్.

తా. ఈగోపాలదేవునికంటె ఇతరదైవములు లేరనియును శ్రీవత్సచిహ్నముఁ గల వక్షస్థలముఁ గలవాఁడనియును ఆశ్రితజనాధారుఁడనియును లోకములచే నారాధింపఁబడిన వాఁడనియును సమస్త వేదములనియెడి పద్మములయందు నివసించిన హంసస్వరూపుఁడుడు సమస్తఆనందములకు నాత్మరూపైన వాఁడనియును నాశనములేనివాఁడయినవాఁడును సమస్తలోకములు కుక్షియందుంచి రక్షించువాఁడును దేవతలచే నుతింపఁబడుచుండెడు శ్రీకృష్ణునిఁ నుతింపుచున్నాను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧౭. కాంభోజీరాగము - ఆదితాళము.

ప. శ్రీగోపాలక మేవ దైవతంహృదయే
అ. ఆగమారవిందబృందహంస మాకలయే
1. సర్వలోకైక శరణ్య చరణారవిందం
దుర్వినీతమదభంగదోర్దండబృందం
నిర్విశేషనిరంతరనిర్మలానందం
గీర్వాణగంధర్వకోటిగీతగోవిందం
2. నిజజనస్వర్గాపవర్గనిత్యదాతారం
అజ మవ్యయ మాదిదేవ మనుపమాచారం
విజయసారథి మశేషవిదుషా మాధారం
భుజబలనిర్జితవైరిభూపాలసూరం
3. లక్షితసర్వభువనలక్షణ మేకం
పక్షి రాజవాహనం విపక్షశిక్షకం
కుక్షిగతజగదండకోటిధారకం
అక్షీణగోకులనివాసలక్ష్మీనాయకం
4. నారదాదిమునిగేయనామధేయకం
నామరూపనిర్వాహక మామ్నా యమానకం
వారిజాసనాదివినుతవారితశోకం
నారాయణానందతీర్థానందదాయకం

తా. జగత్తులన్నింటికిని మూలపురుషుఁడగువాఁడీ గోపాలదేవుఁడే. ఈజగదేకదైవము ఆగమములనియెడి కమలములయందు హంసయై చరించుచుండును. ఈతనిపాదములు సమస్తలోకములకు నాధారములై యున్నవి. దుర్మార్గులగు రాక్షసవీరుల మదమణఁచెడు బాహువులుఁ గలవాఁడును దేవతులచేతను గంధర్వాద్యనేక శిష్టులచే స్తుతింపఁబడుచు గోవులకు విందుసేయుచున్నవాఁడై యుండెను. తమభక్తులకు మోక్షమును ఆనందమును నిచ్చువాఁడును చావుఁబుట్టువులులేని నిత్యస్వరూపుఁడును అద్విత్వీ-

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నను రథము నడుపువాఁడై అనేకదుష్ట సంహరణం బొనర్చి లోకమును రక్షించిన వాఁడును శత్రురాజుల నెల్లను తన భుజబలముచే సంహరించిన వాఁడును దృష్టిపరిచార మాత్రముచే లోకముల నెల్ల రక్షించు వాఁడును గరుడవాహనా రూఢుండై శత్రువుల సంహరించు వాఁడును సమస్తజగములు తన బొజ్జనిడికొని రక్షించు వాఁడును లక్ష్మీనాథుఁడైనను ఈగోకుల క్షేత్రమందు మానవాకారముగా నివసించియున్నవాఁడును నారదుఁడు మున్నగు దేవరుషులచే వినుతింపంబడు నామధేయముఁ గలవాఁడును సమస్తమంత్రరాజికిని పేరు రూపమునై యున్నవాఁడును బ్రహ్మాదిదేవనుతుఁడై సర్వదుఃఖము లడంచినవాఁడును నారాయణ తీర్థయతి వరుని కానందము నొసంగెడు వాఁడునగు ఓకృష్ణ! నీకు వందనము లొనర్చుచున్నారము.

శ్లో. ఇత్థం గోపాలకై ర్గీతో భగవాన్ భక్తకామదః,
గోభి ర్గోపాలకైః కృష్ణో గోకులం పున రాగతః.

తా. ఇట్లు గోపబాలురచే స్తుతింపఁబడుచు వాండ్లకోరికలు దీరుటకై తిరుగ గోకులమునం బ్రవేశించెను.

ఇతి. శ్రీనారాయణతీర్థవిరచితాయాం-శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణగోపాలవర్ణనంనామ - చతుర్థతరఙ్గః.

ఇది నాల్గవతరంగము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పఞ్చమ తరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. గోపీవస్త్రాపహారాఖ్యం చరిత్ర మభినీయతే,
గోవర్ధనాద్రే రుద్ధార శ్చరితం హరిణా కృతమ్.
పాత్రప్రవేశ స్తు పున ర్నందో గోప్య స్తతః పరమ్,
బలకృష్ణౌ తతః కృష్ణకృతం వస్త్రాపహారణమ్.
ఉద్ధృత్య రక్షితే చాస్మిన్ గోకులేఽద్రిం కృతా స్తుతిః,
ఇంద్రేణ కామదేన్వా చ కృష్ణ స్యా త్రైవ సంగ్రహః.

తా. ఈ అయిదవ తరంగమందు గోపికాస్త్రీల వస్త్రములుఁ గొంపోవుటయు గోవర్ధనగిరి నెత్తి గోవగోకులములను రక్షించుటయు ఇంద్రునిచేతను కామధేనువుచేతను వినుతింపఁబడుట మున్నగు చరిత్రలుం గల్గియున్నవి.

గోపికావస్త్రాపహరణము.

శ్లో. నితంబినీగణం హ్రదే దిగంబరం విలోక్య తత్
వరాంబరం బహిఃస్థితం కరాంబుజే సముద్వహన్
బహూన్నతే తటద్రుమే మహోన్నతో హరిః స్థితో
వదన్ విచిత్రనర్మ తం హస న్న గాయతేదృశమ్.

తా. ఒకమడుఁగువద్దను గోపికలు కొందరు తమ వస్త్రములు విడిచిపెట్టి దిగంబరులై జలక్రీడనొనర్చుచుండఁగా అది శ్రీకృష్ణుఁడుచూచి ఆగట్టుననున్న వస్త్రములఁ బట్టుకొనిచని ఆసమీపమున నున్న ఒకపొడవైన వృక్షముపైనుంచి దానియందు దానునుం గూర్చుండి పరిహాసమొనర్చుచు నవ్వుచున్న కృష్ణుని నొక గోపస్త్రీ గాంచి యిట్లని వారితోఁ జెప్పెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. బధ్వా దుకూలం శాఖాగ్రే కుతూహలతయా హరిః,
వల్లవీవల్లభః కృష్ణో హాస న్నిద మువాచ తాః.

తా. ఆవస్త్రములు తానెక్కియున్న పొన్నచెట్టుకొమ్మలకుంగట్టి ఆగోపికలం బిలుచుచు సరసవాక్యము లాడుచున్నను ఆగోపికలకు మనోహరాకారుఁడై యుండుటం జేసి ఆగోపస్త్రీలు ఆమడుఁగులో కంఠములోతు నీళ్ళలోనుండి శ్రీకృష్ణునివాక్యములు వినుచుండిరి.

౧. కేదారగౌళరాగము - త్రిపుటతాళము.

ప. ఆయాహి వ్రజయువతిబృంద త్వరయా
మాయాహి సలిలే దూరం

అ. ఆయాసో మా భవతు అల మధునా తవ
తోయక్రీడయా పరయా

1. పరిణామవిరసఫలోదయకర్మణి-పాటవ మతివితథం
పరిణామవిరహిత పరమపురుష మేవ-భజ జగదేకనాథం

2. పరిగృహాణ భువనబాహ్యదృగావరణం-పరిహారసి వృథాకథం
పరమబాంధవ స్త్వత్ప్రకట మేవ వదతి-పరిహార ఖేలనబంధం

3. ఆనందమయభవనే తవ జననీ-సానంద మనుసరతి
మాయాతీతవపుషం మాధవమేవ జనకం-మానయమాన మసతి

4. హరివిరచితపరిహాసకథారసగౌరవసంస్మరణం
గురుభక్తశివనారాయణతీర్థకృతమిదం- గోవిందజనభూషణం

తా. గోపాంగనలారా! మడుఁగులో నాలస్యముండక వేగిరమిటురండు. లోతునకుం బోకుఁడు. ఆట్టేఆయాసము నొందకుఁడు. యింతవఱకుం జేసిన క్రీడ చాలదా ఇక రండు. చేసినపనికి ప్రతిఫలము కలుగవలయును. గావున జగన్నాథుఁడ నగు నన్ను గొలచుట మంచిదని తలంచుఁడు. ఎందుకట్లు పైకి జూచెదరు నేను మీకు పైవాడ్నను గాను ముఖ్యచుట్టమునే. గావున యికి జలక్రీడలు జాలించి నావద్దనున్నమీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వస్త్రములుం గొంపొండు. మా యు కవ్వల వెలింగెడు లక్ష్మీనాథుడే సేను. తలంపుగో నను బూజించి పరమసంతోషముతో మీగృహముల యందున్న మీతల్లిదండ్రులంగూడ కొండు. ఇట్లు గోపికలతో శ్రీకృష్ణుడాడిన పరిహాసవాక్య రసామృతమెల్ల భక్తగణ మున కొసంగ నా నారాయణ తీర్థయతి యీగీతమును రచించెను,

శ్లో. గోవిందం గోపికానందం వదంతం నర్మశర్మదమ్,
పున్నాగవిటపాగ్రస్థం పుణ్యపుంజఫలోదయమ్.
భక్తానుగ్రహసువ్యగ్రగృహీతాద్భుతవిగ్రహమ్,
ఇత్థం గోప్యో జగుః కృష్ణం కంఠదఘ్నజలే స్థితాః.

తా. ఇట్లు ఆశ్రీకృష్ణుడు గోపస్త్రీల కానందమగునటుల నాడెడు శృంగార వచనములకా గోపికలాపొన్న చెట్టుపైనున్న మహోన్నత విగ్రహుండగు వానినిం గాంచి మాపుణ్యరాసియగు నీకృష్ణుడు మాపూర్వపుణ్యావశమున మమ్మిట్లు సంబోధించు చుడెనను ఉత్సాహముతో కంఠము లోతు జలములో నిలిచి ఈప్రకారము గానము జేసిరి.

౨. పున్నాగవరాళిరాగము- ఆదితాళము.

ప. శ్రీకృష్ణ తావకమహిమా — కేన వర్ణ్యతే
అ. లోకాలోకనావరణం — లోకేశ దేహి నౌమి తే
1. పున్నాగరాజాధిరూఢ — పురుషోత్తమ
ఉన్నతవంశవిస్తార — ఛిన్నపాపాఖండిత
2. శాఖాగ్రలక్ష్యసద్విగ్రహ — శం విధేహి భో
శోకసాగరా దుద్ధరమాం — శుద్ధభావసంతుష్టయభో
3. నందయశోదానందన — నళిననాభ
సుందరహాసవిలాస — సూచితైరలం విమలాభ
4. సర్వకామాదిగుణాకర — సర్వపాలక
శర్వరీనాయకానన — శాతకుంభకర్ణవసన
5. గోవింద కిం కరవామ — గోపబాలక
నవ్యగోపీగీతమిదం — నారాయణతీర్థరచితం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. కృష్ణా ! నీమహామహిమలు వర్ణింప నెవ్వరివశమగును. లోకాలోకముల కెల్లను ఆధారమైన దేహముగలవాఁడవై యున్నావు. పురుషశ్రేష్ఠుఁడవగు నీవిప్పుడు పొన్నచెట్లపై గూర్చొనియుంటివి. పాపరహితమగు గొప్పవంశమందు జననమొందితివి. కొమ్మచివరం గన్పడుచున్న యోగ్యమైనరూపము గలవాఁడా ! ఇప్పుడుమాకు గల్గిన విచారమునుం బోగొట్టి మాకు సంతోషము నొసంగుము. నీవుదుఃఖ నివారకుఁడ వనునది యిప్పుడు మాకు నిదర్శనముజూపుము. నందయశోదలకు గుమారుడవై జన్మించిన మహావిష్ణువునీవు. సౌందర్యమగు చిరునవ్వుతోనున్న ముఖవిలాసముగలకృష్ణా ! నీవు సమస్తకోరికల నిచ్చువాఁడవును సమస్తమునుం బాలించువాఁడవును, చంద్రునివంటి ముఖముగలవాఁడవును బంగారుకుండలములు వస్త్రములుంగల ఓకృష్ణా! మేమిప్పుడేమిరో నర్పిన మావస్త్రముల్లెత్తువో అని స్తోత్రము జేసిరి, ఇట్లు నారాయణ తీర్థయతి రచించెను.

శ్రీకృష్ణ గోపీసంవాదము.

శ్లో. గోపీభిః ప్రార్థితః కృష్ణో గోవిందో భూర్యనుగ్రహమ్,
కుర్వాణ స్తాసు సంవాదం భూయోఽప్యకృత సాదరమ్.

తా. ఇట్లు గోపికలచే ప్రార్థింపంబడి శ్రీకృష్ణుఁడు వారలయం దనుగ్రహము గలవాఁడై ఆదరముతో నిట్లనియెను.

3. ధన్యాశీరాగము—అటతాళము.

కృష్ణః ఆవరణం మమ న హి తే దాతుం
భావయ గోపవధూజన బృంద
గోప్యః దేవ య దావరణం మమ నీతం
దేహి విభో భవతా త దనంత
కృష్ణః. నీతం నైవ మయా పరకీయం
నైవ మ మావరణం నిజదృష్ట్యా
గోప్యః. ఆహా గృహాణ భవా నితి పూర్వం
దేహి త దావరణం మమ బంధో
కృష్ణః. అక్షినిమీలనమేవ మయోక్తం
సాక్షా దిహ తు గృహా ణావరణం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోప్యః. లోకాలోకనవిహితావరణం
లోకేశ్వర మమ దేహి సముదితం
కృష్ణః. లోక స్యావరణం న విధాతుం
లోకేకోఽపి సమర్థః పురుషః
గోప్యః. కశ్చన నాలోకయతి యథాఽస్మాన్
కలయ తథావిధ మే వారణం
కృష్ణః. లోక్యోనాలోకయతి హి లోకే
లోకం కశ్చన క ఇహ పి విరోధాత్
గోప్యః. లోక్యా ఏవ వయం పరభోగ్యాః
లోకే శావరణం తు విదేహి
కృష్ణః. తర్హి తదావరణై రల మస్మైః
తస్య న కించి దలోక్య మిహాస్తి
గోప్యః. కి మిద మలౌకికసిద్ధావరణం
కే వా వయ మిహ లజ్జాభరణాః
కృష్ణః. యుక్తిసహం నహి భవదావరణం
యోగిభి రత్ర మీమాంసిత మబలాః
గోప్యః. అస్మాభి ర్న విధేయం కి మపి
హ్యవగత మచ్యుత త ద్వద భగవన్
శివనారాయణతీర్థసుగీతం
శ్రీహరిగోపీజనసంవాదం

తా. కృ—ఓగోపికలారా! నేను మీకిచ్చునది మీవస్త్రములే సుడీ.
గోపికలు—ఓదేవ దేవుడవగు అనంతుడా నీవు గొంపోయిన మా వస్త్రములు మా కిమ్ము.
కృష్ణుడు—నేను ఇతరుల ఆవరణమును (వస్త్రములు) గొంపోవలేదు. నిజము నా లోకించిన నాకును ఆవరణ (వస్త్రము) లేదు,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గో—ఓదీనరక్షా! మీయావరణములు (వస్త్రములు) మీరు తీసుకపొండి యని వచించి యిప్పుడు లేవనుట ధర్మమగునా మాయావరణములు మాకిమ్ము.

కృ—నేను కండ్లుమూసికొనియుందును గాని మీమీవస్త్రము లిచ్చుటికి వచ్చి తీసికొనుడు.

గో—ఓలోకేశ్వరా! నీవుకన్నులు మూసికొనినను లేకున్నను లోకులదృష్టులకుఁగన్పింపకుండుటకు మాయావరణము లొసంగుము.

కృ—లోకమునకు ఆవరణముఁ (వస్త్రము) గల్పించుట లోకేశ్వరుఁడగు బ్రహ్మదేవునికైనం దరముగాదు.

గో—ఓకృష్ణా! మేమెవ్వరికిం గన్పింపనీయని యావరణము మాకు దయసేయుము.

కృ—లోకమును మీరుం జూచుచుండిరి. మిమ్ములోకము జూచుచుండును. గావునపరమాత్మనగు నన్ను జూచుచు మీవస్త్రములు మీరు తీసికొనిన మిమ్మెవరునుఁ జూచువారుండరు.

గో—ఓలోకనాథా! మేమిప్పుడు పరులచేఁ జూడబడుచున్నాము. గావున మావస్త్రములు మాకు నొసంగుము.

కృ—పరులనఁగా పరబ్రహ్మమైయున్నది గనుక నాపరమాత్మకు దెలియనివస్తువేదిఁ గలదు. అందులకై మీరు వెరుపవలదు. ఈఅల్పావరణముతో బనిలేదు.

గో—ఓస్వామీ! నీవు లోకముతో పనిలేని యావరణమునుగూర్చి వచింపుచున్నావు గావున మాకు సిగ్గువిడుచుచున్నది.

కృ—ఓగోపికలారా! అంతయూ మాయావరణమే అయినదిగాని మరియొక యావరణమేదియును లేదని మహాయోగులు సిద్ధాంత మొనర్చిరి.

గో—ఓస్వామీ! మీవచనములయందున్న అర్థమేమియో మాకు దెలియదుగాని మేమేమిసేయవలయునో చెప్పుము. ఇట్లు శ్రీకృష్ణగోపికాసంవాదము నారాయణ తీర్థులవారు రచియించిరి.

శ్లో. ఆబాల్య మేత ద్యుష్మాక మబలాః కేవలం మతమ్,
ఉభాభ్యా మేవ హస్తాభ్యాం గృహ్ణాంతు వసనాని వః

తా. ఓగోపికలారా, మీకు చిన్నతనమునుండియు నలవాటైనపనియే జెప్పుచుంటిని మీరెండుచేతులును పైకెత్తి మీవస్త్రములు మీరు తీసికొనుడు.

శ్లో. ఇత్యుక్త్వా వసనాన్యాసాం దత్వా గోపాలకై స్సహా,
ఆవరుహ్య తరోః కృష్ణః ప్రయయౌ స్వగృహం ముదా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఇట్లు జెప్పినట్లు జేసిన గోపికలకు వారివారివస్త్రముల నొసంగి శ్రీకృష్ణుడు చెట్టుదిగి తన గృహమునకుం జనియెను.

గోవర్ధనోద్ధరణము.

శ్లో. ఇంద్రయాగసమారంభం నందాదీనాం విలోక్య సః,
ఐశ్వర్యం ఖ్యాపయన్ స్వీయం నందమాహేదమచ్యుతః.

తా. ఒకానొకనాఁడు నందాదులెల్లరు వార్షికముగా జేసెడుఇంద్రయాగమునకు గావలసిన సామగ్రిని జాగ్రత్త జేయుచుండుట శ్రీకృష్ణుడు జూచి తానే పరమేశ్వరుండగు యజ్ఞకర్తయని అందరికిం దెలియుటకై వారలతో నిట్లనియె.

ర. కాంభోజీరాగము—అటతాళము.

ప. ఇంద్రయాగసమారంభసంభ్రమ-మిహ తు ముధా మన్యే
అ. చంద్రరవిపావకముఖసురవర-పరిగణితవిభూతిరయంహి తాత
1. సకలలోకజనకం సకలాగమ-సంబోధితమహిమానమనింద్రం
ప్రకటితజగదణ్డకోటివదనమిహ-సాక్షాద్దేవవిహాయమహేంద్రం
2. వనచరాహివయంవనపర్వత-వర్ధితభువి వన మేత దధునా
అనుపమాన్నరసాదిభిరచలేంద్రమనుపమమారాధయామోవిధినా
3. గిరివనసరిదమరనరఖగాదిషు-పరిపూర్ణబోధరక మాగమవిదితం
హరిమిహాగోవర్ధనగిరివరయుత-మచ్యుతమేవభజామోనిరతం
4. నందనందనగీత మిదం భువి-నందగోపహితం ముహు రధునా
నందయోగివిచింతితమనుశివ-నారాయణతీర్థకృతమితి విధినా

తా. ఓమిత్రులారా! ఇప్పుడు మీరు సేయఁబోవు ఇంద్రియాగ మనునది నిష్ఫలమగు భ్రమయేఁగాని ప్రయోజనమేమియును లేదు. చద్రసూర్యాగ్నులున్ను దేవగణమంతయు పరమేశ్వర ప్రతిబింబములై యుంటిరిగదా! ఆకారణమువలన మీరిప్పుడీ యింద్రునిమాని సకలలోకములకు సృష్టిస్థితిలయ కర్తయును వేదాంతవేద్యుఁను తనకు సమానుడు మరియొకడులేని నిరంకుశ ప్రభువును ప్రపంచకమంతయు నొటియందున్నవాఁడును సకలాంతర్యామియగు శ్రీమన్నారాయణునిం బూజింపుఁడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈభూమియంతయు వనములతోను పర్వతములలోను సరస్సులు మున్నగువానితో నిం డియున్నందున మనము వనమందున్నవాండ్లమే అయియుంటిమి. గావున మంచిపాయ సాన్నాది రసములచే ఈశ్రేష్ఠమగు గోవర్ధనగిరియందా నారాయణదేవుని ఆవాహన మొనరించి పూజలొనర్చితిమేని ఆభగవంతుడు సర్వాంతర్యామియగుటంజేసి మనలసఫ లమనోరథులం జేయును. గావున నేటిగుండియు శానాళనరహితుడగు నారాయణునిం బూజించుచుందము. ఇట్లు నందుడు మున్నగు గోపాలుర మేలుకొరకై శ్రీకృష్ణుడె రింగించెనని నారాయణ తీర్థులు వచించెను.

శ్లో. గోవర్ధనగిరేః పూజాం గోవిందవచనాదరాత్,
చక్రుర్నందాదయస్తూర్ణం సవనస్య గవాం తథా.

తా. అప్పుడా నందాదులు శ్రీకృష్ణవాక్యములయందు ఆదరణగలవారలై ఇం ద్రియాగమును వర్జించి ఆవనమందుం గల గోవర్ధనగిరినిన్నీ అచ్చటనున్న గోవులనున్నూ పూజలొనర్చుచుండిరి.

శ్లో. క్రుద్ధస్య తస్మాదింద్రస్య వవృషుత్సతతం ఘనాః,
గోకులం వ్యాకులం తస్మాద్విలోక్య ధృతవాన్గిరిమ్.

తా. అందుకు దేవేంద్రుడు కోపముదెచ్చికొని గోకులముపైకి తన మేఘములను బంపి మహాప్రళయమగు రాళ్ళవర్షముః గురిపింపగా నాగోకులమంతయు కల్లోలమై భయముంబొందియుండ నాగోవర్ధనగిరిని ఆశ్రీకృష్ణుఁడు తనహస్తముచే పైకెత్తి ఆ క్రింద నందాదులుండుటకు నాస్పద మేర్పరచెను.

శ్లో. ఛత్రీకృతగిరిరాజే రక్షితగోపాలగోధనసమాజే,
గోవిందే తమనంతం భక్త్యా గోప్యో జగుః పరం తుష్టాః.

తా. ఆగోవర్ధనపర్వతము నాకృష్ణుఁడు గొడుగువలె పైకెత్తి దాని క్రింద గోవులను గోపకులను రక్షింప నాగోపాలురందరును మహాసంతోషముతో నాశ్రీకృష్ణు నిట్లు స్తుతిఁజేసిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౫. ముఖారీరాగము—అటతాళము.

ప. గోవర్ధనగిరిధర గోవింద
గోకులపాలక పరమానంద

అ. శ్రీవత్సాంకిత శ్రీకౌస్తుభధర
భావకభయహర పాహి ముకుంద

1. పురుహూతమఖవి ఘాతసుచతుర
పురుషోత్తమ పూరితజగదుదర
మేరుభూరిధై ర్యాగవిదూర
మీనకేతుశత కోటిశరీర

2. అమితకల్యాణగుణ అగణితలీల
అపరిమితానంద ఘన నందబాల
శమితదైత్యదంభ శాంత్యాదిమూల
విమలమానసవృత్తి విలసితశాల

3. వహతో జగదండ కోటీ స్త వేదం
వరద కి మద్భుత మచలేంద్రవహనం
మహనీయకీర్తి మామవహాసి దేహి ముదం
మాఘవనం మద మపనయసి కథం

4. ఆనందామృత వారిధిఖేల
అలఘుపరాక్రమ అనుపమలీల
శ్రీనందాత్మజ శ్రితజనపాల
శ్రీకరకేసలయ లాలనలోల

5. పాటిసురంపు పాదపబృంద
పావనచరిత పరామృతకంద
నాట్యరసోత్కట నానాభరణ
నారాయణతీ ర్థార్చితచరణ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. గోవులకు సంతోషించు ఓపరమేశ్వరా ! గోకులక్షేత్రమునుం బాలించు చున్న ఆనందస్వరూపుండా! శ్రీవత్సమను చిహ్నమును కౌస్తుభమాణిక్యమును వక్షమునందుగలవాఁడా! భక్తులమగు మాభయముందీర్చి కాపాడుము. నీకు వందనములొనర్చుచున్నారము. ఇంద్రియాగమునుమాన్పి మంచిచతురత గలవాఁడా ! పురుషశ్రేష్ఠుఁడవై జగత్తులన్నియు గర్భమునం ధరియించినవాఁడా ! మేరుపర్వత సమమగు ధైర్యముఁ గలిగి సమస్త పాపములను సంహరించినవాఁడా ! నూఱుకోట్ల మన్మథులతో సమానమగు దేహసౌందర్యముఁ గలవాఁడా ! మితములేని కల్యాణగుణములతోఁగూడియున్న వాఁడా లెక్కకు నెక్కుడగు చర్యలుం గలిగి ఆనందయుక్తుఁడయిన నందునికుమారునిగా జన్మించినవాఁడా! శాంతస్వభావముఁ గలవాఁడవైనను క్రూరరాక్షసులను సంహరించి లోకమునకు శాంతిని నొసంగిన నిర్మలమనస్సునకు నాటపట్టయినవాఁడా! జగత్తులన్నింటిని గర్భగోళమున ధరియించియున్న నీకీగోవర్ధనగిరిని ధరియించుటన నెంతటిది ! మాకును గోవర్ధనమునకును యశస్సుఁ గల్గుటకై ఈ ఇంద్రుని గర్వభంగమొనర్చితివిగదా ! ఆనందమను అమృతరాశిలో నోలలాడుచు గొప్పబలము గలిగి గొంతమహత్తరమగు పనినైనను ఒకఆటగా సమర్థించి అందుచే నేమాయాసముసుం బొందకయున్నవాఁడా ! భక్తులరక్షించుటకై నందునికిఁ గుమారుఁడై జన్మించినవాఁడా ! చిగురుటాకువంటి మృదునైనవాఁడవై పశువులనొసంగువాఁడా! ఘోరరాక్షసులనియెడు వృక్షములను మొదటికిఁ దునిమినవాఁడా! పుణ్యచరిత్రగలిగి పరమనెడు అమృతరాశికి మూలమైనవాఁడా నృత్యమందునను రత్నమయాభరణములందునను ప్రీతిఁ గలిగినవాఁడవై నారాయణతీర్థయతిచే నర్పింపఁబడిన పాదారవిందములుఁ గల ఓకృష్ణా ! నీకు వందనములొనర్చుచున్నాము.

ఇంద్రకామధేనువులు శ్రీకృష్ణుని నుతించుట.

అథ దేవేంద్రాగమనం——

౬. నాదనామక్రియారాగము——ఆదితాళము.

సహస్రామరసేవిత స్సహస్రాక్ష శ్శతక్రతుః
సహస్రగోత్రభి ద్వజ్రీ శచీనాథో విరాజతే

తా. అంతట వేయిమంది దేవతలచే సేవింపఁబడుచు వేయికన్నులుఁ గలిగినవాఁడును నూఱుయజ్ఞములు జేసినవాఁడును సహస్రపర్వతములం గొట్టిన వజ్రాయుధమును ధరియించిన శచీదేవి భర్తయగు నాయిందుఁడు శ్రీకృష్ణునియొద్దకు వచ్చెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. రక్షితే గోకులజనే హరిణా గిరిధారిణా,
లజ్జాభరా నతశిరాస్సుర రాజోఽభవత్తదా.

తా. శ్రీకృష్ణుడు గోవర్ధనగిరినెత్తి గోకులక్షేత్రియులను గాపాడినందుకు దేవేంద్రుడు తనమనోరథము నిష్ఫలమగుటకు తలవంచికొని సిగ్గునొందియుండెను.

శ్లో. నివృత్తే మేఘసంఘాతే స్వస్థే గోకులవాసిని,
స్థాపితే చ గిరౌ కృష్ణ మింద్రః స్తౌతీతి సాదరమ్.

తా. తానుపంపిన మేఘములు గోకులము నేమియు నాకులతఁజెందింపనేరక తిరిగిపోవుటకును శ్రీకృష్ణుఁడు తానెత్తియున్న పర్వతము మరల యథాస్థానమందుంచుటకును ఇంద్రుడాశ్చర్యమంది శ్రీకృష్ణుని యిట్లు స్తుతియింపం దొడంగెను.

శ్లో. శ్రీగోపాల కృపానిధే కరుణయా స్వామిన్ మయానుష్ఠితం
క్షంతవ్యం భవ తాపరాధశతకం యస్యాత్ క్షణే తత్తదా,
ఆదిత్యాదిసమస్తదేవనివహో యస్యాజ్ఞయా వర్తతే
సత్వం సాత్వతపుంగవః శ్రుతిశిరోవాగ్గోపికావల్లభః.

తా. ఓకరుణానిధియగు గోపాలకృష్ణ! నేను చేసిన అపరాధము లెప్పటికప్పుడే అనేకశతములైయున్నవి. గావున అన్నింటినీ మన్నించి రక్షింపుము. నేనేగాదు సూర్యుఁడు మొదలగు దేవతులందరు నీయాజ్ఞచేత నేఁగదా వర్తించుచున్నారు. గావున శాంతస్వభావముతో ఓగోపవల్లభా! నన్ను క్షమియించుము.

౭. తోడీ (శంకరాభరణ) రాగము—ఆదితాళము.

ప. మామకాపరాధశతం క్షమ్యతాం త్వయా
అ. మామకాపరాధశతం మాగణ యాథ వాయుతం
శ్యామవర్ణ శమాన్విత శాశ్వతానందసందోహ
1. అత్యంతకృపాసాగర ఆదిపురుషానాథార
నిత్యద జగదాధార నిహ్నుతాసుర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రుత్యంతవనసంచార శోభనఫలదాచార
భృత్యదయాధృతాకార భ్రమకారణవిదార
2. కామశతకోటివేష ఖండిత నిఖిలదోష
దామోదరోదారభాష దాసపోష
కమలాకృతాభిలాష కామనాకలితాశేష
సామగీతాశ్రితాశేష సాధుజనసంతోష
3. ఆదిత్యచంద్రమండలా భ్యంత రాధార నిర్మల
బోధరూపానం దాచల పోషితాఖిల
వేదపురాణాదిమూల వేణుగానక్రీడాలోల
సుందరతరగోకుల శ్రీధర నాథ గోపాల
4. ధారాధరాకార ధీర ఘోరారిసంహారశూర
నీరజనాభ నిరుపమ నిర్మలానంద
పారావార శ్రీవిహార పాపతిమిరభాస్కర
నారాయణతీర్థసంతార నానాగమాంతసంచార

తా. ఓగోపాలకృష్ణా! నేననేకవందలకొలఁది అపరాధములజేసియుంటిని. వాని నన్నింటిని క్షమియించి రక్షించుము. నీవు అంతములేని కృపకు సముద్రుడవైన వాడవును ఆదిదేవుఁడవౌటచే నీకేయాధారము అవసరములేదు. నీవేనిరంతరము జగత్తులకాధారమై లోకకంటకులగు రాక్షసులం బరిమార్చి జగముల రక్షించుచుంటివి. వేదములనియెడు వనమందు సంచరించుచు కల్యాణములను భక్తులకొసంగుచు సేవకులకు ధైర్యరూపముంజూపి వారికింగలిగిన భ్రమప్రమాదము లడంచినవాడవును కామరూపముచే నేమిఅనవలయు నన్న. అదికాఁగలవాఁడవును సమస్తదోషములు ఖండించెడు వాఁడవును పుష్పాదిమాలికలచే ప్రకాశించెడు ఉదరముగలిగి మంచిఉదారమగు భాషలుగలవాడవై దాసులం బోషించుచున్నవాడవును లక్ష్మీదేవివలనఁ గలిగిన సంతోషముఁ గలవాడవై మన్మథాకారమునుం జూపుచు సామవేదాదిగానముల కాశ్రితుడవై సాధుజనులకు సంతోషమునిచ్చుచున్నవాడవును చంద్రసూర్యమండలములయందు వర్తించుచు వారలకాధారుండవై నడుపుచున్న వాఁడవునునిర్మలానందస్వరూపమైనవాడవునుచలనరహితుడవునై సమస్తమును బోషించుచుండెడు వేదపురాణాదులకు మూలకారణుండవై వేణుగానము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దు ప్రియమును బ్రజ్ఞయుంగలవాడవై సౌందర్యయుక్తమగు గోకులముయొక్క మహా సంపదనుం ధరియించి గోవులం బాలించుచున్న వాడవును పర్వతసమానమగు ధైర్యము గలిగి ఘోరమగు (భయంకరము) శత్రువులం బరిమార్చిన మహాశూరుడవును బ్రహ్మాదులంగన్న పద్మమయ్యేవే బొడ్డుగాగలవాడవై ఉపమరహితమైన నిర్మలమగు ఆనందము తోనున్న వాడవును సముద్రమందు విహరించుచు పాపములనియెడు చీకట్లకు సూర్యుడైనవాడవును నారాయణ తీర్థులవారికి ఆనందము నొసంగుచు సమస్త క్షేత్రము యందు సంచరించెడు ఓస్వామీ! నీకు అనేకవందనము లొనర్చుచుంటిని నన్ను క్షమియించుము.

౫. ఇంద్రసహాయార్థ మాగతా కామధేనుః స్వకీయ క్షీరాభిషేక పూర్వకం శ్రీకృష్ణ మిద మాహ.

తా. దేవేంద్రునికి సహాయముగా కామధేనువును, కృష్ణునియొద్ద కరుదెంచి తన పాలచే నాకృష్ణుని నభిషేకించి (స్నానముజేయించి) నమ్రశిరస్కయై యిట్లు స్తోత్రము జేసెను.

శ్లో. నందకుమారక మనఘం నౌమిపరానందఘనమఖిలవంద్యమ్,
సుందరసరసిజనేత్రం మందస్మితసాంద్రచంద్రికాచంద్రమ్.

తా. ఓనందనందనా! పాపరహితుడైనవాడా! సమస్త ఇహపరాదుల కానందము నొసంగుచు అన్నిసర్గలకువందనీయుడైన వాడవును సౌందర్యముంగలతామర పువ్వులవంటి నేత్రములుం గలిగి దట్టమైనవెన్నెలలతో గప్పియున్న చంద్రబింబమువంటి చిరునవ్వులతో గూడినముఖముగల ఓకృష్ణభగవంతుడా నీకు వందనము లొనర్చుచున్నాను.

రా. సావేరీ రాగము – త్రిపుటతాళము.

ప. నందనందన గోవింద నౌమి తే పదం
అ. మందరభూధరోద్ధార మధురగోపాలకృష్ణ
1. సరససుందరహాస సముదితనిజభాస
నిరసితాంధతమస నిత్యానందరస

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. అపరిమితకరుణ	అసురబృందనిర్వారణ
తపనీయాంబరభరణ	దాసపోషణ
3. కలితకస్తూరీతిలక	కమనీయఫాలఫలక
లలితత్రివళిపులక	లక్ష్మీపాలక
4. కౌస్తుభశోభితకంఠ	కలితశ్రీవైకుంఠ
విస్తీర్ణదయోత్కంఠ	వినతశ్రీకంఠ
5. హరిహయమణినీల	హాటకమణికుండల
నరనారాయణలీల	నందితాఖిల
6. గోపరమణీనయన	కుముదచన్ద్రవదన
తాపసమానసాయన	తాపనాశన
7. శరణాగతహితార్థ	శంసితనతపార్థ
వరనారాయణతీర్థ	వర్యపురుషార్థ

తా. ఓనందనందనుఁడగు శ్రీకృష్ణా నీపాదములకునమస్కరించుచున్నాను. మందరగిరిని ధరియించినవాడవును మధురాపురమందు మహిమఁజూపించినఁవాడవునుశృంగారరసముతోగూడి నవ్వఁగలవాడవును సంతోషము నిచ్చెడు ప్రకాశముగలవాఁడవును అంధకారములను దొలగించెడు వాఁడవును ఎల్లప్పుడును ఆనందముతో నుండెడువాడవును పరిమితములేని కరుణగలవాడవును శత్రువులను సంహరించువాఁడవును బంగారువస్త్రముఁ గలవాడవును దాసులను పోషించుఁ వాడవును కస్తూరిచే దిద్దినబొట్టుగల నొసలుఁ గలవాడవును సుందరమగు మూడుమడతలచే నొప్పియున్న కంధరము గలిగి లక్ష్మీదేవిని పాలించెడు వాఁడవును కౌస్తుభమణిచేఁ బ్రకాశించెడు కంఠముగలిగి వైకుంఠమందున్న వాడవును విస్తారమగు దయచేనిండియున్నవాడవై శ్రీకంఠుడగు పార్వతీశ్వరునిచే నుతింపబడెడు వాఁడవును ఇంద్రనీలమాణిక్యమువంటి కాంతిగలదేహము గలిగి మణులతోగూడియున్న బంగారుకుండలములుఁగలవాడవును నరనారాయణ స్వరూపముతో నవతరించినవాడవునై సమస్తలోకములచే నుతింపబడిన వాడవును గోపికల నేత్రములనియెడు కలువలకు చంద్రుడైన ముఖముగలవాడవును తపశ్శాలుర మనోనివాసివై తాపములడంచు వాడవును శరణనువారల కభీష్టములిచ్చు వాడవును అర్జునుని హితుడవై నారాయణ తీర్థులకు మోక్షమునొసంగిన ఓదేవా! నీకునమస్కారము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. స్తుత్వాసురేంద్ర శ్రీకృష్ణం విజ్ఞాపజ్ఞాతకౌశలమ్,
ఆజ్ఞప్తో లోకగురుణా ధేన్వా సహ దివం గతః.

తా. ఇట్లు శ్రీకృష్ణుని మహిమ తానెఱింగినంతవరకు స్తుతించి ఆదరవన్తు డగు శ్రీకృష్ణునిచే నాజ్ఞంగొని కామధేనువును వెంటంగొని తననివాసమగు స్వర్గమున కేగెను.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణగోపీవస్త్రాపహారగోవర్ధనాద్ధారవర్ణనం నామ

పఞ్చమతరఙ్గః.

ఇది పఞ్చమతరఙ్గము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

షష్ఠతరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. బృందావనేఽథ శ్రీకృష్ణగోపీసంగోఽభినీయతే,
ఆదౌ గోప్యస్తతః కృష్ణో గోపీనాం కృష్ణసంగమః.
గోపీశ్రీకృష్ణసంవాదస్తతో గోపీపరిగ్రహః,
షష్ఠేఽస్మిన్ సంగ్రహేణైవం రాసారంభో నిగద్యతే.

తా. బృందావనములో శ్రీకృష్ణునికి గోపికలకు సమావేశమగుట మొదట గోపికలావనమందుండఁగా శ్రీకృష్ణుడు రాగా ఆగోపికలు కృష్ణుని వద్దకుజేరుట. ఆగోపికలకు కృష్ణునికి కొంతసంభాషణ జరిగిన వెనుక ఆగోపికలను శ్రీకృష్ణుడు పరిగ్రహించుట అచ్చట గోపికలతోకొన్నిఆటలాడుట మున్నగునవి యీఆరవ తరఙ్గమందు గలవు.

శ్రీకృష్ణగోపీసమాగమవర్ణనమ్.

శ్లో. శారదేవ శరదాగతా స్వయం తారకోదయవిశేషభాసురా,
వారితేషుసలిలేషు ధీమతాం స్మారితార్థమవభాసయంత్యసౌ.

తా. శారదాదేవివలె సమస్తగుణములచే పరిపూర్ణమై నిర్మలమగు శరత్కాల మేతెంచెను. ఆకాశమంతయు ధగధగలాడుచుండెడు నక్షత్రములతో ప్రకాశించుండెను. అదివరకు వర్షములచే చేయనలవిఁగాని కార్యములన్నియు బుద్ధిమంతులు జ్ఞప్తికి దెచ్చికొని చేయనారంభించిరి.

గ. తత్ర భగవతి శ్రీనివాసే పరిపాలితనిజదాసే సంతతానంత కల్యాణగుణగణనవరత్నరత్నాకరే సరళమురళీనాదసముదంచితవివిధగీత సముద్ఘోషమందగమనోల్లాసవివిధవిలాసబవాు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తరకల్లోలజాలే భువనసుందరే శ్రీకృష్ణే విహరతి తస్మిన్ వ్రజ
యువతీమనోనద్యః స్యందమానాః సమభివ్యక్త శారదవిమలీకృ
తవృత్తి విశేషానుభవరసాఢ్యాః తత్త్వైకరస్యమఖిలమంత్యస్సత్వ
రమావివిశుః, ఇత్థంచ తాసాం వచోవిలాసాః ప్రాదుర్బభూవుః.

తా. అట్టిసమయమందు భక్తవత్సలుండును లక్ష్మీకి స్థానమైనవాడును సమస్త కల్యాణగుణముల కాటపట్టగునట్టి భగవంతుడగు శ్రీకృష్ణుడు లక్ష్మీదేవికిబుట్టినిల్లైనట్టియు నవరత్నముకు నాటపట్టయినట్టియు వేణునాదమేయనియెడు తరంగనినదముగలిగినట్టియు మందగమును అనేకవిలాసములతో నొప్పియుండుటచే శరత్కాలమందుంగల నిర్మలనీరముం గలిగిన సముద్రునియందు నిష్కళంకనదులు గలయుచున్నట్లు ఆగోపికల యొక్క మనస్సులు కృష్ణునియందు పొందింపజేసి వారిలో వారిట్లు సంభాషించుకొనుచున్నారు.

౧. కేదారగౌళ (తోడీ) రాగము - ఆదితాళము.

ప. పరమపురుష మనుయామవయంసఖి- పరమపురుషమనుయామ
అ. సురుచిరహాసం సుందరనాసం తరుణారుణకిరణాధరసరసం
1. నందకుమారం నగపరధీరం బృందావనభువి వివిధవిహారం
బృందారకగణవందితచరణార విందమిళితమణిమధుకరనికరం
2. భావుకచరణం భవసంతరణం భవ్యసేవకజనభాగ్యవితరణం
అవ్యయవిమలవిభూతివిజృంభితదివ్యమణిరచితవివిధాభరణం
3. పరమోదారం పాపవిదూరం స్మరసాయకస్రగ్ధరమతిచతురం
విరచితమురళిగీతరసామృత భరితఘనంఘనకౌస్తుభహారం
4. యువతీగీతనియోగిసులలితం కవిజనమానసకమలవిలసితం
శివనారాయణతీర్థవిరచితం శ్రీగోపాలదయారసమిళితం.

తా. ఓసఖీ! ఆపరమాత్ముడగు శ్రీకృష్ణుని కలియుదమురండు. ఈతడునందుని కుమారుడును పర్వతముతో సమమగు ధైర్యశాలియును ఇంద్రాదిదేవతలచే బ్రార్థింపబడెడువాడు గావున వారికిరీటములయందుంగల మణులనెడు తుమ్మెదలచే, బ్రకాశిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చున్న పాదపద్మములు గలిగి పరికాశమానమగు నవ్వును చక్కనిమనోహరమగు ముక్కును అప్పుడు ఉదయించిన సూర్యకిరణమునంటి యొఱ్ఱనగు అధరమున్ను మధురనమొప్పుచుండ నీబృందావనమందు ననేక శృంగార విహార మొనర్చుచున్నవాడు చూడుము. సమస్తాపదలంబోకార్చి సుఖముల నొసంగెడు పాదములు గలయీమహాత్ముని నమ్మినవారికి సంసారదుఃఖములు బోగొట్టి సమస్తభాగ్యసంపదల నొసంగును. ఇంతేగాక తరుగులేని (నాశనములేని మోక్షాది ఆముష్మిక లాభమును దివ్యాభరణాదిఐహికలాభములును ఇచ్చును. అఖండమగు ఉదారముగలవాడై సమస్తపాపములం దొటార్చి వెయ్యిమంది మన్మథులతో సమమగు చక్కదనముగలిగి తనవేణుగానమందుంగల అమృతరసము నొసంగెడుతరి నామహాత్ముని యురమందుంగల కౌస్తుభమణితోగూడిన హారములన్నియు ఘుణఘుణారావములొదవుచున్నవి వినుడు. ఈమహాత్ముని గానము స్త్రీలకేగాక యోగిజనులయొక్కయు కవులయొక్క మనస్సులను ఆకర్షించి ఆనందము నొసంగుచున్నది నారాయణ తీర్థుల రక్షించనున్నది.

శ్లో. భోభో వ్రజపురనార్యః శారదసమయం పరం శివం మత్వా,
కృపయాతస్యభజామో గోవిందం ప్రాహురితిసదాన్యోన్యమ్.

తా. ఓ వ్రజగ్రామవాసులగు గోపికలారా ! పరశివస్వరూపమగు ఈశరదృతువునందు నీశ్రీకృష్ణుని దయనుంగోరి భజించితిమేని ఆతనితో స్నేహముమనలకు ముఖ్యముగా సంభవించును.

శరదృతువర్ణనమ్.

౨౦. కల్యాణీ (సారంగ) రాగము త్రిపుటతాళము.

ప. శంకే శంకరం శారదసమయం
పంకేరుహాపరాగవిభూతిధవళం

1. పాపపంకశోషణపటుదరరవికిరణం
పరిహృతాపరిమితఘనావరణం
కపటకేతకకుసుమభారవిరహిణం
కలితతారకగణస్ఫటికాక్షాభరణం

2. పరపురుషసురతిపతికామవిదూరం
ఖండితమండలపరమాహ్లాదకరం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పరమహంసగతివిఘ్న పాటనచతురం
వాంఛితసముదితఫలవిధాతారం

3. నిర్మలరసపూరనిరుపమగంగం
నిఖిలమానినీజనమానవిభంగం
శర్మదశశివిధరసరసోత్తమాంగం
సముదితగోవిందకృత బహుసంగం

4. ఇతిగోపవధూగీత మిహ మతిలలితం
ఈశోపమశారదసమయవిలసితం
యతివరశివనారాయణతీర్థభణితం
యాదవాబ్ధిజరత్నసమ్మిళితం

తా. ఈశరదృతువు నాలోచించగా శంకరునిగాఁ గన్పించుచున్నది. ఏమన గా! తామరపద్మముల రజముచేఁ గప్పఁబడుటచే తెల్లనై యున్నదియును పాపమేమి ను బురదను నార్పు సూర్యకిరణమైనదియును అచ్చటచ్చటంగల మేఘములఁ గలదియును మొగలిపుష్పములు పొడమనదియును నిర్మలమగు నక్షత్రములనియెడు స్ఫటి కమాలికలుఁ గలదియును మన్మథసంబంధమగు కామవికారములను పొందనిదియును పం డితులకు సంతోషము నిచ్చునదియు హంసలయొక్క సంచారమునకు విఘ్నముగానిది యును (పరమహంసలగు వారలతపోభంగము సేయునదియు) కోరినకోరికల నొసంగు నదియు మలినరహితమగు ఉదకముతో నిండియున్న గంగానది గలదియును సమస్త స్త్రీ లకు మానభంగమగునట్టిదియు నిర్మలమైన చంద్రునిధరియించునదియు సంతోషముతో శ్రీకృష్ణునిచేఁ జేయబడిన అనేకసార్లు సమావేశములుఁగలదియును అని ఇట్లు గోపిక లు గొనియాడంగలదై యుండుటచే నాఈశ్వరోపమానమై యున్నదని శరత్కాల పరివేశమును నారాయణ తీర్థయతిచే వర్ణింపబడి గోపకులమను సముద్రోదయమైన గోపాలరత్నముచేఁ బ్రకాశించుచున్నది.

శ్లో. ఇతిప్రలపతి వ్రజే శరది గోపికామండలే
సుధాకిరణమండలే పరిహృతాంధకారే నిశి,
పరాత్ప్రవణమానసాస్సఖిలు కృష్ణ సారాఃస్ఫుటం
మురారిముకళీరవస్సపది తాస్సమాకర్షతి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఈక్రమమున గోపస్త్రీలెల్లరు నాతురముతో నాకృష్ణునింజేర నాలోచించుచుండఁగా సాయంకాలమగుటచే అందుగల్గిన చీఁకటి చంద్రోదయమగుటంజేసి తొలఁగింపబడినది. అట్టిసమయమున గోవిందుండగు శ్రీకృష్ణుండొనర్చుచున్న వేణునాదముదుం గల అమృత ప్రవాహముచే నాగోపికల మనస్సులన్నియు కామవికారమును జెంది మరియేమియునుం జూడక కృష్ణుని దివ్యమంగళమూర్తియందుననే దృష్టులిడి ఆ బృందావన మధ్యమందుగల శ్రీకృష్ణునిదరియం జనెను.

శ్లో. కాపి గోపీ పరం కాంతం కామచారఫలోదయమ్,
గంతుకా మేతరాం గోపీం త్వరయం తీదమాహ తామ్.

తా. అందనొకకాంత కామచారమొనర్చుచు మోహనాకారుఁడైయున్న శ్రీకృష్ణునియొద్దకు ముందుగా నరుదెంచుచు మరియొకస్త్రీతో చెలీ! మనమనోహరుఁడగు నీశ్రీకృష్ణుఁడు మహామహిమ గలవాడు సుమీ.

గోపిక లన్యోన్యము సరససల్లాపంబు లాడుట.

3. ముఖారీ(పున్నాగవరాళీ) రాగము-త్రిపుటతాళము.

ప. బృందావన మధునా మన్యే సఖి
బృహదారణ్య మహం
అ. సుందరతరవంశనాదసంసూచితస్వా
నందబోధామృతమయపురుషం
1. ఉన్నతశాఖాగ్రపరానంద
నిర్ణయరపూసరఫలభారం
పుణ్యవతామతిరమణీయమునీంద్ర
వర్ణితభూమపదం భవపారం
2. మునివరపరిసేవితం మోహవిరామ
మూలమశేషవిశేషాస్పదం
అనికేతనికేతన మఖిలశోకహర
మనుదయలయపరతరసిద్ధఫలదం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. సకృ దిదమవలోకితంసమ్యగిహ
స్వసుతకళత్రాదిధనవిరసం
ప్రకటయతిపరమహంససమాకుల
మమలమానసవృత్తివిలసితసరసం

౪. పరిహృతరిపువర్గం పరమయోగి
పరిపూర్ణభావవిశేషోదయం
హరిపరభావనయా గోపికాగీత
మితిఫణితంనారాయణతీర్థయతినా

తా. ఓచెలియా! ఈబృందావనము బృహదారణ్యముం బోలియున్నది సుస్థి సౌందర్యయుక్తమగు పరమాత్ముఁడగు శ్రీకృష్ణునిచే పూరింపఁబడుచున్న వేణునాద ము బ్రహ్మజ్ఞానబోధామృతమై యుండుటచేతనున్నూ ఇందుగలవృక్షములయొక్క ఉ త్తగు కొమ్మలయందుండుగల ఫలముల భారముచే వంగియుండుటం జూడఁగా బృహదా రణ్యోపనిషత్తునందుండు మహదగ్రప్రతిఫలమై ప్రకాశించుచున్నది. దీనిని ఇంద్రాది దేవతలు, పుణ్యవంతమైనదియును మిక్కిలి సుందరమైనదియును పాపములను బోగొట్టు నదియును అనికీర్తించుటచే సుభయార్థములకు సమమైయున్నది. మునిశ్రేష్ఠులచేత సేవింపఁబడుచుండుటచేతను వారలకు (మునులకు) నివాసస్థానమైనదియును పరమాత్మ నివాసమయినదియును అయియుండుటచే మోహాదిపాశములఁ బరిమార్చినదియును సృష్టి స్థితిలయములకు మూలకారణమయి శోకనాశనముగలదై అద్భుతఫలముల నొసంగున యునైయుండుటచే నాఉపనిషదోపమానమయి యున్నది. దీనిం జూడఁగా పుత్రమిత్ర కళత్రాదులయందుండుగల మోహమంతయును మరపుంజెంది నిశ్చయులైయుందురు. (ఇచ్చ ట పరమహంసలగు మహామునులు ఉపనిషదాంతర్యామియగు పరమాత్మ లక్ష్యమై నన్నియును మరచియుందురని ఉపనిషత్పరమగు అర్థము) శతృవులకుఁ జోటుచేయ యు సమస్తమగుకోరికల నిచ్చునదియును ఇచ్చటకామక్రోధాదిఅరిషడ్వర్గములు లేక యును మోక్షఫలము నొసంగునదియును అనిఉపనిషత్పరార్థము. ఇట్లుగోపికలు చెప్పు చుంబాడిరని నారాయణ తీర్థయతినుడివెను.

౫. ఇత్థమన్యోన్యస్నేహదయారసస్యందనద్రవీకృతచిత్తవృత్తివిలా
సోల్లాసితవాగ్విలాసవత్యోగ్యగోపల పురవరయువత్యో గోవింద
బృందావనసముచితవిపులతరలక్ష్మీవిలాసలాస్య రంగస్థలా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యమానరమ్యవక్షో విశాలఫాలాదిసుందరసర్వాంగం స్వకాంతమాలక్ష్య మదనమహీపతి కార్ముకమహామేఘసముద్గళితశత వర్షధారాఇవ నిబిడతరబృందారణ్యనిగూఢం నవనీతముషం సమాసాద్య సకలలోకాభీష్టఫలం ఫలయంతం విశ్వంభరా ప్రదేశమివ వర్షధారాస్స్రుతయఇవ శ్రోత్రియంసమధిగతాస్సత్వర మాజగ్ముః. నయనోత్పలాని చ తస్మిన్ శ్రీనివాసే ప్రసారయామాసుః.

తా. ఈప్రకారముగా దయతోఁగూడిన మైత్రిగలవారలై యొకరినొకరు పిలుచుకొనుటలో తమ తమ మనస్సును కరిగి ప్రేమయనెడు రసముప్రవహించునటుల విలాసవాక్యములతో నాగోపికలందరు నాశ్రీకృష్ణ వాసస్థానమగు నాబృందావనమునశ్రీ ఆవనలక్ష్మి నృత్యమొనర్చుచున్న గొప్పవక్షము నొసలు మొదలగు సుందర సర్వాంగములుం గల శ్రీకృష్ణుఁడు తనకాంతయగు లక్ష్మీదేవినిం గూడియున్నట్లుండ నీగోకులవాసకాంతలును నాతనినే భర్తగా నెన్నుకొనినంతనే తమ తమ మనోదయుఁడగు మన్మథుని విల్లనియెడు మేఘమువల్లను విడువఁబడిన బాణవర్షమా యనునట్లు నాబృందావనమందు దాగియున్న శ్రీకృష్ణుని సర్వఫలములం గోరువారికి భూమియందు ఫలింపచేయుటకు వర్షములం గురిపించెడు మేఘము వలెనున్నా .వేదములు వైదికునిం బొందినట్లును ఆగోపికలెల్లరు నతివేగముగాఁ గదిసి తమనేత్రములనియెడు కలువపువ్వులతో నాతనిం గప్పి మనసార పూజఁజేయఁ దొడంగిరి.

శ్లో. జ్ఞాత్వా హరిః స్థిరం భావం పరస్మిన్ పుంసి యోషితాం,
ఆవిష్కరిష్యన్ గోవింద స్తాసాం ప్రా హేద మాదరాత్.

తా. పరమాత్మయందు వారల మనసు లగ్నమగుటను శ్రీకృష్ణుడు గుర్తెరింగియాయభిప్రాయమును ప్రకటింప దలచినవాడై సంతోషముగా వారలతో నిట్లుపలికెను.

కృష్ణుడు గోపికలకు నీతిమార్గ ముపదేశించుట.

౬. శంకరాభరణరాగము—అటతాళము.

ప. వల్లవాంగనా మా కలయత ధర్మోల్లంఘనం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అ. పల్లవాంగనా నిజవల్లభపదయుగ
పల్లవసేవన మేవ పరో ధర్మో

1. కులశీలకర్మాదికుళీరాదిజాలం
కోపసంతాపాదినిబిడకల్లోలం
అల మిహ సంసారజలధి మాగమకృత
కులధర్మసేతు రథ తారయతి బహుళం

2. రహసి నిశి వనే కిం రమణీయచరణం
మహనీయగృహపతి మపహాయ తరుణం
సహసా పరమపురుషానుసరణే నాలమిహ
గృహపతి మిహ యాత గృహిణీశరణం

3. గురుబంధుజనావజ్ఞాకుత్సితాచారం
పరిహరత కురుత పరిపరిహారం
త్వరమైవ గృహ మనుయాత పాతకబుద్ధి
మరివర్గ మపి పరిహరత నిస్సారం

4. పరిపూర్ణ బోధైకరస మఖిలసారం
పరమపురుష మనుసరత బాలగోపాలం
గురువరకరుణాసుధాసముదంచిత
శివనారాయణతీర్థయతిగీత మతులం

తా. ఓగోపాంగనలారా! మీరు మీకులాచారమును విడుచుట ధర్మేతరమైయు న్నది. మీరు మీప్రాణనాథుల పాదపద్మములను సేవించితిరేని అదియే పరమధర్మమై యున్నది. కులసంబంధమగు ఆచారములు ధర్మములు మున్నగువాట్లచే గలిగిన శాఖో పాదులనియెడు అలలచే నిండియున్న సంసారమను సముద్రము నుత్తరించుటకు భగ వద్వాక్యమగు వేదసంబంధమయిన కులధర్మములను తప్పకుండుటయే ఆధారమయియున్న దనకట్టయియున్నది. మీరొక్క భర్తల పాదసేవవదలి రాత్రివేళ నీవనమునకు రాదగ్గ దా! మీకు నన్నింటికిని సమమగు మీనాథుల వదలి పరపురుషునిం జేరుట తగదు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ర్యకు భర్తయే శరణ్యుఁడైనవాఁడు గావున మీగృహములకు నేగుడు. తల్లిదండ్రులును కులపెద్దలగు బంధువులును యిట్టికార్యమునకు నిందింతురు. కాబట్టి మీమీకామవికారములను విడిచి మీమీగృహముల కేగుఁడు సద్గురుని అనుగ్రహముచే పరమాత్మం దెలసియున్న నారాయణ తీర్థయతి ననుగ్రహించెడు గోపాలబాలుని అనుగ్రహమునుం బొందుఁడు.

శ్లో. శ్రవణాంజలిభిర్గోప్యో గోవిందవచనామృతమ్,
పీత్వాఽపి జాతిస్వాభావ్యాల్లజ్జాభారభరైః స్థితాః.

తా. ఆగోపికలు తమకర్ణాంజలులచే శ్రీకృష్ణుని వాక్యామృతమునుఁ ద్రావి తమ ఆడుజన్మ స్వభావముచే సిగ్గునుం జెంది వంచిన శిరస్సులుఁ గలవారలయి యూరకుండిరి.

శ్లో. పునఃపునర్బోధయంతం ధర్మసారగిరా హరిమ్,
ఊచుర్గోప్యోహరేస్తత్త్వం వ్యంజయంత్యోయథాగమాః.

తా. ఇట్లు శ్రీకృష్ణుఁడు మరల మరల ధర్మోక్తములగు వాక్యము లుపదేశించుచుండ వానిని విని ఆగోపికలునుఁ గొండొకతరికి నావేదములువలె నాకృష్ణతత్వమును వెల్లడింపుచుం బలికిరి.

గోపికలు కృష్ణు నుతించుట.

౫. మంగళకాపీరాగము—అటతాళము.

ప. శరణం భవ కృష్ణ సంసరతాం భవకృష్ణ
అ. కరుణా తవ సంసరణపయోధిసం-
తరణీతి వరమునిఫణితి రస్మాకం
1. ఆరంభణ మథ జగతి ఫలావధి
ధీరమునిభి రిహ నిశ్చిత మఖిలం
భూరికృపాలయ ముహురిహ హాగమ-
సారం త్వా మఖిలాత్మకమమలం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. నూనం త్రిభువనగృహిణీపతి రితి
గానం మహతా మనుసంవిదితం
శ్రీనందాత్మజ శ్రీవసుధాధవా-
నందం త్వా మనుయామో నిరతం

3. కామినిజనసకలకామదుహం పరమ-
కారుణికం ప్రాహు శ్చైవ భవంతం
కోమలగిరా గోపికాగణగీతం
గోవింద మితి నారాయణతీర్థభణితం

తా. ఓకృష్ణా! మాకీసంసారసాగరమునుం దప్పింప శరణ్యుడవును కరుణానిధివియు నీవేయని మే మెఱుంగుదుము. నీవు సకలమును జేసి పోషించుచుంటివనియును ఈజగత్తున్నియు నీయందె యున్నవనియును మహర్షులు జెప్పుటయె గాక వేదములును మొరలిడుచున్నవి. మహాప్రభో! భువనత్రియమును నీయందునుం గలిగి నిన్నేగాని యాడుచున్నవి నందునికి గుమారుడనయ్యును శ్రీదేవి భూదేవ్యాదులకు నాథుండైన శ్రీహరి నీవేఅయియుంటివి. గావునమాకు గావలసిన కామితములనొసంగి ఆనందింప జేయుము నీవు స్త్రీలయొక్క కోర్కెలందీర్చి యానందమునిచ్చు వాడవని బుధులనుచున్నారు. ఇప్పుడు మాకోర్కెల నొసంగి రక్షింపుమని అమృత మొల్కెడు వాక్యములతో శ్రీకృష్ణుని గోపికలు కొనియాడినట్లు నారాయణ తీర్థయతి వచియించెను.

శ్లో. జన్మాంతరసహస్రేషు కృతపుణ్యఫలోదయా,
ఇద మాహ పరా కాంతం కుర్వంతీ ప్రణతీర్ముహుః.

తా. అనేకజన్మలవలన లభించిన పుణ్యముచే నందునొక కాంత, ఆగోపాలుని మహిమ నెరింగినదై మాటిమాటికి నమస్కరించుచూ నిట్లుబల్కుచున్నది

౬. బిలహరీ (మోహన) రాగము—ఆదితాళము,

ప. పూరయ మమ కామం గోపాల-పూరయ మమ కామం
అ. వారంవారం వందన మస్తుతే-వారిజదళనయన గోపాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. మన్యేత్వా మిహమాధవదైవం-
మాయాస్వీకృతమానుషభావం
ధన్యైరాదృతతత్త్వస్వభావం-
ధాతారం జగతామతివిభవం

2. బృందావనచర బర్హావతంస-బద్ధకుంజవనబహులవిలాస
సాంద్రానందసముద్గీర్ణహాస-సంగతకేయూరసముదితదాస

3. మత్స్యకూర్మాదిదశమహితావతార-
మదనుగ్రహోదవ మదనగోపాల
వాత్సల్యపాలితవరయోగిబృంద-
వరనారాయణతీర్థవర్థితమోద

తా. ఓగోపాలకృష్ణా! నాకోరికల నొసంగుము. మాటిమాటికి నీకు వందనము లొనర్చుచున్నాను. పద్మరేఖలవంటి నేత్రములుగల ఓగోపాలా! ఈలోకములకు నీకంటె దైవము వేరేలేదు. నీమాయచేతనే నీవీ మానవరూపమును ధరించియున్నావు. సర్వజగత్తులకు సర్వవిభవములు నీవే యను నీమహిమ నెరింగిన విద్వాంసులున్నారు. ఈ బృందావనమందు సర్వాలంకార శోభితుడవై నెమలిపింఛము శిరస్సునంబూని చెట్లయందు పొదలచాటున నదీతటాకాదులయందుఁ గ్రీడించుచు జగత్తుల మోహింపజేయుచు దట్టమైన ఆనందయుక్తమగు నవ్వుచే భుజములయందుంగల భుజకీర్తులం గదలించుచు భక్తుల నానందింపఁ జేయుచున్నావు. మత్స్య, కూర్మ, మున్నగు పదిఅవతారములం బూని దుష్టనిగ్రహం బొనర్చి శిష్టులననుగ్రహించుచు మహిమంజూపి యోగిజనులను పాలించి నారాయణ తీర్థులయొక్క సంతోషము నభివృద్ధిఁ జేసినాడవు.

శ్లో. నృణాం బంధహాతిం కుర్వన్ నృసింహోఽసి దయాఘన,
ఇతి సంబోధ్య గోవిందం సానందం ప్రాహ గోపికా.

తా. ఓదయామయుడవగు గోపాలా! ఈలోకమందుంగల మానవులకు సంసారాది బంధములం బాపుటకు నృసింహమూర్తివి నీవేయైయుంటివి. ఇట్లనేక విధములం బ్రార్థించుచు మహాసంతోషముతో నాగోపిక మరల నిట్లనియె.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౭. సావేరీరాగము—త్రిపుటతాళము.

ప. కరుణయాఽవలోకయమాం శ్రీనృసింహ

అ. శూరాసురసంహార శోభనాద్రి శ్రీనృసింహ

1. పరిపూర్ణదయారస పాథోధిబృంహణ
ప్రహ్లాదచంద్రోదయ శ్రీనృసింహ
నిరసితతామస నిర్విశేషమానస
గురుతరవీర శ్రీ గూఢసుగుణాలయ

2. పాతకమహాటవీ పఙ్క్తిశోపానల
భక్తచందనశీతల శ్రీనృసింహ
ఉత్తుంగసుకిరీట ఉన్నతకేయూర
మత్తచిత్తమాతంగ మర్దనమహాబల

3. త్రైగుణ్యఫలాతీత తత్త్వఫలాత్మక
తాపజలధితారక శ్రీనృసింహ
శ్రీగురుకరుణయా శ్రితభక్తిసుధారస
శ్రీనారాయణతీర్థ శ్రేయోవిధాయక

తా. ఓనరసింహస్వామి! నన్ను దయఁజూడుము. శోభనాచలమందుండెడు ఓ నృసింహమూర్తీ మహాశూరులగు క్రూరదనుజుల సంహరించువాఁడా! నీయొక్క పూర్ణమైన దయారసమను సముద్రమందు ప్రహ్లాదుఁడనియెడు చంద్రునింబుట్టించిన దుష్టనిగ్రహ మొనరించి దురితములను మనస్సున విడిచిన మహానుభావా నీగుణమను శాంతము మనసునుంచి క్రూరవధవేళల అహంకారమను వీరస్వభావమునుజూపి లోకరక్షణ మొనర్చిన వాఁడా పాపములనుమహారణ్యములను నీకోపాగ్ని చేఁ దహించి భక్తులకుమంచి గంధముతో సమమగు చల్లదన మిచ్చువాఁడా! పొడవైన కిరీటము భుజకీర్తులుఁ గలవాఁడవై మత్తచిత్తముతోనున్న దుష్టులగు యేనుఁగుల మదమడంచిన మహాబలముంగలవాఁడా! రజస్సత్త్వతమో గుణములకు అతీతుడవై పరతత్త్వమునకు ప్రతిఫలమైనవాఁడా! తాపత్రయాదులను సముద్రమును దాటించెడువాఁడా? సద్గురుకరుణచేఁ గలిగిన ఆనందామృతమైనవాఁడా! నారాయణ తీర్థులకు శ్రేయోదాయకుడవగు ఓ శ్రీకృష్ణా నీకు నమస్కరించుచున్నాను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. అన్యాఽపి యువతీ కాచి దన్యాదృశగిరా హరిమ్,
ధన్యా సంబోధయంత్యద్ధా సన్యాయం ప్రహసాదరమ్.

తా. మఱియొక యుత్తమగోపిక మఱియొకవిధముగా నా శ్రీకృష్ణునిం బిలుచుచు మహాదరములో నిట్లనియె॥

రా. పున్నాగవరాళీ రాగము—అటతాళము.

ప. భూయో భూయో యాచేఽంజలినా
భూమన్ త్వయి మే దాస్యం దేహి

1. నిమిషార్ధ మపి తవ దర్శనవిధురా
నింద్యా హితను రేషా
తామరసేక్షణ తవపాదకమలే
తనుతాం తనుతాం మమ తనో రతులాం

2. కాంతం కాంతార మపి తవ యోగే
కమలేక్షణ మన్యే
కాంతారం గృహ మపి తు వియోగే
కరుణా తరుణీ మయి తవ భవతు

3. వరయామి గోపాల వల్లభ మధునా
త్వరయాఽహ మఖిలగురుం
సరసగిరా గోపయువతీకథిత మితి
గురుకృపయా నారాయణ తీర్థఫణితం

తా. ఓనిరుమానందరూపా! మాటిమాటికి నిన్ను చేతులు మోడ్చి ప్రార్థించుచున్నదానను గనుక నన్ను నీదాసురాలుగా చేసికొనుము. ఒక్క అర్ధనిమిషము నిన్ను జూడకుంటినేని నాతనువున ప్రాణములుండుటదుర్లభము. గావున ఓపద్మలోచనా! నీపాదపద్మములయందు నాతనువుతుంజేర్చి నాతనువుకుసార్థకమిమ్ము. ఓజగన్మయా నీయొక్క షష్ఠాష్టమందుండుట [illegible] ఆసిన సాధ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మైనను నరణ్యమేకదా. కాబట్టి నీకరుణతో నన్ను నీతరుణిగా గైకొని నామనోరథము దీర్చి నన్నుం గాపాడుము. అనెడు గోపాంగన మృదువాక్యములు నుడివెనని సద్గుణకథ ణవడసిన నారాయణతీర్థ యతిగానము జేసెను.

శ్లో. మురారివచ నాన్యగ్రా వల్లవీ కాపి తత్పరా,
సంబోధయిత్వా స్వసఖీ మితి గాయతి సాదరమ్

తా. ఆసమీపమందున్న మఱియొకగోపిక శ్రీకృష్ణునియందు మోహమున్నది గలదియై యాకృష్ణుడు పల్కిన వాక్యములకు కొంతశోకము గలదియై తనచెంతనున్న తనచెలికత్తెతో తత్తరముతో నిట్లనియె॥

౯. కల్యాణీరాగము—అటతాళము

ప. వద కిం కరవాణి సఖి హే
వర కోకిలశుకవాణి

అ. బత వనభువి బర్హి బర్హావతంసో
వదతి కి మపి కి మపి వక్రతయాఽఽలం

1. నిమిషార్థ మపి యుగసహస్రసమతయా
నీతం మయా దిన మాసాయం
అమితకృపానిధి రయ మితి సహసా
అధునాఽగత మిహ త్యజతి కథమయం

2. గృహపతిపుత్రధనాదిషు మమతా-
గ్రహపరిగ్రహీతాంతరంగం
మహనీయమురళీసరళగీతమంత్రేణ
మోచిత మపి రచయతి గృహసంగం

3. తపసా కిల మహతా భువి కల్పక-
తరు ముపలభ్య కోపి కామితదం
సఫ లేయ మితి గోపికాగణగీతం
విపులం శివనారాయణతీర్థే నేదం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా॥ ఓకోకిలవంటిదియు చిలుకవంటిదియు పల్కుఁగలచెలీ! యిక నేనేమి నేయవలయునో చెప్పుము. ఈనెమిలిపుచ్ఛము శిరస్సున ధరియించియున్న శ్రీకృష్ణునిపై ప్రేమచే నీవనమునకువచ్చి కోరినను యేవో వంకరమాటలుఁజెప్పి నన్ను గ్రహింపకున్నాఁడు. పగలెల్లను నొకనిమిషము వేయియుగములుగాఁగడపి సాయంకాలమైనతోడనే మహాసంతోషముతో నీకృష్ణుఁడు దయాసముద్రుఁడు నాప్రార్థనము త్రోసిపుచ్చఁడని వచ్చికోరగా నీతఁడు నన్ను గ్రహింపకున్నాఁడింక నే నేమినేయుదును. నాకు గృహము భర్తపుత్రాది మహామోహములనియెడు బంధములను భూతములచే నేనుపట్టుబడియుంటిని. ఇప్పుఁడీ శ్రీకృష్ణుఁడొనర్చిన వేణుగానమను మహామంత్ర మాభూతము లందొలగించుటచే నిప్పుఁడా గృహధనాదుల విడిచివచ్చితిని. ఇప్పుడీ కృష్ణుడు నన్ను పరిగ్రహించక మఱలనాగృహసంబంధము నే బోధ్వించెహమ్మనుచున్నాడు. నే నేమి నేయుదును భూలోకమందు సమస్తకామితార్థముల నొసంగెడు కల్పతరువుదొరికియు ఆఫలమునుం బొందలేని మానవజన్మమెందులకు అని ఇట్లుగోపికలు పాడుచుండిరని నారాయణతీర్థులు భక్తగణమునకు వెల్లడియానట్లురచియించెను.

శ్రీకృష్ణుడు గోపికలం బరిగ్రహించుట.

శ్లో. మధ్యే కృష్ణం మరకతమణిచ్ఛాయ మిచ్ఛావిహారం
కృత్వా గోప్యః కువలయదృశో నాయకం వేష్టయంత్యః,
గాయంత్యస్తం సరసవచసా దాస్యభావం· భజంతో
బృందారణ్యే మణయ ఇవతాః పద్మరాగా ఇవాసన్.

తా॥ అంతనా గోపికల నాకృష్ణుడంగీకరించి వారిమధ్యనుండి రసయుక్తముగు గానమొనర్చుచు నిచ్ఛావిహార మొనర్చుచున్న శ్రీకృష్ణు నవలోకించఁగా చుట్టురా పద్మరాగమణు లమర్చిన మరకత రత్నాభరణమును ఈభృందావన లక్ష్మి ధరియించి ప్రకాశించుచున్నట్లుఁ దోచుచున్నది.

శ్లో. నిగమబృందసరోరుహసంగతంనిఖిలలోకమధుస్వసుఖాత్మకం
మధురిపుం ప్రతిలభ్యచవల్లవీమధుక రాస్సుకరంజగురిత్యలమ్

తా॥ వేదములనియెడి పద్మములయందుంగల మకరందమగు శ్రీకృష్ణపరబ్రహ్మానందరసమునుం గ్రోలుచు. గోపికలనియెడు తుమ్మెదలు సౌఖ్యా నందమగ్నులై గాన మొనర్పసాగెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧౦. కేదారగౌళ (కాంభోజీ) రాగము—అటతాళము.

ప. వనభువిగోపాల విహారంతం

అ. వల్లవయువతిజనవలయభాస్వంతం

1. నిగమసరోరుహానిత్యసంగతమధు
మధుహారాత్మత మేహ సముదితం
అగణితగోధన మపరిమితానందం
ఆనందకర మమరేశితు రపి తం

2. ఇనశశిపావకతార కాభాసక
మీక్షణసముదితజగదేకనాథం
మునిజనమానస సారసవరహంస-
మహనీయదైవత మఖిలదేహరథం

3. లావణ్యసరిదేక నాయక మఖిలసం-
రక్షణ మమరసంరక్షణ మధునా
సేవక శివనారాయణతీర్థభావిత
శ్రేయోవిధాయక మిహ వేదవిధినా.

తా॥ గోపికలనడుమనుండి ఆ! బృందావనమునందు విహరించుచున్న శ్రీకృష్ణు నవలోకించఁగా. వేదములనియెడు పద్మములయందుంగల మకరంద స్వరూపుఁడగుటు జేసి ఆ అమృతపాన మొనర్చుచున్న తుమ్మెదసముదాయ మనునట్లు గోపికలగపడుచుండిరి. అంతియేఁగాక ఆచుట్టుర గోవులనేకములా కృష్ణావలోకముచే నానందామృత భక్షమొనర్చుచుండుటంగాంచఁగా నీశ్రీకృష్ణపరబ్రహ్మమూర్తి ఆహారార్థమమృతమునొసంగి ఇంద్రాదిదేవతలం దృప్తిపరచినట్లుండెను. (పూర్వము కూర్మమై సముద్రమథన మొనర్చి దేవతల కమృత మొసంగినట్లున్నదనుట) తన ప్రకాశముచేతనే సూర్యుఁడు చంద్రుఁడు అగ్నిహోత్రుఁడు నక్షత్రములు మొదలగు వానినిఁ బ్రకాశింపఁజేయుచు తనచూపులచే సర్వలోకములను సృష్టిస్థితిలయములొనర్చుచు మునులయొక్క హృదయపద్మములయందు విహరించెడి హంసస్వరూపుఁడై సమస్త దేహములను రథములయందధిష్టించియున్న మహారథికుఁడగుటచే జగన్నాథనామకుఁడైనవాఁడును మహాసుందరమునకు సమానములేనివాఁడై సర్వప్రపంచమునకును సమస్త దేవతలకును రక్షకుఁడైనవాఁడవునై నీదాసుడగు శివనారాయణ తీర్థయతికి మోక్షదాయకుండవగు నోకృష్ణా యని ధ్యానింపుచున్నారు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. గాయంత్యో సనృతు శ్చేత్థం గాయంతం నందనందనమ్,
వేణునాదసుధాధారా ముద్గిరంతం ముహు ర్ముహుః

తా. మాటిమాటికిని శ్రీకృష్ణుఁడు వేణుగానామృతవృష్టినిం గురుపించుచుండగా మహానందముతో గోపికలును బాడుచుండిరి.

ఇతి నారాయణతీర్థవిరచితాయాం — శ్రీకృష్ణ లీలాంతరంగిణ్యాం

శ్రీకృష్ణగోపీసమాగమవర్ణనంనామ షష్ఠతరఙ్గః.

ఇది షష్ఠతరఙ్గము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

సప్తమ తరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. అథాభినీయతే రాసక్రీడాఖ్యం చరితం హరేః,
గోపీకదంబసహితశ్రీకృష్ణాగమనం వనే.
తాసాం తత్త్వోపదేశ శ్చ తాభి రానందతాండవమ్,
తత్కృతం హరిణా సర్వం పుష్పవృష్టి స్సురైః కృతా.
లాస్యతాండవసంగీతైః గోపీనాం చిత్తరంజనమ్,
సంగ్రహః కథిత స్త్వేవం సప్తమేస్మిన్ తరంగకే.

తా. ఆబృందావనమందు గోపికలంగూడి శ్రీకృష్ణుఁడు రాసక్రీడ నొనర్చుట యీసప్తమతరఙ్గమునఁ జెప్పబడినది. ఆగోపికలకు శ్రీకృష్ణుఁడు తత్త్వోపదేశ మొనర్చుటయు అనంతరమందు ఆనందనృత్య మొనర్చుటయు అందుచే గోపికల మనస్సులను సంతోషపెట్టుటయు అంతట దివినుండి దేవతలు పుష్పవర్షముఁ గురిపించుటయు యిందలి కథాసంగ్రహము.

శ్లో. అనేక జన్మసాహస్రతపసా పరితోషితః,
ఆవిర్భూత స్స భగవాన్ తాసు గోపీషు జన్మని.

తా. ఈగోపికలు అనేకవేల వత్సరములనుండి చేసిన తపస్సువలన నీశ్రీకృష్ణుఁడు తమకులమందు (గోపకులమందు) జన్మించి ఆగోపికలకు సంతోషము నొసగుట సంభవించినది.

౧. తత్ర ఖలు బృందావనే మందారపారిజాతసంతానకల్పకహరిచందనాదితరుబృందవందిత శుకపికశారికాదిబృందవినిందిత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నందనోద్యానే సముత్ఫుల్లశారదమల్లి కాదిమకరందపరిమళ
లాలసతయాసంచర చ్చంచరీకఝుణఝుణాత్కార నూపుర
రవైః విచిత్రపతత్రివక్త్రోద్గళితనానావిధవినోదనినాదతాళమృ
దంగ సంగీతాది కలావిశేషైః ఆలక్షితానేకకోటివనదేవతా
నాట్యరసోత్కటీకళిందనందినీపుళిందసముల్ల సితలవఙ్గలతాది
వివిధలతాభవనే క్వాపి క్వాపి శారదసాంద్రచంద్రికాసంగ
విలసిత మణి వాలుకా మౌక్తిక సితసికతా సుధా రమణీయ
వేదికాజాలేదివ్యవిమానసమారూఢసురకిన్నరాది వరవనితా
గణేషు పశ్యత్సు వర్షత్సు చ ముహుర్ముహుః పారిజాతాది
దివ్యసుగంధికుసుమాని భక్తసంకల్పసిద్ధి మాతన్వానో గోప
రమణీనయనోత్పలారాధిత మదన గోపాలమూర్తి ర్వాసు
దేవో గోపీభి స్సహ రాసక్రీడామహోత్సవారంభ సంభ్రమ
చేతాః గోపీభిః సార్థ మాత్మతత్త్వ ముపదిశ న్నిదమహ.

తా. ఆబృందావనము మందార, పారిజాత, సంతానకల్పక హరిచందన, అను దేవతరువులచేతను మరికొన్ని భూలోకపుష్పఫలవృక్షములతోనున్నా చిలుకలు గోరువంకలు కోకిలలు మున్నగు సుందరపతంగములతోడనుం గూడినదై నందనోద్యానమునుం దిరస్కరించును అది శరత్కాలమై యుండుటంబట్టి అందుంగల మల్లెలు మొల్లలు మొదలగు పుష్పజాలము చక్కగా వికసించియుండుటచే నందుం గల మకరందమునుం ద్రాగుటకై యరుదెంచెడు తుమ్మెదలనాదములు గాను అందుంగల శుకకోకిలాది విచిత్రనాదములతోంగూడిన పలుకులయ్యేవే తాళమృదంగ సంగీతాది ధ్వనులుగానుం గూర్చుకొని చూచువారలకు అనేక వనదేవతాంగనలు నృత్యమొనర్చుచున్న వారనునట్లును యమునానది నుద్భవించి సంతోషము నొసంగుచుండెడు లవంగాది లతలచే పొదువంబడిన సుగంధయుక్తమగు పొదరిండ్లయందు నప్పుడప్పుడు శరత్కాల వెన్నెలలు ప్రకాశము నాకర్షించి ముత్యంపు రాసులో యనునట్లు ప్రకాశించెడు సైకతవేదికలుం గలదియై దేవ, యక్ష, కిన్నరాది దివ్యాంగనలు విమానారూఢలై విహరించుచు పారిజాత మందారాది పుష్పవృష్టిని దివినుండి మాటిమాటికిం గురియించుచుండ భక్తులకు మ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నోరథసిద్ధి నొసంగెడు వాసుదేవునికి గోపికలు తమ నేత్రములను కలువపుష్పములచే నిశ్చలమనస్సులతో నారాధించుచుండ నామదనసుందరుఁడగు శ్రీకృష్ణుఁడు ఆగోపికలంగూడికొని రాసక్రీడ నొనర్చుచు, నాగోపికలు మనోభ్రమ నొందునట్లు ఆత్మతత్త్వోపదేశ మొనర్చెను.

శ్లో. బ్రహ్మానుభూతిరసికాం శౌరే ర్వాగ్లక్షణాం సుధామ్,
గోప్యః పిబంత్యో మోదంతే కృష్ణబ్రహ్మణి తాః స్థితాః.

తా. బ్రహ్మతత్త్వ మధురసమునుఁ జారెడు ఆశ్రీకృష్ణ వాగ్మధువునంతాసాపె నర్చి గోపికలెల్లరు పూర్ణానందముతో నాకృష్ణునిం గలసియుండిరి.

శ్లో. నృత్యంత్య స్తేనతద్గీతం గాయంత్యో రాసమండలే,
తే నోపదిష్ట మద్వైత మనుకుర్వంతి మానతః.

తా. నృత్యముతోఁగూడుకొన్న ఆశ్రీకృష్ణ గానము యందుంగల పరతత్త్వోపదేశముచే జీవాత్మ పరమాత్మల కభేదమని తెలిసికొనిరి.

౧ ముఖారిరాగము — ఆదితాళము.

1. అద్వయ మఖండిత మశేష జగదాదిం
యత్ర చ జగత్త్రితయ మాస్థితమనంతే
యత్ర విలయం పున రుపైతి మృది కుంభో
యద్వ దవధారయత సత్య మితి మా మాం
2. యచ్చ నిజశక్తి యుత మైక్షత పురస్తాత్
యత్పున రభూ ద్విశ్రుత మైక్షత సుతేజః
య చ్ఛక మభూ త్పున రుదైక్షత యదన్నం
జాత మవధారయత సత్య మితి మా మాం
3. యత్పున రభూ త్త్రివిధపూరుషశరీరం
యస్త్వదనువిశ్వ మఖిలం త్రివృత మాసీత్

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జీవకలయా సకల సాక్ష్యవికృతం సత్
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం
4. అన్నవలిలే అభవతా మసితపీతే
ప్రాణమానసపరిణతే పరమసూక్ష్మే-
వా గభవ దప్యసిత మల్పపరిణామి
జ్యోతి రవధారయత సత్య మితి మా మోం
5. షోడశకలః పురుష ఏష పరిశిష్టః
తాసు విలయం పరిగతాసు న చ వేద
తాసు తు సమస్త మనుపశ్యతి తదిత్థం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం
6. యేన పురుష స్సమరసత్వ ముపలభ్య
స్వాపసమయే స్వపితినామక ఇతి స్యాత్
యత్ర విలయం సమనుయాతి మన ఆది
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం
7. యత్ర మధుపాహృతమధూపమితి మేతత్
చిత్రరస మేకరసతాం సమధిగమ్య
నైవ రసభేద మిహ వేద జగదాది
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం
8. యత్ర జలధౌ సమరసత్వ మనుయాతాః
తత్పృథ గశేషసరితో న విదు రేవం
బ్రహ్మణి జనా అనుదినం సమనుయాతాః
తత్త్వ మవధారయత సత్య మితి మా మోం
9. యస్య కల యాయ మఖిలస్య స హి భోక్తా
త త్పరివృతో మృత ఇతి ప్రబివదంతి
యచ్చ భవమృత్యురహితః సకలసాక్షీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం

10. యత్ర చ విజృంభిత మిదం స్వగతశక్త్యా
స్యా త్పృథ గవస్థిత మశేషజడజాతం
య చ్చ వటబీజసదృశం పరమసూక్ష్మం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం

11. సింధుజనితం సలిలమిశ్రిత మివాత్మా
సర్వగత ఏకరసతా మనుగతో యః
వేదశిరసాం పరిచయేన సువివిక్తః
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం

12. బద్ధవయనో వనభువి ప్రతివిముక్తః
ప్రశ్న ముపలభ్య నగరం పున రవాప
యద్గురుమతం పున రవాప నిజబుద్ధ్యా
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం

13. యత్ర లయ మేతి మన ఆది పరమాత్మ
న్యన్య దనుపశ్యతి న బంధుజన ఏషః
సర్వవిలయేఽ ప్యవిలయం య దవశిష్టం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం

14. అక్రియతయా సకలవిక్రియదృశిత్వా
న్నైవ హననాదివిషయో య దవశిష్టం
తప్తపరశుస్పృ గివ సత్యపరిగుప్తం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం

15. కిన్ను కథనీయ మబలా య దనుభూతం
సర్వ మనుభాతి మపహాయ న తు తత్త్వం
నిత్య మనుభాతి సుఖవిగ్రహ మచింత్యం
తత్త్వ మవధారయత సత్య మితి మా మోహం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

16. స త్స దితి సర్వవిషయే ష్వనుగతం యద్
భాసకతయా ప్రియతయా చ పరిశిష్టం
మానమితిమేయమితిహీనమతిరిక్తం
విద్వ దనుభూత మవధారయత సత్యం
17. నిశ్చిత మశేషనిగమాంతవచనై ర్యత్
తత్త్వమయ మి త్యఖిలసార మనుభూతేః
తర్కశత కై రపి దృగేకరస మాద్యం
ధీరమతిగమ్య మవధారయత సత్యం
18. పర్యవసితం నిగమవాక్యతతక మాలే
లక్షకత యాస్య విషయే పరిసమాప్తేః
సర్వవిషయస్య చ తదాత్మకతయా తం
శిష్ట మవధారయత సత్య మితి మా మోం
19 శ్రీమురరిపో ర్వదనపద్మమకరందం-
బ్రహ్మసుఖసారవచనం బహు పిబంతః
గోకులవధూమధుకరాస్తు పరితృప్తాః
రాసభువి మండలకృతో బహు రమంతే
20. సామనిగమాంతవచనార్థ ముపలభ్య
స్వానుభవ మేక మఖిలైకరసభూతం
ఏతదనుసృతిం భవభయాపహరమాద్యం
నారాయణానందతీర్థపరిగీతం

తా. నాకంటె మరియొకటిలేని అద్వితీయబ్రహ్మమనునది నేనే యైయుంటిని. సమస్త జగములకు మూలమును త్రిజగత్తులు నాయందునను నేను జగములయందు నను నిండియున్నవాడనై అంతములేనివాడనై విలయములయందునను నాశములేనివాడనై యుందును. అదియెట్లన్న మంటికుండకు తన జన్మక్రమమునను నాశనమునకు వెనుకను మున్నుయెట్లుకారణమైయున్నదో అట్లనే ఉత్పత్తిస్థితి నాశనములకు నేనే కారణము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

డనైరఁయుంటిని. ఎవనియొక్క ఆత్మశక్తితో మాయకల్పింపబడి తద్వారా సృష్టికాల
పంచతన్మాత్రులగు శబ్దస్పర్శాదులయందు ఆకాశాది పంచభూతములంగల్పితమై నా
తోఁగూడిన లోకములను ధరియించినవాడెవ్వఁడో పరబ్రహ్మము నేనే అయి
తనయందులోకములును లోకములయందు తానును నిండియుండి ఆలోకములకు నా
రూపములు తానేయై సర్వజీవులకు కర్మసాక్షిగా నుండిన మహత్తత్వస్వరూప
వాడు నేనే యని నమ్మడు. ఆయాభూతముల కన్నింటికి ఆహారపదార్థములగు అ
దకములచే ప్రాణము మనస్సులుద్భవించి వానిమేళనమున శ్రోత్రత్వగాది పంచేం
యములు విజృంభింపఁజేయుచున్న సూక్ష్మస్వరూపమగు జ్యోతిర్మయాకారుఁడగు
బ్రహ్మము నేనే యని తెలియుము (జ్యోతిఅతిసూక్ష్మమయియున్నను దాని తేజ
సర్వమునుం దెలియపఱచుచున్నదనుట) పదియార్కాఱు కళలచే పరమాత్ముఁడు విరాజి
న్నవాడు. మనోమయప్రాణమయ విజ్ఞానమయాదులే ఆపరమాత్మకళలు. ఆకళలను
చుట ఆకర్షించుట మున్నగు శక్తితోఁగూడిన పరమాత్మను నేనే యని తెలసికొను
సుషుప్త్యావస్థయందు (నిదురించునపుడు) సర్వేంద్రియ సంచరణ మెందుజేరి ఆనం
నో అట్టి ఆనందమయుఁడగు పరబ్రహ్మము నేనే యనుకొనుఁడు. తేనెటీగలు ఆ
పుష్పరసములుంగొనితెచ్చి యొక్కచో పట్టుబెట్టి అందుఁగూర్చిన తేనెలోనే ద
ష్పరసమేదియో విడదీయరానియట్లు సుషుప్తికాలమందు పరబ్రహ్మము యందు
దియున్న సర్వభూతేంద్రియాదులను విమర్శింప రాకున్నవో అట్టి పరబ్రహ్మము నే
యని యెఱుంగుఁడు. గంగాయమున మున్నగునదులెల్లను సముద్రములో గలసినవి
వానివాని నామభేదములెట్లుఁ దెలియరాకుండునో అట్లనే సుషుప్తియందు
వులు పరబ్రహ్మమునందుఁ గలసినప్పుడు వానిభేదము లెంతమాత్రమునుం
బడవు. అట్టిపరబ్రహ్మము నేనే యని నమ్మడు. సమస్తమునకు సాక్షియును స
అయినవాఁడును చావుపుట్టువులు లేనివాఁడును సర్వజగద్బహిరంతర్యామియగు
త్మయేదియో అదియే నేననుకొనుఁడు. అతిసూక్ష్మమగు మఱ్ఱివిత్తనమందు మహో
మగు కొమ్మలు ఆకులు కాయలు పండ్లు ఊడలతోఁగూడియున్న గొప్పవృక్షమెట్ల
లియఁబడకుండినదో అట్లనే లోకములన్నియు హృదయమందునం ధరియించి
నాత్మ మాయాప్రభావంబున విజృంభింపఁ జేసెడు పరబ్రహ్మము నేనే యనుకొను
సముద్రమందుఁబుట్టిన ఉప్పు మరల సముద్రములోఁ గలిపిన నెట్లులయమై
బడకుండునో అట్లనే పరబ్రహ్మమందుంగల్గిన జీవుడు భూతముల జన్మకర్మల
ఁజేసి మఱల నాపరమాత్మయందుననే లీనమగును. (ఇందుకు ప్రమాణము మహా
ము ఘటోదకమునం బ్రతిబింబించి అందుంగల చలనమలినాదులంబొంది

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రము మహాకాశమునుం బొందిన రీతియేయని తెలియుఁడు) కనులకు కట్టుఁగట్టి అరణ్యమందువిడిచిన మానవుఁడు తనయూరెచ్చటయని యడుగుచు నితరుల సహాయముచే నెట్లు తనగమ్యస్థానముఁ జేరునో అటులనే జడుఁడై (అజ్ఞానముఁ గలవాఁడై) చరించుచున్న వాఁడైనను సద్గురూపదేశముచే జ్ఞానోదయమునొంది తనమూలాధారమగు దేనిం జేరునో ఆపరమాత్మను నేనే యని నమ్ముఁడు. మనుజుఁడు మృతినొందినప్పుడు సర్వేంద్రియములతోఁగూడిన జీవుఁ డెందుల యడఁగునో, తనకు ఆప్తులగు బంధువులు ఎవ్వనిమహిమనెఱుంగక దుఃఖింతురో అట్టిపరబ్రహ్మము నేనే యని తెలిసికొనుఁడు. ఈపరబ్రహ్మయే క్రియయందంటకున్నను సర్వకర్మసాక్షియైయుండును. ఆకారణముచే అన్యులచేగాని స్వయముగాఁగాని నాశనములేక నిత్యుఁడై విరాజిల్లును. అట్టివికారములులేనివానిం బొందకసత్యసంపన్నుఁడు తన నిజమునుఁ జూపుటకు కాలిన యినుపముక్కను చేకొన్నను తన సత్యప్రభావముచే నగ్నిబాధ తాను పొందనట్లు యీపరబ్రహ్మము ప్రపంచసహితుఁడైనను తన మహిమచే నీలోకవికారము లేవియునుం బొందదు. అట్టిబ్రహ్మము నేనే నని తలంపుఁడు. మనము మనోబుద్ధులచేతను నేత్రశ్రోత్రాది యింద్రియములచేతను గ్రహించుచున్న దేదియును ఇంకామన అనుభవములోనున్నదియును నిజమగు నిత్యములుకావు. ఆకార్యములన్నింటినిం గ్రహింపంజేయుకర్త యెవ్వడోవాఁడే సత్యస్వరూపుఁడు. అట్టినిత్యబ్రహ్మము నేనే యని తెలిసికొనుఁడు. భూమి ఆకాశము వాయువు మనుజుఁడు మొదలగునవి యెల్లను యున్నదను భావమే, సత్, అని వాడబడుచున్నది. జ్ఞానముచే నెరుంగబడి ప్రకాశించు బ్రహ్మమే, చిత్, అనఁబడుచున్నది. ఆనందమే ప్రేమస్వరూపమై యున్నది. మానవుఁడు ప్రేమించినవస్తువెల్లను తన క్షేమానందములకే అయియున్నవి. ఏవస్తువు నెవ్వడు కోరినను తన లాభమునకేఁగాని ఆవస్తులాభమునకెంతమాత్రమునుం గాదు. తాను అనఁగా ఆత్మయేఁగదా! ఆయాత్మరూపము నేనే యగుటచే తన స్వరూపమే పరమాత్మయును జ్ఞానముచే నాపరమాత్మయందే ప్రేమనిడి ఆనందించువాఁడే సత్యమగు విజ్ఞానియనంబరగును. అట్టిప్రేమానంద స్వరూపమగు పరబ్రహ్మమే నేనని తెలిసికొనుఁడు. సమస్తతర్కవ్యాకరణాది శాస్త్రములవల్లను, వేదములవల్లను, అనుభవమువల్లను, ఏది పరతత్వమని నిశ్చయింపబడినదో, ఇంద్రియాదివిషయములనంటక ప్రకాశించుచున్నదో పరమమానులకు సులభమై వర్తిల్లుచున్నదో, ఆనిర్మల బ్రహ్మమే నేనని యెరుంగుఁడు. ఈపరబ్రహ్మము వేదార్థావృతమై విజ్ఞానసంపత్తిచే నిరూపింపబడుచున్నది. వేదములయం దెచ్చట నవలోకించినను పరతత్వ స్వరూపమునే కలసియున్నది. గావున వేదములను నవి పరబ్రహ్మముయొక్క సత్యభాషణములును స్వరూపమును అయియున్నది. అట్టి ఓంకార స్వరూపమగు పరబ్రహ్మము నేనే యని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తెలియుడు. ఈప్రకారముగా శ్రీకృష్ణుని ముఖమనియెడు పద్మమునల్లనుండి పరతత్వ బోధమనియెడు అమృతరస ముప్పతిల నాయమృతపానముచే గోపికలను బమ్మెద బా నందమగ్నులై మహాసంతోషముతో రాసక్రీడా ప్రదేశమున మండలాకారముగా ప్రవేశించియుండిరి. సామవేదమందుంగల చాందోగ్యోపనిషదర్థముచుం గ్రహించి ఆత్మా నందస్వరూపుడును అద్వితీయుడును ఆదిమధ్యాంత రహితుండును భవబంధ నాశను డగు పరమాత్మనింగూర్చి నారాయణ తీర్థులవారిట్లు గాన మొనర్చుచుండెను.

రాసక్రీడా వర్ణనము

శ్లో. సంసారరోగసంతప్తాః కృష్ణబ్రహ్మరసాయనమ్,
గోప్యః పిబంత్య స్తన్ముక్తా రమంతే హ్యాభయం గతాః.

తా. ఆగోపికలు సంసారమను రోగముచే పీడింపబడినవారై శ్రీకృష్ణునిచే బోధింపంబడు కృష్ణబ్రహ్మరసాయనమను దివ్యౌషధమునుంగ్రోలి ఆరోగ్యవంతులై సౌఖ్యముగా క్రీడింప నుద్యమించిరి.

శ్లో. ఆత్మారామాః పరానందనిత్యతృప్తాః పునఃపునః,
ఆత్మానుభూతిం గాయంతః కృష్ణైకరసతాం గతాః

తా. ఆత్మారాముడగు శ్రీకృష్ణునింగూడి పరమానందముతో మాటిమాటికి శాశ్వతానందమయమగు గానము నొనర్చుచుండిరి.

శ్లో. రమంతే పరమానందే కృష్ణబ్రహ్మణి తా భృశమ్,
త్యక్త దేహాద్యహంమానా నిర్విశేషసుఖేస్థితాః.

తా. పరమానందముతో దేహాభిమానమును అహంకారాదులును పూర్ణముగావిసర్జించి నిత్యసౌఖ్యము నపేక్షించి నిత్యానందస్వరూపుడగు శ్రీకృష్ణపరబ్రహ్మమందు మనస్సులు లగ్నపరచియుండిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. భైరవీ (ఘంటా) రాగము—అటతాళము

ప. పర మిహ పశ్యత పూరుషం   స్వీకృతనరాయికమానుషం
1 నిజపరభేదరహితదృశ మక్షర   మీక్షణకృతభువనం విభుం
ఉపనిషదేకసమధిగత మద్వయ   బోధసుఖైకరసం ప్రభుం
2. ఇదమిదమితి త్యఖిలేషు సమనుగత   సత్యచిదద్వయవిగ్రహం
శ్రుతిశిరసి ప్రవివిక్త మసక్త   మభక్తజనై రతిదుర్గ్రహం
3. గగనమరున్ముఖభూతసముదిత   సమస్తజగత్ప్రతిభాసకం
తదను తదన్న రసమయమశేష విశేష మఖండసుఖాత్మకం
4. అధిగతమన్నమయాదిషు యోగిభి రాంతర మాంతరమవ్యయం
హరి మఖిలైకరసం జననాది   వికారవిహీన మనామయం
5. విదురిహయంనిగమాంతవచోభి   రపోహ్యాపరాంచమఖండితం
అఘటితసంఘటనాఘటితాకృతి   మద్భుతకుండలమండితం
6. స్వజనదయాధృతదేహమదేహతయా-విహరంతమిహ భూతలే
వనభువి రాసనమయరసపండితం   గోపవధూకృతమండలే
7. అతను మశేషతనుం జగతా   మభయంభయకారణ తారణం
నిజకలయా పరిబృంహితసర్వ   జనాత్మతయాఽఘనివారణం
8. సకృదవలోకనిరాకృతగోప   వధూజనతాప మరిందమం
నవజలదాభతనుం తటిదాభ   పటం నటవేషధరం సమం
9. హరిచరణస్మరణైకపరాయణ   జనసుఖదం పరదైవతం
మునినారాయణతీర్థసువిరచితగీత మిదం నిగమాన్వితం

ఇవిగోపికల సంభాషణలు.

తా. ఓచెలులారా! ఈశ్రీకృష్ణుడు మాయామానవావతారుడగు పరమాత్మ సుడీ! ఇతనికి నేను పరుడు, అను భేదములేదు. ఇతడు నాశనరహితుడును తనయిచ్ఛామాత్రముచే సర్వజగములను సృష్టించి వానికి కర్తయై ఆనందస్వరూపముతో నంతటను వెలసియున్న పరబ్రహ్మ మితడే యని యుపనిషత్తులచే జెప్పబడుచున్నాడు. ప్రతిష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బాహ్యముయందును నామరూపములతో దెలియబడుచున్నవాడును తనకంటె వేఱుపదార్థములేనివాడును, వేదాంతరహస్యమై వేదములయందు రూపింపబడువాడును నిత్యానందమయుడగు నీతడు యెందునస్వాధీనుడు గాకున్నను భక్తికిసులభుడైయుండును. ఆకాశాదిపంచభూతావృతమగు స్థూలసూక్ష్మదేహాదులయందు పరిపూర్ణానంద యుతుడయి నిండియుండి వానినామరూపభేదములు తానెయైయున్నాడు. ఈతడు జననమరణాది వికారము లేవియును లేనివాడనియును సర్వమయుడనియును అన్నమయాదికోశముల కధిగతుడనియును నాశనరహితుడనియును యోగివరులు తెలిసికొనుచున్నారు. అంతర్ముఖులై వేదరహస్యమునుం గొనిన యోగివరు లేదేవుని దయ సంపాదించుచుండిరో ఆపరమాత్మయే యీమాయామానుషుడై తనకు ప్రసక్తిలేని విషయప్రపంచములో ప్రసక్తింబూనినట్లగపడుచు రత్నకుండల కేయూరాది భూషణధారియై మనమ్రోలసంచరించుచున్నాడు. దేహనిరూపణ తనకులేనివాడైనను మనల సంతోషింపఁజేయుటకై యీ కసుందరదేహమునుం ధరియించి మనతోకూడ నాడుటకై యీక్రీడామండలమున నిలిచియున్నాడు. తనకు శరీరములేకున్నను సర్వశరీరములు తానేయైయున్నవాఁడు గావున సర్వజనులయొక్క పాపములను భయములను దొలఁగించి పోషించుచుండెడు వాడీతఁడే సుడీ! ఈతని దృష్టులు మనయందు సోకినతోడనే మన ననుసరించియున్న పాపములు తాపములుఁ దొలఁగిపోయినవి. ఈతఁడు శత్రుసంహారణుండును సర్వసమర్థుండును అగుటచే మనల సంతోషింపఁ జేయుటకు తన నీలమేఘకాంతిఁగల దేహమున పీతాంబరమును ధరించి మనతో నాడుటకు వేషమునుంబూని సిద్ధముగా నున్నాడు. ఈ పరమేశ్వరుఁడగు శ్రీకృష్ణుఁడు తనను నమ్మిన భక్తులకు కల్పతరువైయుండును. ఇట్లు తైత్తిరీయోపనిషదర్థమునుంబూని నారాయణ తీర్థులు వర్ణించెను.

శ్లో. జగదుదయలయాదే స్సాదరం సాధకైర్య
చ్ఛ్రుతిగురుదృఢభక్త్యా లబ్ధ మద్వైతతత్త్వమ్,
శ్రుతిశిరసివివిక్తం పంచకోశాన్తరస్థం
నరభువి విహరన్తం తం తు పశ్యంతిగోప్యః-

తా. వేదార్థము నెఱిగిన గురువులచేఁదెలిసికొనిన పరతత్త్వవేత్తలెఱింగిన తత్త్వమెట్టిదన ఈప్రపంచోత్పత్తి యెచ్చట, పెరుగుట ఎయ్యెడ, లయమైన పిదప నెందుగలయును అను మూన్నగాఁగల విషయము లనేకకాలము తపోచింతచేఁగాని పంచకోశాంతర్యామియై సూక్ష్మరూపమున బ్రకాశించెడు పరతత్త్వ స్వరూపుఁడెవ్వఁడని తెలిసికొన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మేరకు. అట్టి పరబ్రహ్మమును కన్నులారం జూచుచు పరమానందముతో నాడుచు పాడుచు నీవనమందు గలిసి విహరించుట లీగోపికలకు ప్రాప్తించినది.

శ్లో. ఏవం కృష్ణాత్మతత్త్వజ్ఞాః కృష్ణబ్రహ్మాత్మనా స్థితాః,
సర్వోపనిషదాం సారం గాయంత్యః కృష్ణ మాసతే,

తా. అట్టియెడ నాగోపికలు శ్రీకృష్ణోపదేశముచే నాకృష్ణుని భగవంతుఁడని యెఱింగి తమకును ఆభగవంతునికిని అభేదంబని తెలిసికొని ఉపనిషదార్థాను సరణినిగానముఁ గావించిరి.

శ్లో. హృదయనిహితం కాంతం కాచి త్కళిందసుతాతటే
ప్రియతమ మథాలింగ త్యద్ధా నిరంకుశతృప్తితః,
నిజపరభిదాతీతం ధైర్యా ద్భ్రుతే శ్చిరసాం బలాత్
ముహు రపి భృశం గాయం త్యేనం చిరంబహు మోదతే.

తా. అందునొక కాంత అనేకకాలములనుండి తాను ఎవ్వనిధ్యానించుచున్నదో అతఁడే యీకాళిందీనదితీరమునం దటస్థించుటచే ననంతసంతోషముతో నిర్భయముగా నాకృష్ణునిం గాఢాలింగన మొనర్చి తృప్తిఁగొంచెను. ఆశ్రీకృష్ణుడు తాననియుఁ బరుడనియును భేదములేనివాడని తెలియుటచే నాగోపికలు ఆనందమును సాహసమునుం గలిగియుండి అంతట శ్రుత్యానుసారముగా గానమునేయదొడగిరి.

3. కాంభోజీ (పున్నాగవరాళీ) రాగము - ఆదితాళము.

ప. కలయే దేవ మిహ సుఖకందం కలయే దేవం
అ. నిగమనిగూఢ మఖిలదృశ మేకరసం ప్రజానందముకుందం
1. య దశనయాదివికారవిహీన మశేష మజరదురంతం
ఇహమనమోహమృగయంతిశమాదిభి-రాంతరమేన మనంతం
2. ఇహ పరభోగ మమరపదవీ మపి యదధిగమేన భజంతే
విష మివ ధీరధియో మునమృగ్య పరైకపదుకే విహరంతే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. నిఖిలతపశ్శ్రుతయోఽనుపతంతి య ముపధితయా పరదేవం
అభిలషితం మునిభి స్సతపోభి రశేషభవాంబుధినావం
4. సకలసుధర్మవిధర్మకృతాకృత భూతభవిష్యదతీతం
నిజపరిబృంహితజగదనుకూల తయా సతతం సువిభావితం
5. ప్రణవతురీయసులక్షిత మక్షర మాత్మతయా య దనన్యం
యదయమనుస్మరతిస్వయమవ్యయ-మాశు న విందతి ధన్యం
6. యదధిగమాదిహజన్మమృతీహన నాదిభయాని తరంతి
పునరిహమోహవిజృంభిత మేత దతో మునయో న భజంతి
7. విరతిశమాదివిహీనదురాప మబోధసుబోధసమానం
యదవగతి ప్రతిషిద్ధ మబోధ విజృంభిత మాహహరిహైనం
8. విభు మశరీర మశేషశరీర గుహాసు నివిష్టచిదంశం
వ్రజయువతీజనవల్లభ మాత్మతయా పరిశిష్టమధీశం
9. ఫణితి మనంతపరాయణశివ నారాయణతీర్థే నేదం
నిగమశిరోరసభావనయా గతమత్సరహృదయవినోదం

తా. వేదములయందు గూఢార్థమైనవాఁడును ఆనందమయుఁడును సమస్తమ నుం జూచుచున్న శ్రీమన్నారాయణుఁడు మనపుణ్యవశమున మానవరూపమున జన్మించియున్న యీపరమాత్మను కన్నులారం జూచుచు మనసార ధ్యానించుచున్నా క్షుత్పిపాసలు మున్నగు వికారము లేవియును లేక, యేవేషమును లేక, నెవనిచేతను జయింపబడక ఆదిఅంతములు లేక, ఏవ్యాపకమును లేక యుండియుఁ నన్నియు శాస్త్రై ప్రకాశింపుచున్న పరమేశ్వరుఁడే! యీ శ్రీకృష్ణుఁడు. ఈమహాత్ముండతి సూక్ష్మరూపముతో సర్వాంతర్యామియై యుండుటచే మహామును లీతనిం గాంచుట కనేక కాలము తమజ్ఞానదృష్టి నుపయోగించిగాని సఫలులుం గా నేరరు. ఈపరమాత్మ సాన్నిధ్యా దనుఖమునుం బొందిన మునివరులకీ యిహపర సౌఖ్యాదులెల్లను విషతుల్యములై యుండునుఁగదా! సంసారమను సాగరమును దాటింపఁగల నావయైన యీపరబ్రహ్మమూర్తిని నిరంతరమును మునివరులు మనోవాక్కాయములచే ధ్యానించి తదానందమగ్నులై విజిల్లుదురు. ధర్మాధర్మములకును చేసినటువంటియు చేయఁబోవునట్టియు గతకాలము భావికాలములకును ప్రభువైన యీతఁడే కర్తయై జగత్తులకుఁ గావలసిన ఆనందము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిష్ఫ్రపంచుచుండెను. ఓంకారమగు ప్రణవముచేతను తురీయావస్థయందు నిరూపింపఁబడుచు నాశనరహితుఁడగు ఆత్మస్వరూపుఁ డీతఁడేదక్క తదన్యులేరును లేరని తెలిసికొని ధ్యానించెడు యోగివరు డీతనిం జేరుట నిజము. ఈపరమేశ్వరతత్త్వమెరింగి సదాభజించుచున్నవారలు జననమరణ భయములులేక మాయాకల్పితమగు సంసారమును మరల బొందకుందురు. ఈపరబ్రహ్మమూర్తి నెరింగినవారియందునను ఎరుగనివారియందునను ఒకేవిధముగా ప్రకాశించుచున్నను ఇంద్రియ నిగ్రహముఁ గలిగి జ్ఞానదృష్టితోఁ జూచెడువారల కానంద బ్రహ్మమై కానబడుచుండును. అజ్ఞాను లీమహాత్మ్యునిం దెలియుటకుఁ గాని కొనియాడుటకుగా అర్హులై యుండరు. ఈపరమాత్ముఁడు శరీరములేని వాడైనను సర్వశరీరములను గృహములయందు జీవరూపముతో నివసించియుండుటచేసి శరీరుడై విరాజిల్లుచు గోపికలకుగు మనకు నాథుడైన యీజగన్నాథుని ఉపనిషదర్థాను సరణిగా నారాయణ తీర్థయతి కొనియాడుచున్నాడు.

శ్లో. నిర్విశేషచిదానంద మావిర్భూతం నిజేచ్ఛయా,
కృష్ణభావేన బుద్ధ్యాదితత్త్వభూషం జగుశ్చ తాః.

తా. అవయవములులేని నిర్గుణబ్రహ్మమైనను తన మాయాప్రభావముచే అవయవములను ధరియించి మనోబుద్ధి మొదలగునవియును సర్వేంద్రియములునుం గలిగి సగుణుడై మానవాకృతిని శ్రీకృష్ణ నామముతో నావిర్భవించియున్నాఁడు. గావున ఆసగుణునిఁగూర్చియే యిట్లు గానమొనర్చుచున్నారు.

శ్లో. బుద్ధ్యాదితత్త్వపరిచిహ్నితగోపవేషం
సిద్ధానుభావిత మశేషజగన్నిదానమ్,
నాసాగ్రలగ్నవమౌక్తిక చంద్రబింబం
బింబాధరం భవభయప్రశమం నమామి.

తా. సమస్తజగత్తులకు మూలమగు నోపరబ్రహ్మమూర్తీ. మనోబుద్ధ్యాదులు చిహ్నములుగాఁగొని గోపాలవేషమునుం ధరియించి యేవిశేషములులేని నీవు చంద్రప్రకాశమగు ఆణిముత్యమును నాసికమున ధరించి దొండపండువంటి యెర్రని యధరోష్ఠముతోడను సమస్తాలంకారములతోడనుం బ్రకాశించు నీయాకారమునుం గొనియాడుచు ధ్యానించుచున్నారము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

8. కేదారగౌళ (నీలాంబరీ) రాగము - ఆటతాళము.

ప. మాధవ మామవ దేవ యాదవకృష్ణ యదుకులకృష్ణ
అ. సాధుజనాధార సర్వభావ మాధవ మామవ దేవ
1. అంబుజలోచన కంబుశుభగ్రీవ బింబాధర చంద్రబింబానన
చాంపేయనాసాగ్రలగ్న సుముక్తిక శారదచంద్రజనితమదన
2. కపటమానుషదేహకల్పితజగదండకోటిమోహితభారతీరమణ
అపగతమోహాతదుద్భవనిజజనకరుణయాధృతదేహసులక్షణ
3. తరళకుండలరవిమండలవికసిత నిజజనమానసపంకేరుహ
కరుణాహాససుధానిధికిరణ శమితభవతాపసజనమోహ
4. మురళీగానరసామృతపూరిత వ్రజయువతీమానసార్ణవభో
సరసగుణార్ణవతీర్ణభవార్ణవ సతతగీతకీర్తిమండల భో
5. శంఖచక్రపద్మశార్ఙ్గగదాఖడ్గ వైజయంతీకౌస్తుభాదిభూష
స్వీకృతబుద్ధ్యాదితత్త్వసమన్వితదివ్యమంగళగోపబాలకవేష
6. ఆగమగిరిశిఖరోదితసత్యచి దద్వయలక్షణసుఖభానో
భోగికులోత్తమభోగశయన దుగ్ధసాగరజాలక్షణాఢ్యతనో
7. ఇందిరయా సహ సుందరకృష్ణ పురందరాదివంద్యపదకమల
నందనందనయోగివర్యధురంధరనారాయణతీర్థమతివిహార.

తా. లక్ష్మీనాథుఁడవైన శ్రీమన్నారాయణుఁడవయ్యును యదువంశమునున్ను సాధుజనులనున్ను రక్షించుటకై యాదవ వంశములో నీమాయచే శ్రీకృష్ణుఁడవై యవతరించితివి. ఓకృష్ణా! నీవు వికసించిన విశాలపద్మసన్నిభములగు నేత్రద్వయమును స్పష్టమగు వళిత్రయముతో గూడిన శంఖమువంటి కంఠమును దొండపండువలె నెర్రనైన అధరోష్ఠమును చంద్రకిరణములవంటి కాంతిగల మంచిముత్యముతోఁగూడిన సంపెంగి పుష్పమువంటి నాసికయును పూర్ణచంద్రునివంటి ముఖమునుం గలిగి శరత్కాలచంద్రునివలె ప్రకాశించు మన్మథరూపా! మాయామానసిరూపమైనవాఁడా! నీమాయచే సమస్తజగములం గల్పించి బ్రహ్మదేవుని మోహభ్రమనొందించితివిగదా! అజ్ఞానాంధకారములం బోకార్చి భక్తులరక్షించు పరమపురుషా! నీకర్ణములయందు చలించెడు రత్న

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుండలకాంతి నవలోకించిన భక్తులమనఃముపద్మములకు సూర్యకాంతులనాకర్షించినట్లానందము నొసంగును. (సూర్యుం గాంచిన కమలములు) ఇంతియేగాక నీకరుణతోఁగూడిన చిరునగవు శరత్కాల చంద్రికిరణములంబొందిన కలువపుష్పములవలె భక్తజనతాపములు నివారింపఁబడుచున్నవి. నీవేణుగానామృతధారాపూర్ణముచే గోపికలమనస్సులనెడు సముద్రముననంగల దోషమునుంబోలి మధురపూర్ణమొనరించితివి. (సముద్రదోషమనగా క్షారము) శంఖము, చక్రము, గద, ఖడ్గము, శార్‌ఙ్గము, పద్మము, వైజయంతీమాల, కౌస్తుభము మొన్నగు అలంకారములతోడను మనోబుద్ధ్యాది తత్త్వములతోడఁగూడి దివ్యమంగళ విగ్రహముతో గోపాలవేషమునుం ధరించి యుంటివి. వేదములను పర్వతాగ్రమున నుదయమంది జ్ఞానానందములను ప్రకాశముతో వెలింగెడు సూర్యుఁడవై యుంటివి. సర్పరాట్టగు అనంతునియందు శయనించిన లక్ష్మీనాథుఁడవైనవాడవు నీవేగదా. ఇంద్రాదిదేవగణముచే పూజింపబడు పాదములు గలిగి లక్ష్మీదేవితోఁగూడియున్న వాడవును నందునికి పుత్రుడవై యోగిజనుల మనఃపద్మములయందు విహరించుచున్న దేవా నారాయణ తీర్థుల హృదయమందు విహారమొనర్చుము.

శ్లో॥ సానందంనందసూనుంసకలజనిమతాంసారమారాదుపాస్యం
దాస్యైలాస్యంరసాఢ్యాఃకరతలకలితైస్తాళవాద్యైస్సుగీతైః,
కుర్వంత్యోనిర్విశంకాఃకువలయసదృశో దివ్యతాటంకవత్యః
బృందారణ్యే భజంతే సురవరవనితాస్తంజగుస్స్యందనస్థాః.

తా. ఈక్రమముగా నానానందమయుఁడగు నందకుమారునింగూర్చి [కృష్ణుని] పాడుచు కరతాళములతో నాడుచు యాగోపికల కర్ణభూషణములగు రత్నతాటంకములుఁ గదులునట్లు భక్తిపూర్ణమగు భజనజేయుచుండుట దివ్యవిమానారూఢులగు దేవకాంతలు దివినుండి చూచుచు నిట్లు వినుతించుచుండిరి.

౨. మధ్యమావతీ (భైరవీ) రాగము- ఆది (జంపె) తాళము.

ప. గోవింద మిహ గోపికానందకందం
సానంద మవలోకయామో ముకుందం
1. గోపికాగణనయనకుముదపూర్ణేందుం
గోపాలకులతిలక మఖిలజనబంధుం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీపతి మనింద్యహరిచందనసుగంధిం
శ్రేయోవిధాయి కరుణారససింధుం

2. సంగీతరసరసికసరసల్లాపం
సరళమురళీగళితసాధుసంతాపం
శృంగారరసపూర శ్రీమదనగోపం
శ్రితజనానంత మఖిలానంద రూపం

3. అంగనాముఖపద్మ సంగిభృంగాక్షం
ఆలోల మకరకుండలనటనదక్షం
మంగళాకర మఖిలలోకసంరక్షం
మాధవ మశేషసురరిపుగణవిపక్షం

4. పల్లవీమాణిక్యమణియుగళఖేలం
మరకతమణిచ్ఛాయమదనగోపాలం
మల్లికాజాజిచంపకాదిసుమహారం
మహనీయలావణ్యలలితతరపూరం

5. స్ఫురదధరకలితమురళీనాదసుధయా
సురసుందరీగణం కర్షయతి కృపయా
గురుకరుణయారచిత మేతదతిలలితం
నారాయణానందతీర్థసముదితం.

తా. ఓకాంతలారా ! గోవిందుని జూడుఁడు. ఆగోపికలతో నెంతయానంద ముగా నాడుచున్నాఁడో ! దీనరక్షకుఁడగు నీగోపాలశిఖామణి ఆగోపికల నేత్రములని యెడు కలువలకు చంద్రుడగుచు మంచిసుగంధయుక్తమగు శ్రీచందనాదులం ధరించి గోపికల కానందము గల్గునట్లు విహరించుచున్నాడు. ఈఆనందమయుఁడగు పరమాత్ముఁడు సంగీతమను పద్మమకరంధము వెదజల్లుచు సరసమగు తనవేణునాదమువలన జారుచున్న అమృతరసముచే భక్తుల సంతాపములం బాపుచు శృంగారరసపూర్ణుఁడై గోపికలకు గ మవికారమునుం బొందించెడు మన్మథాకారముఁ గలిగి ఆశ్రితుల కానందము నొసంగుచున్నాడు. ఆగోపికల ముఖములనియెడు పద్మములయందు తన చూడ్కులను తుమ్మెదలనిల్పి కర్ణకుండలములకాంతి దిక్కులం దిక్కటిలునటుల నృత్యమొనర్చుచున్న ఆ దన...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జాంతమగు శ్రీకృష్ణుని కృంగారసపూరితములగు చమత్కారభాషణములాలింపుచు వానిని మంగళస్వరూపుగుగాంచును. మల్లెలు మొల్లలు మున్నగు పుష్పజాలముచే నలంకరింపఁబడియున్న ఇద్దరు గోపికల నడుమ తానుండి యూగుచుండంగాంచఁగా రెండుపద్మరాగమణులచే కట్టఁబడిన మరకత మణింబోలి ప్రకాశించు చున్నాఁడు. రిన సుందరమగు యధరమందుననిడిన వేణువాదామృతము దేవకాంతలమగు మనలనుం గూడ నాకర్షించుచున్నది. ఇదియే మనకు మహాప్రసాదమని తలంపుఁడు. ఈమనోహరమగు గీతము ఉపనిషదానుకూలముగా నారాయణ తీర్థులు రచియించెను.

శ్లో. ధ్రువమటముఖముఖ్యైస్తాళభేదై రటంత్యో
వనభువి వరనార్యో రాసగోష్ఠీగరిష్ఠాః,
అలఘులఘుపదాదిన్యాసభేదైశ్చ నాట్యైః
సరసమభినయంత్యో నందసూనుం భజంతే.

తా. ధృవ, ఆట, యతు తాళములు మున్నగు సప్తతాళభేదములతోడను గురులఘువులు మున్నగుపదభేదములతోడను ఆబృందావనమున రాసక్రీడ నొనర్చుచు శ్రీకృష్ణుని మనోహరమగునట్లు కృష్ణుని తోడంగూడి గోపికలు నృత్యమొనర్చుచుండిరి. రాసక్రీడ లోకరంజనముగా జరుగుచున్నది.

శ్లో. ముహురపి సురనార్యో రాసలీలావిలాసం
జగురితి దివి దివ్యస్యందనానందవత్యః,
అభినయమపి తాసాం వల్లవీనాం మురారే
రధికమభినయంత్యః పుష్పవృష్ట్యార్చయంత్యః.

తా. వియన్మార్గమందు విమానారూఢలై దేవకాంతలా గోపీగోపాలుర రాసక్రీడ నవలోకించుచు దేహములుమఱచి తాముకు నృత్యమొనర్చుచు అనంతరమున పుష్పవృష్టినిం గురియించిరి.

౬. నాటరాగము - ధ్రువతాళము.

ధ్రువమండలమండితవధూజనమండలమహోన్నతం
భవసాగరతారకగిరాం పరిభావుకసులక్షితం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్రుతమధ్యమమంథరగతిం అవలోకనసుందరం
కృతపుణ్యఫలాత్మకనృహరిం పరిపశ్యత వ్రజాకసాం
త్రిపతాకపతాకసుకరైః కటకాముఖశిలీముఖైః
పరభావరసోత్కటపరైరపి వీక్షణసుశిక్షితైః
తనుమధ్యనియోజితకరైరపి నాట్యరసోత్కటాః
నారాయణతీర్థకృతం హరి రితి యతిజనతోషం.

తాంతకకిణతధిమితకిటతఝుణుతకిటత, తకధరికిటఝుణుతాహతధ ణధిమిధిమినుతకిటతధిమితకిటతక, ఝుణుతాకిటతకధణతా, తకధణాంతకిట ఝుంతరికిటతక ఝుం, ణంతరికిటతక, దణం తకిటతఝుంతకిట, ధిగ్గడుతధైయ్యాత్తక, ధాకిటతకఝుం, తరికిటతకధళంగుతకఝుంతకిట, తకతధిమితకిట ధణధిమిఝరి తక, తతకిటతకతకఝుణుతధణతద్ధిమి తకదధిగిణధోం.

తా. ఆకృష్ణుడు తనచుట్టుర గోపికలు మండలాకృతిగానుండి ధృవ, మధ్యాది తాళములు వాగించుచు నృత్యమొనర్చుటఁ జూడగా నక్షత్రమండల మధ్యమున ప్రకాశించెడు ధృవమండలమువలె గన్పట్టుచు సంసారసముద్రమును తరింపఁజేయుచున్నాడు ఆగోపికల పూర్వపుణ్యమేమని వర్ణింపగలము. వేదాంతరహస్యము నెరింగి చిరము తప మాచరించిన మహామునులకైనం గనుపింపబడని మహామహుం డీగోపికలకన్నులయెదుట తన సుందరాకారముతో నిలిచి వారితో బాడుచు నాడుచుండుట నేమనవచ్చును. ఇదియునుం గాక బ్రహ్మానందము నొసంగెడు త్రిపతాక పతాక శిలీముఖాది హస్తాభినయములు వారలకెరింగించుచు నభినయింపఁజేయుచున్నాడు. ఆగోపికలు కృష్ణునిచూపులయందుంగల ఆనందభావమునుం గ్రహించినవారై తమసూక్ష్మమాలైన నడుములయందుహస్తములుంచికొని ఆనందనృత్యమొనర్చుచున్నారు. ఇట్టి శ్రీకృష్ణ మహోన్నతచర్యలు యతివరు లెరింగి తరించుటకై నారాయణ తీర్థులిట్లు దెల్పుచున్నాడు.

౭. మధ్యమావతీరాగము- మఠ్యతాళము.

జగతీశం పశ్యత సురవనితా
వ్రజాంగనాభి రిహ నవనవమణిదివ్య
కుండలతరణినిచయశశిగణసంజాత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీజితసత్యలోకవిచిత్రభూతి రఞ్జం
లీలామయదివ్యసుందరమదన
కోటివిలసితతనుర్వసుధాశిర్నృత్యతి భువి
నిజదాసవర్గసుఖకరకృపాంబురాశి శేనం

తధీనుతజకకిణణకధిధణకిణణకధికితధిమిత, ఝుంతద్దణతద్దిమి
తకిటతకతోం, ధరికిటడింధిగ్గుడుతద్ధియ్యతదధీనుతధీ, తక
ణకఝుంతరికుంతరి,తకిటఝుంతతకధణంతరికిట, ధాకిటతక
ఝుంతరికిటతకతాహతధికితక, తధిమితకిట, తకఝుణుతక,
ధిమితధిమితతకదధిగిణదోం

తా. ఓదేవతకాంతలారా! యీకృష్ణుడగు జగధీశ్వరుఁడు ఆగోపస్త్రీలనడుమ నూతనకాంతులచే ప్రకాశించెడు వజ్రవైడూర్యాది నవరత్నమయమగు కర్ణకుండలములు తమ నృత్యమువలన చలింపజేయుటచే అనేకసూర్య చంద్రకాంతులను మించియుండుటవలన నొక్కసూర్య కాంతియును యొక్కచంద్రికాంతియునుం గల సత్యలోకమునకుం గల మహాద్భుత సంపదనుమీరి ప్రకాశించుచున్నది. లీలామానుష విగ్రహుం డగు నీశ్రీకృష్ణుని శరీరసౌందర్యప్రభ నాలోచింపగా కోటిమన్మథులైననుం గాలక భక్తపోషణార్థమై భూమికిం దిగిన అమృతరాశియా యనునట్లు విహరించుచున్నాఁడు.

౮. తోడీ (ముఖారీ) రాగము- రూపకతాళము.

నిత్యానంద మిహ పశ్యత నరసింహం
వ్రజవధూభి రధిలాస్యకృతం
భక్తానా మభయదం. భవబంధనవిదళనం
మునివర్యమోక్షైకఫలవేదవిదితం
ఇంగితలింగిదయాసుధయా పరిమితముదా
గోపీజనమనసిజానేక రూపధర మిహ
పరిపాలితనిజజనం నిరవధికకరుణారసం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తఝుంతకఝుణుతక, తధిమితకిటధణధిమిత కధగికిటఝుణు, తఝుంతధీ,తకగధిమిత, కిణఝుంతరిధణతా, ఝుణుతాహత తధిమితకిటఝుణ్ణు, ధికితకధణధిమితరితధణతతధిమితకిటథాణుంధణంతధణంతఝుణుంతకఝుంతరి, తద్ధళంగుతకఝుణు, తళధిమితతకిటతకతకఝుణుత, తధిమితకిటధినుత, ధణధిమిత్త దధిగణ ధ్ధాం.

తా. నిత్యానంద స్వరూపుఁడునగు ఈనరసింహామునుం జూడుడు. ఈకృష్ణుఁడు భక్తుల కభయము లొసంగువాఁడగుటచే నీగోపస్త్రీలలో నెవ్వరెవ్వరి కేరూపముల యందిష్టమో ఆయారూపములచేతనే వారివారిని తృప్తినొందించుచు వా జన్మకర్మలు విముక్తినొందించుచు వేదములయందు చెప్పబడిన మోక్షస్వరూపుఁడ నీమహాత్ముని అనుగ్రహమునకు పరిమితిలేదు. గావున నెవ్వరేరూపము నుపాసింతు ఆరూపముననే సాక్షాత్కరించు స్వభావము భగవంతునిదగుటచే నీగోపికల కేరూప ము యందిష్టమున్నదో ఆరూపము వారలకుం జూపుచు సంతసింపఁ జేయుచున్నాఁ

గా. పంతువరాళీ (వరాళీ) రాగము- జంపెతాళము.

సురలోకవనితా స్సమవలోకయత దేవ
మఖిలలోకాధార మధికతరలీలం
శరణాగతత్రాణకలితసంకల్ప మిహ
వనభువి మహోల్లాసరాసరసరసికం
వ్రజపురవధూకలితవివిధతాళమృదంగ
సంగీతరసవిజ్ఞ మఖిలసారజ్ఞం
ఉదయవిలయాతీతరసఘన మచింత్యం
సదయహృదయాలోకకలితకైవల్యం
అధికతరసాహసోత్సాహగాంభీర్యం
విధిముఖవిమృగ్యపదవిమలవిజ్ఞానం
కనకకటిసూత్రవలయాంగదపటీరం
కలితకౌస్తుభశోభికమనీయకంఠం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీవత్సలక్షణ మశేషసురరక్షం
శ్రేయసా మాస్పద మశేషభువనానాం

తందిరినాదిరినాద్రిం ద్రిందినుతక, తధిమితకిటతకఝ్ఝణం, తగణం తద్ధిక్కిటతకనంధిక్కిటతక, ధింధింతత్తాది, తత్తారి, గిణగణాం కిణ, తోదిగిదిగీ, ధాదుగుదుగుజంజంతజం, తద్ధిమితఝ్ఝం తరితధణాం, ధాణుధణ ఝ్ఝణు తాహాంత, తధిమితకిటఝ్ఝంతక ఝ్ఝం, జణుతాహాతజంతరి తధిమితకిటతక, ధణధిమి ఝ్ఝణత కదధిగిణ ధ్రోం.

తా. ఓదేవవనితలారా! సమస్తమునకు దేవుడైనవాఁడును సమస్తలోకములకు నాధారమైనవాఁడును సమస్తరూపములనుం ధరించినవాఁడును శరణాగత్రాణుఁడగుచు నునున్న దంతయు నవజేయంగల శక్తిగల్గినవాడునై యీబృందావనమందు రాసక్రీడ నాగోపికలతోఁగూడి సేయుచున్న ఆశ్రీకృష్ణునిం జూడుడు. అందుగల సంగీతము యొక్కయు లయయొక్కయు స్వరూపమైనవాఁడును దానినెరింగినవాఁడును దాని సారమైనవాడును చావుఁ బుట్టువులకు స్వాధీనముఁగానివాడును పాపరహితుడును ఆ లోచించుట కలవిగానివాడును మోక్షమనెడు మహాపదవితోఁగూడియున్న హృదయ మునగలవాడును విస్తారసంతోషము సాహసగాంభీర్యాదులుం గలవాడును బ్రహ్మాదు లైనను సాధింపరాని జ్ఞానస్వరూపుడును బంగారు మొలనూలు రత్నకంకణాది అలం కారయుతుఁడై మంచిగంధము స్ఫటికమాలలు కౌస్తుభమాణిక్యము మున్నగు అలంకార ములతోఁగూడిన సుందరమైన కంఠభాగముఁ గలవాఁడును, శ్రీవత్సమనెడు చిహ్నము గలిగి సర్వభువనములకును రక్షకుడైనవాడునగు శ్రీకృష్ణుని మనోహరాకారమునుం జూడుడు.

౧౦. శ్రీరాగము - త్రిపుటతాళము.

గోపాల మాకలయ సఖి హే గోపికాయుతమండలీ
చండభానుసమాగ్రమండల నియుతదేవనిత్యబోధ
మఖిలసారమాదిదేవ మతులీల మమరగీత
మప్రమేయపరాక్రమనిత్య శుద్ధనుక్షకవిగ్రహ మచ్యుతది

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తతగ్ధిధినుత, ఝుంతరితధిమితకిట, తధిమితఝుం, తఝుం, ధణాం ఝుణుంధణాందిమితధీధణతక తధిమితకిట ఝుణుతతకిట, ధికితక ఝుణు, ధణధిమి, తధిమితతకధణత, ఝుణుతాహతధిమితజణుత, తకధరికిటజణుతతద్ధిమితకిట, ధికితకజణుత కతకతధిగణధాం.

తా. ఓసఖియా! ఆగోపస్త్రీల నడుమ మాధ్యాహ్నిక సూర్యమండలము
వెలుగుచుండెడు శ్రీకృష్ణునిం జూడుము. అదిదేవుఁడును అఖిలజ్ఞానములకు నా
రుడును సమస్తమునకు సారాంశమగువాఁడును అన్నియునైనవాడును దేవతలచే గ్
నింపబడుచున్నవాడును యేప్రమేయమును లేక నన్నియు తానేయై అఖండశ
గలిగి సర్వసౌఖ్యములకు నాటపట్టయిన నాశసరహితుఁడగు వాఁడీతడే యని నమ్ముము.

౧౧. ఆనందభైరవిరాగము- విళంబతాళము.

కలయతసురవనితామదనగోపాల
మనుపలావణ్యసరిదేకనాథం
వనభువిరవితనయాతటినీతట
హరిచందనలవంగలతాదివిలసితం
నిరుపమరాగరసోల్లసితపల్లవ
యువతీజనమానసకుముదపూర్ణేందుం
మృగమదతిలకకలితఫాలసుందర
శ్రమజలకణముక్తాఫలజాలరసం
చరణకమలగతమణిమయనూపుర
మధుకరమదనిచయశిక్షాగురుం
మంద్రమధ్యమలఘుతరగతిభేద
సుందరాస్యనందితయువతీబృందం
హరిచందనతులసీకమలకేతకికుంద
కుముదపారిజాతాదికుసుమసుగంధిం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తాం. తక్కిణకిణతకజం, తకజంతకుం తరి, తద్ధణంతద్ధణాంతద్దినుత, ధణతద్ధిమిత కజంత, తకజంత తద్ధణాంతధిమితక, తాహుజం తరిధణాంజణుతా, తకిటజంతకజంతధిమితక, జణుతధణ ధిమి తజంతకిటతకజంకిణజం, తకధిత్తకజం, జణుతాహత, ధణధిను త, తజణంతతధణత, తద్ధిమితకిటతకజణుతక రేతకదధిగిణంధోం.

తా. ఓదేవకాంతలారా! ఉపమరహితమగు సుందరముతో నొప్పియున్న ఆగోపాలకృష్ణునిం గాంచుడు. ఆవనప్రదేశమున ప్రవహించుచున్న యమునానదీ తీరమందునంగల మంచిగంధపుచెట్లు లవంగవృక్షములు మున్నగు సుగంధతరు మధ్యభాగమున సాటిలేని ఆనందముతోఁగూడికొని గోపాంగనల మనస్సులనియెడు కలువలకు పౌర్ణమినాటి చంద్రుఁడై ఫాలమందు కస్తూరీతిలకమునుం ధరించి తనసుందరమగు ముఖమునంచి వ్రాలుచున్న చమటచుక్కలనెడు ముత్యములు గలవాఁడై తనపాదములయందు ధరించిన రత్నమయమగు అందెలు మువ్వలయొక్క నాదము ఆవననుందుంగల మదించియున్న తుమ్మెదలకు నాదము నేర్పు శిక్షాగురువనం జేయుచు నాగోపికలతోఁడం గూడి మంద్రమధ్యమ తారకము లొప్పునట్లు మనోహర నృత్యమొనర్చు చున్నాఁడు.

౧౨. సౌరాష్ట్రరాగము - ఏకతాళము.

కలయత వనభువి కమలేక్షణ మిహ
కలితలలితమురళీకలనినదం
కల్పితబహువిధకామవిశేషం
కరుణారసఘనమనుపమవేషం
శ్రీగోపాలకరాసక్రీడా
సిద్ధమహోత్సవవర్ణన మధునా
శివనారాయణతీర్థసుఘటితం
స్థూలాదిక మితి హరిగురుకృపయా

తకజం, తకధీధినుతజం, తద్ధిమితక్కిట, జణుధణతాం, తకకిణ జంతరి, ధణధిమితధిమిత. తకధరికిటజణుతద్ధిమితద్దిన్నాంతక

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

జణుతతకిటతధిమిత, ధికితకజణుతాహాతధిమితకిటజంతరి,
తకజణుతకతకదధిగణధ్హోం.

తా. ఆబృందావనమందు మురళీగానమొనర్చుచు ఆనందమొసంగుచున్న ఆకపు లనయనుఁడగు శ్రీకృష్ణునిం గాంచుడు. ఆగానమందు అనేకమదనవికారములం గల్పించెడు శక్తిగలిగియున్నది. అతనియొక్క రూపముజూడగా కరుణామృత పూర్ణమై గన్పట్టుచున్నది. ఈగోపాలుని రాస క్రీడామహోత్సవము పరమాత్మునియొక్కయు సద్గురువుయొక్కయు కరుణవడసి నారాయణ తీర్థులవారు అభివర్ణించిరి.

శ్లో. అఙ్గప్రత్యఙ్గగౌణస్ఫుటస[illegible]షమ
వ్యంజకవ్యక్తి[illegible]
శృంగారాద్యైరనింద్యైరధికమభినయం
వ్యంజయంత్యో యువత్యః,
రాసక్రీడావిలాసైర్వనభువి నితరాం
మాధవం తోషయంత్యః
తుష్టాః స్వైరం రమంతే చిర మిహ గురుణా
శ్రీధరేణాప్తకామాః

తా. ఆగోపాంగనలు అంగము ప్రత్యంగము స్ఫుటము సమము విషమము వ్యంజకము మున్నగు భేదములుంగల అభినయములొనర్చి శృంగారాది నవరసములను పూర్ణముగాజూపి ఆరాసక్రీడ నొనర్చి శ్రీకృష్ణుని మనస్సున కానందమొసంగి తమకు తత్వము నుపదేశించిన శ్రీకృష్ణునిం బొంది పరమానందముతోనుండిరి.

ఇతి శ్రీమన్నారాయణతీర్థవిరచితాయాం, శ్రీకృష్ణలీలాత
రఙ్గిణ్యాం శ్రీకృష్ణరాసక్రీడావర్ణనంనామ సప్తమతరఙ్గః.

ఇది సప్తమతరంగము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అష్టమ తరఙ్గము.

కథాసంగ్రహము.

శ్లో. అష్టమే గోపికాగీతం ఆదరే ణాభినీయతే,
గోపీభిస్సహా కృష్ణస్య రహస్యాగమనం వనే
అంతర్ధానం చ కృష్ణస్య తతో గోపీప్రలాపనమ్,
కృష్ణస్యాన్వేషణం భూయస్తాసాం శ్రీకృష్ణదర్శనమ్,
ఏతచ్చరిత్ర మధునా సంగృహీతం హరేః కృతమ్

తా. ఈయెనిమిదవ తరంగమున గోపికలగీతలు చెప్పబడియున్నవి. గోపికలతోఁ గలసి శ్రీకృష్ణుడు బృందావనమునకు రహస్యముగా నరుదెంచుటయు కొంతవరకు వారలతో సంచరించి వారలకు గనుబడకుండ అంతర్ధాన మగుటయు గోపికలు కృష్ణుని వెతుకగా కనుపించనందున దుఃఖించుటయు కొంతసేపటికి కృష్ణుని దరిశన మగుటయు నీఅష్టమతరఙ్గమందు గలవు.

గోపీకాగీతలు

శ్లో. ఆనన్దంనన్దయన్తం హృదయగతమవిద్యాశ్రయంనాదగమ్యం
ప్రాణాదీన్ షోడశారాన్వితరథచరణస్యార్పితన్నాభిదేశే,
ఆకాశాదీంశ్చసర్వాన్ని జపరికలయాజృంభితాన్మాయయాతం
గోపీమధ్యేముకుందంవ్రజపురవనితా కాపిగాయత్యుదారం.

తా. ఆనందరూపుడై హృదయపద్మమునందు మాయతోగూడియుండి ఓంకారావృతుడై ప్రాణాది పదియారుకళలచే తమప్రతినిధియగు జీవునినాభి నాధారముజేసి జన్మకర్మలయందున ద్రిప్పుచు (అనగా పదియారు ఆకులనందగిన ప్రాణోపానాది దశవాయువులును ఆకాశాది పంచభూతాంశములగు ఇంద్రియషట్కముతోగూడిన నాభిచక్రమే దేహమను రధమునకు చక్రమనంబడియున్నది) సమస్తప్రపంచసృష్టిస్థితిలయములకు మూలకారణుడైన పరమాత్ము డీతడే యయ్యును ఇప్పుడీ గోపికలతో కలసియుండెనని యొక గోపాంగన వచింపుచున్నది.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧. ఆహిరీరాగము—ఆదితాళము.

ప. భావయే సఖి హే
భావయే సఖి భాదృశ మీశం
అ. మధురిపు మిహ రాసభువి విహరంతం
మాధవ మింద్రియాదిషు వసంతం
1. దినకరమండలగం సుతపంతం
విశ్వతనుం విషయాదిషు సంతం
2. సకలవిషయ మనుభవతి య దేకం
యత్ర తదా నిజ మేతి సదా కం
3. పవనగత మఖిలకారణ మాదిం
ప్రాణతయా పరిపీత మనాదిం
4. య మవధి లయ మనుయాతి తు తారం
తం పర మవ్యయ మాగమసారం
5. అర మివ రథచరణస్య పినద్ధం
యత్ర కలానియమేన సుసిద్ధం
6. నిగమవిచారజనిత మతిగమ్యం
జన్మలయాదివిహిత మతిరమ్యం
7. అభినవజలధరసుందరదేహం
వారితగోపవధూజనమోహం
8. హరిగురుపరిజనహృదయవినోదం
నారాయణతీర్థఫణిత మిహేదం

తా. ఓ చెలులారా! సర్వాంతర్యామియైన ఆనందరూపుఁడగు మధుసూదనుని నేను ధ్యానించుచున్నాను. సర్వేంద్రియములకు జ్ఞానస్వరూపుఁడగు భగవంతుఁడే మనలో నిచ్చట సూర్యమండలాంతర్గతమగు చక్రికాశమునుంబోలి రాసక్రీడావిహారమందు పాల్గొనియున్నాడు. అట్టి మహాత్మునిం గొనియాడుచున్నాను. శబ్దస్పర్శాది సర్వ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నయములకంతర్యామియై ప్రకాశించెడు సాక్షిస్వరూపుఁడగు పరమాత్ముఁడే యిప్పుడు మనయెదుట నిలిచియున్నాడు. ఈమహాత్ముఁడే జీవునకు నభేదరూపుఁడై దేహమునయందుండి సర్వకర్మలను దేహునకనుభవింపఁజేయుచుండెడువాఁడైయున్నాఁడు. ఈపరమాత్ముఁడు వాయురూపమునను శ్వాసనిశ్వాసలం దనుసరించి సర్వప్రాణులకు సాధారుండై యున్నాఁడు. ఓంకారమను ప్రణవము వేదములకు రహస్యమీతఁడేయని వచింపుచున్నది. ఎల్లకాలమును రూపభేదమునొందక తనషోడశకళలచే నేకరూపమున నేయుండి నాశనరహితుఁడై ప్రకాశించుచున్నాఁడు. పుట్టుచావులులేని యీమహాత్ముని వేదములయందు పలుమారు శోధించి యోగివరులు గ్రహించుచుందురు. ఆభగవంతుఁడగు నీమహాత్ముఁడు శాంతాకారమగు నీలమేఘకాంతిగల శరీరధారియై మనలో విహరించి మనయజ్ఞానము లడంచి చిత్తశాంతి నొసంగినాఁడు. శ్రీహరికృపనొందినవారికిని గురుకృపనొందిన వారికిని పరమానందము నొసంగునట్లు నారాయణతీర్థులు యీగీతము నడువుచున్నాఁడు.

శ్లో. సర్వప్రత్యంచమేకం ప్రకృతిమఖిలభావం స్వయం భాసయన్తం
నిత్యానందస్వభావం సకలహృదయగం వ్యోమవన్నిర్వికారం,
ఆచార్యస్య ప్రసాదాద్విదురిహమునయో వేదభాగే ముకున్దం
నృత్యంతీ గాయతీతి వ్రజపురవనితాభక్తసంకల్పసిద్ధమ్.

తా. ఆచార్యులచే (గురువులచే) వేదరహస్యమును బాగుగా దెలిసికొననిదే యీమహాత్ముని తత్త్వమెంతటి యోగులైనను దెలియనేరరు. సకలవస్తువులను నిరూపింపఁజేయు జ్ఞానమును ఆనందమును యీతనిస్వరూపములై యున్నవి. ఆనేకకళలచే గన్పడుచున్న ప్రపంచజీవులెల్లను యితని స్వరూపమేయైయున్నవి. సర్వమునునిండియున్న నవాని గుణదోషము లేమియును తనకు బొందవు. ఘటాకాశమునం గల వికారములు మహాకాశముననంటనట్లు తననేకర్మలును అంటజాలవు. అని యొకగోపస్త్రీ గానమొనర్చెను.

౨. ముఖారీ (వరాళీ) రాగము - ఆదితాళము.

ప. శ్రీనిలయం సఖి శ్రీనిలయం
ధీమహి గోపీమానసనిలయం

1. గగనపవనముఖభూతనిధానం
ప్రియతమ మాగమమృగిత మిహైనం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. యదభిసృజతి జగ దవతి పునాతి
గ్రసతి చిదాత్మతయా సువిభాతి
3. దివ్యతను మజర మమర మసంగం
అంతర్బాహ్యాతతం జగదంగం
4. అనుకలితశ్రుతివాచ మధీశం
దినకరశశధరలోచనదేశం
5. విశ్వహృదయ మవనీపద మాదిం
ప్రాణతయా పరిపీత మనాదిం
6. విశ్వనగరవరరాజ మరాజం
వివిధకలాకృతజీవసమాజం
7. ముహు రపరపరం బృంహితభావం
నిజకలయాపరిహృతభవభావం
8. వ్రజయువతీజనకృతపరిహాసం
వరభువి మునివరహృదయనివాసం
9. బుధజనమానసమండనభూతం
ఇద మిహ నారాయణతీర్థగీతం

తా. ఓసఖీ! లక్ష్మీదేవికిస్థానమైన యీభగవంతుఁడు గోపికలమగు మనహృదయములయందు నివసించియున్నాఁడు. ఆకాశాది పంచభూతములను కల్పించిన యీకృష్ణుఁడు మనకు హితుఁడైయున్నాఁడు. జగత్తులయ్యేశరీరముగాఁగల యీభగవంతునికి ముదిమియును మరణమును యేవిధమైన సంగములేక జగత్తులకు లోపలవెలుపల వెలుఁగుచున్నాఁడు. యీతఁడే జ్ఞానరూపుఁడై సమస్తలోకములను సృష్టిస్థితిలయములకు కారణుండై తాను నాశనమునొందక మంగళాకారముతో ప్రకాశించుచున్నాఁడు. సూర్యచంద్రులను కన్నులుగా ధరించిన యీభగవంతుని వాక్యములే వేదములైయున్నవి. సర్వలోకములకు తాను మూలమైనవాఁడై తనకేదియును మూలములేక స్వయం ప్రకాశముగలవాఁడయి వాయురూపముగా నన్నిఁటికి ప్రాణమైనవాఁడీ భగవంతుఁడే నుండీ ఈవిశ్వములో తన మహిమచే ప్రాణుల నిర్మించి ఆప్రాణులతో నిండియున్న జగములకు తాను నాథుఁడై తన కైవల్యమును వానుఁడు లేక జగములం గాపాడుచున్నాఁడు.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మాటిమాటికిపరావరములగు లోకములఁజేయుచు తనకళలువానియందు నింపుచున్న పర బ్రహ్మమూర్తి యాతఁడే అయియున్నాఁడు. గోపికలయొక్క పరిహాసమునకు పాత్రు డైనవాఁడును వనమందు తపమాచరించెడు మహామునుల హృదయములలో విహరించు వాఁడునై యున్నాఁడు. మహాత్ముల మనస్సులయందు విహరించుచు వానిని ప్రకాశిం పఁజేయుచున్నాఁడు. ఈగీతము నారాయణ తీర్థయతి లోకహితార్థమై రచియించెను

శ్లో.ఇతి గోప్యః పరానందం గాయంత్యస్తాః పృథక్ పృథక్
అపరాః శ్రుతయో భూయోభూయస్తత్రైవ సంగతాః.

తా. ఈప్రకారముగా నాశ్రీకృష్ణుని వేదములెట్లు యెల్లెడలనుందనను బా డుచు ఆవరించియుండునో అట్లనే ఆగోపికలును ఆశ్రీకృష్ణగుణనామ కీర్తనలుం బా. డుచు చుట్టుకొని యుండిరి.

—శ్రీకృష్ణుని యంతర్ధానము.—

శ్లో.కదాచి ద్గోవిందే గతవతి పరానందసదనం
నిరాకారం ధామ స్వకమితి చ విజ్ఞాపయతి తాః,
తదాకారం సాక్షా త్పర మధిగతాః కృష్ణరసికాః
పునస్తం గాయంత్యో రహసిమృగయంతి ప్రియతమమ్.

తా. ఇట్లుండగా నొకప్పుడు ఆకృష్ణుఁడు తనకు వాసస్థానమునకు నిరూపణ లేదనియును తనకొక రూపములేదనియును తానే పరబ్రహ్మమనియును గోపికలకుఁ దెలియపఱచు విధమున నందరిలోనుండియు నా నిరామయబ్రహ్మములో లీనమైకను బడకపోయెను. అంతనాగోపికలందుకు నాశ్చర్యశోకములతో నామహాత్మునిరూపగు ణాదులం బొగడుచు నావనమందు వెదుకం దొడఁగి గానమొనర్చుచుండిరి.

—కృష్ణాన్వేషణము.—

3. శంకరాభరణ (కాంభోదీ) రాగము - అటతాళము.

ప. మృగయత రాధామాధవం మహాలరిహానిగమవనేధవం
1.అనుపద మఖిలఫలప్రదశాఖిషు మృగిత మదృష్ట మనంతం
క్వచిదపిగూఢతయా నిజధామ నికృతసుకృతైరనుభూతం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. యదఖిలదూరత రేపి యదంతిక మాత్మతయా వియదాదిం
అనుగత మధిగత మాయాపార మనన్య మనోభి రనాదిం

3. స్వయమనగతిరవగంతృనియంతృయదఖిలజనస్య నిరీహం
శ్రవణనయనవచనాదిదురావ మపుణ్యశతాతిసుదూహం

4. యదనుమనసిపరిధావతిధావతి దూరత యేహ దురంతం
విభుతర మఖిలజనాంతర బాహ్యమఖండచిదాత్మతయా తం

5. యదఖిలభూతనిదాన మవైతి తదాత్మత యాత్మని సర్వం
సతరతి శోకమహోదధిమాశు వివర్జితమానుషగర్వం

6. చలతి జగతియదచంచలమాతత ముపవినిహితజగదండం
ప్రభవతి భవతి పినద్ధ మిదం నిజ మాయకమేక మఖండం

7. అసురధియామతిదుర్గమమప్రియ మాత్మమహానో హిపరం తే
ఇతి నిగమా జగు రేన మపార సుఖైకరసం న భజంతే

8. కువలయదళరుచిరాకృతి మన్య మనోభిరుపాహృతదేహం
గురుకృపయాహృతగోపవధూజనశోక మపాకృతమోహం

9. శ్రుతిశిరసామనుభూషణమద్వయమాత్మరతి ప్రియ శేషం
మురరిపుభావరసికవరనారాయణతీర్థఘణిత మదోషం

తా. ఓసఖులారా! వేదములనియెడు మహారణ్యమునందు భగవంతుడు రహస్యుడయి యుండుటకలదు. గావున సర్వగుణములచేతను వేదతుల్యమగు యీబృందావనమున మనకృష్ణుడు దాగియుండును గావున వెదకుటలో శీఘ్రగొంటిమేని దొరకగలడురండు. అనేకఫలములతో గూడియున్న యీవృక్షశాఖలయందు తెలియగదా యెందుననూ గానరాకున్నవాడు. ఇక మనపుణ్యపరిపాకమువలన గాని గానబడడని నమ్ముచున్నాను. (అనగా బహుఫలభరితమగు వేదములయందు చెప్పబడు నాత్మ కర్మసహితులకుం గానరాక కర్మరహితులగుమహాత్ములకే కరతలామలకమై తోచుచుండుననుట) ఆయనయెంతదూరమున నున్నను సమీపమందున నున్నవాడేయని తలంచుడు. యేమనిన ఆయన సర్వాంతర్యామి యగుటచే ఆకాశాదులయందునను మనహృదయములయందునను ఒకేవిధముగా ప్రకాశించుచుండును. కావున మనమెట్లు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తో వెతకితే మేని దొరకుచు. ఆపరమాత్మ యేవిధమైన సంకల్పమును లేకయే సర్వమును జేయుచు తానే తెలివియై తెలియబరచునదియై తెలియబడునదియై యున్నాడు. చేయునదియు చేయించునదియు చేయబడునదియుం దానెయై సర్వజనులకు కనుఁబడక వినఁబడక అనబడకయున్నవాడై తపోఫలమునొందినపుణ్యులకు సర్వవిధముల వశుడైయున్నాడు. గావున నితని మనము వెతికిపట్టుకొనుట దుర్లభము. మన పుణ్యావశమున నాతనికి మనయందుఁ దయగలిగి తనంతదానే దర్శనమీయవలయును. ఆపరమాత్మ సకలలోకములకును లోపల వెలుపలనిండియుండినవాడై యున్నను సామాన్యులకు గోచరింపబడడు. కావున మనమెంతదూరమేగినను తాను నిరామయుండగుటం జేసి నిరామయుమునే గానగలము. ఆకృష్ణుని సుందరాకారము ఆయన దయచేఁ గాని మరల గనుగొనఁజాలము. సకలబ్రహ్మాండములును సమస్తభూతాదులును ఆపరమాత్మకు వేరుగాదనియును అన్నియునుం దానేయని నిశ్చలమనస్సుతో నున్నంగాని ఆమహత్త్వము నెఱుంగబడదు. గావున మనమాయనను వెతుకుటకంటె నిర్మలమనస్సులతో ధ్యానించిన ప్రీతిఫలమునుం బొందగలము. యీజగత్తులెల్లను చలించి నశించినను తనకు చలననాశములేమియును లేక నీజగదుత్పత్తి మరల నొనర్చి వానినంతటను తాను నిండియుండెను. ప్రపంచమూ మాయావరణమైనందున తాను సామాన్యులకు గానరాడు. దుష్టులగు రాక్షస కృత్యము గలిగి పరపీడ నొనర్చెడు దురాత్ములకు గనఁబడక భక్తులకు వశమైయుండునని వేదములు వచింపుచున్నవి. అట్టి శ్రీకృష్ణుడునల్లకలువవంటికాంతిఁగలమనోహరమైన దేహముతో ప్రసన్నమయి గోపికలమగు మనదుఃఖములును పాపములు బోఁగొట్టుటకు దరశనమిచ్చునను నమ్మికము కోఁగొని యూకుచయుఁదంతు. వేదవాక్యములీతని కరుణాసాగరుడనుచున్నవి. గావున మనము వెతుకుటమాని ధ్యానమొనర్చుట యుత్తమము. ఇట్లు నారాయణ తీర్థులు పరమభక్తితో నీగీతమునుడివెను.

శ్లో. ఇత్థం గోపీజనా శ్శ్యారేః పరభావవిదః పునః,
భువి శిక్షాం వితన్వంత్యో మృగయంత్యాదికారణమ్.

తా. గోపకాంతలు యీప్రకారము ఆశ్రీకృష్ణుని పరమాత్మగా తెలిసికొనినవారైనను సర్వజనులకును ఆతత్త్వమును నెరుకసేయుటకై ఆప్రకారముగా ధ్యానించుచు వెతుకుచున్నారు.

శ్లో. సర్వాంతఃకరణాంతఃస్థం మాధవం ప్రాణవల్లభమ్,
మృగయంతీ ర్వనేపుష్పైః హసంత ఇవపాదపాః

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. తమనాథుఁడగు ఆజగన్నాథుఁడు సర్వాంతర్యామియై అన్నిటను నిండియున్నవాఁడని తెలిసియు యీగోపికలు పైన వెతుకుచుండుట వీరెంతవెర్రివారని అబ్బుం దావనము నవ్వుచున్నదనునట్లు ఆవనవృక్షజాలము తమ పుష్పముల జలజల రాల్చుచున్నవి.

శ్లో. మల్లికాదిలతాస్తద్వదోషధ్యోఽన్యాశ్చ తద్వనే,
సంబోధ్య నామభిస్తేషాం తానాహూర్వల్లవాంగనాః.

తా. ఆవనమందొకచో నిలువక అందుగల మల్లెలు మొల్లలు మున్నగాగల లతాగుల్మముల యందునను అందుంగల మృగపక్షి పన్నగాదులను పేరుపేరునం బిలుచుచు తమనాథునిజాడ దెల్పుమని ఆగోపికలు ప్రార్థించుచుండిరి.

౮. కాంబోజీ (భైరవీ) రాగము-ఆదితాళము.

ప. మాధవందర్శయ హేమందార మాధవందర్శయ
అ. మాధవమిహ ధికారాధితమథసాధకజనఫలసాధకమధునా
1. రేరేమందారసంతానకల్పక పారిజాతచందన
రే రేచంపకనాగపున్నాగశ్రీ పూగపనసనారికేళరసాల
2. సరసకదంబకపలాశ కురవకవటసమూహ
విలసదశోకకపిత్థకదళీవన లలితదేవదారుబృన్దపిచుమన్ద
3. బృందేబృందావనచరమహర్ని శినందనందన మంతులం
కుందలవంగలతే కుటిలాళక మిన్దుసుందరాననమీశమతిబలం
4. ఫుల్లకుసుమమల్లికే జాజి మాలతివల్లివనజలతికే
కల్లోలశ్రీకమలకేతకీకుముద కల్హారాదికుసుమక్షయపంక్తిలతికే
5. శుకకోకిలశారికాబృంద శకుంత శోభనహంసకుల
ప్రకటాకాశానిలానలజలధరణిసకలదేవగణ సరసగుణగణ
6. సకలనిగమగూఢమఖిలలోకాధారమచ్యుత మఖిలగురుం
సరసగోపీగణపరిగీతమనుశివ నారాయణతీర్థఫణితముదారం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఓమందార వృక్షములారా, ఇప్పచెట్టులారా, లక్ష్మీనాధుఁడైన మా ప్రాణేశ్వరునిం జూపుడు. భక్తులగు గోరికలిచ్చువట్టి రాధాదేవిచే నారాధింపబడు చుండెడు మావల్లభుఁడెటనున్నవాఁడో జూపుడు. ఓ మందారసంతాన కల్పకాది దేవతరులారా! ఓ చంపంగి నాగమల్లి సురపొన్న హరిచందన పోక, పనస, కొబ్బరి, తియ్యమామిడి మున్నగు భూలోకవృక్షములారా! మావల్లభుఁ డెచ్చటనుండెనో చూపుడు. రసయుక్తకదంబవృక్షములారా! ఓ మోదుగ, కురువేరు, మర్రి, ప్రకాశమానమగు అశోక వెలగ, అరటి, దేవదారు, వేప మున్నగు ఘనవృక్షములారా! మానాధుఁడగు శ్రీకృష్ణుఁ డెచ్చటుండెనోఁ దెల్పుడు. ఓతులసీ! ఆ నందనందనుఁడగు మానాధుఁడు రాత్రింబవళ్లందియు నీయందే సంచరించుచుండును. గాన ఆతఁడెట్టివాఁ డంటివేని నీయందున్న మల్లి లవంగ మున్నగు లతలం బోలిన ముంగురులుగలిగి పూర్ణచంద్రునివంటి ముఖముగల అతి బాలుఁడయినవాఁడు గావున నీయందెచ్చట దాగియున్నవాఁడో దెల్పుము. వికసించియున్న పుష్పములతోఁ గూడియున్న మల్లి, జాజి, మాలతియను వనలతలారా! సరస్సులయందునను వానితీరములయందునను విరాజిల్లెడు తామర మొగలి నల్లకలువ తెల్లకలువ చెంగలువ మొదలగు పుష్పలతలారా! మానాధునిం జూపుడు ఓ చిలుకలారా! కోకిలలారా! గోరువంకలారా, హంసమున్నగు సమస్త పక్షి సమూహములారా! ఆకాశవాయు అగ్నిజల పృధివి మున్నగు భూతములారా! సమస్త దేవతలారా! మానాధునిం జాడ జూపుడు. నారాయణతీర్థులచే గొనియాడబడుచున్న వాడును సమస్త వేదములకు రహస్యార్థమైనవాడును సమస్తలోకములకునాధారుఁడును నాశనములేనివాడును జగత్తులకు తండ్రియై గోపికలచే గానము చేయబడుచున్న మానాధునిం జూపుడు

శ్లో. గోపీషు మృగయంతీషు వనే గోపాలనందనం,
ఆత్మానం దర్శయామాస చికీర్షుర్భూర్యనుగ్రహమ్.

తా. ఇట్లు అన్నింటిని నడుగుచు పరమభక్తితో నావనమందు వెదుకుచున్న ఆ గోపికల మనస్సులలో నత్యంతానుగ్రహముతో నాగోపాలమూర్తి దర్శనమిచ్చెను.

గ. అథ ఖలు వల్లవయువత్యో నిజవల్లభవిరహసంతాపజనితదు రంతచింతా సంతాపమందీకృతబాహ్యవిషయవివేకవృత్తిను చ్ఛిత్తవత్యో ముహుర్ముహుస్తదీయలీలావినోద నవరసావి ష్కరణప్రవీణాః గోపాంగప్రత్యంగగుణగణసమవిషమబలా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బలసమబలవిలాసవిలసితగ్రీవాశిరః కంపత్రిభంగీలలితదివ్యగా
త్రభ్రూనేత్రహస్తవిశేషాద్యావిష్కృతనవరసాలంకారాలం
కృతవివిధలాస్యవిశేషం స్ఫురదధరమణిపరిమిళితమురళీకలర
వసుధావధీరితసురసుధాఖండమండలం స్మారంస్మారంస్వస్వాం
తఃకరణానపాయేన సర్వాంతరంగం మదనశతకోటి సుంద
రాంగం ధ్యాయంత్యో మనసా ప్రణమంత్య శ్శిరసావచసా
చ పురఃస్థిత మివ సంబోధ్య ప్రత్యేకం గోపాలమగాయంత.

తా. ఆగోపికలు యెల్లప్పుడును మహావిరహముతో తమమనోవాక్కాయ కర్మలయందాకృష్ణునియే వాంఛించుచు జూచుచు వచించుచు నితర వాంచ లేవియును లేనివారు గావున మాటిమాటికినీ ఆగోపాలుని నవరసాలంకారములతో గూడిన చర్యలనే ఆత్మ యందుఁ దలచుచువానినే యొకరితో మరియొకరు చెప్పుకొనుచు ఆతనిశరీరావయవములగు ముఖకంఠ బాహువురఃకటియూరు పాదాదులు ఉపాంగయవములగు ముక్కు చెవులు కుంతలములు వళులు శ్రీవత్సముతనుమధ్యాదులచే నభినయించెడుసమవిషమాది శాళభే ములచేతను అధికసమ అల్పబలములచే మోహనీయమగు శిరస్సు వామభుజమునకును కంఠమూ దక్షిణమునకును వామపాదమున దక్షిణపాదాంగుష్టమునిడి మూఁడువంపులు గానిల్చి దీని నేత్రిభంగియందురు) తన దివ్యదేహము యొక్కయు కనుబొమ్మల యొక్కయు కన్నులయొక్కయు మనోహరాకారము నొప్పునట్లు త్రిపతాక పతాకాది హస్తాభినయములం జూపుచు శృంగారాది నవరసములం గుప్పించు నృత్యము గావించుచు ప్రకాశమానమగు తనపద్మరాగమణి సమమగు అధరమందు వేణునాదమును ధరించి అంత తన గానమను అమృతధారలచే నీగోపికలకేగాక నింద్రాదిదేవగణమునకుగూడ పరితృప్తినొందించు ఆశ్రీకృష్ణుని గానామృత మప్పుడు తమకర్ణపేయ మొనర్చుచున్నట్లున్నది. ఆ ట్రిశతకోటి మన్మథాకారుడగు నాకృష్ణదేవుని పరమభక్తియుక్తులై ధ్యానించుచు మానసపూర్వకాభివందనము లొనర్చుచుండ నప్పుడు వారికి నెదుట నాభగవంతుడుపై చెప్పిన లీలావిలాసములతో నిలచియున్నట్లుండెను. అంతవారందరు దేహగుణంబుల స్మరించి ఆదేవునిగూర్చి యిట్లు గానమొనర్చిరి.

శ్లో. మదనశతకోటివేషం మాధవ మాధాయ మామకే మనసి,
విదళితసురరిపుబృందం విష్ణుం గాయామి విశ్వభర్తారమ్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. లోకకంటకులగు క్రూరుల సంహరించునట్టియు, కోటిమన్మథాకారుఁడైనట్టియు, విశ్వమునకు కర్తయైనట్టియు సర్వాంతర్యామియైన శ్రీమన్నారాయణుని మనఃపూర్వకముగా గాన మొనర్చుచున్నాను.

౫. సౌరాష్ట్రి (మోహన)రాగము-ఆదితాళము.

ప. నందనందన గోపాల జయ   నవనీతచోరగోపాల

1. కందర్పశతకోటిసుందర సుఖకర   మందహాసశ్రీగోపాల
2. బృందావనగోబృందఘనానంద   చంద్రానన శ్రీగోపాల
3. లీలామానుషబాలకవేష   బలానుజవిగ్రహగోపాల
4. మురళీధర మునిబృందవిచింతిత   ముక్తజనాశ్రయగోపాల
5. నందసునందాదివందితచరణార   విందమహోన్నతగోపాల
6. బాధితరిపుబృంద బోధరసానంద   సాధితజగదండ గోపాల
7. గోపీమన్మథ గోపరిపాలక   గోవర్ధనోద్ధర గోపాల
8. రాసమండలనట దాసజనావన   వాసవాదినుత గోపాల
9. మూలకారణమోహవారకలక్ష్మీ   పాల పరాధీశ గోపాల
10. ఘోరభవార్ణవతారకపాలిత   నారాయణతీర్థ గోపాల

తా. నందుని కుమారుఁడైన ఓవెన్నదొంగవగు గోపాలమూర్తీ! నీకు జయమగుగాక. నూరుకోట్ల మన్మథులతో సమమగు చక్కదనముఁగలవాడవునై సౌఖ్యము లొసంగెడు చిరునవ్వు గలవాఁడా! గోబృందముతోఁగూడి బృందావనమున నానంద సంచారముఁ జేయుచున్నవాఁడా! చంద్రునివంటి ముఖముగలిగిన మాయామనుజుఁడవై బలరామునికి తమ్మునిగా జన్మించినవాఁడా! వేణునాదముచే నిన్నుగూర్చి తప మొనర్చెడు యోగులకు మోక్ష మొసంగువాఁడా! సనకసనందనాది మహామునులచే నతులందెడు పాదపద్మములుగల గొప్పవాఁడా! శత్రువులను సంహరించి శృంగారాది రసభేదములచే సంతసించుచు బ్రహ్మాండములనుఁ బోషించెడువాడా! గోపకాంతలచే మన్మథుడవై గోవులం బాలించుచు గోకులమును రక్షించుటకై గోవర్ధనగిరి నెత్తినవాఁడా! రాసక్రీడయను ఆనందయుతమగు ఆటనాడి భక్తులరక్షించుచు ఇంద్రాది దేవతులచే నుతుల నందినవాఁడా! జగత్తులకు నాదిపురుషుఁడవై సంసారఘోరాంబు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హారింపం గర్తవై లక్ష్మీదేవికి నాథుడవైనవాడా! భయంకరమగు సంసారవార్ధిని దాటించేయువాడవునై నారాయణ తీర్థుల బాలించుచున్న ఓ శ్రీకృష్ణా నీకు జయమగు గాత—

శ్లో. మాధవచరణసరోజె వనభువి సికతాసు రేఖయాఽనుమితే,
దృష్ట్వాతదను చతన్వ్యోశ్చరణౌ కస్యాఇతీతరాః ప్రాహుః.

తా. ఇట్లు గానముఁ జేయుచు ఆవనమందు దిరుగుచుండుటలో నొకచో నిసుకమార్గమందు హలకులిశాదిశుభ రేఖలతోఁగూడిన మహాపురుషపాద ముద్రలగపడఁగా వానిని శ్రీకృష్ణునివిగానెరింగి ఆప్రక్కను మరియొక స్త్రీ పాదముద్రలుండుటంజూచి యివి యెవరివైయుండవచ్చునని యొకరినొకరు ప్రశ్నించుచుండిరి.

శ్లో. కాచి ద్గోపీ కనకలతికాకాంతి రంతాదిహీనం
కాంతం స్వాంతఃస్థితమనుగతం కామకామాశ్రయంతీ,
లక్షీకృత్య శ్రుతి రివ పరానందమూర్తిం ప్రగల్భా
నృత్యంతీగాయతీతిప్రకృతిపరతరంమృగ్యమాణేముకుందే.

తా. యీప్రకారముగా ప్రశ్నించుకొనుచు వెతుకుచుండుటలో ఆయొకు బంగారు తీగెవలెఁ బ్రకాశించుచున్నయొక గోపిక తననాథుని సంబోధించుచు మన్మథునికి మన్మధుడని పొగడుచు వేదములు భగవంతుని నెట్లుభావగరిష్ఠలమగా పొగడుదునో అట్లనే కీర్తించుచు గానమునకు తగిన నృత్యముజేయుచు నుండెను.

౬. కేదారగౌళరాగము ఆదితాళము.

ప. నందముకుందే పరమానందే వయమిహాకిముమృగయామ
1. విహరతి గోపే గతభవతాపే కా మనుసరతి దురాపే
క్వచి దపి నీతే హృతనవనీతే నిజకలయా సువిభాతే
2. అమృతకలాయామతివిమలాయామచలవిభూతినిదానే
స్వసుఖరతాయా మతితరళాయామనుపదమహమనుమానే
3. కృతజగదండే సుఖచిదఖండే సకలజగత్ప్రతిభానే
--- - --- - ---- .

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రుతిపరిగీతే మహదనుభూతే నిజసుఖసాధిత మానే
4. నభసి సదంశే మనసి చిదంశే పశ్యతి వితత మశేషం
ప్రకృతికృతాదిం రథతురగాదిం భానుసదృశకృతవేషం
5. మనసి విలీనే గతవతి మానే కలయతి రతి మిహదేవే
నిజపదగతయా సుకృదభిమత యానహగతనిజపరభావే
6. అపగతకామే జగదభిరామే జడజనమస్తవిరామే
అనుకృతవామే విగళితభీమే భీతపవనరవిసోమే
7. వ్యవహృతిహీనే మహదభిధానే బోధలయాదినమానే
ప్రణవతురీయే శివపదమేయే నాదలయావధిమానే
8. విగతకళంకే పరిహృతశంకే గళితపరాపరభేదే
వినిహతశోకే కృతపరిపాకే గోపవధూజనమోదే
9. సదసదతీతం సతత విభాతం కేశవపరతరభావం
అనుపరిగీతం నిగమసమేతం నారాయణతీర్థే నేదం

తా. నందనందనుడగు శ్రీకృష్ణుడు సర్వాంతర్యామియగు నారాయణుఁడై యుండ మనమీవనమందు వెతికిన నేమిలాభము. అతడు ఇచ్ఛావిహారుడగుచు ననేర గోపికలతో దిరుగువాడు. వెన్నదొంగయగుటచే జారచోరాదులుంగలిగియు సంసార బంధములేనివాడై యేకాంతనోగూడికొని యెటకేగియున్నాడో. అతఁడు మరణరహితుడై స్వచ్ఛమైన సంపదైశ్వర్యములకు నాటపట్టయి తన సౌఖ్యముకొరకు నానందబ్రహ్మమగు మోక్షస్వరూపుడై సామాన్యమానవుల కలవిగానివాడై యున్నాడు. ఈపరమాత్ముఁడగు కృష్ణుడు సకలబ్రహ్మాండములను సృష్టించి అందు మహానందముతో నిలిచి ఆజగత్తులను ప్రకాశింపజేయుచున్నాడు. ఈతనినింబట్టికొనుట సాధ్యముగాదు. బ్రహ్మానందస్వరూపుడని వేదములు జెప్పుచున్నవి. గావున ఆబ్రహ్మానందమార్గముననే మనము గుర్తించవలయును. ఆకృష్ణుని యోగ్యమగు సాంప్రదాయము ఆకాశమువలెనంతటనిండియుండియు దేనికి దొరకక యున్నాడు. (ఆకాశముచూచుటకు ఆకారము గల్గియుండినను పట్టుటకేమియు లేకయున్నట్లు) ఈతడు మనస్సునకు ఆనందరూపుడై సర్వసాక్షియగుచు తన మాయచే రథము గుఱ్ఱము తానైయై (చేయునది చేయించునది యనుట) సర్వవస్తువులయందు [illegible] ని హెచ్చు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తగ్గులు లేకుండ బ్రకాశింపజేయుచున్నవాఁడు. మనస్సుయొక్క చలనము మాన్యా మానములయొక్క అభిమానము యెవతెకు తొలగియుండునో దానికి నాపరమాత్మాను గ్రహము లభించును. మహాత్ములు సంతసించునటుల నాతనిసేవించుచుండెడు నాక్ర త్నయొక్కతె యుండవచ్చును. అట్లుండనిచో నామహాత్ముని పాదముద్రలతో నొక స్త్రీ పాదగుర్తులేలనుండును. నిక్కముగా నామహాత్ముని మనోహారిణియై యాతనితో విహరించుచున్నదిగా నొక కాంతగల్గియున్నది. ఆమహాత్ముడు యేకోరికయునులేక జగత్తులరక్షించువాడై మాయాసంబంధమగు అజ్ఞానములనుఁ దొలగించి శత్రువులకు భయంకరుడయి సూర్యచంద్రవాయువ్యాది మండములకు వానివాని పనులయందాజ్ఞ నేయుచున్నాడు. ఈయన పేరులేనివాడయినను జగదంతర్యామి యగుటంజేసి జగత్తు నంగల పేర్లన్నియు దానెయైయున్నాడు. ఈతనిస్వరూపము ఓంకారమందు తెలియ బడెడు ఆనందమై యున్నది. యీతడు ప్రణవమునకు నవ్వలనున్నవాడయి యున్నా డు. కళంకములు (మలినములు) సందేహములు లేక తనకు పూర్వుడు నుత్తరుడు నొ యొకఁడులేక నన్నియుం దానె యైయున్నాడు. ఉన్నదనియును లేదనియును నిర్ణ యించుట కలవిగాక నంతటను నిండియున్న యీభగవంతునిగూర్చి వేదానుసారము గా నారాయణ తీర్థులు చెప్పుచుండెను.

శ్లో. పాణావాధాయపాణిం వ్రజపురవనితాకాపికస్యాః ప్రగల్భా
గ్రాహ్యంగృహ్ణాంతమంతర్బహిరపివితతం స్వానుభూతి ప్రసిద్ధం,
సిద్ధం వేదాగ్రభాగే తదనుగుణనయైః బ్రహ్మవిత్సుప్రసిద్ధం
నృత్యంతీ గాయతీతి ప్రకృతిపరతరం మాలతో దర్శయంతీ.

తా. అందులోనొక గోపిక తన చెలికత్తెయగు మరియొక గోపికతో చేతిలోచే యివేసి నృత్యమొనర్చుచు గానముతో నిట్లు వచింపుచున్నది. ఈశ్రీకృష్ణ డన్నిం టికి బహిరంతరముల నిండియుండి తన గుణములనియెడు బ్రహ్మ విష్ణు మహేశ్వరులనె మూర్తిత్రయముచే నీజగములు సృష్టిస్థితిలయము లొనర్చుచున్నాడు. అని తనకు గల్గిన అనుభవజ్ఞానముతో బల్కుచున్నది.

౬. మధ్యమావతీ రాగము—అటతాళము.

ప. దేవదేవం క్వేతి తం మృగయామ వయమిహ

1. దృశ్యవస్తుషు దృక్తయా సతతం సతి ప్రతిభాతి
ప్రత్యగాత్మతయా ... బుద్ధిషు నిత్య మేవ పునాతి వయమిహ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2\. ప్రాణబుద్ధిలయోదయా దపి భాసయ త్యమలేన
స్వప్రకాశ సుఖాత్మనోదయ హానిధీరహి తేన వయ మిహ

3\. యేన విశ్వపదాభిదాన ఇహైకతా మనుయాతి
తత్రసర్వసుఖైకరసే పరాత్మని భాతి వయ మిహ

4\. చింత్యతే యదచింత్యరూప తమైవ యోగివరేణ
సంతతం హృదయాంతరం సఖభాతిధీరవరేణవయమిహ

5\. నందయ త్యఖిలం జనం నిజనిత్యబోధసుఖేన
ఛందసా మఖిలాగ్రభాగవిని శ్చితేన సమేన వయ మిహ

6\. పౌరజానపదానుగో రమతే నృపో హి యథైవ
ప్రాణబుద్ధ్యనుగస్తథావికృతిం విభాతి విన్నైవ వయ మిహ

7\. రాజవత్సలమాత్రభోగితయా తనౌ సువిభాతి
బాలవద్విగతానురాగతయాఽ పి యోనబిభేతి వయ మిహ

8\. గోపనీయతయాఽపిగోప వధూభి రాభి రమాని
శ్రీమదాత్మకభావభావనయా స ఏవ భవాని వయ మిహ

9\. వేదభాగవిచారజాతమతి ప్రియప్రణయేన
వర్ణితం శివరామతీర్థపదాంబుజభ్రమరేణ వయమిహ

తా. ఈదేవదేవుడగు శ్రీకృష్ణుడు మనమేవస్తువును జూచుచున్నామో దేని ననుభవించుచున్నామో యేమిసేయుచున్నామో అవన్నియుం దాను , జూచుచునేయు న్నాడు. అట్టి మహాత్ము డెచ్చటనో యుండెనని మనము వెతుకుట అభావ్యము (సర్వ మయుడని భావము] ప్రాణము బుద్ధి మొదలగునవియు నశించినను [మనుజుడు మరణిం చినను] ఆత్మయగు పరమాత్మకు యెన్నటికేని మరణము లేదు. అంతియేగాక నసేక ప్రాణులు పుట్టుచున్నను జీవరూపుడయి అందు ప్రకాశించుచుండునేగాని తనకెంత మాత్రమును జన్మలేదు. (పుట్టుచావులు లేనివాడనుట) ఆమహాత్ముడు అసహాయ్యుడై స్వయంప్రకాశమానముతో నన్నిటనున్నవాడు. అంతట తన ప్రకాశమేయైయుండ నా యన యెచ్చటనో యుండెనని వెతకుటకంటె యజ్ఞానము వేరులేదు. ఆతడు విశ్వమనే పేరుతో సర్వశరీరములయందున్న జీవరూపుడై నిండియుండగా నిరకెచ్చటి నున్నాడని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వెతుకవలసియుండును. ఓసఖియా! సర్వాంతర్యామియగు యీతని నిజరూపముఁజూ టకభిలషించిన యోగివరులు నిశ్చలమానసులై ధ్యానించి తమహృదయకమలముల యం దుననే ఆనందస్వరూపుఁడై ప్రకాశించుచుండుటం గాంచి సంతసింతురు. ఛందస్సు యందు (వేదములయందు) చెప్పబడినరీతిగా నీ మహాత్మ్యసనకాదులు జపమొనర్చి తమ హృదయపీఠములయందుననే గ్రహించి ఆనందించుచున్నారు. ప్రభువు తనపురవాసు లు నౌఖరులు మొదలగు వారలతో కలసియుండియు వారివికారములనెట్లు పొందక తన యానందమునకు భంగములేక మహోన్నతపదవు లనుభవింపుచుండునో అట్లనే ప్రా మనోబుధ్యాదులం గలసియుండియు వానివికారముల వేనిని నంటక సర్వదేహములయం దునుం బ్రకాశించుచున్న ఆపరమాత్మ ఇంకెచ్చటనున్నాడని వెతుకగలము. గోపికల మగు మనమనస్సులకానందమొసంగుటకై గోపాలునిగా జన్మించినాఁడే గాని అన్నిం టియందు నిండియుండి ప్రకాశించెడు ఆపరాత్పరుని నెచ్చటనున్నాడని నిశ్చయించ గలము. ఇట్లు వేదములయందు భగవన్నిరూపణమున్నదని బోధించిన శివరామతీర్థులనెడు సద్గురుపాదపద్మములయందు వారిబోధయనెడు వేదసారమను మకరందమును పానముసే యుచున్న నారాయణ తీర్థులను భ్రమరమిట్లు నుడువుచుండెను. (యీనారాయణ తీర్థులనువారే రామతీర్థులై యుండవచ్చును.)

శ్లో. మూర్తామూర్తే యదనువితతే మాయయా యస్య రూపే
సచ్చ త్యచ్చే త్యుభయరస ఇత్యాగమోక్తో య ఆత్మా
నేతీ త్యేవం యదవధి జగ ద్బాధ్యతే యస్య దృష్ట్యా
సర్వోత్కృష్టం తమిహ మృగయంత్యాహ గోపీముకుందమ్

తా. ఆయీశ్వరుడు సగుణమగు మనకుఁ గనుపడుచున్న పదార్థములను నిర్గుణములనగా కనుబడనిపదార్థములను తానేయై తనమాయచే సత్ చిత్తుయను యీ యాత్మయండయ్యెనని వేదములచే జెప్పబడుచున్నాడు. అతడేజగమంతయు నిండియుండి నను వాని నెరుంగుశక్తి మహాత్ములగు యోగివరులకు తప్ప నన్యుల కలవిగాదు. అట్టి పరమాత్మను మనము వెతుకుట దుర్లభము, అన నంపు మరియొకగోపిక ఇట్లు వచి యించెను.

౭. కాంభోజీ (హుసేనీ) రాగము—ఆదితాళము.

ప. సహచరి సమరస మిహ మృగయంతే

అ. సజ్జనసంగరతా మునయో భువి నిగమశిరస్సుఖదంతే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. గిరితరుసాగరసరిదపరాత్మతయా   సతి భాతి ముకుందం
సురనరఖగమృగరూపతయా పి   విభాతి చిరం సుఖకందం
2. ఇహ మధుమాధవముఖర్తువత్సర   రూపతయా పి విభాతి
దినకరతారనిశాకరపావకభూజల   భావ ముపైతి
3. గగనమరుద్ద్విధాత్మతయా పి   పరాత్మని సర్వదృగంశే
అహమహమిత్యనుభూతివిశేషణ   భూతతయా నుభవాంశే
4. ఇదమిహాదృశ్యమదృశ్యతయా   త్మని భాసయతిస్వవిభాతే
అపహతశోకభయే గగనోపమ   దేహతయా ఖిలభూతే
5. జగదుపమర్దిత మాగమభాగ   విచారధియాపునరేతం
చిర మవివేకసమర్పిత మాత్మని   యత్రజనై రనుభూతం
6. ధనపశుపుత్రకళత్రఫలాని   యదర్థతయా భువిసంతి
స్వయ మపరోక్షతయా సకలస్య   మహ త్త్వ్యవలబ్ధరి భాతి
7. సకలజగ న్మధుని స్వయ మవ్యయ   బోధతయా సువిభాతే
అమృతశక్తే జగతి వ్యయ మేతి సదాత్మతయా ప్యనుభూతే
8. వ్రజయువతీజనవల్లభభావ   ముపేయుషి నవలతాభే
నవరసశాలిని శుభవనమాలిని   కామిని కనకలతాభే
9. మురరిపుభావరసాభినివేశ   జనాంతరభూమణభూతం
అగధితబోధనిదాన మిదం   శివనారాయణయతిగీతం

తా. ఓసఖీ! సజ్జన సాంగత్యమువలన వేదరహస్యము నాధారముగా జేసికొని నిర్మలాత్ములచే మహామునులుకూడ నాపరమపురుషుని వెదకుచున్నారనుమీ! ఆసర్వాంతర్యామియగు పరమేశ్వరుడు పర్వతవృక్షసముద్రినదులు మున్నగు రూపములతో ప్రకాశించుటయేగాక జీవరూపములతో దేవతులయందు మానవులయందు పక్షిపన్నగమృగాదిరూపములయందు బ్రకాశించుచు తాను మహానందముతోనున్నను ఆతని యధార్థము నెరుంగక మహామునులుగూడ వెదకుచునేయున్నారు. ఆపరమేశ్వరుడు చైత్రాది పండ్రెండు మాసములు వసంతాది ఆరు ఋతువులు ప్రభవాది అరువది సంవత్సరములు మున్నగువాని స్వరూపములై ప్రకాశించుచుండుటయేగాక సూర్యుడు నక్షత్రములు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చంద్రుడు అగ్ని భూమి ఉదకములై యున్నాడు. ఆకాశవాయువులకుగూడ దా యాకారుడై (ఆకాశము వాయువు గనుబడనివైనను దృక్స్పర్శములచే దెలియబడు న్నాడనుట) నేను చేయుచున్నాను. నేను గ్రహించుచున్నాను అను కర్మేంద్రియ జ్ఞానేంద్రియముల యనుభవములు మున్నగు ప్రపంచస్వభావములన్నియుం దానై యున్నాడు. ఈతడు ఆకాశమువలె దేనిని నంటక సుఖదుఃఖాదులకు లోనుగాక తా నెవ్వరికినిం దెలియబడక నన్నియు దనయందుంచికొని వానినిం దానుజూచుచుండుచు జగత్తుచే తానును తనచే జగములును గప్పబడియుండుటచే సామాన్యుల కగోచరుండై యుండి వేదరహస్యము నెరింగిన మహాత్ములు తమ ఆత్మలయందు వెదకగల రీతిని వారి కి కనుగొనుచున్నవారల కగపడుచున్నాడు. లోకమునందుండు ధనము పశువులు పుత్రులు భార్యలు మున్నగు సంపదలెల్లను ఆత్మార్థమే గావున (ఆత్మయనగా పరమాత్మయనియు నను తాననియును యున్నందున తనకును పరమాత్మకును నభేదాంశమైయున్నది) పైనిచెప్పినవాని యందంతటను నిండి బహిరంతరములం బ్రకాశించుచు నాపరబ్రహ్మము నిండియుండెను. ఈభగవంతుడే సమస్తరూపములునై చావుపుట్టువులు లేకయున్నవాడనియును జీవునికి తనకు నభేదమనియునుం దెలిసియును ఆపరమాత్మయే లోకమంతయునని యెరింగియు లోకులు నశించుచున్నారనుట భ్రమయై యున్నది గదా—. ఓబంగారుతీగవలె ప్రకాశించుచున్న కాంతా! యీనీలమేఘకాంతిగల శరీరముతో నాయాదినారాయణుండు గోపస్త్రీలమగు మనకు నాయకునిగా గనుపించుచు నవరసములతో నిండియున్న మేఘుడుగదా యెట్లుతనరసములచే లోకమునుంగల వృక్షలతాదులందృప్తింబొందించుచుండునో అట్లనే వనమాలియై తనయందుంగల నవరసముల వెదజల్లుచు స్త్రీలనియెడు స్వర్ణలతలను బెంచుచున్నాడు సుమా! సమస్త లోకాంతర్గతుడైయున్న యాపరమాత్మ తత్వము బోధపడుటకు కారణమగు యీగీతమును నారాయణ తీర్థులు రచించెను.

శ్లో. మధుత్వేన చ యత్సిద్ధం భూతభౌతికవర్గయోః,

సో యం సాక్షాత్పరానందం సహచర్యా నువర్తతే.

తా. పంచభూతములవలనం గల్గిన ప్రపంచమునకు మృతిరహితుఁడైన జీవరూపమగు ఆత్మానందమై వెలుగుచున్నవాడెవడయియున్నాడో ఆపరబ్రహ్మయే యీశ్రీకృష్ణుడు. యీతనితో సహచారిణియై వర్తించుచున్నది కలదు (ఆచిన్నదియనరైనది గా యిచ్చటజెప్పుచున్నాడు)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

—: రాధాకృష్ణసంవాదము. :—

అథ రాధామాధవసంవాదః కథ్యతే—

గా. మధ్యమావతీ (నాదనామక్రియా) రాగము-జంపెతాళము,

1. రాధా. కలభగతికలిత ఘన కాలమేఘాభ
కలయ మమ రహసి కుతుకాని సుబహూని
2. కృష్ణః. కలహంసగామిని తథైవ కరవాణి
కథయసి యథా సపది కథయ వర మద్య
3. రాధా. విమలకల్యాణగుణ వివిధవిశ్వాత్మన్
విగళితదుకూల మథ రచయ మమసుదృఢం
4. కృష్ణః. బాఢ మబలే తవ దృఢం విరచయామి
హాటకదుకూల మాయాహి తరుమూలం
5. రాధా. రచయ మృగమదతిలక మతిలలిత మద్య
కుచకలశయుతమపి సకుంకుమవిలేపం
6. కృష్ణః. రచయామి తిలకమపి తవ లలితఫాలే
కుచకుంభ యుగళేఽపి కుంకుమవిలేపం
7. రాధా. గళితకచనిచయ మథ ఘటయ మమ కృష్ణ
గమయ మామిహ రహసి కేశవ కృపాళో
8. కృష్ణః. ఏహి మమ హృదయ కుతుకం కలయరాధే
ఇహ సముపవిశ రహసిదేహి ముద మద్య
9. రాధా. కుసుమనిచయాపచయ మద్య కురు కృష్ణ
కుంతలభరం ఘటయ మమకుసుమభారైః
10. కృష్ణః. మమ రమణి కుసుమ భారై రలంకుర్వే
సుమశరశ రాసన సమం తు కచనిచయ
11. రాధా. సరసవరగంధి సుర సాలఫలవర్గం
నిరవధిసుఖం దేహి నియత మపవర్గం
12. కృష్ణః. నిరుపమఫలాని చ గృహాణ సరసాని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నిర్విశంకం విహార	మమ హృదయరమణ
13. రాధా. పానీయమానీయ	తాం త్వయా మహ్యం
పాతుం పిపాసా హి	భూయసీ మమభో
14. కృష్ణః. మధురం పయః పిబ	మధూనిసుబహూని
మమ వల్లభే తృప్తి	రస్తు తవ సుతరాం
15 రాధా. అధరసుధయా మమ	మనోరథపయోధిం
అధిక మిహ పూరయ	కృపాపారజలధే
16. కృష్ణః. కలయ వరవర్ణిని	తథైవ కలయామి
మిళతు తవ హృదయం	మదీయహృదయేన
17. రాధా. కథ మనుసరామి	వనభూమిషు భవంతం
కథయ సుభగాఽహ	మబలాఽతీవ కాంతం
18. కృష్ణః. అహ మిహ వహామి తు	రమామి చ స్థలే
విహితసరసాలాప	గతమదనతాపే
ఇతికలిత మిహ	రాధికాకృష్ణచరితం
రహసి శివనారాయ	ణానందరచితం

రాధ—ఓయేనుగ నడకఁగలవాఁడా! నీలమేఘమువంటి దేహచ్ఛాయగల శ్రీకృష్ణ! మనమీ రహస్యస్థానమున కరుదెంచితిమి! యిచ్చట నాకోర్కెఁదీర్చి నాకు సంతోషమునిమ్ము.

కృష్ణుడు—ఓహంస నడకలుగల ప్రేయసీ! యిప్పుడు నేనేమిఁజేసిన నీకుఆనందమగునో తెల్పుము. అట్లొనరించెదను.

రా—స్వచ్ఛమగు కల్యాణగుణములఁ గలిగి సర్వప్రపంచమునకు నాత్మస్వరూపుఁడైన ఓకృష్ణ! నేను కట్టుకొనియున్న పట్టువస్త్రము నాకటినుండి పట్టుతప్పి జారుచున్నది. దానిని బిగియించుము.

కృ—ఓ, అబలా! నీవుచెప్పినట్టు నీపీతాంబరము దృఢముగా బిగియింతును; గాని యీచెట్టుమొదటికి రమ్ము.

రా—ఓకృష్ణ! నాముఖమునకు కస్తూరీ తిలకమును కుచములకు కుంకుమాది సుగంధములను ధరింపుము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కృ—కస్తూరీతిలకము నిదిగో! నీచక్కనగు ముఖమున నుంచెదను. నీకుచకలశములకు కుంకుమాదుల నలందుచున్నాను.

రా—దయకు నాటపట్టగు శ్రీకృష్ణా! ఇదిగో నాశిరోజములు విడియున్నవి. వానిని చక్కగా ముడివేయుము. ఆరహస్యస్థానమునకు నన్నెత్తుకొనిపొమ్ము.

కృ—ఓ సుందరీ! అటులనే జేయుచుంటిని. యిచ్చట గూర్చుందము రమ్ము.

రా—ఓ మనోహరా! ఆకుసుమములం గొనితెచ్చి నాకొప్పున నలంకరింపుము.

కృ—ఓ ప్రియురాలా! అటులనే సుగంధకుసుమములను మన్మధుని ధనువనునట్లు నీకురులయందుందునిమి భ్రమింపజేయుదును. (అనగా మన్మథునికి తుమ్మెదల అల్లిత్రాటితో గూడిన పుష్పధనువుయుండును. గావున యిచ్చట తుమ్మెదలవంటి కురులయందు పుష్పములనియెడు ధనువునుంచి నిన్ను మన్మధుని గావింతు ననుట.)

రా—ఓ శ్రీకృష్ణా, సమానములేని సుందరమును మధురమునుం గలిగి చక్కగ పండియున్న ఆ! మధురఫలములందెచ్చి యిచ్చి నామనోతృప్తి నొందింపుము.

కృ—ఓ ప్రేయసీ! ఇవిగో ఫలములనిచ్చుచుంటిని. వీనిని తృప్తిదీర భక్షించి భయము వదలి నాతో విహరింపుము.

రా—ప్రాణేశ్వరా! నాకు మిగుల దాహమగుచున్నది. గావున స్వాదుజలములంగొని వచ్చి నాదాహము మాన్పుము.

కృ—ఓ సఖీ! నీదాహముమాన్పుటకివిగో నీరములేగాక ననేకపుష్ప మకరందములనుం గొనివచ్చితిని. వీనిచే నీదాహము మాన్పుకొనుము.

రా—ఓ దయాంభోనిధే, వీనికన్న నీయధరామృతం బొసంగి నాపిపాసం దీర్పుము.

కృ—ఓ వర్ణనాతీతమగు సుందరాంగీ! నీహృదయము నాహృదయమునం గలసియుండ నందులసందేహ మెందుల కట్లే యొనర్చెదను.

రా—ఓ మోహనాంగా! నీతో నీవనమందు సమానముగా విహరించుటకు నబలను(బలములేనిదానను) సుకుమారినగు నేనెట్లోపగలను.

కృ—మంచిశీలముగలిగి మనోహరమగు సంభాషణముచే నామనోతాపమడంచుచున్న ఓసుందరాంగీ! నీవునడవలేకున్న నిన్ను నేనేయెత్తికొని చనుదును. అనురాధాకృష్ణుల సంభాషణతోనున్న చరిత్రను నారాయణ తీర్థులు రచియించెను.

—గోపికలు కృష్ణునిగూర్చి రాధ నడుగుట.—

౧. కదాచిదథ బృందావనే శారదచంద్రచంద్రికాధవళితకాళిందీపులిననలిననాభ చరణనళినాంకరమణీయభాగే విస్మృతపతి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుత్రబాంధవాస్తత్ర గాయంగాయం సంచరంత్యో మధుక రా ఇవ మాధవ మభిలషంత్యో విలపంత్యశ్చ రహస్యారాధి తమాధవాం రాధాం క్వాపుష్పకుంజం మాధవవిరహవ్యా కులాంతరయా చోన్మాదావస్థాయాం స్థితాం సర్వా గోప యువత్యో దదృశుః, ఇత్థం చ తాం ప్రపచ్ఛుః.

తా. ఒకానొకవేళకు (కొంతసేపటికి) ఆబృందావనమందునం గల కాళిందీనది యిసుకదిబ్బలపై శరత్కాలమగుటంజేసి ఆచంద్రునియొక్క తెల్లని వెన్నెలలయందు గన్పడుచుండెడు పద్మనాభుఁడగు నాశ్రీకృష్ణుని సుందరపాదముద్రల వెంబడిగా ననేకస్తోత్రపాఠములం బాడుచు బోవుచుండ వైశాఖమాసమును గోరి (వసంతఋతువును గోరి) తుమ్మెదలుగదా! యెట్లు గానమొనర్చునో అట్లే యీగోపికలా మాధవునిం గోరి పాడుచు వెదుకుటలో నావనమందొక పుష్పపొదరింట నాశ్రీకృష్ణధ్యాన పరవశ యైయున్న రాధాదేవినింగాంచి ఆమెతో నీగోపిక లిట్లనుచుండిరి.

౧౦. కల్యాణీ (ఆహిరీ) రాగము- అటతాళము.

ప. కథయ కథయ మాధవం హే రాధే
కథయ కథయ మాధవం
అ. అథ సఖి కథయ శ్రీమధుసూదన మశేష
విధినా వర్ణితవీర్య మమితవిభవం
1. వనభువి రహసి సమారాధితో భగవా
ననవద్యసుందరాంగి హే రాధే
ఘనజఘనయా త్వయా ఘననీలకుంతలశ్రీ
వనమాలీ పీతవాసా వసతి క్వవా జగతి
2. మృగమదకలితతిలకఫాలసుందరం
అగణితసుగుణమణిరత్నాకరం
విగతమోహ మఖిలవేదభాగవిదితం
భగవంత మాశ్రితభావుకవిధాతారం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౩. సరసహాసనసరళతరళ
మురళీమిళితగోపవధూజనం
అరవిందలోచన మరివర్గసూదనం
వరనారాయణతీర్థవాంఛితఫలనిదానం.

తా. ఓరాధా రమానాథుడగు శ్రీకృష్ణుఁ డెచ్చటనున్నాడో దెల్పుము. ఆమాధవుఁడెట్టి వాడందువా! సమస్తలోకములకు సృష్టికర్తయై వానిని ఆజ్ఞనేయువాడును బ్రహ్మాదులచే పొగడతగిన బలముఁగలవాడును, మితములేని వైభవములతోనున్నవాడై యున్నాడు. యీవనమందుఁగల రహస్యస్థానములో ఆభగవంతుని ఆరాధించుచుంటివి గాన ఓరాధా నీకాతని గమ్యస్థానము తెలియకుండదు. యింకా ఆతచిహ్నములు వినుము. విశాలమైన కటియందు బంగారువస్త్రముఁ గలిగి నల్లనగు తుమ్మెదలబారు వంటి వుంగరములు దిరిగిన ముంగురులు గలిగి అనేకపుష్పమాలలచే విరాజిల్లుచు జగత్తుల న్నింటిని నిండియున్నవాఁడు. ఆభగవంతుడు ఆశ్రితుల రక్షించుచు వారియందుండిన వాడును కస్తూరీ తిలకము లలాటమందు ధరించినవాడును సుగుణములకు సముద్రుడైన వాడును సంసారదుఃఖములను దొలగించెడువాడును వేదములయందుఁగల అర్థస్వరూపుడైయున్నాడు. తనయొక్క రసయుక్తమగు హాస్యవాక్యములచేతను వేణుగానముచేతను స్వాధీనపరచుకున్న గోపికాకాంతలు గలిగి పద్మములవంటి విశాలనేత్రములుగలవాడై శతృవులను సంహారించి నారాయణ తీర్థులకు కోరికలిచ్చు స్థానమై యున్నాడు. అట్టి శ్రీకృష్ణునీవు రహస్యస్థానమున నారాధించుచుంటివిఁ గావున ఆతడిపుఁ డెచ్చటనున్నవాడో దెల్పుము.

శ్లో. అథ చిరపరిభుక్తా శౌరిణాఽఖండరూపా
నిజసుఖపరితృప్తా బ్రహ్మవిద్యేవ గోపీ,
వ్రజయువతిభిరుచ్చైః ప్రార్థితా సాభిలాషం
హరిపరతరభావం దర్శయంతీదమాహ.

తా. యిట్లు ఆగోపికలచే నారాధ ప్రార్థింపబడ్డదై తాను బ్రహ్మజ్ఞానివలె నాశ్రీకృష్ణుని రహస్య స్థలమందు నారాధించుచు నాబ్రహ్మతత్వము దెలిసికున్నది గావున వారి ప్రశ్నలకా శ్రీకృష్ణుని మహిమనుం దెలియునటుల నుత్తరమిచ్చెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(బ్రిహ్మవిద్యాపరులు యెవ్వరికిం గనుపడని తమ హృదయపీఠములగు రహస్యస్థలము
నారాధింతురు]

రాధ గోపికలకు శ్రీకృష్ణుని పరతత్త్వముం జెప్పుట.

౧౧. కేదారగౌళ (ధన్యాసీ) రాగము-అటతాళము.

ప. హరిమేకరసా కృతి మధునా అవధారయతాగమవిధినా

1. చిరతరపురుషం ప్రతిభావపుషం పరమిహ వియ దాతతం
ప్రశమితకలుషంభవరోగభయముషం ప్రత్యగభేదమనంతం

2. ఇద మితి సకలం జగ దతిచపలం మాయిక మధునాతనం
పరిణతివికలం ఫలమివ విపులం కలయతపరిశోధనం

3. విలసిత మఖిలం గురుతరలీలం యద్వ దబోధవిదం
క్షణ మిహ విదితం సత్స్వన రుదితం పశ్యత పురతో హితం

4. అనుదయవిలయం ప్రియతమమభయం జగదుదయాదిదృశం
యదవధివిదితం సకల మభిహితం నియత మబోధవశం

5. అసుకృతదురితం ఫలయుగరహితం కేవలబోధాత్మకం
చిర మిహ మృగితం మునిజనవిదితం నిరవధికసుఖాత్మకం

6. యదపృథ గఖిలం నిగమభాగఫలం భాతి హి పరదైవతం
న భవతి భూతం న చ భావి సతతం సుకృతిభి రభిభావితం

7. నిరవధివిభవం నియతానుభవం భూమపదే నేరితం
ఫల మివ కరగం సకలహృదయగం తత్త్వధియాఖండితం

8. అవచన మమతిం గతలోభరతిం నిరతనిరస్తాఖిలం
వ్రజపురవనితా గతతనుమమతాః స్వాత్మతయైవామలం

9. ఇహ మిహ భణితం నిగమైరనుగతం కృష్ణరసైః కాత్స్న్యా
హరిగురుకృపాయా నిగమజసుధియా నారాయణతీర్థేన

తా. ఓగోపాంగనలా! ఆ శ్రీకృష్ణుడు నాశములేక స్థిరుడైనవాడును అంతటను
బ్రకాశించువాడును తనకు సమానుడుగాని అధికుడుగాని లేనివాడును సమస్త...

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారుడును జన్మసంబంధమగు రోగములేవియును లేక యనంతుడై యన్నింటియందునను యున్నాడు. ఇది, అది, యను భేదములచే నీప్రపంచము స్థిరముగానిదై తన మాయ చే తయారుచేయఁబడి అంతు జన్మ కర్మలననుభవింపుచు ననంతరమున నాశనమొందు చున్నదే గాని ఆజగస్వరూపుడగు తన కేమియును నాశనములేదు. నానారూపములయి విరాజిల్లుచున్న పదార్థమేదైయున్నదో అదియే ఆపరబ్రహ్మమైయున్నది. గావున మన మనెటికి పట్టనలవిగాయైయుండదు. గోపికలారా! మీరు ఆత్మజ్ఞానముగలిగి చూతురేని దర్శించం గలరు. ఆమహాత్మునికి జన్మమరణములేక జన్మమరణయుక్తమగు ప్రపంచము నకు సాక్షియై చూచుచుండు. ఆయన సర్వవ్యాపకుఁడని యెఱుఁగక నీవు నేను అనుట యే అజ్ఞానమనంబడును. ఆభగవంతునికి పుణ్యపాపములు గాని సుఖదుఃఖములు గాని లేక నిర్మలమగు నానందస్వరూపుడయి ప్రకాశించుచున్నాడు. యీవేదవేద్యుడగు పరమేశ్వరుడు గడచినకాలమున గాని గడచుచున్న కాలమున గాని గడువబోవుకాలమున గాని పుట్టినవాడు పుట్టుచున్నవాఁడు పుట్టబోవువాడు గాగ యెప్పుడును ఆద్యంతము లులేక వెలుగుచుండును. అందుచే నీతని నిత్యపదార్థమనియును సర్వాంతర్యామియని యును జెప్పవలయును. కొదువలేని వైభముగలవాడయి సమస్థాను భవములకు నియా మకుడయి సర్వాంతర్యామియై తెలియఁదగిన వారికి అరచేతిలో నసిరికాయవలె గను బడుచు సర్వజీవహృదయములయందు నున్నాడు. ఓగోపాంగనలారా, మీరు శరీరాభి మానమువిడిచి మీహృదయములయందు జీవస్వరూపుడయి ప్రకాశించుచున్న దేదియో యోచింతురేని మీకే ఆదివ్యస్వరూపము స్పష్టముగా దెలియబడును. అతనికి మనస్సు వాక్కు మొదలగు నింద్రియములును కామక్రోధాదిరిపువర్గమును లేవు. ఈశ్రీకృష్ణపర బ్రహ్మమునందు భక్తిగల హారితీర్థులకు ప్రియశిష్యుడగు నారాయణ తీర్థులిట్లు వచిం పుచున్నాడు.

శ్లో. ఏవం గోప్య స్తతః శ్రుత్వా సమాధాయ పరాత్మని,
కృష్ణే చిత్తం తదాకారాకారితం మౌన మాస్థితాః.

తా. ఇట్లు రాధచే నుపదేశముపొంది ఆగోపాంగనలు పరమాత్ముడగు శ్రీకృ ష్ణునియంపు మనస్సులు నిలిపి మరల నావనమందు వెదుకుటమాని తమహృదయములయం దునశే దృష్టులిడి మౌనమును ధరించియుండిరి.

శ్లో. విస్మరంత్యః స్వకం దేహ మాత్మమాత్రావశేషితం
భావోన్మత్తాదయో యద్వదాత్మన్యేవ సమాహితాః,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఆమానముద్రచే నంత కంతకు దేహములు మఱచి హృదయదృష్టులై గల వారై ఆగోపికలు బాలురవలెను పిచ్చివారివలెనుఁ దోచుచుండిరి.

శ్లో. కృతకృత్యాస్తదా దృష్ట్వా సర్వయోగేశ్వరో హరిః,
తాసాం తు పురతః కుర్వన్నాస్తే మాయావిడంబనమ్.

తా. సమస్తయోగులకు నాయకుఁడైన ఆశ్రీకృష్ణుఁ డీగోపికల నిశ్చలహృదయము లకు సంతసించి ప్రత్యక్షమాయెను.

శ్లో. ముగ్ధాఃస్నిగ్ధాంతరఙ్గామురనరకరిపుంమూర్తిమత్తారిహంతం
కామానాంకామరూపం కలితనవరసం కాలమేఘాభిరామం,
దృష్ట్వాహృష్టాస్సుపుష్టాఝటితిమురభిదంవేష్టయన్త్యోయథేష్టం
త్వాలింగన్త్యోఽనురక్తాశ్శ్రుతయఇవపరబ్రహ్మగోప్యోజగుస్తం

తా. ఇట్లు మనమాయాపరిభావముచే లీలామానుషవిగ్రహుడయి శ్రీకృష్ణుడు నీలమేఘకాంతిగలిగిన దేహముగలవాడయి నవరసములచేతను నొప్పుచు అన్నిరూపము లు అన్నినామములుతానై బాలుని గాను మెఱుపువీనుచుండెడి దేహములో అసు రాసుర నరకాసురహారణుడగు శ్రీకృష్ణుడు ప్రత్యక్షమగుతోడనే ఆగోపికలు పరమా నందయుతలై యాకృష్ణునింజుట్టికొని ఆలింగనాది కృత్యము లొనరించి కొంతపడికి వేదములుగదా యెట్లు నారాయణస్తవమొనర్చు చుండునో అట్లో ఆగోపికలెల్లరు ధ్యానమొనర్చుచున్నారు.

౧౨. కాంబోదీరాగము-ఆదితాళము.

ప. నాథనాథ మాకలయ నందనం

అ. మాధవ మఖిలగోపీమదనకోటిమోహనం

1. పాదపల్లవకలితపద్మకెలిశాదిరేఖం
వేదవేదాంతవిదితం విపులసుఖదం
సాదర మఖిలలోకసాధనకతయా భువన
నాథ మమరేంద్రవంద్యనటనవినోదం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

(౨౭)

2. బృందావనభువి గోపీబృందానందసందోహ శ్రీ
కుందసుందరరదనమందహాసనం
ఇందిరాసేవ్యపాదారవిందభక్తిమకరంద
నందితామరభూసురనందనందనం-సఖి

3. కుటిలాలకశైవాలభ్రుకుటిభుజగనయనశఫరి
పటుతరలావణ్యరసతటినీనాయకం
నిటలసుందరకస్తూరీచటులతిలకనందిత శ్రీ
ఘటితనారాయణతీర్థఘనపరిపాలకం

తా. ప్రభువులకు ప్రభువగు నానంద నందనుఁడు- తనపాదముల యందుఁగల పద్మాంకుశాది శుభరేఖలుఁగ న్పడునటుల నింద్రాది దేవతలు మెచ్చునటుల సకలలోకము లను ప్రీతితోఁ గాపాడుచున్న ఆవేద మూలమగుగోపాలుఁడు నృత్యముఁ జేయుచున్నా డు చూడుఁడు సఖులారా! యీబృందావనమందు గోపికలమగు మనకుమనోహరమగు లేత మల్లెమొగ్గలవంటి చక్కని పలువరుసఁగన్పడునటుల చిఱునవ్వు నవ్వుచు కోటిమన్మ థాకారుఁడై ప్రకాశించుచున్న ఆగోపాలునిం జూడుడు. ముడుతలఁబడియున్న ముంగురు లే నాచుఁగాను కనుబొమలు భుజగములుఁగాను కన్నులే మత్స్యములుఁగానుగల్గిన తరు సుందరహాసముఁ గలిగి చంద్రబింబమువంటి ముఖమందు కస్తూరితిలకమను చిహ్నముతో నొప్పియు నారాయణ తీర్థులకు సర్వసంపదలొసంగెడు ఆ! శ్రీకృష్ణ నారయుఁడు.

శ్లో. ఉరసా మనసా దృష్ట్యా పరిష్వజ్య ముహుర్ముహుః,
కృతకృత్యాస్తదాత్మానం కృష్ణం మత్వా సమాస్థితాః.

తా. యిట్లుఁ యొండొరులుఁ దెల్పుకొనుచు. తమ తమ వక్షములతోను మన స్సులతోను నేత్రములతో మాటిమాటికీ శ్రీకృష్ణునిఁ గౌఁగలించుకొనుచు ఆనంద ముతో కృతార్థత నొందిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. ఆత్మారామోఽపి భగవాన్ ఆత్మానం దర్శయన్పరం,
తతః ప్రభాతే గోపీభిః సహ గోకుల మాగతః.

తా. ఆత్మారాముఁడగు నాభగవ స్వరూపుఁడు (శ్రీకృష్ణుఁడు) అంతమాత్ర దయమగుటచే ఆ గోపికలతోఁగూడికొని తన నివాసమగు గోకుల క్షేత్రమునం బ్రవే శించెను.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
రాసక్రీడావర్ణనం నామ అష్టమతరఙ్గః.

ఇది అష్టమతరఙ్గము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నవమతరఙ్గము.

— కథాసంగ్రహము. —

శ్లో. శ్రీకృష్ణలీలా మధురాప్రవేశాఖ్యాత్ర వర్ణ్యతే,
కంసస్యాగమనం పూర్వం దేవకీవసుదేవయోః.
బృందావనేఽథ శ్రీరామకృష్ణయోస్తదనంతరం,
నారదాగమనం పశ్చాదక్రూరాగమనం తతః.
కంసస్యానుజ్ఞ యాఽక్రూరాగమనం కృష్ణసన్నిధౌ,
శ్రీకృష్ణదర్శనం తస్య విశ్వరూపప్రదర్శనం
మధురాయాం ప్రవేశశ్చ సంగ్రహోఽయం ప్రకీర్తితః.

తా. ఈ తొమ్మిదవ తరంగమందు శ్రీకృష్ణుఁడు మధురాపుర ప్రవేశాభివర్ణనము, కంసుఁడు సభ కరుదెంచుట దేవకీ వసుదేవులు కృష్ణునికై విచారించుట. శ్రీకృష్ణ బలరాములు బృందావనమునందుండుట. నారదుఁడు మధురకు వచ్చుట. కంసుని యాజ్ఞంగొని అక్రూరుఁడు శ్రీకృష్ణునియొద్ద కరుదెంచుట మధురకు బోవుమార్గములో అక్రూరునికి శ్రీకృష్ణుఁడు తన విశ్వ రూపముఁ జూపించుటయు శ్రీకృష్ణాదులు మధురలో ప్రవేశపడుట యిందుంగల కథాసంగ్రహమై యున్నది.

— కంసాక్రూరసంవాదము. —

కంసాగమనమ్-నారదాగమనమ్.

శ్లో. అథ నివసతి తస్మిన్ గోకులే వాసుదేవే
వ్రజయువతిచకోరీబృంద రాకాశశాంకే,
ఇతి కథయతి కంసం నారదే కృష్ణవృత్తం
భయవికలితచేతాః ప్రాహ కంసోఽపి దూతాన్,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. అంతట గోపికా స్త్రీలనియెడు చకోరపంక్తికి పూర్ణచంద్రుండో యన్న నట్లా శ్రీకృష్ణుఁడు గోకులమందునుండఁగా, అచ్చట మధురానగరమునకు నారదుఁ డరుదెంచి కంసునితో శ్రీకృష్ణుని వసుదేవుఁడు గోకులమున దాచుట కంసునిచేఁ బంపబడు రాక్షసుల నా కృష్ణుఁడే వధియించుట మున్నగు కృష్ణమహిమలఁ జెప్పుటలో తన మరణమునకుఁ గారణ మీకృష్ణుఁడేయని భయకంపిత మానసుఁడై అచ్చటఁగల తన దూతతో ననెను.

శ్లో. మంత్రిభిర్మంత్రయిత్వాఽథ ధనుర్యాగచికీర్షయా,
అక్రూరం చోదయామాస కంసస్త్వానయనే తయోః.

తా. కంసుడు తన మంత్రులచే రామకృష్ణులకు ధనుర్యజ్ఞముఁ జేయుచుంటిమి రమ్మని పిలిపించి యిచ్చట మన మహాబల సంపన్నులగు మల్లులచేఁ జంపించి మనభయముం దీర్చుకొనవలయునను ఆలోచనంబొంది ఆ బలరామ కృష్ణుల కాయుత్సవ వార్త నెఱింగించి దోడ్కొనిరమ్మని యక్రూరుని కాజ్ఞయొసంగి పంపుట.

అక్రూరాగమనమ్—

౧. నాదనామక్రియారాగము—అటతాళము.

ఏకాంతభక్తిసంయుక్తః	శ్రీకాంతే దేవకీసుతే
లోకానుగ్రహాయ సర్వ	లోకాక్రూరో విరాజతే

తా. ఆ అక్రూరుఁ డెట్టివాడంటివేని, ఆదేవకీ పుత్రుఁడగు శ్రీకృష్ణ పరమాత్మునందు అంతఃకరణ భక్తిఁగలవాఁడును సర్వజీవులుఁ దనవంటివేయని యేవిధమైన దుర్గుణములులేని వాడౌటంజేసి తన నామము సార్థములో జెల్లుచున్న వాఁడైయున్నాఁడు.

అథ అక్రూరంప్రతి కంసవచనమ్—

శ్లో. మయి ద్వేషో దోషః ఖలు జగతి తేషాం ఖలజుషాం
మహాన్రోషో మేఽద్య ప్రసరతి సర త్వం తు ఝటితి,
ధనుర్యాగవ్యాజా దథ మధురిపుం రామసహితం
నయాస్మత్సందేశా దిహ మమ సఖేఽక్రూర సుమతే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఓ అక్రూరా! నీవు బుద్ధిమంతుఁడవును, నాకు స్నేహితుఁడవునుం గాన నీకొక పనిని, గల్పించుచున్నాను. ఆ శ్రీకృష్ణ బలరాములు నాకు ఆజన్మ శతృవులనుట నీ వెరింగినదే, జగత్కంటకులగు వారలతో గూడి మేనమామనగు నాతో ద్వేషించి యుండుటచే నాకు చాలా తామసముగా యున్నది. గాన, యిప్పుడు నేను నేయు ధనుర్యాగ నెపమున వారిద్దరి నిటకు తోకొనిరమ్ము.

అథ కంసంప్రతి అక్రూరవచనమ్ —

శ్లో. మహారాజ శ్రీమన్ జగతి మహిమా తే విజయతే
తథా కుర్వేఽహం త్వం వదసి తు మహారాజతనయ,
అమోఘం తద్వీర్యం బల మపి చ లోకే సువిదితం
విధే స్సంకల్పః కిం ఫలయతి న జానే త్వయి పరం.

తా. అనిన కంసునితో అక్రూరుండు యిట్లనియె. ఓ మహారాజా! నీవు శ్రీమంతుడవును సర్వ జగద్విజయుడవైన మహా బలవంతుడవై యున్నావని జగత్తెరింగినదే. ఆబలరామకృష్ణులుకూడా మహా మహిమాన్వితులై లోకాతీత బల సంపన్నులై యున్నారు. అట్టి వారలం దోకొనిరమ్మని పంపుచుండుట నాలోచింపగా దైవోద్దేశమేమైయున్నదో యని సందేహించుచున్నాను.

అథ అక్రూరంప్రతి కంసవచనమ్ —

శ్లో. అక్రూర త్వరయా గత్వా రామకృష్ణౌ విహాయ,
బృందావనం ధనుర్యాగచ్ఛలేన మమ తౌ రిపూ

తా. అనిన అక్రూరునితో కంసుఁడు, అక్రూరయేమియు సందేహింపక ధనుర్యాగమను మిషచే త్వరగా నాబృందావనమందుంగల రామకృష్ణులందోడిరమ్ము తక్కినమనవుద్దేశ మేమియు వారల కెరింగి ంపకుము.

శ్లో. అక్రూరో గోకులం గచ్ఛన్ మధ్యేమార్గం ముహుస్స్మరన్,
కృష్ణస్య గుణరత్నాని గాయంగాయం యయా వితి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. అంత నాయక్రూరుడు కంసునియొద్ద సెలవుంగొని గోకులక్షేత్రమున కేగు చు మార్గమందు మాటిమాటికి భగవంతుడగు శ్రీకృష్ణమహిమ లిట్లుగాన మొనర్చు చుండెను.

అక్రూరుడు బృందావనమున కేతెంచుట.

౨. మధ్యమావతీరాగము—ఆదితాళము

ప. ద్రక్ష్యామి గోకులనిలయం గోపీమాధవం
అ. ప్రక్షీణకల్మషయోగిప్ర త్యక్షదైవం నూనం
1. పాతకారణ్యకుఠార పాదపంకజం-శుద్ధ
పాదజసలిలపూత భక్తసమాజం
కేతకీచంపకతులసీల లితవారిజం-శ్రిత
కేవలానందైకభావం గళితమోహాజం-నూనం
2. పక్షిమృగబృంద మిహ యాతి దక్షిణే పథి
పశ్యామి పూర్ణకలశం భద్రలక్షణం
అక్షీణశంకవీణాది-నాద మోక్షణం - పర
మద్యైవ శృణోమి మధుర మఖిలరక్షణం నూనం
3. చంద్రవదనసుందరం మందహాసనం - చారు
చంపకనాస మరుణార విందలోచనం
నందనందన మమరరచిత వందనం - భూరి
నందితనారాయణతీర్థా నందరసఘనం - నూనం

తా. గోకుల నిలయుడగు బరమాత్ముని జూచు భాగ్యము గలిగెను. కల్మషరాహి త్యము నొందిన యోగివరులు జూచుచుండెడు నాస్వామి పాదాంబుజముల జూచెదను. పాతకములనిరొడు అరణ్యమునకు గొడ్డలివంటివాడును తన పాదములవలన బుట్టబడిన గంగానదిచే భక్తుల పరిశుద్ధులం జేయువాడును మొంగలి చంపెంగతులసి వారిజము లున్నగు పుష్పమాలలచే మనోహరమగు రూపము గలిగి భక్తుల నానందవార్ధి మగ్నులం జేసెడు శ్రీకృష్ణుని నాకలుష నాశనమగునట్లు తప్పక గాంతును. పక్షి మృగాదిసమదాయములు వామభాగమునుండి దక్షిణమున కేగుటయు, సంపూర్ణ జల కలశములతో నుత్తమస్త్రీ లెదురగుటయు శంఖవీణవేణుమున్నగు తూర్యనాదములిప్పుడే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వినవచ్చుట మున్నగు సనకసనను లగుటచే తప్పక నామనోదైవము శ్రీకృష్ణదరిశనము పొందగలను. పూర్ణచంద్రునివంటి ముఖము వెన్నెలవంటి చిరునగవు చంపెంగ పువ్వువంటినాసిక యర్రతామరలవంటి నేత్రములుగల యానందకుమారుడగు దేవవంద్యుని నారాయణతీర్థుల నానందవార్ధిని నోలలాడించెడు శ్రీకృష్ణ పరబ్రహ్మమును తప్పక చూడగలను.

శ్లో. గత్వాథ యమునాం తస్యాః పులినం దదృశే ముదా,
శ్రీహరే శ్చరణాంభోజధ్వజవజ్రాదిచిహ్నితం.

తా. ఇట్లు గాన మొనర్చుచుం జన యమునానదియందుంగల ఇసుక తిన్నెలయందుంగల శ్రీకృష్ణ పాదాంకితంబులగు హల కులిశాది శుభ చిహ్నములం గాంచి యిట్లనియె.

శ్లో. కళిందకన్యాలహరీహధన్యా కళిందజాయాఃపులినంచధన్యం,
మిళన్ముకుందస్య పదారవింద ప్రసారభాగ్యోదయతఃప్రసన్నే.

తా. ఏమి యీయమునానది భాగ్యము యెల్లవేళల నాయాది నారాయణుండు యీనదియందునను, దీనిగట్ల యందునను ఇసుకదిబ్బలయందునను విహారించుచు తన పాదచిహ్నము లించు ముద్రించి వీనిం బ్రసన్నములు గావించెను. (సాధువులం గావించెను.)

శ్లో. అహం చ ధన్యో యమిబృందమాన్యో
యదూద్వహస్యాంఘ్రిసరోజచిహ్నమ్,
పశ్యామి యస్మా దితి తత్త్వదర్శీ
గాయత్యథాక్రూరపదాభిధేయః.

తా. ఆహా యిప్పుడు నేనుగూడఁ ధన్యుడనైతిని యేమనిన వజ్రము ధ్వజము చక్రము శంఖము మున్నగు చిహ్నములతోగూడిన పాదముద్రలం గాంచుటయేగాక మహామునులకైన నలవిగాని శ్రీకృష్ణ దరిశనమునకుం బోవుట నాభాగ్యమే భాగ్యమై యున్నది యని నిశ్చల భావముతో గాన మొనర్చుచుండెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. పంతువరాళీరాగము - అటతాళము.

ప. ధన్యధన్యోఽహం ధరణీతలే ధన్య ధన్యోఽహం

అ. ధన్యధ న్యేయం కాళిందీ ధన్యం కాళిందీపులినం

1. శ్రీహరిచరణాంభోజ శ్రీవిలసిత మతులం
దేహధారిణా మతీవ దృష్టిరమణీయం
గేహబాంధవపశ్వాది గేహినీపుత్రధనాదా
మోహపాపవినాశనం ముహు రపి దృశ్యతే

2. గోపగోపీజనబృందం గోకులజంతుకదంబం
పాపతాపాదివిహీనం పరమపావనం
శ్రీపతిదృగ్విలాసితం శ్రేయసా మమితాస్పదం
రూపయౌవనసంయుతం రుచిర మిహ పశ్యామి

3. శంఖచక్రవజ్రపద్మ చారుపతాకాదిరే
ఖాంకితాని భువి దృశ్యంతే అద్య నూనం
పంకజనాభస్య యదు పుంగవస్య చిహ్నని
శంకరనారాయణతీర్థ శంసితం హరిగురుకృపయా

తా. ఇహలోకములో నేనే ధన్యుడననికొంటిని గాని ఈయమునా నదియును యిందుండు ఇసుకతిన్నెయలుంగూడ నాకన్న ధన్యతనే బొందియున్నవి. ఏమన పుత్రమిత్ర కళత్రధనపశు గేహాది సర్వపాశములను దుంచి మోక్షమొసంగెడు ఆశ్రీకృష్ణుని అడుగుదమ్ముల శుభవిలాసములు ధరించుట చూచుట గల్గుటచేతను ఇదియునుంగాక. ఈ యమునానదీ సమీపమందుననే ఆ శ్రీకృష్ణుడు గోపస్త్రీలతోను గోపాలురతోను గోవులతోనుంగూడి తమ శుభదృష్టులిందుం బ్రసరింపం జేయుచు ఆనందవిహార మొనర్చుచున్నాడు. అందుకు దృష్టాంతమీ భూమియందు ఆ శ్రీకృష్ణుని పాదచిహ్నములగు శంఖచక్రవజ్రపద్మపతాకధ్వజాది శుభచిహ్నములు గానవచ్చుచున్నవి. ఇది సద్గురుకృపచే.నారాయణ తీర్థులెటిగి రచియించెను.

శ్లో. శ్రీహరిచరణసరోజే హృదయసరోజే నిధాయభూయోఽపి,
గాయతి నందకుమారం సంబోధ్యానన్యభక్తి యుక్తాత్మా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఆ కృష్ణపాదపద్మములా యక్రూరుని హృదయ పద్మమునందు నిల్పి శరీరావస్థలను మఱచి అచ్చటనిలువక ఓకృష్ణా ఓకృష్ణా యని నిశ్చలభావములో గానముజేయుచుం బిలుచుచు నేగెను.

౪. బిలహరీ రాగము-ఆదితాళము.

ప. భావయే హృదయారవిందే తావకపాదారవిందే

అ. దేవగంధర్వాదిబృంద సేవిత మామవ ముకుంద

1. సకలలోకనాయక సాధుజనతారక
మకరకేతుజనక మాయాధారక
వికటారివిదారక వేదసముద్ధారక
వికృతభయవారక విపులసుఖదాయక

2. కనకమయదుకూల కలితకల్యాణజాల
మునిమానసానుకూల మురళీలోల
వినయాదిగుణశీల వేదపురాణాదిమూల
వీరవిజయగోపాల విగతశోకాదిమూల

3. కాళిందీతటవిహార కరుణారససాగర
మేళితగోపీనికర మేరుసమధీర
కాళీయమదహర కంసాదిభయంకర
గోకులశ్రీమందార కోటికామసుందర

4. భక్తజనసంరక్ష పరమకరుణావీక్ష
సక్తజనసుశిక్ష సాధుజనపక్ష
రక్తకమలపత్రాక్ష రమణీయచరణదక్ష
భక్తనారాయణతీర్థ భవబంధనమోక్ష

తా. ఓ శ్రీకృష్ణా! నీపాదపద్మములను నాహృదయ పద్మమందుంచికొని యెల్లప్పుడు ధ్యానింతును. దేవతలు గంధర్వులు మున్నగు ప్రముఖులచే సేవింపబడువాడా, సకలలోకములకు ప్రభువైనవాడా! సాధువులను తరింపజేయువాడా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మన్మథునికి తండ్రియైనవాడా! మాయాశక్తికి నాధారమైనవాడా! శకటాసురా రాక్షసుల సంహరించినవాడా! వేదముల నుద్ధరించినవాడా! సమస్త వికారముల దొలగించి గొప్ప సుఖముల నిచ్చువాడా! బంగారువస్త్రమును ధరించి మంగళము తోఁగూడియున్నవాడా! మునిజనుల మనస్సుల కానందము నొసంగెడు వేణువాద్య మొనర్చుటలో నేర్పుగలవాడా! వినయవిశ్వాసములను సద్గుణములకు నిపుణుడవైన వాఁడా! వేదాగమపురాణాదులకు ముఖ్యపదార్థమైనవాఁడా! శూరత్వముచే సర్వత్ర జయ మొనర్చుచు గోవులరక్షించువాడా! సమస్తదుఃఖాదులం బాపువాఁడా! కాళింది నదివద్దున సంచరించువాడా! దయాసముద్రుడవై గోపస్త్రీలతో గలసియున్న వాడా మేరుపర్వత సమానమగు ధైర్యముగలిగి కాళీయుని గర్వభంగ మొనర్చినవాడా! కంసా సురాది రాక్షసభయంకరుడవైనవాడా! గోకులక్షేత్రమునకు కోరికలిచ్చుటకై కల్ప వృక్షమువంటివాడా! కోటిమన్మథుల సుందరముగలవాడా! భక్తులరక్షించెడు కరుణా దృష్టిగలవాడా! నీయందాసక్తి గలవారిని సన్మార్గమందు నడిపెడువాడా! సాధుపక్ష పక్షమై యున్నవాడా! ఎఱ్ఱతామరపువ్వులవంటి నేత్రములుగలవాడా! సర్వజగత్పోష ణశక్తిగల సుందరమగు పాదములు గలవాడా! నీభక్తుఁడగు నారాయణ తీర్థుల పాపము లను సమయించినవాడా!

—అక్రూరుఁడు కృష్ణుని సేవించుట.—

శ్లో. బృందావనే గవాం మధ్యే గోపమండలమధ్యగం,
దృష్ట్వాఽక్రూరః ప్రణమ్యాథ భక్త్యా ప్రార్థయతే హరిం

తా. ఇట్లు శ్రీకృష్ణమహిమలు గొనియాడుచు రానురాను బృందావనమధ్యమున గోపబాలురతోడంగూడి గోవులమందల పిరుందున శ్రీకృష్ణుఁడా యక్రూరునికిం గాన బడెను. అందు నాగోవిందునిం గాంచినతోడనే పులకాంకురదేహుండై యక్రూరుండా హరిధ్యానమొనర్చెను.

శ్లో. శ్రీనందగోపతనయాఖిలవిశ్వమూర్తే
శ్రీమత్పయోధితనయాధవ కృష్ణమూర్తే,
ఆనందయాఖిల మశేషజగన్నివాస
మీనాంకకోటిసమసుందర శుద్ధకీర్తే.

తా. ఓనందనందనుడవగు శ్రీకృష్ణా! నీవు లక్ష్మీనాధుడవు విశ్వస్వరూపుడవు ఆవిశ్వములన్నింటియందున నానందముతో నిండియున్నవాడవునై కోటిమన్మథ సుందరములతో పరిశుద్ధకీర్తి గలిగి యున్నావు [illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౫. కాంభోజీరాగము—ఆదితాళము

ప. నందగోపబాల కృష్ణ నంద యాఖిలం

అ. శ్రీచందనకుంకుమతులసీ చాంపేయాదిసుగంధితాంగ

1. అజయ్యరమణీయలోక ఆగమబృందమానక
భజదార్తినివారక భద్రదాయక
అజితలోకనాయక ఆదిత్యాదిశాసక
విజితాసురనాయక విశ్వమంగళదాయక

2. గోపాంగనామండల గోగోపపరిపాల
తాపసజనలోల తారకాగమమూల
శ్రీపతేఽనంతలీల శృంగారకృపాలవాల
శ్రీవత్సచిహ్నాదిమూల కారణమూర్తే

3. అతులకరుణాసార అఖిలజగదాధార
ధృతదివ్యపీతాంబర దివ్యసుందర
హృతనవనీతోదార హృదయనిహితేందిర
శ్రితభక్తమందార శ్రీలసత్కౌస్తుభోదార

4. సంతతానందకర సాధుజననికర
చింతితార్థదోదార చిన్మయామరవీర
సత్యకామచతుర సంసారపరాపర
నిత్యనిగమశిఖర నియతవిహార

5. వ్యత్యస్తాంఘ్రికమల విమలమణికుండల
ప్రత్యస్తమోహజాల ప్రత్యక్ దృగఖిల
నిత్యముక్తనిర్మల నిఖిలనిగమమూల
భృత్యజనానుకూల భ్రాజద్గోకులలీల

6. వైజయంతీశోభిత వాసుదేవాదిసేవిత
నిజభక్తసువిదిత నిత్యశుభచరిత

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఋజమానసలలిత ఋగ్యజుస్సామాదిగీత
వ్రజనారీపరివృత విశ్వవిఖ్యాత

7\. దేవాదికృతమోద దివ్యమురళీనాద
భావితాఖిలవేద భవ్య భక్తవరద
శ్రీవసుధావినోద శ్రితజనమోక్షప్రద
శివనారాయణతీర్థ సేవితపాద

తా. నందనందనుఁడగు గోపాలబాలకృష్ణా! ఈలోకములకుం గల కష్టములం బాపి ఆనందము నొసంగుము. మంచిగంధము కుంకుమపువ్వు తులసీ చంపెంగ మున్నగు సుగంధములతో గూడిన దేహముగలవాడా! అన్యులకు నసాధ్యమగు మోక్షస్థానమగు వైకుంఠమే నిలయముగాగలవాడా! వేదములకు హృదయమైనవాడా! నిన్ను భజించెడు భక్తులకు నాపన్నివారణ మొనర్చి కల్యాణము లొసంగువాడా! అన్యులచే జయింపబడక లోకములం బాలించువాడా! సూర్యచంద్రవాయువ్వాదులను ఆజ్ఞాపించువాడా! రాక్షసేశ్వరులగు హిరణ్యాక్ష, హిరణ్యకశిప, రావణ, కుంభకర్ణ, బాణాసురాది ఘోరరాక్షసుల సంహరించి లోకములకు కల్యాణముల నొసంగినవాడా! గోపస్త్రీలను గోపాలురను గోవులను రక్షించువాడా! తపశ్శాలురకు ప్రియమగు తారకమంత్రార్థమైనవాడా, లక్ష్మీసాధుడవయ్యును అనేక రూపములుగా చరించుచు శృంగారాదిరసముల నొసంగెడువాడవై వానికి స్థానమైనవాడా! శ్రీవత్సమను చిహ్నములతో గూడిన జగత్కారణస్వరూపుడా! సాటిలేని కరుణకు సారమగుచు సమస్త జగములకు రక్షకుడైనవాడా! బంగారువస్త్రమును ధరించి దివ్యసుందరముతో వెన్నదొంగవై లక్ష్మీకౌస్తుభములను వక్షమందుఁగలిగి ఆశ్రితులకు కల్పవృక్షమైనవాడా! ఎల్లప్పుడు నానందముతో నుండునట్లు సాధువులకు అభయమొసంగుచు జపమున కాధారమూర్తివైన చిన్మయరూపా! కోరికలు గోరువాడవును ఆకోరికలనిచ్చువాడవును సంసారబంధమగు దుఃఖములను బొందువాడవును బొందించువాడవును నీవయై (తనువులకు కర్మలనుభవింపజేసెడు జీవుఁడును అపిఅనుభవింపజేయుచు సాక్షియై చూచుచున్న పరమాత్మయును నీవయనుట) వేదములను పర్వతశిఖరములయందు సంచరించుచున్నవాడవై యెగుడుదిగుడుపాదములతో త్రిభంగివై నవరత్నఖచితమైన కర్ణకుండలాది భూషణములతో లోకముల మోహింపజేయుచు లోకములనెల్ల నీదృష్టి నిడకొని సర్వవేదములకు నాధారుడవై దేనిని అంటక నన్నియు నీవయై సేవకుల కనుకూలమగునటుల గోకులమందు శ్రీకృష్ణుడవై వరిల్లుచు స్వామీ. వైజయంతీ [illegible] మహాత్ములచే సేవింపఁబడును

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్వప్రస్తులకుతప్ప నన్యులకు నెరుఁగబడకయున్న నిత్యమంగళ చరిత్రగలిగి మహాయోగుల మనోవీథుల ఆనందనటన మొనర్చుచు ఋగ్యజుస్సామాది వేదములచే గొనియాడబడుచుం డు మహామహుఁడవయ్యును ఇచ్చట మాయామానసివై ఈగోపస్త్రీల నడుమను పరి స్థమైన కీర్తిచే బ్రకాశించుచున్నావు. దేవతలు యక్షులు మున్నగు సర్వులకు సంతో షము నొసంగెడు మురళీనాద మొనర్చెడు వాడవై వేదములచే గొనియాడబడుచు మహాత్ములగు భక్తులకు వరములిచ్చుచు లక్ష్మీదేవికిని భూదేవికిని ఆహ్లాదమగువాడా! మోక్షమునకు మూలమై నారాయణ తీర్థులచే సేవింపబడుచున్న పాదములుఁ గల శ్రీకృష్ణా!

శ్లో. మహా ర్మహా ర్నమ న్ననున్ ముకుంద పాదపద్మయోః
మహన్ మహన్ మహీయసాం ప్రభో మమ ప్రబోధయ,
ఇది స్వయంప్రభం ప్రభుం హృదా హరిం స్మరన్గుణాన్
స గద్గదస్వరేణ తత్సమీపగోఽస్తువ న్ముదా

తా. ఈక్రమముగా నీయక్రూరుడు మాటిమాటికి ఆశ్రీకృష్ణు పాదములకు నమస్కరించుచు ఓమహానుభావా! నీవుసర్వలోకములయందునున్న ప్రభువులకు ప్రభు వైనట్టు నాకు తెలియును. స్వయంప్రకాశమానుడవగు ఓజగన్నాథా!యను నామస్మర ణజేయుచు నాపరమాత్మను తనమనోపద్మమందు ప్రతిష్టించిగద్గదస్వరముతో గీర్తించుచు నాశ్రీకృష్ణుని సమీపించెను.

శ్లో. మాయామానుషదేహీ మాధవనామాభివాద్యతంసబలః,
తేనాలింగితమూర్తిస్సురరిపువృత్తం తదుక్త మథవేద.

తా. ఇట్లు సమీపించి ఆఅక్రూరుడు ఆబలరామకృష్ణుల నిర్వురను గాఢాలింగన మొనర్చి కొంతసేపానందించి అనంతరము ఆకంసుని సందేశమాకృష్ణాదుల కెరిగించిన నారామకృష్ణులా మధురానగరమున కేగుట కంగీకరించిరి.

శ్లో. అక్రూరో రామకృష్ణాభ్యాం న్యవస ద్గోకులే సుఖం,
అథోత్థితో రాత్రిశేషే సముత్థాపయతి స్వయమ్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. అంతనా రామకృష్ణాదులు అక్రూరునితోఁగలసి గోకులమునకేగి అందు నా రాత్రి సుఖనిద్రగావించుచుండ వేకువనే అక్రూరుడు మేల్గాంచి రామకృష్ణుల నిట్లు మేలుకొల్పుచుండెను.

అక్రూరుఁడు రామకృష్ణుల మేల్కొల్పుట.

౬. దేశాక్షీ (మలహరీ) రాగము—జంపెతాళము.

ప. హే రామ హే కృష్ణ ఇహాసము త్తిష్ఠ

అ. హే రామ హే కృష్ణ హే జగత్త్రయగురో
హే పుడడరీకాక్ష రక్ష నిజపక్షం

1. ప్రాచీదిగంగనా పరిహసతి హే కృష్ణ
పతియోగపరమసౌభాగ్యమహితా
ప్రాచీనవైరస్య మభినయంత్యథ సా
ప్రతీచీదిశం రామ కామముదితా

2. నళినముకుళోదరవిదళనగళితాళయో
లలితతరరవినివృ్త్త తాంధతిమిరాః
మిళితనవనళినపరిమళ మహాళమకరంద
కలనయా విచరంతి కామముఖరాః

3. దధిమథనసంజాతమధురతరసంగీత
బుధజనాగమఘోషరమ్యఘోషం
మధుమథన సంకలయ మాధవ విధీంద్రనుత
పదకమలపద్మాశ్రితాభిలాషం

4. భూపాళదేశాక్షి దేవగాంధారిశుభ
బిలహరివసంతముఖ రాగబృందం
గోపికా గాయంతి గోవింద తవ తు శుభ
గుణరత్న బృంద మానందకందం

5. కలితనవమల్లికాకుసుమాని విహసంతి
శామమిహా తారకాబృంద ముషితం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లలితవచసాఽక్రూరకలితమితి గురుభక్త
నారాయణాసంజ్ఞతీర్థరచితం

తా. ఓ రామకృష్ణులారా! మేల్కొనుడు. త్రిలోకములకు తండ్రులారా! తామరసాక్షులారా! మేల్కొనుడు. తమభర్తయగు సూర్యుడు పశ్చిమదిశాంగనను వదలి తనయొద్దకు వచ్చుచున్నాడను గర్వముతో పశ్చిమ దిక్కాంతను పరిహసింపుచు ప్రాచీదిక్కాంత (తూర్పుదిక్కు) విరబ్రీయుచున్నది. రాత్రియందు ముకుళములై యున్న పద్మగర్భములలో జిక్కియున్న తుమ్మెదలు రాత్రియంతయు విరాజిల్లి చీకట్లు స్వరూపమును ధరించెనో యనునట్లు సూర్యకిరణములచే విప్పబడిన వృద్ధపద్మములనుండి బయలువెడలి నూత్న వికసిత పద్మమకరందమును పానముసేయ నేగుచు ఝుంకారనినదములొనర్చుచున్నవి. వెరుగునుదయించు శబ్దములును భూపాళాది మధుర సంగీతస్వరములును వేదరవములు మున్నగు ఆనంద నాదములు వినవచ్చుచున్నవి. ఓమాధవా! బ్రహ్మేంద్రాదులచే వినుతింపబడు పాదద్వంద్వముగల రామకృష్ణులారా! మేల్కొనుడు ఓరామకృష్ణులారా! భూపాల దేశాక్షి దేవగాంధారి బిలహరి వసంత మొదలగు ఘనరాగములతో మిగుగుణాన్వితమగు మంగళగీతములు గోపికలెల్లరు పాడుచున్నారు. మేల్కొనుడు నూతనముగా వికసించుచున్న మల్లెపూవు సూర్యకాంతులరుదెంచుచుండుటం జేసి వెలవెలబారుచున్న నక్షత్రములను హసింపుచున్నవి. అని అక్రూరుడు ఆనందవాక్యములతో ప్రభాతవర్ణనము జేయుచు రామకృష్ణుల మేల్కొల్పుచుండెనని గురుకరుణను బొంది నారాయణ తీర్థులు వర్ణించెను.

శ్రీకృష్ణుడక్రూరునితోడ మధురాపురికి వేంచేయుట.

శ్లో. వ్యతీతాయాం సత్రద్రాత్రౌ సబలం బలినాం బలం,
ఆరోప్య స్యందనే తూర్ణమక్రూరోఽశ్వానచోదయత్.
స్యందనే వసతి నందనందనే చంద్రమండలసమాననే ఘనే,
మందహాసరమణీయచంద్రికాసుందరం జగురిమాహిగోపికాః.

తా. అంత సూర్యోదయమగుటతోడనే అక్రూరుడు బలరామశ్రీకృష్ణులరథమునధిష్ఠింపజేసి తానే సారథ్యమొనర్చుచు ప్రయాణమయి పోవుచుండ చంద్రమండల సమమగు శ్రీకృష్ణముఖ మవలోకించుచు మందహాస సుందర వదనలై గోపికలెల్లరు నిట్లు గానమొనర్చిరి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౭. కల్యాణీరాగము—ఆదితాళము.

ప. అక్రూరో గమయతి మధురా మచ్యుత మిహ సఖిసుతరాం
అ. సక్రూరో మాయావీ తస్య సాహస మథ సఖి పశ్య
1. సబలం గోపీజనహృదయాంబుజ సవితారం సఖి సహసా
కబళితనవనీతం కలితాగమ కారణ మసురవిదారణ మీశం
2. బృన్దావనచంద్రమసం నిజజన చన్దన మిందాదినుతం
నందనందన మానందితవిధిము ఖబృన్ద మనిందితస్యందననియతం
3. సంసారార్ణవతారకవిజయ గోపాలక మఖిలైకగురుం
కంసరిపుం శివనారాయణతీర్థకలితమిదం కవిహృదయవిహారం

తా. ఓసఖీ! అక్రూరుఁడు మనశ్రీకృష్ణుని మధురానగరమునకు గొంపోవుచున్నాడు. ఈఅక్రూరుఁడనుపేరు స్వాదుగాఁ గాన్పించినను చర్యక్రూరమై యున్నది. సుమా! ఈయన నిప్పుడుఁ దోకొనిచనుటచే మన కేమికౌరిమగల్గునోయని యైనను ఆలోచింపక నెంతసాహస కార్యమొనర్చెనో చూచిరి గదా! సమస్త వేదమూలమగు వాఁడును, జగదుత్పత్తికి కారణుండును అఖిలేశ్వరుండును రాక్షసాంతకుండును వెన్నదొంగలించినరీతిని మన మృదువగు మనస్సులను హరించి మనకు సంతోషము నిచ్చెడు మనశ్రీకృష్ణుని బలరామ సహితముగాఁ గొంపోవుచున్నాడు. బృందావనమునకుచంద్రునివలె ప్రకాశించుచున్న వాడును భక్తులపాలిటి కల్పవృక్షమగు మన శ్రీకృష్ణుఁడు ఎల్లప్పుడును ఇందాది దేవతులచే నతులందెడు వానిని మాయజేసి బలాత్కారముగా గొంపోవుచున్నాడు. యీశ్రీకృష్ణుండు సంసార సాగరమును తరింపజేయువాడై సర్వజగత్తులకు తానొక్కడే తండ్రియైనను ఆకంసునికి శత్రువైయున్నాడు. ఇప్పుడచ్చటికే గొంపోవుచున్నాడు. యేమగునో గదా! ఇట్లుశివనారాయణ తీర్థుల ఆకవుల హృదయసంచారియగు శ్రీకృష్ణుని గూర్చి చెప్పుచున్నాడు.

శ్లో. బలేనసహితం కృష్ణ మక్రూరస్యందనస్థితం,
మధురాభిముఖం దృష్ట్వా గోపికా కాపి గాయతి.

తా. ఆశ్రీకృష్ణ బలరాములిద్దరు అక్రూరునితో గలసి రథమునధిష్టించి మధురాపుర మార్గముగా నభిముఖులగుట నొకగోపిక గాంచి యిట్లు గాన మొనర్చెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రా. సావేరీ రాగము-అటతాళము.

ప. స్వామినం వనమాలినం సఖి కలయ స్వామినం వనమాలినం

అ. శ్రీమహోన్నత శ్రీవత్సకౌస్తుభ విమలకామద విజయగోపాలం

1. సుందరం సత్యసుఖబోధరసికం సోమవంశజలనిధిపూర్ణసోమం
నందనందనమిహ పరమానంద స్యందనే నందయోగినుతం సఖి
సురనరకిన్నరవరమునిసేవిత-సరసగుణార్ణవ సకలగురుం మహు

2. అధరబింబసమర్పితమురళీ మధురగీతరసామృతసరసం
మధురిపుం సఖి మాధవమిహ పశ్య మాధురీ భాగ్యభర మన్దహాసం
శక్రాదిసురగణసన్నుతపదమిహ-వక్రకున్తళ భారవరరత్నాభరణం

3. భద్రదం కలయ సఖి బలభద్రం భవ్యయోగదళితమోహనిద్రం
అద్రిరాజధీర మరివర్గరుద్రం అచ్యుతేనసహితం సుఖముద్రం
శివనారాయణతీర్థసేవితమనుపమ-భవ్యముక్తామణి భవనవి
(హరణం

తా. ఓసఖీ! సమస్తసుగంధయుక్తములగు సుందర పుష్పమాలలచే విరాజిల్లెడు మన దేవునింజూడుము. ఇంకాలక్ష్మీయుక్తమగుమహోన్నతసుందరముచేనొప్పెడు శ్రీవత్సముకౌస్తుభమాణిక్యముతోగూడినవక్షోభాగముగలిగిభక్తులకు గోరికలిచ్చుచుండెడుఆశ్రీకృష్ణునిం జూడుము. ఆమహాత్ముని చక్కదనమందుననే చూడదగిన వారికి సత్యజ్ఞానానందములు బోధపడు చున్నవి. చంద్రవంశమను పాలసముద్రమునకు చంద్రుడైన యీ నందనందనుడు సుర నర కిన్నరాదులచేతను మహామునులచేతను సేవింపబడి వారిని ఆనందరసార్ణవమున నోలలాడించుచుండులోకగురువీతడేసుమా! వంకరలుగా దిరిగిన ముంగురులతోను వజ్రవైడూర్యాది మణిభూషణములతోడను సుందరమగు ఎఱ్ఱని మోవియందు విరాజిల్లెడు వేణునాదముతో గూడియున్నవాడై దేవేంద్రాది దేవతలచే పూజింపబడు పాదారవిందములు గలిగి మందహాసమను సుందరమధువును జిందెడు ముఖపద్మముగల ఆశ్రీకృష్ణుడు మధురకేళుచున్నాడు. ఆమధురాపురస్త్రీల భాగ్యమేమని చెప్పుదును. శుభదాయకుడగు ఆబలభద్రునిం జూడుము. ఆతడెట్టివాడంటివేని మహాయోగులభవబంధములం బరిమార్చువాడును హిమవంతునితో సమమగు ధైర్యముతో శత్రుసంహారణా భావ్యు ... శ్రీకృష్ణుని

CC-0. Nangamwadi Math Collection. Digitized by eGangotri

తోగలసి సౌఖ్యములం బొందుచున్న వాడును ఉపమరహితమగు గొప్పమత్యపు చాళ లో విహరించువాడై నారాయణ తీర్థయతి సేవితుడగు వాబలరాములుగూడ నాకృష్ణునితో నేగుచున్నాడు.

శ్లో. మధురాగమనోత్సాహం మాధవం వల్లవాంగనాః,
మంగళాన్యా చరంత్యస్తం జగుస్తస్య జయేచ్ఛయా.

తా. మధురాపురమునకుంబోవ నుత్సాహముతో నేగుచున్న శ్రీకృష్ణునిం గాంచి ఆగోకులవాసులగు గోపస్త్రీలు మంగళవాచకములతో జయధ్వనులుఁ జేయుచుండిరి.

౯. సురటీరాగము—అటతాళము.

ప. విజయగోపాల తే మంగళం జయ విశ్వంభర తే మంగళం
1. నందయశోదానందన సుందర మందస్మిత ధృతమందర
నందసునందాదివందితపాదార విందగోవిందజయమంగళం
2. చారుకదంబకతరుమూలాశ్రిత చంచలమణిమయకుండల
దారుణవైరిసంహారణపరాక్రమ దాసపోషణతేమంగళం
3. చందనచంపకతులసీకల్పక శీతలవనసంచారిణే
వాచామగోచరచరితసదానంద వాసుదేవాయతే మంగళం
4. గోపీమండలగూఢ పరాయణ గోవిందగోకులనాయక
ఆపదుద్ధారక అఖిలజనాధార తాపహరణతే మంగళం
5. వర్ధితగోబృంద వనమాలిన్ గోవర్ధనగిరిధర వామన
తీర్థీకృతశివనారాయణతీర్థ మానససారసమందిర

తా. గోపాలకృష్ణా! నీకుసర్వదిగ్విజయమును శుభమును యగుగాత. ఈవిశ్వము ను భరించియేలెడు ఓకృష్ణా! నీకుమంగళమగు గాత. నందయశోదలకు నందనుడా! చక్కని చిరునగవుతో గూడియున్న వాడా! మందరాద్రిని ధరించి సనకాది మానులచే నమస్కరింపబడిన పాదారవిందములు గలిగిన గోవిందా నీకు మంగళ మగుం గాత— సుందరములగు కదంబవృక్షముయొక్క మూలమున నివసించెడువాడా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తళతళాయమానములగు నవరత్న ఖచితమై కదలుచుండెడి కర్ణకుండలములఁ గలిగి మహాబలముచే లోకాసాధ్యముగానున్న విరోధుల నతిసూక్ష్మముగా సంహరించగలుగు పరాక్రమము గలిగి భక్తులను బోషించుచుండెడు ఓకృష్ణా! నీకు మంగళమగు గాత. మంచిగంధముచెట్లు, చంపెంగచెట్లు, తులసీవృక్షములు కల్పవృక్షములు మున్నగుచల్లనిచెట్లచే నొప్పియున్న ఉద్యానవనముల సంచరించుచు చెప్పుటకు నలవిగాని మహిమలచే నొప్పియున్న ఓవసుదేవ నందనుడా! నీకు జయమగు గాత. గోపికాస్త్రీల రహస్యములను గ్రహించినవాడవై గోవులను విందొనర్చుచు గోకులక్షేత్రమునకు నాయకుడవై సర్వజనాపదలం బాపుచు అఖిలమునకు నాధారుఁడవై సమస్త తాపములను బోగొట్టెడు శ్రీకృష్ణా! నీకుమంగళమగు గాత. సమస్తపుష్పమాలలను ధరియించి గోవులరక్షించుచు గోవర్ధనగిరిని ధరియించి గోగోపాలాది లోకమునుం గాపాడినవాడవై నారాయణ తీర్థులను మనః పద్మమధ్యేవే నివాసముగా గల కృష్ణా! నీకు మంగళమగు గాత—

శ్లో. అక్రూరో రామకృష్ణాభ్యాం మధురాభిముఖో వ్రజన్,
ఆచరన్ యామునే స్నానం సలిలే దృష్టవాన్ హరిం.

తా. ఇట్లా యక్రూరుడు శ్రీకృష్ణ బలరాములందోకొని మధురకు బోవుచుమధ్య మార్గమునం గల యమునానదినిం గాంచి ఆవొడ్డున రథము నిలిపి ఆనదిలో స్నానము సేయుచుండగా నాజలమందు నాకృష్ణుని విశ్వరూపముఁ గన్పడెను.

శ్లో. ముహు ర్ముహు స్స్యందనస్థంసలిలస్థం హృది స్థితం,
దృష్ట్వా సర్వాత్మకం కృష్ణం ప్రాహ చేదం సతత్త్వవిత్.

తా. అంత నాయక్రూరుడు మాటిమాటికి రథమందునను జలమందునను యెటు జూచిననటే ఆశ్రీకృష్ణరూపమునుం గాంచుచు ఈకృష్ణభగవానులు సర్వజగన్మయుడని ఆదివరకే దనకు తెలిసియున్నందున నిట్లు వినుతింపం దొడంగెను.

౧౦. తోడీరాగము— ఆదితాళము.

ప. జానే భువనసృష్టి చాతురీధురీణం
గోనికేతనం విజయ గోపాల మఖిలచరణం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. సకలహృదయకమల సవితృకోటిప్రకాశం
సలిలాదిభావమధ్య సంగమపూరితాశం
ప్రకటమేవఫణీంద్ర ప్రచురశయనదేశం
ప్రత్యగభిన్న మఖిల పరమానందనివేశం

2. నిగమగమసారసనిచయ నిత్యవిదితభావం
సుగుణమణిసమూహ సూత్రసత్స్వభావం
అఖిలజగదంతరాత్మాన మమితవిభవం
ఖగమృగసురనరాది ఘననామరూప మభవం

3. నందితవ్రజజనా నందఘనభాగధేయం
కందర్పశతకోటి కలితకాంతి కాయం
నందితయోగినిచయం నారదాదిగేయం
బృందావనవిహారం బద్ధమాయారవలయం

4. అవనిమండలతిలక మచ్యుతమఖిలజనకం
నవనవనీతరసికం నమదభయదాయం
భవభయనివారకం భవ్యముక్తినాయకం
శివనారాయణతీర్థ సిద్ధానందదాయకం

తా. ఓశ్రీకృష్ణా! నీయందు సర్వజగములు బుట్టించితివనియును లీలామానస్సువై యాగోకులమున గోవులం గాపాడుచు నుంటివనియు నీవే అఖిలజగత్తులకు రక్షకుఁడవనియును నాకు దెలియును. సకలజీవకోట్ల హృదయపద్మములయందు కోటిసూర్యప్రకాశముగా వెల్గుచు ఉదకము మొదలగు పంచభూతములయందుండి ప్రపంచమైయున్నవాడనియును పన్నగరాట్టు నీకు పాన్పైయున్నాడనియును జీవునికి వేరుగకయుండియు జీవగుణముల నంటక ప్రకాశించువాడవు నీవేయని యెరుంగుదును. వేదములయొక్కయు మంత్రములయొక్కయు అర్థము నీవయై సద్గుణములను మహారత్నములంగూర్చిన సూత్రమవై అఖిలజగత్తులకు నంతరాత్మవై మితములేని భోగములుంగలవాడవై నీవు పుట్టుచావులు లేనివాడవయి పక్షులు పన్నగములు మృగములు నర సుర కిన్నరాది సర్వరూపములు నామములు నీవయై జననమరణరూపములం జూపుచున్నావు. నారదాది మహామునులచే గీర్తింపంబడుచు వారల నానందింపజేయుచుండెడి పరమాత్మా! ఇప్పుడు [illegible] గాయండవై యా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

బృందావనమందు గోపస్త్రీలచే గొనియాడబడుచు వారలకు మహదానందము నొసంగు చు నెమలి పింఛములచే నలంకరింపఁబడియున్నావు. ఈభూలోకమునకు నలంకారమవై నాశములేక సర్వజగత్తులకు తండ్రివై పోషింపుచు క్రొత్తవెన్నను భక్షించుటలో ప్రీతి గల్గి భక్తజనుల కభయ మొసంగుచు సంసారబంధముల నడంచుచు మోక్షము నొసంగు చున్నావు. ఇదియునుం గాక నారాయణ తీర్థులవారికిప్పుడు స్థిరమయిన ఆనందము నొసంగుచున్నావు.

శ్లో. దృష్ట్వాఽథ మధురాం రామం నగరీం సురనాగరీం,
ఆహ చేదం మహోత్సాహో మాధవో మధురం వచః.

తా. అంత నామధురాపురమునుఁగాంచి ఆపట్టణశృంగారమునకు శ్రీకృష్ణు డాశ్చర్యముతో నీపురము స్వర్గమునుం బోలియున్నదని ఆనందముతో బలరామునిం గాంచి ఆపురమును వర్ణించుచు మధురవాక్యములతో నిట్లనియెను.

మధురాపురీ వర్ణనము.

౧౧ సౌరాష్ట్రరాగము - చాపుతాళము.

ప. రామ మధురా నగరీరమ్యా హేమగోపురప్రాకారకలితా
అ. రామ రమణీయకాభిరామ రత్నకోటీరసంభారా
1. సౌధచంద్రశాలాజాల సోమరవిలీలాలోలా
మాధురీభాగ్యా మారఖేలా మహనీయభూతివిశాలా
2. నవనవమణిశ్రేణీ నాకరమణీమనోహారిణీ
అవనీసురభారిణీ అమరపరివారిణీ
3. కాళిందీ హేళినందనీ కల్లోలాలోలపద్మినీ
మిళితహంసమాలినీ మీనాంక రాజరాజధానీ
4. అబ్జయోనికృత్యాతీతా అఖిలసంపదోపేతా
లబ్ధవిద్యావాదాధ్యుషితా లక్షితలక్షణసహితా
5. మాధవసుగీతమిదం మహితబలరామామోదం
బాధితసంసారఖేదం భవ్యనారాయణతీర్థసుఖదం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఓబలరామా! ఈమధురాపుర రమణీయమును జూడుము. ఇది బంగారు గోపురప్రాకారాదులచేనొప్పి లక్ష్మీనివాసమై మనోహరమైనఱ్పుచున్నది. రత్నకిరీటమునుం ధరించియున్న బలరామా! చూడుము. ఇందుంగల సౌధములపైని చంద్రసూర్యులు విశ్రమించుకొనుచుండుటచే చంద్రశాలలనియును సూర్యశాలలనియును నామములు గల్గియున్నవి (చంద్రసూర్యమండలములవరకు నున్నతములై యున్నవనుట) ఈమధురాపురవాసుల భాగ్యమువలన మన్మథాకారుండవును మహదయిశ్వర్యవంతుడవగు నీవిచ్చట విహరించుటకూడఁ గల్గినది. ఇదియునుం గాక నీపురము మహారత్నముల తోరణములచే నలంకరింపబడి స్వర్గకాంతల (దేవతాస్త్రీలు) కుంగూడ మనోహరమొసంగుచున్నది. యిచ్చటం గల బ్రహ్మజ్ఞానులగు బ్రాహ్మణులు దేవసముదాయమునం దగియుండిరి. సూర్యపుత్రియగు కాళిందీనది తనకెరటములచే పద్మాదిపుష్పజాలమునుం గదలించుచు అందుగల హంసలు మున్నగు పక్షులను మాలికలం జేయుచుండుటచే జూపరకు మన్మథరాజ్యమాయనునట్లున్నది. ఈపురమునుం జూడగా బ్రహ్మసృష్టికి మించియున్నది. ఏమనిన సర్వసంపదలచేతను సమస్తవిద్యలచేతను సర్వభోగములచేతను సకలలక్షణములచేతను నిండియున్నందున (ఏపురమును ఒకగుణముండెనేని మరియొక గుణము శూన్యమైయుండునను అభిప్రాయము) ఇట్లు తన యన్నకు సంతోషమొప్పునట్లును సర్వజన సంతాపములడంగునట్లును నారాయణ తీర్థులకు సౌఖ్యమొదవునట్లును శ్రీకృష్ణుడు మధురను వర్ణించెను.

శ్లో. ఉపవనవనజేషు హంసమాలాః
మునిరివ మానసనిస్పృహాస్తు యస్యాః,
నిరవధిసుఖమాత్రలగ్నచిత్తాః
కథ మపి బాహ్య మనుస్మరంతి నైవ.

తా. ఈమధురానగరమందుగల ఉపవనములయందుండు [ఉద్యానవనములు]రాజహంసలు మహామునులుగదా! తమమనోనిలయుడగు పరమాత్మ దరిశనముచే మనోహరము లెట్లు మరచియుందురో అట్లనే తమకు నివాసమగు మానససరోవరములను మరచి యిచ్చటనే ఆనందముతో నీవనసరస్సులయందుండి సర్వసౌఖ్యములం బొందుచున్నవి.

శ్లో. అవతీర్ణో రథాత్తూర్ణ మక్రూరాధిష్ఠితాత్ప్రభుః,
మధురారాజమార్గేణ పద్భ్యామేవ శనై ర్యయౌ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఈప్రకార మామధురానగర సుందరము నవలోకించుచు బోవబోవ నాపుర రాజమార్గమున నాకృష్ణబలరాము లిద్దఱును రథము డిగ్గి పాదచారులై ఆపురవైభవము నం దిలకించుచు నెమ్మదిగా బోవుచుండిరి.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం - శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం కృష్ణమధురాప్రవేశవర్ణనంనామ నవమతరఙ్గః.

ఇది నవమతరఙ్గము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దశమతరఙ్గము.

— కథాసంగ్రహము. —

శ్లో. శ్రీకృష్ణచరితం కంసవధాఖ్య మభినీయతే,
కంసస్యాగమనం పూర్వం దేవకీవసుదేవయోః
మధురానగరీవీథ్యాం రజకాదే ర్వినిగ్రహః
కుబ్జాద్యనుగ్రహాశ్చాథ మల్లమాతంగమర్దనమ్
కంసాసురవధ శ్చాథ పిత్రో ర్దర్శనః మాదరాత్,
సంగ్రహోఽయం చరిత్రేఽస్మిన్ కథితః సావధానతః.

ఈపదియవతరంగమందు కంసవధ వృత్తాంతము జెప్పబడెను— కంసుడు తన సభలో ప్రవేశించుటయు దేవకీవసుదేవులు బద్ధాలయమందుండి శ్రీకృష్ణునికై విచారించుటయు రాజమార్గమున నడచుచు రజకుడు మొదలగు శత్రువులను శ్రీకృష్ణుడు సంహరించుటయు దాసి యగు కుబ్జ మున్నగు వారి ననుగ్రహించుటయు కువలయాపీడమను మదగజమును చాణూరాది మల్లులను బరిమార్చుటయు కంససంహారము మాపిత్రుదరినశము అను కథలు యిందుగలవు.

౧. తౌఖలురామకృష్ణౌ—స్ఫుటతరనీలపీతసుందరపరిధానౌ-మధ్యభాగసమభివ్యక్తసరస్వతీవిలసితసితాసితసరిద్వరసంయోగ సముల్లసితవిచిత్ర కాంతితిరస్కరణప్రవీణౌ-సత్పథపథికపరిశ్రాంతివిరామరమణీయమునివరమనోహంసశ్రేణీసమాశ్రయకరచరణవదనయననాభిసరసీరుహసంపత్సరిద్వరకాంతి కాయౌ-తుఙ్గప్రాసాదశృంగసంగతచంద్ర కాంతమణిగణ శశాంక సంయోగసముద్గళితలలితతరామృతసంసిక్త రమణీయసై కతమధురారాజమార్గగామినౌ విచిత్రవనమాలినౌ-మానినీజనమోహనౌ—సరళమురళీగీతసుధాసముద్భూతపులకిన్న రాధివరవ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నితామనోమయరాజహంసగణౌ-సత్యకామాదిగుణౌ-సకల
లోకసంరక్షణప్రవీణౌ-మధురాపురీనివాసిభాగ్యపరిపాకవిశే
షలక్షణౌ-సురనగరీనాగరీగురుతరగీతసుధాసమారాధనానం
దితౌ-దుర్మదమదవిభఞ్జతుఙ్గధైర్యవీర్యగాంభీర్యభావౌ పరి
వృతగోపకుమారభావౌ-మహానుభావౌ-దృష్ట్వా ముహు
ర్ముహుః సంతుష్టాస్తత్ర జనా బభూవుః.

తా. ఆరామకృష్ణులు తాము ధరించిన నీలపీతవర్ణములుగల వస్త్రములచే సరస్వతీనది మధ్యను గలియ గంగాయమునలు నొకదానిలో నొకటి సంగమించునట్లు తెలుపునలుపులుంగల బలరామకృష్ణు లిద్దరునుం గలిసి ఆమధురాపురమార్గమున మెల్లమెల్లగానడచుచుండి వారివింతరూప కాంతులను వెల్లడించుచుండిరి. సత్పథవర్తులు (అనగా సత్పథము ఆకాశమార్గమనియును, యోగ్యమార్గమనియును భావము)ఆకాశపథవర్తులగు రాజహంస లెల్లు మానస్సరోవర పద్మముల నాశ్రయించి అందు మకరందపానముచే ఆనందించుచున్నవో! అట్లే, యోగ్యమార్గవర్తులగు మునివరు లీగంగాయమునలం బోలియున్న బలరామకృష్ణుల పాదహస్త ముఖనాభినేత్రకమలముల యందుంగల గుణమధారసముసుంగ్రోలి ఆనందించుచుం గాంచుచుండ ఎత్తగు మేడల యందున్న చంద్రకాంత శిలలు చంద్రకిరణ ప్రసరణవలనం గరగి స్రవించిపారిన అమృతరసముచే దడియబడిన ఇసుకతిన్నెలతో గూడిన రాజమార్గములయందు చిత్రవిచిత్రములగు పుష్పమాలలం ధరించి మహిళాజనమునకు మనోహరమగునటుల నడచుచు మోహనీయమగు వేణుగాన మొనర్చుటలో దేవకిన్నరాది స్త్రీలకు మనస్సులు ప్పొంగునటులం జేయుటలో రాజహంసలైనవారును (మందగమనముచే రాజహంసలని చెప్పబడుచుండిరి) సత్యము తప్పక కోరికల నొసంగువారును సర్వలోకముల రక్షించెడు ప్రజ్ఞగలవారును మధురాపురముయొక్క పుణ్యఫలములో యను లక్షణములుం గలిగి స్వర్గలోకవాసులచే గొప్పగుగానరూపమైన వినుతులంది ఆనందించువారును గొప్పధైర్యము బలము గంభీరముం గలిగి మదయుతులగు దుర్మార్గుల సంహరించువారును యెల్లప్పుడును గోపాలురచే పరివేష్టింపబడ్డవారును గొప్పమహిమంగలవారును అగు ఆబలరామకృష్ణుల నాపురవానులు పలుమారుంజూచుచుమహదానందమగ్నులై యున్నారు.

శ్లో. అయాంతం రాజమార్గేణ మధురాపురయోషితః,
ఆశ్చర్యరూపసంపన్నం మాత్సర్యం సబలం జగుః.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఆమధురాపుర రాజమార్గమందు బలరామునింగూడి శ్రీకృష్ణుడు వచ్చుచుండ నాపార్శ్వభాగములం గల మేడలపైనిలిచియున్న ఆపురకాంతలా శ్రీకృష్ణునిట్లు గానమొనర్చుచుండిరి.

౧. యదుకులకాంభోజీ (ఆనందభైరవీ) రాగముఆదితాళము.

ప. నందనందనం నిజభక్త చందన మాకలయ
1. నందాదిమునీంద్రభావ్యా నంద మౌళి కలయ
2. సుందరాననచంద్ర శ్రీ మందిర మాకలయ
3. శృంగారరసప్రవాహ శ్రీనిధి మాకలయ
4. భ్రూభంగకటాక్షలక్ష్య భూరికరుణ మాకలయ
5. సర్వలావణ్యతటినీ సాగర మాకలయ
6. కలభసుందరగమన కలితలలిత మాకలయ
7. పరిజనరక్షణబద్ధ పరికర మాకలయ
8. విజయగోపాల మతుల విఖ్యాత మాకలయ
9. బలభద్రభద్రదబాహు బంధ మి హాకలయ
10. మధురామానినీజన మనసిజమాకలయ
11. శివనారాయణతీర్థసేవ్య దివ్యపద మాకలయ

తా. ఆనందనందనుడగు భక్తకల్పకమునుం జూడుము. నందాది మునివరుల కానందము నొసంగెడి పరమేశ్వరుం డీతడే జూడు చెలీ! లక్ష్మీలోలుడగు ఆదినారాయణుడీతడే. చంద్రబింబమునంటి ఈతని ముఖమునుం జూడుము. శృంగారరస మీతనియందు ప్రవహింపుచున్న శ్రీమంతునిం జూడుము. కనుబొమల నొంచి తనకరుణ వెల్లి విరియంజేయుచుం జూచుచున్న ఆతని దృష్టులం జూడుము. సుందరములను నదులకు సాగరమైన ఆసుందరునిం జూడుము. మదపుటేనుగువలె నడకగల ఆప్రభువును జూడుము. తనను సేవించెడువారల రక్షింప కంకణముగట్టిన వానింజూడుము. సర్వ దిగ్విజయమునొంది కీర్తిచే మించియున్న యీగోపాలునిం జూడుము. బలభద్రునికి హస్తమునుం బట్టియున్న ఆశుభకరునిం జూడుము. మధురాపురస్త్రీలకు మన్మథుడైన వానినిం జూడుము. నారాయణ తీర్థులచే సేవింపబడుచున్న పాదములుంగల వానినిం జూడుము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. హారంతం రాజవస్త్రాణి చరంతంచారుదర్శనం.
నిరంతరపరానందసరసం కల యాళి తం.

తా. ఓసఖీ! అటుజూడుము. కంసమహారాజ వస్త్రములలో మంచివస్త్రము లదాను ధరించి విహరించుచున్న అసుందరాంగుడగు శ్రీకృష్ణునిం జూడుము. ఆతని యందు పరమానందరసము ప్రవహించుచున్నది. [ఇచ్చట రజకుని బరిమార్చి వాని యొద్దంగల రాజవస్త్రములం ధరియించి పుష్పమాలాకారుని గృహమునకువచ్చి ఆతనిచే పుష్పమాలలంగొని ఆతని కభయమొసంగి సుందరాకారముతో రాజమార్గంబునవచ్చు చున్నాడనుట.)

శ్రీకృష్ణుడు కుబ్జ ననుగ్రహించుట.

అథ రజకనిగ్రహో వస్త్రాపహారశ్చ మాలాకారానుగ్రహః. కుబ్జాగమనమ్—

౨. నాదనామక్రియారాగము-ఆదితాళము.

కుబ్జా సమాయాతి గోవిందచిత్తా అబ్జయోనిచాతుర్యసర్వస్వభూతా
ఉజ్జ్వలవిచిత్రభూషణోజ్జ్వల కజ్జలనేత్రశోభితా
కస్తూరిఫాలాకరధృత కస్తూరిచందనాది సంభారా

తా. అచ్చట నొకచో పరమేష్ఠి నిర్మాణకౌశలం బంతయు నిక్కడనేయున్న దనునటుల మహాసుందరాంగియై సమస్తరత్నమయాలంకారములును కస్తూరీ తిలకమును మదనుని బాణములకు పదనుబెట్టినా యనునటుల కన్నులకాటుకయును ధరియించి కొని కంసునికై చందనతాంబూలాదులం జేకొని కుబ్జయను దాసి రాజమార్గముగా శ్రీకృష్ణ మహిమాభివర్ణనమొనర్చుచు వచ్చుచుండి శ్రీకృష్ణాదుల కెదురయ్యెను.

శ్లో. క్వాపి కుబ్జాంసునేత్రాబ్జామబ్జనాభో విలోక్య తాం,
ప్రాతిలోమ్యగిరాం సారైః ప్రహసన్నిదమాహసః.

తా. కమల సన్నిభములగు విశాలనేత్రములుగల ఆకుబ్జను దూరమునుండియే గాంచి శ్రీకృష్ణుడు నవ్వుచు ఆశ్చర్యయుక్తములగు మాటల నిట్లనియె.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

3. పంతువరాళీరాగము - అటతాళము

ప. కామమోహిని కథయ కేన్ను నామ తే పదం

అ. కోమళాధరకరపాదపల్లవ కుముదబంధువదనకుంతలజాలే

1. తన్వఙ్గితావకతనురియామార్జవ
మతివహతిసుతరామానన్దకారిణి
అన్వహమభినవ యౌవనఘనవస
మాచరసిభువన జనమనోహారిణి

2. చన్దనమృగనాభిచంపకాదికుసుమ
గన్ధసుగన్ధిత గగనదిఙ్మండలే
కందర్పరథిరథకల్పితశుభగాత్రి
కలహంసభాషిణికల్యాణశీలే

3. తవరూపమన్వర్థనామవిదితమిహ
భువి పౌరజానపదైరపి విపులం
శివనారాయణతీర్థశివగీతమిదమిహ
భవభయభంజన మభయద మతులం

తా. ఓకాంతా! నీచక్కదనముచే మన్మథునైనను మోహింపజేయుచున్నావే నీపేరేమిటియో దెల్పుము. లేతలగు చిగుళ్ళవలె నెఱ్ఱనైన హస్తపాద అధరములుం గలిగి చంద్రునిం బోలిన ముఖముతోను దీర్ఘములగు నీలకుంతలములతోను విరాజిల్లు చున్న నీవెవ్వరో తెలియఁజేయుము. నీశరీరము బహుసుకుమారమై సుందరముగా నున్నది. ఓకాంతా నీరూపము సర్వజనమోహనీయమైన పూర్ణయౌవనముగలిగి నిన్ను జూచువారికి నూతనభావము పొసగించుచున్నది. మంచిగంధము కస్తూరీ మొదలగు సుగంధము లలందుకొని చంపెంగ మొదలగు పుష్పమాలలం ధరించియుండుటచే నీసు గంధము ఆకాశము వరకు వ్యాప్తమై దిక్కులం బిక్కటిల్లియుండుటచే మన్మథరథ మాయని చూచువారికిం దోచుచుంటివి. నీస్వరూపము నేపురవాసియైనను నిన్నెఱుం గని వారికైనను నీపేరు స్పష్టముగా దెలయబరచును. (అనగా ఆకుబ్జ యెంతచక్కనిదై నను పొట్టిగను మూడువంకరలుగల దేహముగలదై యున్నది. అందుచే దీని లోపము)

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యనియునం బిలుచుచుండురు) ఇట్టిశ్రీకృష్ణ సంభాషణము శ్రీరామతీర్థయతి రచియించెను.

శ్లో. హసంతం వదంతం సమీపే వసంతం
మహుస్సంస్మరంతం తపః ప్రాక్తనం తత్,
పరప్రేమభక్త్యా ప్రభుం ప్రార్థయంతీ
స్వయం ప్రాహ చేదం వచ స్సాధు కుబ్జా.

తా. చిరునవ్వు నవ్వుచు ఆశ్రీకృష్ణుని పొగడుచు దగ్గరవచ్చి మరల మరల స్మరించుచున్న కుబ్జయొక్క తపఃఫల మెట్టిదియో ఆయనంతశక్తు నవలోకించి మ్రొక్కులిడుచు నాయందు పూర్ణానుగ్రహము నుంచుమని ప్రార్థనపూర్వకముగా నా కుబ్జయిట్లనియె.

సౌరాష్ట్రరాగము - ఆటతాళము.

ప. ఏహి ఏహి విజయగోపాలబాల
పాహిహ మాం పాలయ లోకపాల
1. భువనసున్దర చారువదనాబ్జ భూరికృపాలయభూమాభిధాన
సవితృమండలకోటిభాస సంసృతిదృఢపాశబంధవిదళన
2. గోపరమణీజారరమణ గోవిందగుణమణిగణవరాభరణ
పాపాసురబృందనిర్వారణ పరమపావనచరిత పాతకహరణ
3. గంధమాల్యాది గృహాణ గళితభవ ఫణీంద్రగరుడవిహారణ
సున్దరమమదేహిసురత మిహసుఖయమామిహ దేవమమభవశరణం
4. కలితకస్తూరికాతిలక కరధృతమురళికలనాదరసిక
బలజితసురవైరినివహ బద్ధమాయూర పింఛవనజాభనయన
5. పరిపూర్ణానందసముద్ర పాపమహాటవీపావకరౌద్ర
పరిజనకృతబహుభద్ర వరనారాయణతీర్థధృతబోధముద్ర

తా. ఓవిజయగోపాలా! నీకు పలుమారు వందనములు జేయుచున్న నన్నులో పాలించువాడవీవే గావున రక్షింపుము. భువనములను మోహింపజేసెడు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

చక్కనిముఖముగలవాఁడా! గొప్పదయకు సముద్రుఁడవై భూమనామమునొప్పి కోటి సూర్యప్రకాశముచే కర్మపాశములం దొలంగించువాఁడా! గోపస్త్రీలకు జారుఁడైన వాఁడా! గోవులకు వినోదొంనర్చువాఁడా! సుగుణములనియెడి మణిమాలలే ఆభరణము లుగా గలవాఁడా! పాపాత్ములగు రాక్షసగణమునుం బరిమార్చి లోకములను పావన మొనర్చు పాపహరణా! ఇప్పుడు నేనిచ్చెడు శ్రీగంధము కస్తూరీ మొదలగు సుగంధ ములును మందారపారిజాతాది పుష్పమాలలను ధరియించి పాపబంధములను పన్నగము లకు గరుత్మంతుడవై వినహారించుచు నీసురతముచే నాసుందరదేహాదులకుసుఖమొసంగి నన్నానంద పరచుము. నీచక్కనగు ముఖచంద్రునియందు కస్తూరీతిలకమునుం ధరించి చేతియందుంగల మురళీనాదసుధారసము నెదజల్లుచు మహాబలముచే రాక్షసు లను సంహరించి నెమలిపించముచే ప్రకాశించుచు పద్మములవలె విశాలనేత్రములతో విరాజిల్లెడువాఁడా! ఆనందరసముచే పూరింపబడి సముద్రోపమానుఁడగువాఁడా! పాపములను అరణ్యమునకు నగ్నిహోతృడైనవాఁడా! నీభక్తులకు శుభకరుఁడా! నారా యణ తీర్థయతికి స్వానుభవముగువాఁడా!

శ్లో. సర్వాంగసౌన్దర్య సుధాపగాయా
మపారసంసారవిశోధికాయాం,
కంసద్విషస్తస్య సుఖం చరంతీ
కుబ్జామనోవృత్తి రతన్నివృత్తా.

తా. ఆశ్రీకృష్ణునియొక్క సర్వాంగములవలన జారుచున్న అమృతముచే నాకుబ్జ తనదేహమందావరించియున్న సంసారసంబంధమగు కళంకమునుం గడిగివైచి మరల మరల నామృతాంబుధి నోలలాడించుచు తనమనస్సు ఆప్రవాహమునుండి వెనుకంజవేయ నేరకుండెను.

శ్లో. ఆకర్ణ్య కుబ్జావచన మాశ్చర్యం తామనిందితాం,
అకరో త్కరసంస్పర్శా దమరీం సుందరీం హరిః.

తా. అంతనాకుబ్జవాక్యముల కాశ్చర్యమంది ఆమె సుగుణములకును భక్తికిని సంతసించి ఆమెశిరమున తనహస్తము స్పర్శింప నది దివ్యాంగనయై నిలిచెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. రిరంసయా తేన సాకం కుబ్జా సా కామమోహితా,
పీతాంబరధరం శ్యామం మధురం ప్రాహ మాధవం.

తా. ఆకాంత దేవకాంతయై మన్మథశరపీడితయై అపీతాంబరధరుడగు నీలవర్ణుడైన శ్రీకృష్ణునితో మధురవాక్యముల నిట్లనియెను.

౫. కాపీ (భైరవీ) రాగము—అటతాళము.

ప. మాధవమేరతిం దేహి-నాథనాథమాధవ మే రతిం దేహి
అ. మధు రాధరబింబ ధన్యేయం మానసీయా త్వయా నూనం

1. దీనజనదయాఘన దేవకీవరనందన
మానినీమానభంజన మదనమదన
మునిమనోనికేతన మోహతిమిరనిధన
కనకమయపరిధాన కలితనిఖిలభువన
2. నత్యజామి చేలాంచలం నాథ తవ సురతిమూలం
అతినీలఘనసుందరం ఆనందలీలం
సత్య మాశాస్మి గోపాలం సత్యకామాదిగుణజాలం
భృత్యవర్గపరిపాలం బలభద్రానుజం బాలం
3. తరణికోటికిరణ తామసగుణనిర్వారణ
తారకముక్తాభరణ దాసపోషణ
దూరితదుర్జనగణ దోషరహితచరణ
వరనారాయణతీర్థ వర్ణితనిజచరణ

తా. నాథులగు త్రిభువనులకెల్లను త్రిభువనపతులక్ష్మీనాథా! నిన్ను, నర్థించుచున్న రతిని నాకొసంగుము. నీమధురమగునధరామృతమునొసంగినన్ను కృతకృత్యం జేయుము. దీనులరక్షించుటయందుగొప్పవాడవై దేవకీదేవి గర్భమందు పుత్రుడవై జనించితివి. గోపస్త్రీలుమొదలగుకాంతాజనులయొక్క మానభంజనము నేయుటలో మన్మథునికిమన్మథునివంటివాడవై మునులయొక్క మనస్సులయందుండి మోహములను చీకటులకు సూర్యుడైన వాడ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వును బంగారువస్త్రము గలిగి సమస్తభువనములతో గూడియున్నవాడవైన ఓకృష్ణా! నీవస్త్రముయొక్క చెంగును విడువను. ఓప్రాణేశ్వరా! నీయొక్కసురతమును దయ చేయుము. నీలమేఘమువంటి సౌందర్యముగల ఓకృష్ణా! నీఆనందము ననుసరించి లీలలుజూపుటకై బలరామానుజుండవై జనించితివి. ఇదిగో నేను బాసజేసి చెప్పు చున్నాను. నీవుసురసుఖ మొసంగుపరకు యీచేలాంచలము విడువను. కోటిసూ ర్యులతో సమమగు ప్రకాశము గలిగి తామసాది దుర్గుణములను సంహరించి నక్షత్రము లవంటి ముత్యములతో గూడిన అలంకారములు గలవాఁడా! దాసుల రక్షించుచు దుర్మార్గుల బరిమార్చువాఁడా! పాపరహితములు పాదములు గలిగి అట్టిపాదములను నారాయణ తీర్థులకు పర్శింపుట కొసంగినవాఁడా!

శ్రీకృష్ణుడు కువలయాపీడాదుల వధించుట.

శ్లో. ప్రార్థిత స్తనయా కృష్ణ స్తాం సమాధాయ సత్వరం,
బలాత్కువలయాపీడం కుంజరం నిజఘాన సః.

తా. ఈరీతినింగొనియాడెడు కుబ్జమనోరథముం దీర్చి వెలుపలికివచ్చి కంసుని చే తనను వధింపుమని పంపఁబడిన కువలయాపీడమను గొప్పబలముగల యేనుగును అతి సూక్ష్మముగా వధించెను.

శ్లో. హత్వా ముష్టికచాణూరౌ ధనుర్భంగం విధాయ చ,
సాగ్రజో మాతులసభాం ప్రవిష్టో గీయతేఽమరైః

తా. ఇట్లు అమదగజమును సంహరించిన తోడనే కంసునిపంపున తనపైకరు దెంచిన చాణూరముష్టికులను యిద్దఱు మల్లుల వధించి దేవతలు పుష్పవృష్టితమపై గురి పించుచుండగా బలరామ సహితముగా మేనమామయగు కంసుని సభకుంబోయెను. అంత దేవతలందఱు నాశ్రీకృష్ణు నిట్లు కొనియాడుచుం గాన మొనర్చిరి.

దేవతలు కంససభం జేరిన శ్రీకృష్ణు నుతించుట.

గ. శంకరాభరణరాగము - ఆటతాళము.

ప. అవలోకయత శ్రీగోవిందం భోభోభూమావవలోకయత
అ. నవజలధరశ్యామం నందితబలరామం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

1. భువనసుందరాకారం భూరికరుణాకరం
అవనీభారసు రారివిదారం
నవముక్తామణిహారం నానావిధవిహారం
ధ్రువపదవిధాతారం దూరితసంసారభారం

2. మల్లచాణూరమథనం మత్తమాతంగనిధనం
ఫుల్లపంకజదళ సన్నిభనయనం
వల్లవాంగనామదనం వాసుదేవాభిధానం
కల్లోలమాలిశయనం కంసేభకేసరిణాం

3. ఏకాంతదైవతం యాదవాబ్ధిసముదితం
శ్రీకాకుళనగరీ శ్రీభూమిసహితం
నాకవల్లభగీతం నారాయణతీర్థరచితం
వికటమోహరహితం విజయగోపాలమసితం

తా. ఓదేవతలారా ! ఆలోవింపుని జూడుడు. వైకుంఠధాముడయ్యును మా
నుషసిరియై భూలోకమందు విహరించుచున్నాడు. భువనైక సుందరుఁడై అఖండ
...కరుణచే సముద్రిమైయున్నాడు. భూమికి భారమైన రాక్షసుల నెల్లరను సంహ
రించు కొ...త్తముత్యపుసరులచే బ్రకాశించువాడై ఇష్టముగునెల్ల సంచరించుచు తమ
...ని ధృవమండలము నతిక్రమింపజేసి సంసారభరము పోగొట్టినవాడైయున్నాడు.
చాణూరాది మల్లులఁగొట్టి మదగజమగు కువలయాపీడమును సంహరించి వికసించియు
న్నతామరపద్మములవంటి విశాలనయనములు గలిగి గోపస్త్రీలకు మన్మథుండై వాసు
దేవుఁడను పేరు నొంది పాలసముద్రశయనుడైన యీగోపాలుడిప్పుడీ కంసుడను మద
గజమునకు సింహమోయన నీకంససభకువచ్చియున్నాడు. ఈశ్రీకృష్ణుడు యదువం
శమను సముద్రమునకు చంద్రుడనం జనియించి యాదవులనెల్లను సంతసింపజేయుచు
...న పరమదైవమితడే గదా శ్రీకాకుళమను పురముతో గలసియున్న శ్రీదేవిభూదేవి
...డైన వాడీతడేయని దేవేంద్రుడు కీర్తించుచున్నాడని నారాయణతీర్థుల మోహ
...డైన యింద్రనీలసమానదేహముగల శ్రీకృష్ణలీల నిట్లు రచియించెను.

శ్లో. అవరుహ్యాసనాద్వీరః కంసో రంగగతః ఖలః,
యుద్ధాయ సహ కృష్ణేన స్మరన్ ప్రాగ్దేవభాషితం,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఆకంసుడు ముందు ఆకాశవాణిచెప్పినవాక్యములు స్ఫురణకువచ్చియు ఈశ్రీకృష్ణుఁడే తనకు మృత్యువని యెరింగియు రాచవీరుడగుటంజేసి వెనుకంజవేయక శ్రీకృష్ణునిం జూచుటతోడనే సింహాసనము డిగ్గి యుద్ధరంగమునకు నాయుధపాణియై యరుదెంచెను.

కంసవధ.

శ్లో. హతః కంసారిణా కంసః సంసారభయహారిణా,
శౌరిణా హరిణా యుద్ధే జగుస్తం సురభూసురాః.

తా. ఇట్లా కంసుడు సంసారాది భయములందొలఁగించెడు శ్రీకృష్ణునిపైకి వచ్చి యుద్ధముసేయుటలో నాకంసుఁడు శ్రీకృష్ణునిచే నొకతృటిలోహతుడయ్యెను. అంత దేవతలు మునులు శ్రీకృష్ణునిగూర్చి అనేకవిధముల నానందగానమొనర్చిరి.

౭. సురటీ(భూపాళ) రాగము—అటతాళము.

ప. పాహిపాహిమాం పరమకృపాళో
దేహిమేత్వయి దేవసుభక్తిం

1. అసురసంహార శ్రీవిజయగోపాల
అమరసంరక్షణ విజయగోపాల
వసుదేవతనయ శ్రీవిజయగోపాల
వాసవాదినుత విజయగోపాల
2. సంగీతలోల శ్రీవిజయగోపాల
సద్గుణశీల శ్రీవిజయగోపాల
శృంగారరసపూర విజయగోపాల
శ్రితజనపాల శ్రీవిజయగోపాల
3. ధీరగుణాధార విజయగోపాల
ధేనుకాదిహరణ విజయగోపాల

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నారదమునిగేయ విజయగోపాల
నారాయణతీర్థ విజయగోపాల

తా. ఓవిజయగోపాలా! మేము నమస్కరింపు చున్నాము. మాకు నీయందు ...గను భక్తినిలుచునట్లు వరమిమ్ము. రాక్షసుల సంహరించి దేవతల రక్షించుటకు ...దేవుని పుత్రుడవై ఇంద్రాదులమగు మాచేగొనియాడఁబడుచున్నావు సామవేదా ...ములయం దానందముగలవాడా! యోగ్యగుణములయందు వ్రతముగలిగి శృంగార ...చే పూర్ణుడవై భక్తులంబాలించు చున్నవాడా! పండితులకు నాధారుడవై ...కాసురాదుల సంహరించి నారదాది మునులకు వరములొసంగి నారాయణ తీర్థుల ...చెడు విజయగోపాలా! నమస్కారము.

శ్లో. మధురాయాం హతే కంసే మాధవేన మహాత్మనా,
వవృషుః పారిజాతాది పుష్పాణ్యాకాశత స్సురాః.

తా. మధురాపట్టణమందు కంసుడు శ్రీకృష్ణునిచే వధింపఁబడుటతోడనే పర ...నందముతో ఆకసమునుండి దేవతలు పారిజాతాది దివ్యపుష్పములను వర్షముఁ ...పించిరి.

శ్లో. అనంతకల్యాణగుణాభిరామౌ
దురన్తసంసారతమోవిరామౌ
నిరంతరం సంస్మరతోః స్వపిత్రో
రథాంతికం సమ్యగవాప్తవంతౌ.

తా. కంసవధానంతరం తమకై భగవత్స్మరణ జేయుచున్న తల్లిదండ్రులకు దేవకీ ...దేవులకడకు అనంతకల్యాణులును సంసారతాపత్రయములడంచెడు బలరామకృష్ణు ...సమీపం బోయిరి.

శ్లో. పరిష్వజ్యాంకమారోప్య మూర్ధ్న్యుపాఘ్రాయ సాదరం
దేవకీవసుదేవౌ తావాశిషం చక్రతు ర్ముదా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. అట్లు తనవద్ద కరుదెంచిన కుమాళ్ళగు బలరామకృష్ణుల నా దేవకీ వసుదేవులు గాఢాలింగన మొనర్చి తొడలపై గూర్చోబెట్టుకొని శిరస్సులు ముద్దుబెట్టుకొని మహాదరముతో దీవించిరి.

శ్లో. జగతీపతిపతిరపి భగవాన్ యదుపతిబంధుస్సుబంధురఖిలాత్మా,
హరి రథ మథురానగరీనరపతిమానందయన్ సతత్రాస్తే.

తా. తాను జగత్పతియై యున్నను ఆభగవంతుడగు శ్రీకృష్ణుడు యదునాథుడై సర్వజగద్బంధువౌటంజేసి మథురాపురమునకు కంసుని కుమారుడగు తనభక్తుడైన యుగ్రసేనునికి పట్నముగట్టి తానచ్చటకొన్ని దినములుండెను.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం- శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
కంసనిర్వాణంనామ దశమతరఙ్గః.

ఇది దశమతరఙ్గము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ఏకాదశతరఙ్గము.

— కథాసంగ్రహము. —

శ్లో. శ్రీకృష్ణస్య ద్వారవతీ ప్రవేశాఖ్యం చరిత్రకం,
వర్ణ్యతేఽత్ర మహాచిత్ర మేకాదశతరంగకే.
ఆదౌ గోప్య స్తుతిః కృష్ణ స్తదనంతర ముద్ధవః,
సమాధానాయ గోపీనా ముద్ధవప్రేరణం తదా.
గోపికోద్ధవసంవాదః పునః కృష్ణస్య, దర్శనం,
విద్యాభ్యాసశ్చ విధినా గురోర్వాంఛితపూరణం
జరాసంధేన సంగ్రామ స్తస్య సేనానిబర్హణం,
తతో గుహాప్రవేశశ్చ నిధనం యవనస్య చ.
ముచుకుందస్తుతిశ్చైవ కృపయా తత్ప్రసాదనం,
ద్వారకాయాం ప్రవేశశ్చ సంగ్రహోఽయం ప్రకీర్తితః.

1, 2, 3, 4, 5 శ్లో॥ లకు తాత్పర్యము—

తా. ఈయేకాదశతరంగమందు శ్రీకృష్ణుని ద్వారకాపురప్రవేశము మహాచిత్రముగా వర్ణింపఁబడియున్నది. శ్రీకృష్ణునికై గోకులమున గోపికలు విచారించుచుండుటయు శ్రీకృష్ణుడిచ్చట నాగోపికలనుగూర్చి ఉద్ధవునితో జెప్పుచు విచారించుటయు ఆగోపికల విచారము మాన్పుటకై యుద్ధవుని గోకులమునకుం బంపుటయు ఆగోపికలకును ఉద్ధవునికిని జరిగిన సంవాదమును ఆయుద్ధవుఁడు మరల శ్రీకృష్ణునికడ కరుదెంచుటయు శ్రీకృష్ణుడు అవంతికి విద్యనేర్చుటకై జనుటయు ఆవిద్యాగురుని యాప్సితము నొసంగుటయు జరాసంధుతో బోరు సంభవించుటయు. అందు నాజరాసంధుని సైన్యమంతటినిం బరిమార్చుటయు ముచుకుంద నివాసమగు గుహలోఁబ్రవేశించుటయు అందు కాలయవనునిం జంపుట. ముచకుందుని స్తోత్రము వానింగరుణించుటయు ద్వారకాపుర నిర్మాణము అందుబంధువులతోఁగూడ నివసించుట అను కథలీతరంగమందున్నవి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గోపికోద్ధవసంవాదము.

ఉద్ధవాగమనమ్—

౧. నాదనామక్రియారాగము - ఆదితాళము.

ఉత్సాహం సర్వభూతానాం ఉగ్రకంసాదినిధనం
ఉచ్చైరనుగాయంగాయం ఉద్ధవోఽయం విరాజతే

తా. సర్వభూతాదులకు సంతోషము నిచ్చెడి దుర్మార్గులకు కంసాసురాదులం బరిమార్చి లోకోపకార మొనర్చిన శ్రీకృష్ణునిం గూర్చి యుద్ధవుడు ఎల్లప్పుడును స్తోత్ర మొనర్చుచు గానము సేయుచు ండెను.

శ్లో. సమాధానాయ గోపీనాం గోవిందేన ప్రచోదితః,
ఉద్ధవో గోకులజనైః పృష్టః ప్రత్యాహ కౌశలమ్.

తా. అట్టియుద్ధవునిం జేర బిలచి శ్రీకృష్ణుండిట్లనియె, ఓయుద్ధవా! గోకులక్షేత్రవాసులగు గోపికలు నాకై మిగుల విచారించుచుందురు గనుక నీవిప్పుడు వారికడకుం బోయి నాక్షేమ సమాచారములం జెప్పి వారివిచారములుమాన్పి రమ్మని కృష్ణుడు చెప్పుటతోడనే ఆతడా గోకులమునకేగి తన్నడిగిన ప్రతివారికిని శ్రీకృష్ణ క్షేమములం జెప్పెను.

శ్లో. నందాద్యైస్తోషితస్తత్ర మాధవోక్తిం నివేద్య చ,
సంతం రహసి గోప్యస్తం ప్రాహుర్మధుపకల్పితమ్.

తా. అచ్చట నందుడు యశోద మొదలగు ముఖ్యబంధువులకెల్ల నకు వేర్వేరనా కృష్ణుఁ డెరిగించిన వాక్యములం దెల్పి ఆవూరకొన్ని దినములుండగా నొకనాడు ఆగోపికలెల్లరు నేకాంతమున నాయుద్ధవునితో తుమ్మెదను సంబోధించుచు నిట్లనిరి.

భ్రమరగీతలు.

౨. కల్యాణీ (సావేరి) రాగము - ఆటతాళము.

ప. మధుప మధుప దూతం మన్యేత్వాం మాధవీయమధునా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

అ. మధురాపురనారీ వదనాంబుజ
మకరన్ద మాకలయ మాయాహి యాహి యాహి

1. మధుప మధుపూరితం మాధురీవదనకమలం
మాధవభాస్కర మహితకరకలితం
అధునా యాదవకరుణా సుధయాసముల్లసితం
కథయ కథయ కిమిహ కామయ కలయ కామం

2. భ్రమర భ్రామ్య మకరందసంభృతేషు
పావనగోవింద పదచిహ్నితేషు
కమనీయమధురా కాంతారపాదపేషు
కిమపి మాధవవృత్తం కేన వాదరణీయ మిహ

3. అల మసితసఖ్యేన స్మితభాషణే నాలం
చల చంచలస్వభావ చంచరీక
పరికలయ మాధవం బహు ధామరగీతం
వరనారాయణతీర్థ వరదం విజయగోపాలం

తా. ఓభ్రమరమా! నిన్ను శ్రీకృష్ణుని దూతగా దలచుచుంటిమి నీవిచ్చటికి రాబనిలేదు. నీవుమధురాపురకాంతల ముఖకమలమకరందము పానమొనర్పంబొమ్ము. నీదూత్యము మాకక్కరలేదు. వారికడనే నీదూత్యమొనర్పుము. ఆమధురాపురస్త్రీల యొక్క ముఖకమలములెప్పుడును మధుపూరితములుగానే యుండును (రాక్షసపాలితమగు పురమగుటచే నందుంగల వారందరు నెల్లప్పుడు సురాపానమత్తులై యుందురనుట) గావున నోభ్రమరమా! అంతేగాక ఇపుడు శ్రీకృష్ణుడను సూర్యకిరణప్రసరణవలనను ఆమహాత్ముకరుణారసము నిండియుండుటవల్లను మరింతపోషింపబడుచున్నవి. అట్టి మహాభివృద్ధినిం గాంచుచున్న పద్మమకరందము విడిచి యిచ్చటికినీవు రావలసిన పనియేమియో చెప్పుము. ఓతుమ్మెదా! ఆకృష్ణుడు మంచివాడని చెప్పెదవేమో. ఆతని చర్యల నిచ్చట నందరికిం దెలిసియే యున్నవి. ఆయనను మన్నించువారిచ్చట నెవ్వరునులేరు. ఆయనయందు నీకు భక్తికలిగియున్నచో మధురాపురసుందరవనము లందు విహరించుము. అచ్చట పావనుడగు శ్రీకృష్ణుని పాదముద్రలుంగనుబడుటయే గాక అచ్చటివృక్షములయందు మకరందము పూర్తిగా నిండి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యుండును. ఓకోలంబమా! నీతో మాకిక స్నేహామక్కరలేదు. నీవు అధర్మస్వభావు డవనుటకు నీశరీరము నలుపుగా నుండుటయే దృష్టాంతము. అంతేగాక నీవుచంచల స్వభావుడవు. నీచిరునవ్వుతో గూడిన మాటలచే మమ్ము మోసము జేసితివి (ఈవాక్యము లన్నియు భ్రమరపక్షమున కృష్ణపక్షమున సమానార్థములై యున్నవి.) నారాయణ తీర్థయతికి కోరికలిచ్చుచు దేవతాప్రార్థనలం బొందుచున్న శ్రీకృష్ణుని యొద్దకుం జని నీయిష్టప్రకారముగా జరిగించుము.

శ్లో. శ్రుత్వా తద్గోపికాగీతం శ్రావ్యం శ్రుతిమనోహరం,
తత్త్వమావేదయన్ గోపీః ప్రత్యాహోద్ధవ ఉత్సుకః.

తా. ఇట్లా గోపికలాడిన మాటల నానందముతో విని ఆయుద్ధవుడు కృష్ణునిరూపస్వభావములు పూర్ణముగా నెరింగినవాడౌటచే వారలతో నిట్లనియెను.

3. రేగుప్తీ (మోహన) రాగము— అటతాళము.

ప. గోపీజనగోమధ్యచరంతం గోపాలం విద్ధిగోపాలం
1. అంతరంగే సతతం భాంతం ఆదిమధ్యాంతవసంతం
సంతతం సత్సు చరంతం సత్యమేకాంతం
అంతరే యోగివిచింత్యం అనుపమసకలాగమాంతం
హంత దురంతసంసారబంధ హంతారం విహరంతం
2. సంయోగవియోగవిహీనం సాధుమానసజీవనం
మాయోపాధివిదళనం మానసాసనం
కాయక్లేశాదివిహీనం కారణమానవజన్మానం
భూయోభూయోవిచారైస్యైనం భూమానంభూరిమహిమానం
3. బుద్ధివికల్పితభేదాభేదం బోధబాధితసర్వఖేదం
సిద్ధసంభావితసిద్ధిదం శ్రితజనబర్హివారిదం
బుద్ధముక్తసిద్ధవేద బోధితానందమోదం
సిద్ధనారాయణతీర్థ సేవితశ్రీపాదం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. గోపికాస్త్రీలయొక్కయు గోవులయొక్కయు నడుమ సంచరించుచున్న గోపాలుఁడే ఈలోకములన్నింటినిం బరిపాలింప నరుదెంచిన పరమాత్మయగు కృష్ణుఁ డు. సర్వజీవుల అంతరంగములయందు ప్రకాశించెడు వాఁడును, ఆదిమధ్యాంత ములయందు నిండియున్న పరమాత్మయును ఎల్లప్పుడు యోగివరులచేఁ జింతింపఁబడు చున్న వేదవేద్యుఁడీతఁడే యని నమ్ముఁడు. ఈపరమాత్మ ఒక వస్తువుతో కలసియుం డుటయు మరియొకదానితోఁ గలయకుండుటయును లేక సర్వము నిండియుండి సాధు వులకు జీవాధారుఁడై వారి మనఃపద్మములయందుండి దేహములకు జన్మ కర్మల నను భవింపఁ జేయుచు సర్వసాక్షియై యేక్లేశములను నంటక సత్పురుషులకు మాయాబంధ ము లడంచుటకై యిట్లు మాయామానసియై జన్మించె నేఁగాని వేరొండుఁ గాదని నమ్మికతో నీనారాయణానుగ్రహమునుం బొందుఁడు. ఈ పరమేశ్వరుఁడు జీవునికి వేరైనవాఁడనియును వేరుగాదనియుచుం గొందరు వాదింతురు. అట్టి భేద మీపరమాత్మ కలేదు. జ్ఞాన స్వరూపుఁడై స్వప్రకాశకుఁడగు ఆనందమయుఁడీతఁడని తెలియుఁడు ఆశ్రితులను నెమళ్ళకు మేఘమువలె నానందమొసఁగువాఁడును సర్వైశ్వర్య యుక్తు డునగు యీపరమాత్మానుగ్రహమువలన నే సర్వమునులును మోక్షము నొందుచున్నారు. నారాయణ తీర్థులును అట్టినమ్మకమునుం బూని మోక్ష సామ్రాజ్యము చూరఁగొను చున్నాడు.

శ్లో. విగళితభయశోకా విద్యయా లబ్ధతత్త్వాః
కథమపి పరతత్త్వే స్థాపయిత్వా మనాంసి,
ముహురపి పరభక్త్యా విశ్వవంద్యే ముకుందే
మధుకరపరిక్లృప్తం తం ప్రతి ప్రాహురిత్థం.

తా. ఈ ప్రకారముగా యుద్ధవుఁడు చెప్పిన సంగతులను విని ఆగోపికలు భయమును దుఃఖమును విడిచి ఆ పరమాత్మయగు శ్రీకృష్ణ మర్మము నం దెలిసికొని ఆ పరమాత్మయందు తమమనస్సులను మగ్న మొనర్చి మహాభక్తియుక్తులై జగత్ప్రియా ధారుఁడగు నాపరమాత్మనింగూర్చి మరల నాతుమ్మెదలపైనే నెపమిడి తిరుగ బల్కినిరి.

౪. ధన్యాసీరాగము-త్రిపుటతాళము

ప. కిమురాజతే రాజసదసి

అ. కుముదగణేషు కోకిలకోటిసంఖ్యాకేషు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కుముదబంధు రివ కోటి మదన ఇవ

1. మధుపకులవతంస కథయ మధుమాధవచరితమిహ
మధుకరాచారరసికో౽థమాధవో విజయతే
కథ మపి కదా కిం స్మరతి న స్వదసి రహసి
కిము కుశలీ వనమాలీ సుగుణశాలీ

2. స్మరతి కి మథ బృందావనభువి
పరమరహసి నిశిముదా పరయా యత్సుకృతం
సరళమురళీరవసుధయా సమాకృష్ట
సురవనితాగానరససంగీత మిహ

3. కతి కతి సంతి న కలహంసగతయః
తత్పరిచర్యాపిధానై కకుశలాః
త దిహ నన స్మర తీతి సాధు విదిత మిహ
త దల మసితసంగవార్తయా విఫలయా

4. మథు రానగరీనారీమధురసంగీతరసికే
మాధవే వసతి మధురాయాం మధురం
వందిమాగధైరధికం గీయతే గీతం జయ హే
గోపికాజార గోపీనా థేతి న హి కిం

5. సృతపంచదశకలాచంద్ర ఇవ జీవామో
ధ్రువకలయా వయ మధునా
ఇతి మధుసూదనం వద యాహి మాధవం
ప్రతి నారాయణతీర్థపరిత్యగాత్మాన మసితం

తా. ఓ తుమ్మెదా! ఆశ్రీకృష్ణుఁడు అచ్చట రాజ సభలో! అనేక సంఖ్యఁగల కలువలలో ప్రకాశించెడు చంద్రునివలెను కోటిమన్మధరూపుఁడై సంచరించుచున్నాఁడా! ఓమధుపకులభూషణమా! సుగుణాలంకారుఁడును తులసిమాలాభరణుఁడును అగు నాకృష్ణుఁడానందముతో నున్నాఁడా! మధురానగరస్త్రీలయధరసుధాధారలం గ్రోలుచు ఆనందయుతుఁడై ఆరాజసభలయందుంగాని తమ మనోహరస్త్రీల మధ్యమునఁగాని

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మమ్మెప్పుడైనను దలంచుచున్నాఁడా! మాకెరింగింపుము. మున్ను బృందావనమందు నం గావించిన రాసక్రీడా విలాస మెన్నఁడైన జ్ఞప్తికిం దెచ్చికొను చున్నాఁడా! అందు మహా రహస్యముగా అర్ధరాత్రిని తాను జేసెడు మురళిగానరసము నాకర్షించుచు తమ తమ గానములా కృష్ణగానమున మేళగించి దేవతా స్త్రీలరుదెంచిరిగదా! మేమా శ్రీకృష్ణుని క్షేమము లారయుట ప్రయోజన మేమియును లేదు. ఏమందువా! ఆయన ఆ మధురాపురకాంతుల సేవలుంగొనుచు, వారియొక్క కలహంసగమనాది శృంగారములం జిక్కి మమ్ముల నెన్నఁడేనియునుం దలపడనియే నమ్మచున్నాము. తానెంత ఆమధురానగరస్త్రీల మధుర గానమున నోలలాడుచు మమ్ము మరచియున్నను సభయందుంగలవంది మాగధాది బృందమైనను ఓ గోపికాజారా! ఓ గోపీనాథా! యని కీర్తించు సమయమందునైనను మేము జ్ఞాపమునకు వచ్చుచుంటిమా లేదా! ఓ భ్రమరమా! మేమిప్పుడు జీవమాత్రావశిష్టులమై పదియైదు కళలుంబోయి యొక్కకళతోనున్న శుద్ధపాడ్యమి చంద్రునివలె కృశియించి జీవస్వరూపుఁడగు ఆపరబ్రహ్మమైన శ్రీకృష్ణ ధ్యానముతో నుంటిమని ఆశ్రీకృష్ణునితో దెల్పుము. నారాయణతీర్థ లీకృష్ణుని జీవరూపుఁడనియేగదా కొనియాడుచుండెను.

శ్లో. దత్త్వోత్తరస్సమాధాయ గోపీబృందం స చోద్ధవః,
పునర్వివేశ మధురానగరీం హరిమందిరమ్.

తా. ఇట్లు గోపిక లాడినమాటలకు ననుకూలముగా నుద్ధవుఁడు సమాధానము చెప్పి వారిని విడిచి తిరిగి మధురాపురమున కరుదెంచి శ్రీకృష్ణ మందిరముం బ్రవేశించెను.

—ఉద్ధవుడు గోపికలమాటలం గృష్ణున కెఱింగించుట.—

శ్లో. మధురిపుం మధురాపురనాయకం
సమధిగమ్య సచోద్ధవనామకః,
రహసి గోపవధూపరిభాషితం
మధురమాహ మనోభవరూపితమ్.

తా. అట్లాయుద్ధవుఁడు మధురాపురమున ఆ ప్రభువగు శ్రీకృష్ణునిం గలసి ఆగోకులమందుంగల గోపికలు తమతో దెల్పిన మన్మథవికారయుతమగు రహస్య వచనములు మహా మధురమగునటులం దెల్పెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౫. కాంబోదీరాగము-ఆదితాళము.

ప. ఇతి వదతిహి గోపీ-గోపాలకృష్ణఇతివదతిహి [విహితా:[

అ. నతయోనుతయఃస్మృతయఃకృతయః-ప్రతిపదమస్మాబిస్త్వయి

1. మధురం మధురానగరీనారీ-మధురంగాయతి మధుసూదనతే
అధునామాధవతవకియదస్మత్ -కృతిభిర్నుతిభిర్నతిభిఃస్మృతిభిః

2. నందముకుందం పరమానందం-మందస్మేరసుధావదనేందుం
బృందావనభువిసంతంవందే-స్మారంస్మారంవారంవారం

3. శ్రుతయస్మృతయఃకథయంతిత్వాం-సుధియఃస్వాంతఃకరణేసంతం
తదపి మనో మే నందకిశోరం-స్మరతిహియువతీకరిణీకలభం

4. మణినాయకమణిరపిపరమధునా-గుణయోగేసతికాచమణీనాం
మరకతమణిర పిమధ్యేఘటితో-గణనీయః కిం నహి కా చేషు

౫. ఇతి గోపీజనకథితం ప్రథితం-నిజజనకథితం విదితంహరిణా
యతినారాయణతీర్థగ్రథితం-గురువరకరుణాభరితం గీతం

తా. ఓశ్రీకృష్ణా! ఆగోపికలు నీతో నిట్లుచెప్పికొనుచున్నారు (అని యుద్ధవుఁడు గోపికలు ముఖాముఖిని విన్నవించుచున్నట్లు చెప్పుచున్నాఁడు) ఓ కృష్ణా! మేము నిన్నెల్లప్పుడును ధ్యాన మొనర్చుచు జపించుచు నెల్లవేళలను మరపుఁజెందక మేము నేయు పనులన్నియు నీకే సమర్పించుచున్నాము. ఓ మధువను రాక్షసుని సంహరించిన కృష్ణా! మహాసుందరులగు మథురాపుర కాంతలయొక్క మధుర గానము నాలించుచు నానందమగ్నుఁడవైయున్న నీకిక మా గానధ్యాన జపాదులతో బనియేమున్నది. ఇప్పుడు నీచిత్తమన్యాకాంతమైపోయినది నీవుమమ్ముల మరచియున్నను మేముమాత్రము చిరునగవుతో గూడినముఖముగలిగి బృందావనమందు మాతో విహరించిన నీసుందరచర్యలం దలచికొనుచు మాటిమాటికినీ అహా! పరమానందస్వరూపా! హేనందనందనా! మనోహరాకారా! యని మేమెల్లప్పుడును ధ్యానించుచు నతు లొనర్చుచునే యుంటిమి. ఓ నందనందనా! నిన్నుఁగూర్చి వేదాదులు సర్వజగద్హృదయ నివాసివని దెల్పుచునేయున్నవి. దాని కాదర్శనమై నీ మందహాసముతో గూడిన సుందరవదనారవిందాద్వయములు నిరంతరము మా హృదయానంద మొనర్చుచునే యున్నవి. అందుచే మాకు నీవెంత దూరమున నుండి యెంత నిరాకరించినను నిరంతర స్మరణీయుఁడవై ఆడయేనుఁగుల నడుమ మనోహరరూపముతో విహరించెడు పురుష

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

దంతావళంబునుంబోలి మాకన్నులకుం గనుఁబడుచునే యున్నావు. మరకతమణులచేఁ గూర్పఁబడిన పేరులో గాజుపూస నాయకముగా వేయఁబడెనేని నదియు వానితో పాటుగా విలువెక్కునుగదా! అట్లుగాక నాయకమణియే నాయకమైనచో గౌరవభంగ మెందులకగును. [గాజుపూసలువంటి మాకు నీవు మరకతమణివంటి నాయకుడవగుటచే మేమందరము మరకతమణులుగానే మారితిమి. అనుభావము) ఇప్పుడు నీని రాదరణచే నెంత స్వల్పులమైపోయినను నీస్మరణానందముననైననుఁ దృప్తినొందుటకు తగమా అనెను. అని ఈయుద్ధవునివలన గోపికల మనోరథములు శ్రీకృష్ణుడెఱింగెనని నారాయణతీర్థులు గురుకరుణచే నెరింగినవాడై రచియించెను.

శ్లో. నిత్యసిద్ధాగమజ్ఞోఽపి భగవా న్నబలోఽగమత్,
విద్యార్థీ లోకశిక్షార్థం సాందీపనిమునిం గురుమ్.

తా. అంత నాభగవంతుడగు శ్రీకృష్ణుడు సర్వవిద్యలకుం గురుడై సమస్తమునకుం దానైయుండెనని వేదములు పాడుచున్నను లోకమునకు మార్గదర్శియగుటచే తన యన్నయగు బలరామునింగూడి సాందీపనిముని యొద్దకు విద్యార్థియై విద్యాభ్యాసమున కేగెను.

—రామకృష్ణులు సాందీపనియొద్ద విద్యాభ్యాసము నేయుట.—

సాందీపనే రాగమనం గీయతే—

౫. నాదనామక్రియారాగము-ఆదితాళము.

నిష్పన్న వేదవిజ్ఞానో	నిత్యం స్వాధ్యాయతత్పరః
శిష్యోపశిష్యసేవితో	సాందీపని ర్విరాజతే

తా. శిష్యోపశిష్యులతోగూడి నిరంతరవేదాధ్యయనపరాయణుండై వేదరహస్యముల నెరింగిన సాందీపనియను నొక మహర్షి యవంతీపురముననుండగా వాని యొద్దకు బలరామకృష్ణు లేగిరి.

అథ విద్యాగ్రహణమ్—

శ్లో. గృహీతవిద్యో భగవాన్ బలరామసహాయవాన్,
గురుం ప్రసాద్య విధినా స తస్థౌ బ్రహ్మచారిభిః.

తా. ఆసాందీపనిమునియొద్దంగల విద్యార్థులగు బ్రహ్మచారులం గలసి సమస్త విద్యలను [illegible] ముహూర్తమాత్రమునే [illegible] [illegible] గురుపుత్రుడు ప్రభాసతీర్థమునంబడి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మృతిఁబొంది యమనగరముననుండ వానిని మరలబ్రతికించి గురునికి గానుకగా నాపుత్రుని నొసంగి గురునిచే నుతిపూర్వకముగు నాశీర్వాదమునుం బొందెను.

౬. సారంగీ (కేదారగౌళ) రాగము-ఆదితాళము.

ప. కంసాసురసంహారణం కలయ కృష్ణ
సంసారసింధుతారణ

అ. పుంసామనన్యపురాణపురుషోత్తమ
హంసయతీశ్వరశంసితచరణ

1. పంచజనాసురపాటనకలితశ్రీ
పాంచజన్యదరపటుతరనాద
వాంఛితగురుపుత్రజీవనకారణ
మంజుళమౌక్తికమాధవధృతవేద

2. వాచామగోచర వసుదేవతనయ
సదాచారపాలక దనుజాన్తక
హేచారుకమలవిలోచన భవపాశ
మోచన శతకోటిమన్మథమోహన

3. వారిజసంభవవందితపాదాబ్జ
భూరిదయారసభువననాథ
నారాయణతీర్థనతచరణాంబుజ
నానావిధలీలావినోద

తా. కంసాసురాదులను సంహారించి లోకబాధ లడంచినట్లే యీ సంసారసాగరమునుం దరింపంజేయుము. ఓ కృష్ణా! జీవరూపా! సర్వమునకు మూలమగువాడా పరమహంసలచే ప్రశంసింపబడు పాదములుగలవాడా! ఈప్రజాలికి నీకంటే వేరు దిక్కెవ్వరుదిగలదు. ఆణిముత్యములంగూర్చిన మాలలంధరియించిన ఓ కృష్ణా! వేదములను నుద్ధరించినవాడవు నీవేగదా! నీవిద్యాగురువగు సాందీపనిముని కుమారుడు ప్రభాసతీర్థమునంబడి మరణింప నాప్రభాసమునం బ్రవేశించి వెతుకుటలో నచ్చట సముద్రునిచే వినుతింపబడి అతనిచే గురుపుత్రుని సంగతిం దెలియక నాయుదర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మధ్యముననున్న పంచజనాసురుడను రాక్షసుని జంపినవాని పొట్టనుం జీంపి అందు న్న పాంచజన్యమును శంఖమునుంగొని యమపురమునకేగి అందున్న గురుపుత్రునిద ెచ్చి గురువునకొసంగి మెప్పుగాంచితివి. నూరుకోట్ల మన్మథులతో సమమగు సుంద రము గలిగి పద్మాయతలోచనుండవై వర్ణించుటకు శక్యము గాకయుండి వసుదేం పుత్రుడవై పుట్టి రాక్షస నాశనుండవై సంసారబంధములడంచుచు ధర్మముల నుద్ధరిం చుచున్నావు. సముద్రతుల్యమగు దయగలిగిన ఓ జగత్ప్రభో! నీచర్యలు నీమహిమలు పరిమితిలేనివనిబ్రహ్మాదు లెల్లప్పుడును గొనియాడుచుందురుగదా! అంతేగాక నారా యణతీర్థయతియుంగూడ నీచరణసేవవలననే తరించుచుండెను.

—కాలయవనాదివధ.—

శ్లో. జరాసంధస్యసైన్యాని హతాని హరిణాఽసకృత్,
నిహతః కాలయవనో ముచుకుందముఖాగ్నినా.

తా. విద్యాభ్యాసానంతరమున శ్రీకృష్ణ బలరాములు మధురకేగిన యనంతర మున కంసుని మామయగు జరాసంధుడు అల్లుని జంపినరోషముతో శ్రీకృష్ణుని పైకి ఇరువదియైదు యక్షౌహిణీల సైన్యమును వెంట నిడుకొని మధురకు పదునాలుగు సార్లు యుద్ధమునకు వచ్చెను. వాని సైన్యమును మాత్రము బరిమార్చుచు వానిని నా శ్రీకృష్ణుడు విడిచిపుచ్చుచుండెను. కొన్నినాళ్ళకు కాలయవనుడను వాడు నారద బోధితుడై కృష్ణునితో యుద్ధమునకురాగా వానిని తన మాయచే ముచుకుందుడను మహాత్ముడున్న గుహకుంగొనిపోయి తానగపడకుండ నదృశ్యుడవగా నాకాలయవ నుడచ్చట నిదురించుచున్న ముచుకుందరాజర్షినిం గాంచి శ్రీకృష్ణుడే యిట్టివేషముతో నిదురించుచుండెనని ఆమహర్షినిం బిడికిలిచే బొడువగా నాతడు మేల్కాంచి తనకోప దృష్టితో నాతనిం జూడగా నాయవనుడు భస్మమై పడెను.

శ్లో. చిరసుప్తోత్థితస్యాస్య ముచుకుందస్య పశ్యతః,
అనుగ్రహాయ భగవానావిర్భూతో గుహాంతరే.

తా. ఆముచుకుందుడుదీర్ఘకాలమునుండినిదురించి యుండి మేల్గాంచుటతోడనే యిట్టి విపరీతము జరుగుటకు నాశ్చర్యముతో నేమియు దోచక నిటునటులంజూచు చుండ నామహాత్మునికి శ్రీకృష్ణుడు అనుగ్రహించుటకై యెదుటనే ప్రసన్నమై నిలిచెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. ముచుకుందోఽపి తం దృష్ట్వా బంధహంతారమాత్మనః,
నృసింహపదసంలక్ష్యం ప్రణమన్ స్తౌతి దివ్యదృక్.

తా. అట్లుపరిసన్నమైన కృష్ణునిం జూచి తనకు భవబంధములం దొలంగిన పరమాత్మం డీతం డేయని దివ్యదృష్టి నెఱింగి యిట్లనుతించెను.

౭. కాంబోజీ (కల్యాణీ) రాగము- జంపెతాళము.

1. వేదాద్రిశిఖరనరసింహమాకలయామి
విమలవిద్యుజ్జ్వలితజిహ్వాం
వేదాంతవేద్యవిమలానందవిజ్ఞాన
విదళితదురంతభవమోహం త్వాం నౌమి
2. పరభావభావనాదృఢబంధహర మఖిల
సురవైరిదళనఖరనఖరనం
పరిపూర్ణకరుణాసుధాసమాప్లావిత
ప్రహ్లాదభయహరముదారం త్వాంనౌమి
3. ఘోరసంసారతారకతారకాధిపతి
తరణిమండలకోటిభాసం
క్షీరగంభీరవారిధిమథనసంజాత
వరలక్ష్మీకౌస్తుభోల్లాసం త్వాం నౌమి
4. జగదణ్డశతకోటిజననీకళత్రమిహ
జన్మమరణాదిభయవిదూరం
నిగమమయఖగవర్యవరయానసంచార
నియతలీలామయశరీరం త్వాం నౌమి
5. మణిమయకిరీటమణిమకరకుండలకాన్తి
మథితదిగ్ధళతిమిరభారం
అణిమాదిభూతిదమనన్యశరణార్థినాం
ఆధారమఖిలసుఖసారం త్వాం నౌమి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

6. నిరవద్యగుణరత్న నిర్మలాంతఃకరణ
వరణీయవరదాననిపుణం
ధీరశివనారాయణానన్దతీర్థయతి
గూఢపరమార్థ మతికరుణం త్వాం నౌమి

తా. వేదగిరియందు విద్యుత్ప్రకాశముగా మెఱయుచున్న నాలుకతో దుష్టశిక్షణకై యవతరించి వెలసియున్న నరసింహమూర్తీ! వేదములయందుం గనఁబడుచు సంసారమోహాంధకారములడంచెడు ఓ నరసింహమూర్తీ! నీకు నమస్కారముఁ జేయుచున్నాను. నిన్ను స్మరించిన భక్తుల భవబంధనములం దొలగించెడు వాఁడా! మహావాడియగు తీవ్రనఖములచే జగత్కంటకుఁడగు హిరణ్యకశిపునిందునిమి దయా సముద్రుఁడవై నీభక్తుఁడగు ప్రహ్లాదుని రక్షించిన నరసింహమూర్తీ నీకు నమస్కారము. కోటి సూర్యచంద్రుల ప్రకాశముం గలిగి నీదేహము ప్రకాశించుచున్నది ఓ సంసారాంబుధికి నావయగువాఁడా! పాలసముద్ర మథనమొనర్చ అందుఁగల్గిన లక్ష్మీకౌస్తుభముచే బ్రకాశించు వక్షభాగా నీకు నమస్కారము.
ఈసకల బ్రహ్మాండములకు తల్లియగు లక్ష్మీదేవిభార్యగా గలిగినవాడవును, జననమరణాదిభయరహితుఁడవును వేదస్వరూపుడగు గరుత్మంతుని వాహనముగాగలిగినలీలామానుషవిగ్రహుండవగు ఓ జగన్నాథా నీకు నమస్కారము. దిక్కులను ఆవరించియున్న చీకట్లను పోగొట్టుచుండెడు మణిస్థగితమగు కిరీట మకరకుండలాది కాంతులుగల ఓ కృష్ణా! నీకంటె వేరు దిక్కెదియు నెరుంగని భక్తులకు కొంగుబంగారమై అణిమాద్యైశ్వర్యముల నొసంగెడు ఆనందస్వరూపా! నీకు నమస్కారము. సమస్తసుగుణ రత్నాకరుడవై నిర్మల మనస్సులతో నిన్ను ధ్యానించెడు భక్తులకోరికల నొసంగుచు నారాయణతీర్థులచే నారాధింపఁబడుచున్న ఆనందరూపా ! నీకు నమస్కరింపుచున్నాను.

శ్లో. ఉద్ధ రోద్ధర గోవింద పతితం భవసాగరే,
భీకరే ఘోరే కృష్ణ వృష్ణివంశసముద్భవ.

తా. ఓ శ్రీహరీ! కృష్ణా! యదువంశోద్ధారకా! మహాపాపినై జన్మకర్మల నను భవించుచున్న నన్నీ కలుష సాగరమునుండి తొలగించి రక్షింపుము రక్షింపుము.

శ్లో. ఇతి స్తువంతం ముచుకుందమాదరాత్
కృపాసుధావర్షిదృశా విలోక్య సః

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

హితం సమాదిశ్య చ సత్వరం పునః
వివేశ శౌరి ర్మథురా మరిందమః.

ఈప్రకారముగా నుతించుచున్న ముచుకుందునియందు తన దృష్టులచే కరుణామృతంబు వర్షింపజేయుచు అతనికిగావలసిన తత్త్వమెరింగించి వెంటనే మథురకు వచ్చెను

శ్లో. ద్వారకానగరీ హర్మ్యశారికా గీతసారికా,
తారకోత్కలికా మానితారకానందపూరకా.
శర్మదా నిర్మలధియాం నిర్మితా విశ్వకర్మణా,
తత్ర సంతతం హరిం పౌరాస్తుష్టాస్తుష్టువురీశ్వరమ్.

తా. ఈ శ్రీకృష్ణుడు నిర్భయముగా నివసించుటకు సముద్రమధ్యమున ద్వారకయను పురమొకటి విశ్వకర్మచే నిర్మింపబడియున్నది; అందుంగల మేడలలో గల పంజరములందుంచిన్న గోరువంకలు కూడా ఆ శ్రీహరి తారకనామ గీతములం బాడుచుండుటయేగాక ఆపురజనులెల్లరును ఆతారక నామసంకీర్తనానంద పరవశముచే సుఖము ననుభవించుచుండిరి. అట్టిబ్రహ్మానంద పదవియగు; ఆద్వారకాపురమున శ్రీకృష్ణుడు తన బంధుజన సమేతముగా నాపురమునుండెను. ఆయన అందుండుట సర్వజనులను పరమానందముతో నిట్లుగొని యాడందొడంగిరి.

రా. సావేరీరాగము — అటతాళము.

ప. వయం ధన్యా వయం ధన్యా
వయం ధన్యా దేవ వసుధాతలే
అ. స్వయం వ్యక్తం పరం తత్త్వం
హరిం త్వా మన లోకయామః
1. నిఖిలలోకనిదాన నిగమబృందైకమాన
సుఖసత్యామితజ్ఞాన సురపాలన
మఘవదాదిపావన మాయయా కృతభువన
అఘమూలవినాశన అచ్యుతానంగమోహన

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౨. జలధిమధ్యనిర్మిత జాంబూనదవర
కలితగోపురహర్మ్య గణకమనీయా
జలజనాభ తావక జనరమ్యద్వారకా
అల మధునాఽస్మాభి రవలోక్యతే

౩. వసుధాసుధాసౌధ వసతీకృతవాస
కుసుమబాణవిహారణ కూలవన
వసుదేవభాగధేయ వామదేవాదిగేయ
వసుధ నారాయణతీర్థ వరదవిజయగోపాల.

తా. ఓమహాప్రభూ! కృష్ణా! ఈభూలోక జన్మలయందు మేమే ధన్యులము న్నన్న ధన్యు లేరును లేరు మేమే ధన్యులము. ఏమన్న, స్వప్రకాశుడవగు పరమాత్మ వైన నిర్గుణుడవయ్యును సగుణుడవై మాకు నిరంతరము గన్పడుచుండుటం గల్గెనుగాన మేమేధన్యులమని చెప్పగల్గితిమి. మన్మథునివంటి రూపముగలవాడవై నీ మాయవలన జగములను నిర్మించి ఇంద్రాది దేవగణమును సహితముం బవిత్రుల గావించుచు నాశనుండవై వేదరహస్యమే నీవైన నిత్యానంద స్వరూపుడవు నాశరహితుడ వాడవు నీవేయైయుంటివి. ఓ మహాత్మా! ఈసముద్ర మధ్యమున విశ్వకర్మ నిర్మిత బంగారుమేడలు గోపురములు మండపములు ప్రాకారాది విచిత్ర శిల్పముచే బడియున్న యీద్వారకాపురమందు మిమ్ముంజూచుచు నివసించెడు భాగ్యము గలు నే మేమే ధన్యులమని చెప్పగల్గితిమి. భూమియందుంగల సుధాకలితములైన (సున్న పుచేసిన) మేడలయందు మన్మథ విలాసముతో విహరించి సర్వజనులకు మనోహర మొసంగిన ఓ వసుదేవ భాగ్యఫలమా! అని, ఈశ్వరాదులచే వినుతింప బడినవాడా! నారాయణ తీర్థులకు వరము లిచ్చెడు ఓ కృష్ణా! నీసన్నిధానముచే మేమే ధన్యుల మైతిమి.

శ్లో. అమరదుర్లభభూతిరియం సతీ
విమలమానసహంససమాకులా,
కమలనాభ రమాతిమనోరమా
సతతమస్తు తవాద్య మహాపురీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. దేవతులకుగూడ నలవిగాని అయిశ్వర్యముతో నున్న యీపురమునకు నాధుడవైతివి [లక్ష్మీనాథుఁడవుఅని భావము) స్వచ్ఛమైన మనస్సులనె హంసలకు ఆనందకరమైనవియు, (ఆపుర సమీపమున హంసలు నివసించు మానససరస్సులున్నవని భావము) మహావిష్ణువుకు మనోహరమగు విహారప్రదేశమైన (ఆమహావిష్ణువుకు మనోహారిణి లక్ష్మిగావున ఆమె జన్మస్థానమని భావము) ఈపురమునకు నాధుడవై మాచే నెల్లప్పుడును స్తోత్రములం బొందుచు సుఖముగా నివసించుము.

శ్లో. అద్యాపి భక్తా ననుకంపయన్ ముదా
హృద్యామనవద్యాం నగరీ మధిష్ఠితః,
నిరస్తశత్రు ర్భగవాన్ విరాజతే
శ్రియా చ లక్ష్మ్యా సహ సర్వసంపదా.

తా॰ ఆ శ్రీకృష్ణుడు శ్రీ, భు, నీలా, దేవులంగూడి శత్రుసంహారణం బొనర్చుచు భక్తజన పాలకుడై దోషరహితమగు నాద్వారకాపురమునందుననే స్థిరుడై నేటికినీ నిలిచియున్నాడు.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం
శ్రీకృష్ణద్వారవతీప్రవేశవర్ణనంనామ ఏకాదశతరఙ్గః.

ఇది ఏకాదశతరఙ్గము.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ద్వాదశ త్తరఙ్గః

— కథాసంగ్రహము. —

అథ రుక్మిణీకల్యాణమహోత్సవవర్ణన మభినీయతే—

శ్లో. భీష్మోఽథ రుక్మీ తత్పుత్రో రుక్మిణీ తత్సుతా సతీ,
వసుదేవో దేవకీ చ బలకృష్ణౌ సబాంధవౌ.
రుక్మిణ్యా లిఖితం పత్రం శ్రీకృష్ణాయ నివేదితమ్,
బ్రాహ్మణేన తత స్తత్ర రథే నాగమనం హరేః.
రాజ్ఞాం సమక్షం రుక్మిణ్యాః పాణిగ్రహణమంగళమ్,
రుక్మిణ్యా సహ కృష్ణస్య ద్వారకాయాం సమాగమః.
రుక్మిణీకృష్ణయో స్సమ్య గ్వివాహ స్తదనంతరమ్,
అష్టపత్నీసమాహారః కథాసంగ్రహ ఈరితః.

తా. విదర్భయందు భీష్మకుడు ఆతనికుమారుడు రుక్మియును కుమార్తెయగు రుక్మిణి యునుండుటయు, ద్వారకయందు దేవకీవసుదేవులును బలరామకృష్ణులును యుండుటయును రుక్మిణీదేవి వ్రాసియిచ్చిన యుత్తరమును యొక బ్రాహ్మణుడు శ్రీకృష్ణు కొసంగుటయు, రథారూఢుడై శ్రీకృష్ణుడు విదర్భకేగుటయు అచ్చట రాజు లెల్ల రునుం గాంచుచుండగా నారుక్మిణిని శ్రీకృష్ణుడెత్తికొని పోవుటయు, ద్వారకా పురమున శ్రీకృష్ణుండు రుక్మిణిని పాణిగ్రహణ మొనర్చికొనుటయు, తదుపరి సత్యా భామమున్నగు సప్తభార్యలను శ్రీకృష్ణుడు వివాహమాడుటయు మున్నగుకథ లీద్వా దశతరఙ్గమందు సున్నవి.

భీష్మకుడు సభలో రుక్మిణీకల్యాణముంగూర్చి యాలోచించుట.

తత్రాదౌ భీష్మాగమనమ్—

౧. నాదనామక్రియా రాగము—ఆదితాళము.

భీమా నిహ శ్రీమానయం భీమపరాక్రమాన్వితః
భూమౌ విఖ్యాతమాహాత్మ్యో భీష్మో రాజా విరాజతే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. మిక్కిలి బుద్ధిశాలియును శ్రీమంతుఁడును పరాక్రమ శాలియును నగు భీష్మకుఁడనెడు నొక భూపాలుడు మహాకీర్తిగలిగి విదర్భయను పట్టణము నేలుచుండెను.

అథ రుక్మ్యాగమనమ్——

౨. నాదనామక్రియారాగము—ఆదితాళము.

రుక్మీ రుక్మిణ్యావరజో రుచిరాంగదకుండలీ
తిగ్మాంశుసమకిరీటీ దివ్యాయుధః సమాయాతి

తా. ఒకానొకనాడు సూర్యునివంటి తేజస్సుఁగల కిరీట భుజకీర్తులును కర్ణకుండలములనుం ధరియించి మహాతీవ్రములగు దివ్యాయుధ ధారియై ఆ భీమరాజు పెద్ద కుమారుఁడగు రుక్మి తండ్రియొద్ద కరుదెంచెను.

౪. అథభీష్మమహారాజో రుక్మిణ్యాః స్వసుతాయా వివాహమహోత్సవాయ వర మన్విష్యన్ స్వమంత్రిభిః కులవృద్ధైశ్చ సమం పర్యాలోచ్య వాసుదేవం వరం రోచయామాసకిల రుక్మీ చ తద్వృత్తం జ్ఞాత్వా చైద్యపక్షతాన్వా త్సామర్షమువాచ. అల మహో విచారేణ గోపాలవరకన్యాప్రదానవిషయేణ. అయం హి జారచోరశిఖామణిః పరతంత్రో నాస్మత్కులోచిత వరఇతి రాజాపి పుత్రస్నేహవశాత్తద్రోచయామాస.

తా. అంత భీష్మసార్వభౌముఁడు తనకుమార్తెయగు రుక్మిణీదేవి వివాహమునుం జేయఁబూని ఆమెకుందగు వరునిం గూర్చి కులవృద్ధులు వంశవృద్ధులు మంత్రిమున్నగు వారల నాలోచించఁగా శ్రీకృష్ణుడే తన కన్యకు తగువరుండని చెప్పుటచే నాతనికే ఇవ్వ నిశ్చయించుకొని ఆసంగతి కుమారుడగు రుక్మి కెరింగించగా నాతఁడది వరకే శిశుపాలునికిచ్చుటకు నిశ్చయించి యున్నందున తన జనకుని వాక్యము విన్నతోఁడనే కోపోద్దీపితుఁడై తండ్రితో నిట్లు వచియించెను. గోవులం గాచికొనెడు కృష్ణునికా! మన కన్నియ నివ్వ నిశ్చయించుట చాలుచాలు ఇట్టి యాలోచనలు. ఈగోపాలుడు గొల్లగావరియే కాక జారుఁడు చోరుఁడు రాజ్యహీనుఁడు ఒకనికింద

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లొంగియున్నవాఁడు ఇట్లి హీనుఁడు మనవంటి ఉత్తమక్షత్రియ కన్యలం బరిణయమగుట కర్హుఁడనియే తలంచితిరా! ఇప్పుడు మనతో నన్నిటను సమానుఁడగు శిశుపాలునికిచ్చుట సమంజసమైయున్నదిగాని యెంతమాత్రము కృష్ణుని కొసంగగూడదు! అనిన తన కుమారుని యందుగలప్రేమచే నాభీష్మకుండంతయుల కంగీకరించెను.

అథ రుక్మిణ్యాగమనమ్—

3. నాదనామక్రియా రాగము—ఆదితాళము.

ఆయాతి శ్రీరుక్మిణీ శనై రిహ గేయయోషిద్భి రథునా
కృష్ణమేవ చింతయంతీ సదా హృది వృష్టివంశసింధుచంద్రం
సౌందర్యనిందితామరీ నిరంతర చారుతరనీలకబరీ
తన్వీ స్వతనుభానునా పరాజిత తపనకిరణా తరుణీ

తా! అంతనొక సమయమున నారుక్మిణీదేవి నీలమేఘమువంటి శిరోజములుం గలిగి శరచ్చంద్రోపమానముఖముతో సూర్యకాంతిని మించెడు దేహకాంతులుం గలిగి శ్రీకృష్ణధ్యానహృదయయగుచు తన చెలికత్తెలం గూడి దేవతాస్త్రీలనుమించిన అంగసౌష్టవశృంగారముం జెందమెల్ల మెల్లనందనక్రీడా మందిరంబున కరుదెంచెను.

శ్లో. క్రీడాగృహం సమాయాంతీం క్రీడంతీం స్వసఖీజనైః,
ప్రత్యాహ రుక్మిణీం దూతీ యద్వృత్తం భీష్మమందిరే.

తా. ఆక్రీడామందిరమున పరమానందముతో చెలులంగూడి రుక్మిణీదేవి పొగటాలాడుచుండగా రాజసభలోఁ జరిగిన రుక్మిణీ వరనిశ్చయమునుం గూర్చిన వృత్తాంతమంతయు నొక దూతిక వచ్చి ఆమెతో నిట్లుచెప్పెను.

శ్లో రౌహిణేయే కృతోద్వాహే రేవతీప్రాణవల్లభే,
శ్రీకృష్ణస్యాథ సమయో వైవాహికమహోత్సవే.
ఇతి ద్వారవతీపౌరాః ప్రశంశనుః పునః పునః
రుక్మీ చ రుక్మిణీం దాతుం శిశుపాలాయ రోచతే.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

పుత్రస్నేహవశాద్రాజా తథైవ హృది నిశ్చితః,
ఏవమాలోచితం సర్వైః బంధుభిశ్చాపి మానిని.

తా. ఓ రుక్మిణీ! నేడు మీతండ్రి సభయందు నీ వివాహమునుఁ గూర్చిన వృత్తాంతము వినుము. ద్వారకయందు బలభద్రునికి రేవతినిచ్చి వివాహ మొనర్చిరి. కృష్ణునికి వివాహముగానున్నది అని ద్వారకావాసులందరు అనుకొనుచుండిరి. ఇచ్చట నిన్ను నీయన్న రుక్మిమహారాజు, శిశుపాలుని కిచ్చెదనని నిశ్చయింప మీ తండ్రి కుమారునియుద్దేశమును ద్రిప్పఁజాలక నాతనియందుంగల ప్రేమచే నియ్యకొనియెను. అందుకు మంత్రిమాగధ కులవృద్ధులెల్లగునుం జింతించుచున్నారు.

శ్లో. ఇతి దూతీవచః శ్రుత్వా రుక్మిణీన్యపతిద్భువి,
ఉపలభ్య శనైస్సంజ్ఞాం ప్రలపత్యమలాశయా.

తా. ఇట్లు దూతికచే విన్నతోడనే ఆ విమలాంగియగు రుక్మిణీదేవి మూర్ఛనొంది నేలంబడి కొంతసేపటికి మెల్లగా తెలివినొంది కూర్చొని యిట్లు శోకింప నారంభించెను.

రుక్మిణీ మనోనిశ్చయము.

ర. ఆహిరీ (ఆనందభైరవీ) రాగము—ఆది (జంపె) తాళము.

ప. వీక్షే కదా దేవదేవం గోపాలమూర్తిం
అ. సాక్షాన్మదనకోటి సౌందర్యభావ్యం
1. ప్రకటమృగమదతిలక రమణీయఫాలం
సకలగుణసంపత్తి వహితమురుఖేలం
2. బృందావనాంత, భువి విశ్రుతవిహారం
నందనందన మఖిల నందితాకారం
3. కాలమేఘశరీర కలితవిద్యుద్వసనం
కేళీకలాకుతుక కించిత్కుంచితాధరం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

4. తధిమిధిమికిధిమితాతి తాండవవిలోలం
సిద్ధజనవినుత ప్ర సిద్ధతరశీలం
5. సరసమురళిగీతర సామృతలహరీ
నిరతనారాయణతీర్థ నిర్మలమనోహంసం

తా. ఆగోపవేషధారియగు దేవదేవు నెప్పుడుచూడగల్గుదునో! ఆకోటిమన్మథ సుందరాంగుని నెన్నడవలోకింతునో! మంచితావిగల కస్తూరీ తిలకముతోగూడిన ఫాల భాగముగలవానిన్నీ సమస్తసద్గుణములు గలిగి మంచిగొప్పగొప్ప ఆటలయందు వర్జిగ కముద్దుకృష్ణుని నెన్నడుచూడగల్గుదునో, బృందావనమధ్యమున హాయిగాసంచరించు వానిన్నీ సమస్తలోకములచే వందనీయుడగుఆనందకుమారుని నెన్నడారయుదునో, నీల మేఘమువంటి తనశరీరమందు మెరుపునుం బోలిన బంగారువస్త్రములు మెరయ నాట ముహంగల మహోత్సాహముచే క్రిందిపెదవిని కొంచెముగంచి విహరించు ఆనంద ...కాయుని నెన్నడు చూడగలుగుదునో! తధీమిధిమికిధిమియను శబ్దములతో గూడిన నృత్యమందాసక్తి గలవానిన్నీ మహామునివర్యులచే వినుతులందుచుండెడు మహాశీలము ఆశ్రీకృష్ణునిం జూచుటకెప్పుడగునో! తనవేణునాదరసప్రవాహమున నిరంతరము నారాయణతీర్థయతి మానసహంసనోలలాడించుచు నాయనస శరణోపాధి నొసంగెడు మన్మథాకారుని నెన్నడుచూతునో!

శ్లో. నిధాయ హృది గోవిందం రుక్మిణీ రుక్మభూషితా,
మనః సంబోధ్య గోవిందే సమాధాయేద మాహ తత్.

తా. సమస్తస్వర్ణాలంకారములుంగల ఆరుక్మిణీదేవి తన మనస్సున శ్రీకృష్ణుని నిలిపి మానసమా! నావాక్యము నాలింపుము. అని మనసునసంబోధించి ఆశ్రీకృష్ణుని యందు భక్తి నిలిపి యిట్లనియె.

శ్లో. రేరే చేతః శృణు విమలహృత్పుండరీకాంతరస్థే
యస్మిన్ మాయావిలసిత జగత్కోటయస్సంతి భూమ్ని,
గోపాలం తం భజ నిగమవిద్యావిలాసానుపాలం
భూపాలం తం పరిహర పునర్జన్మబంధైకమూలమ్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఓమానసమా! నేను చెప్పెడు మాటవినుము. ఆశ్రీకృష్ణుడు సర్వజన హృదయకమలములయందునుండి ప్రకాశించుచున్నాడు. అతనియొక్క మాయాకల్పితములై యీజగములన్నియు నాప్రభువాజ్ఞలో నణగియున్నవి. అట్టివేదాంత వేద్యుడగు పరమాత్మయందుననే చేరియుండుము. అట్లుగాక! జన్మకర్మబంధములం జిక్కి స్వార్థపరులగు రాజులనెన్న డేనియుంగోరకుము. ప్రస్తుతసుఖములకై నిత్యానందమునుం బోగొట్టుకొనకుము.

౫. సావేరీ (రేగుప్తి) రాగము— అటతాళము.

ప. రే రే మానస గోపాలం భజదూరే పరిహర భూపాలం

అ. ఆరా దంతరతర మఖిలాత్మకబోధానందఘనం బాలం

1. విమలహృదయకమలోదారం వేదశమితవివిధవిషయాకారం
కమనీయతరకరుణాసారం సర్వసమభావభావమహోదారం

2. సామాదినిగమాంన్త సంచారన్ధీర ధీమనసన్స్మృతసుగుణాకారం
సమరసమేకమనంతమనన్వయ మమితనిరంతరసుఖసాగరం

3. జగదండకోటిపరాకాశం సర్వనిగమాంతవిదితస్వప్రకాశం
అగణితగుణమణివాగీశం దేవ మాగమరూపనిజాదేశం

4. విగళితమోహాజభవపాశంవిశ్వమంగళకృతతను మఖిలేశం
భగవన్తమాదిగురుంశివమద్వయచిద్గగనం నవనీతాశం

5. సుందరతరమురళీనాదం మునిబృందవిచింత్యసుందరపాదం
నందతనయ మఖిలానందం శరదిందువదన మిహగోవిందం

6. బృందావనహితగోబృందంధృత మందర మఖిలనిగమకందం
నందసునందాదివంద్యమనన్యక నారాయణతీర్థయతివరదం

తా. ఓచిత్తమా! శ్రీకృష్ణపరమాత్మనే ఆశ్రయింపుము. రాజులనెంతమాత్రము జేరబోకుము. ఆశ్రీకృష్ణుడు సర్వాంతర్యామియై సమీపమందయును దూరమనియునుం దలంపక నంతటయు నిండియున్నాడు. అట్టిబాలభావునియే భజింప గోరుము. ఆమహానుభావుడు మహాఉదారస్వభావుడును నిర్మలహృదయుడును తనచే నిర్మింపబడిన వేదధర్మములచే సర్వశాంతి నొసంగువాడును కరుణకు సముద్రుడును అసమానసుందరుడును సర్వమునకు పరబ్రహ్మ భావముననుం జూపుచున్నాడు. ఈనిత్య

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

స్వరూపుడు సామాదివేదములయందుండి పండితులగు మహాత్ములబుద్ధియందు విహ
రించుచున్న సుగుణసముద్రుడై యున్నాడు. తానొకవంశస్థుడనక నన్నివంశములను
నంశరూపములు తానెయై మితములేని సౌఖ్యములకు సముద్రుడయి యున్నాడు.
సకలబ్రహ్మాండములకు ఆధారుడును సకలవేదములయందునుం బ్రకాశించువాడును
వేదములనియెడుమణులచే నలంకరింపబడ్డవాడును అగు నామహాత్ముని మహిమలం దె
లియుటకు నాతని స్వరూపములగు వేదములుదప్ప మరేవియుం దెలుపజాలవు. ఆతని
కి వేరేమియు లేనివాడయి ఆనందస్వరూపుడయి సంసారాదిబంధము లేమియుం బొంద
నివాడయ్యును ఈభూభారమునడంచుటకై లీలామానసియై వర్తించుచున్నాడు.
చంద్రునిం బోలిన ముఖమును సర్వమునిజనవందనీయములగు సుందరచరణారవింద
ములం గలిగి సర్వజనానందకరమగు వేణునాదమొనరించుచు విహరించెడు ఆనందనం
దనుడు లక్ష్మీవరుడగు ఆదినారాయణుండని నమ్ముము. ఆవేదమూలమగు నారాయణు
డు మందరగిరినిం ధరియించిన శ్రీహరియే యీబృందావనమున గోవులమేపుచున్న బా
లకృష్ణుడు ఈ మహాత్ముండే నారాయణ తీర్థుల గాపాడు పరమాత్ముండని నమ్ముము.

శ్లో. ఇతి నిశ్చిత్య సా భైష్మీ గోవిందావాప్తయే హృది,
ఆరాధయంతీ తం కృష్ణం ప్రేమభక్త్యైదమాహ చ.

తా. ఈప్రకారముగా నారుక్మిణీదేవి ఆత్మయందు స్థిరపరచుకొని ఆశ్రీకృ
ష్ణుని నాత్మయందు ధ్యానమొనర్చుచు భక్తిప్రేమములచే మగ్నమునొంది తిరుగ
బలికెను.

౬. కమాస్ (పంతువరాళీ) రాగము—ఆదితాళము.

ప. గోపాలమేవ దైవతం భజే-సదా గోపాలమేవ దైవతం

1. సర్వలోకకారణం సత్యకామాదిగుణం
2. భక్తానుగ్రహాభివ్యక్త భవ్యమూర్తిధారిణం
3. యాదవాబ్ధిచంద్ర మిహ యతిజనమోహాపహం
4. కంసాదివైరివిరామ కలితదివ్యవిగ్రహం
5. గోపికాననకుముద గురుతరచంద్రోదయం
6. ఘోరసంసారకారణ వారణకేసరిణం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

7. మనసాఽపి న గణయామి మాధవాదన్యదైవం
8 భవ్యనారాయణతీర్థ దివ్యదృగ్విధాయినం

తా. ఆగోపాలకృష్ణుఁడే నాకు దేవుడని భజించెదను. కోరికలు నొసంగుట యు సత్యవాక్యపరిపాలనమును గల ఈసర్వలోకములకు మూలమైయున్న ఆపరమా త్మనే భజించెదను. భక్తరక్షణార్థమై తాను నిరాకారుఁడైనను ఆకారమునుం బొందియున్న ఆగోవిందునే భజింతును. తాపసవరులకు మోహబంధముల నడంచు టకై యదువంశమను సముద్రమునకు చంద్రునివలె జన్మించిన ఆశ్రీకృష్ణుని భజించె దను. కంసుడు మొదలుగాగల లోకశత్రువుల జయించుటకు దివ్యసుందరముతో మాన వాకృతినొందిన ఆపరమాత్మనే భజించెదను. గోపస్త్రీలయొక్క ముఖకుముదములకు పూర్ణచంద్రుడగు ఆశ్రీకృష్ణుని భజియించెదను. భయంకరమగు సంసారమువలన గలి గిన దుఃఖమను మదపుటేనుగుకు సింహమైన ఆగోవిందుని భజించెదను. ఆమాధవుని కంటె వేరుదైవమున్నాడని మనస్సునందైనను దలంపను. గొప్పభక్తుడగు నారాయ ణతీర్థులకు దివ్యజ్ఞానమొసంగిన ఆనారాయణుని నేనెల్లప్పుడును ధ్యానించెదను.

గ. తతో రాజవిగ్రహధారిణేసురవిద్వేషకారిణేశిశుపాలనామ్నే స్వాం దాతుం కృతనిశ్చయం స్వజనం జ్ఞాత్వాసారుక్మిణీగోప రమణీమానస మానససరోవరరాజీవరాజి విరాజమానరాజ హంసంమర్దితమహాసురకంసంభక్తజనరచితప్రశంసంగోవిందం ఆత్మానందం స్మారంస్మారంవిగతమానుషభోగతృష్ణా శ్రీకృష్ణై కబంధుత్వనిష్ణాతా నిజసహచరసాహచర్యావలంబినీసదాస్తే.

తా. రాజరూపధారియగు రాక్షసుడైన శిశుపాలునకు తననిచ్చెదమని తన వారలనిన విషయమునకు ఆరుక్మిణి మిగుల దుఃఖితురాలై గోపస్త్రీలమనస్సులను మానస్స రస్సులయందు విహరించుచున్న రాయంచయైయున్నవాడును కంసాదిరాక్షసుల వధిం చినవాడును భక్తరక్షకుడును సర్వశక్తియునగు నాశ్రీకృష్ణుని సర్వకాల సర్వావస్థల యందును ధ్యానించుచు భోజనమజ్జనాదులయందునను ఇచ్ఛమాని కృశీభూతదేహ యగుటచే లేచి యెచ్చటికేని బోవునెడ చెలులసహాయమునుం గోరుచు సర్వభోగముల యందును విరాగిణియై యుండెను.

రుక్మిణిశ్రీకృష్ణునకు బత్రిక నంపుట.

శ్లో. బ్రాహ్మణం బ్రహ్మవిద్వర్యం బ్రహ్మణ్యేవ పరాయణమ్,
దృష్ట్వా తు లిఖితం దత్వా తమాహానయ వైహరిమ్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. అట్లుండి కొన్నినాళ్ళకు ఒకబ్రహ్మజ్ఞానియగు బ్రాహ్మణునిం బిలిపించి ఆతనిచేతికి నొక ఉత్తరమిచ్చి ఓ బ్రాహ్మణోత్తమా! నీవు నాయందు దయగలవాడవై ఈలేఖ ద్వారకయందున్న శ్రీకృష్ణుని కొసంగి ఆయననిచ్చటికి దోకొరమ్ము. అని పంపెను.

శ్లో. లిఖిత్వా లిఖితం దత్తం విప్రహస్తే తు కన్యయా,
గృహీత్వా లిఖితం విప్రస్త్వరయా ద్వారకాం యయౌ.

తా. ఆరుక్మిణి తన స్వహస్త లిఖితమగు లేఖనే యిచ్చెను గావున ఆబ్రాహ్మణుడు మారాడక దానింగైకొని సత్వరమున ద్వారకకేగెను.

శ్లో. స గత్వా ద్వారకాం రమ్యాం దృష్ట్వా గోపాలనందనమ్,
విజ్ఞాపయామాస వచో రుక్మిణ్యా లిఖితం ద్విజః

తా. బహుతొందరగా ద్వారకాపురమున కాబ్రాహ్మణుడేగి ఆపట్టణసౌందర్యముం దిలకించుచు అందున్న శ్రీకృష్ణు నారసి రుక్మిణియిచ్చిన లేఖ నా శ్రీకృష్ణుని కొసంగి యింకా కొన్నిసంగతులు వాగ్రూపముగా వచించెను.

రుక్మిణ్యాః పత్రికాలేఖనప్రకారః—

౧. తథా హి శ్రీమతే సత్యకామ సత్యసంకల్పసర్వకామసర్వరస సర్వగంధ సర్వసంకల్పాదిగుణవతే కృతాకృత మాతృ మాన మేయభేదభిన్న సకల జగదాధారావభాసకాయ నిప్పత్యూహానిరతిశయానందావధీరితబ్రహ్మలోకానన్దాయ విశ్వవైశ్వానరాదిసకలనామరూపనిర్వాహకాయ సర్వత్రశక్తి సమన్వితాయ సర్వాంతర్యామిణే దుష్టనిగ్రహశిష్టప్రతిపాలకాయ భక్తానుకంపయాపరిగృహీతగోపకుమారభావాయకరచరణ నళినవిలసితధ్వజవజ్రాంకుశాది రేఖాయ మహాపురుష లక్షణాయ కనకమణిమయమకరకుండలకటకకటిసూత్రాంగదాది దివ్యభూషణభూషితాయ భక్తజనకామితకామవర్షి మహా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మోఘ నీలమేఘ సముజ్జ్వలవిద్యుత్పుంజకల్పదివ్యపీతాంబర ధారిణే శ్రీవత్సకౌస్తుభాదిశోభితాయ దీనదయాపరమూర్తయే శ్రీకృష్ణాయ శతకృత్వస్సహస్ర కృత్వశ్చ నమోనమః.

తా. శ్రీమంతుడవును కాంతిమంతుడవేగాక సత్యము కామము సంకల్పము కోరిక సకలరసములు సకలగంధములు సర్వయోగాహారములు మొదలగువాని ఆకారములయ్యును కానివాడవై సర్వకార్యములను అయినవాడవును వానిచేయువాడవును అవి చేయవలెనను జ్ఞానమును అనేక భేదరూపములతోగూడిన లోకమునకాధారుడవై ఆనందస్వరూపముతో ప్రకాశించువాడవును గొప్ప కొద్దిగాక బ్రహ్మలోకమువరకును వ్యాపించియున్న బ్రహ్మానందస్వరూపుడవును భూమి ఆకాశము అగ్ని మున్నగు భూతపంచకాది సర్వరూపనామములు నైనవాడవును సర్వశక్తితో గూడినవాడవును సర్వాంతర్యామివై దుష్టనిగ్రహశిష్టపరిపాలకుండవై భక్తులను మహాప్రేమతో జేరదీసెడు గోపబాలవేషములోనున్నవాడవును వజ్ర, అంకుశ, పద్మాదిరేఖలతో ప్రకాశించెడు హస్తపాదపద్మములు గలవాడవును మహాపురుషుడగు భగవల్లక్షణములు గలవాడవును రత్నఖచితమగు బంగారు కర్ణకుండల, కేయూర, కిరీట, మొలనూలు, మున్నగు అలంకారములచే నొప్పియున్నవాడవును భక్తజనులకు గావలసిన కోరికలను వర్షించుటకు తగిన పీతాంబరములను మెరపులతోగూడిన నల్లని దేహమగు నీలమేఘమైనవాడవును శ్రీవత్సము కౌస్తుభమణిచే ప్రకాశించు వాడవును దీనదయాపరుడవగు ఓకృష్ణా! నీకు నూరువేలవందనము లర్పించుచున్నదానను.

శ్లో. త్వత్ప్రసాదం పరం కాంక్షే కృష్ణ నాన్యం తు కామయే,
మనసా వచసా నూనం మత్పాణిగ్రహణం కురు.

తా. ఓకృష్ణా! నీకుదక్క నన్యమేదియును గోరనిదాననై మనోవాక్కాయములచే నిన్నే ధ్యానించుచున్నాను. గావున నన్ను వివాహమాడుట కంగీకరించుము.

౭. సావేరీ (మధ్యమావతీ) రాగము—అటతాళము.

ప. కాంక్షే తవ ప్రసాదం గోపాలబాల కేవల మే వాహం
1. అమిభాగ్యదాతార మతులభూరివిస్తారం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శమనీయకరుణాకరం గోపాలబాల
విమతమదవిదారకం విద్వజ్జనాధారం
శమితభూరిభూభారం శకలీకృతారినికరం

2. కామయే నాన్య మహం కంసారేతిదుహూహం
శ్యామసుందరవిగ్రహం గోపాలబాల
నామరూపనిర్వాహం నానాభువననివహం
త్వా మే వాఞ్ఛియే సాహం త్వరయానయమాంస్వగేహం

3. ధరణీమండలతిలక తాపసతారక
పరిజనసుఖకారక గోపాలక బాల
కలవేణునాదరసిక ఘనతరముక్తిక
వరనారాయణతీర్థ వారితదుస్తరానర్థ

తా. ఓ బాలగోపాలా! నేను నీదయను నొక్కటియే గోరుచున్నాను. ఇతర మేమియు నక్కరలేదు. సమస్తభాగ్యముల నిచ్చువాడవును సాటిలేక నంతటనునిండి యున్న చక్కని కరుణకు స్థానమయినవాడవును దుర్జనుల మదమునడంచుచు విద్వాంసుల కాధారమైనవాడవును గొప్పదై భరింపరాని భూభరమును మాన్పినవాడవును శత్రువులను తుండతుండములుగా ఖండించినవాడవును నేనింకొక టెద్దియుంగోరు దాన నుగాను. ఓకంససంహారణా! నీలమణిప్రకాశమగు సుందరరూపముం గల ఓగోపాల బాలా! సమస్తనామరూపములచే జగన్మయుడవైయున్న ఓకృష్ణా! నిన్నే కోరియున్న నన్ను తొందరగా నీనివాసమునకుం గొంపొమ్ము. భూలోకమునకు తిలకమైనవాడా తపస్వులరం దరింపజేయువాడా! దాసజనులకు సౌఖ్యము నొసంగెడువాడా! గోవుల పాలించువాడా! వేణునాదమందు ప్రీతిగలవాడా! గొప్పముక్తిచే నలంకరింపబడ్డ వాడా! నారాయణ తీర్థుల యశుభములం బోగొట్టినవాడా!

శ్లో. నాన్యం వృణే పతి మశేషగురో రనంతాత్,
త్వత్త స్సమ స్తగుణధామభి రాత్మతుల్యాత్,
క్షేమం సదేవ గురుదేవశిఖామణే త్వాం
యాచే త్వదంఘ్రికమలే ప్రణతాస్మి నిత్యమ్.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఓజగద్గురువైన కృష్ణా! నిన్నుతప్ప యెట్టిమహారాజునైనను పతిగాగోరు దానను గాను. నీవు అంతములేనివాడవై సకలసద్గుణములకు నాటపట్టయిన వాడవును నాకు తగిన నాథుండవును నాకు ఆనందమున్నూ దైవమవున్నూ గురుడవున్నూ అయి యున్న నాశరహితుడవగు నిన్నే నీపాదములనే ఎల్లప్పుడును ధ్యానించుచుందును.

రా. సావేరి (శహనా—మోహనా) రాగము—ఆదితాళము.

ప. క్షేమం కురు సతతం గోపాల-మమ క్షేమం కురు సతతం

అ. శ్యామంతవపాద కమలేభ్రమరీభవతు శ్రీ
మన్మమ మానసం మధుసూదన

1. అక్షీణకరుణానిధే-ఆనందఘన ప్రక్షీణదోషతతే
శిక్షితాసురగణ రక్షితనిజజన
కుక్షిస్థితానేక కోటిలోకావన

2. ప్రహ్లాదభయవిదూర-పరమయోగి పావన భువనాధార
మోహరహితచిత్త మానిమానసహంస
సాహసహతవైరి సంఘమహోదార

3. అజితవిజయగోపాల-అనంతలీల అద్భుతపదకమల
విజయద్వారకాపురీ విమల కమలాలోల
నిజనారాయణతీర్థ నిత్యానందబాల

తా. గోపాలకృష్ణా నాకు నిరంతరమును క్షేమము నొసంగుము. ఓమధువైరీ! నామనస్సనియెడు తుమ్మెద నీపాదపంకజామృతమునే భక్షించుచూ జీవింపగోరియున్నది. నాశముగాని కరుణచే సముద్రమైనవాడవును గొప్పఆనంద స్వరూపుడవును సమస్తపాపములం దెగటార్చువాడవును రాక్షసమూకలం ద్రుంచి భక్తలోకమును రక్షించెడు వాడవును సమస్తబ్రహ్మాండములను కుక్షిని ధరించియున్నవాడవును ప్రహ్లాదుడను భక్తవరుని భయముందీర్చి మహాయోగుల కుపావనుడవై భువనములకు నాధారుడైనవాడా! సారరహితమగు సంసారమోహముల నంటక మునిజనుల మనస్సులను సరస్సులయందు విహరించెడు రాజహంసమా! పరాక్రమశాలురగు శత్రువులంబరిమార్చువాడా! స్వసంఘమందు (యదువంశమందు] ఎన్నడునులేని ఉదారసాహసము గలవాడా! జయించుట కెవ్వరికినిం దరముగాని పరాక్రమముగల గోపాలమూర్తీ! గణనా

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

...కను లీలలుగల మహిమాన్వితమగు పాదపద్మములు గలవాడా ! శత్రువులకభేద్య ...ద్వారకాపురమహాలక్ష్మికి ప్రియుడవై నీభక్తుడగు నారాయణతీర్థులను నిరతానం ...మొనంగెడు స్వామీ? నీవేనాథర్తణ్యై రక్షించుము.

శ్లో. గౌరీశంకరపూజార్థం యాత్రా మే నగరాద్బహిః,
యదా తదా హ్యవసరో భవతో మత్పరిగ్రహే.

తా. ఓకృష్ణా ! నేను ఉమామహేశ్వర పూజార్థమై యూరిబైటికరుదెంతు ...నీవువిదర్భకేతెంచి నేను దేవీ ఆలయమునుండి గృహమునకేగుచున్న సమయమున ...న్ను నీవెత్తికొని పోవచ్చును. గాన అట్లొనరింపుము.

శ్లో ఇతి విప్రముఖాచ్ఛ్రుత్వా రుక్మిణ్యా లిఖితం హరిః,
ప్రత్యుత్తరం లిఖిత్వాఽథ తత్ర గంతుం మనో దధే.

తా. ఇట్లు రుక్మిణివ్రాసియులేఖ మంసుంతుటయేగాక ఆలేఖమతెచ్చిన బ్రాహ్మ ...ణునివచనపూర్వకముగా జెప్పిన నంతయు శ్రీకృష్ణు డంగీకరించి తగుజబాబువిప్రుని ...చేతికి వ్రాసియిచ్చి తాను విదర్భకు ప్రయాణసన్నాహం బొనర్చెను.

రు క్మి ణీ వి ర హ ము.

రుక్మిణీవచనమ్ —

శ్లో. హేసూనాస్త్ర సముల్లసద్విరహిణీసంహారదోషా దిహ
ప్రాప్తోసి త్వమనంగతాం తవశరాః పంచత్వ మాపుర్ధ్రువమ్,
చాపస్తే ధరణిం గతః స్మర నదీగామీ త్వదీయో ధ్వజః
ఏవం కృచ్ఛ్రగతోపి మన్మథ వధూహింసాగుణం నోజ్ఝసి.

తా విదర్భయందు రుక్మిణీదేవి విరహవేదన నొందుచు మన్మథునుద్దేశించి ఓరి ...దనా! మావంటిఆడువాండ్లను విరహానలముచే మృతినొందజేయుచుందువు గావుననే ...స్త్రీహత్యాదిదోషమువల్ల నీవు అంగవిహీనుడవైతివి నీబాణములు మరణ ...మొందుటయు (పంచత్వము అనగా మృతినొందుటయును అయిదౌటయును అని ...ర్థము) నీధనుస్సు నేలంబడి చెడినది. (అనగా పుష్పధనుడౌటచే పుష్పములు గాలికి

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

నేలంబడి చెడిపోవును అనిభావము) నీబావుటా నీళ్ళంబడి మునిగెను. (మత్స్యము మకరము మన్మథునికి ధ్వజములు గావున ఆరెంటును జలచరములే అగుట) ఓమారా! ఈకష్టములన్నియు నీకు స్త్రీహత్యవలననే గల్గినవని తెలిసికొనియు ఆక్రోశమొనర్చుటమానకున్నావు.

శ్లో. అకళంకః కమలాప్తస్సామ్యశ్శౌరిర్భవాంస్తు సకళంకః,
కమలారిరుగ్రమాళిః కథమిందో తవాప్యహో విధునామ.

తా. తరువాత చంద్రుని జేర్కొని ఓచంద్రా! శ్రీమన్నారాయణునికిం గల విధు అను పేరుతో నిన్ను బిలుచుట నాలోచించగా నాశ్చర్యముగా నున్నది. ఏమంటివా! ఆనారాయణుడు కళంకములేనివాడును కమలయను లక్ష్మీదేవికి ఆప్తుడైనవాడును మహాశాంతమూర్తియును (శాంతమునకు వర్ణము నలుపు గావున నీలవర్ణము గలవాడు అనిభావము) అయియున్నాడు. నీవో! కళసహితుడవును కమలములకువిరోధివిని తెల్లనిమూర్తి గలవాడవును (అనగా తెలుపు ఉగ్రవర్ణము అంతేగాక శివుని యొక్కఅష్టమూర్తులలో నొకడవై యున్నావు) అట్టినారాయణ వ్యతిరేకగుణములు గల నీకు నారాయణ నామమెందులకు గల్గినదో తెలియరాకున్నది.

శ్లో. శ్రీకృష్ణహృదయం జ్ఞాత్వా పునరాగమనే ద్విజః,
శ్రీకృష్ణాగమనోత్సాహం ప్రాహ భైష్మీం ప్రతి ప్రియమ్.

తా. అట్టిసమయమున శ్రీకృష్ణునియొద్దకేగిన బ్రాహ్మణుడు తిరిగి రుక్మిణియొద్దకువచ్చి శ్రీకృష్ణుడు విదర్భకువచ్చి రుక్మిణిని గ్రహించెదనని చెప్పి పంపినదోత్సాహవాక్యము లిట్లు వచియింపం దొడంగెను.

రా. యదుకులకాంభోజీరాగము — ఆదితాళము.

ప. శరణం జగతా మేవ సకలాంత రాత్మా
త్వర యై వాయాతి హరిస్తే మతి మాతను తే

1. వనమాలీ కిల నూనం వసుదేవాపత్యం
సనకాదిమునిహృదయ [illegible]

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. చారుతరేణరథేన దారుకసారథినా
ద్వారవతీనగరా దాయాతి తవస్వామీ

3. మా బాలే కురు చింతాం మంజుతరాలాపే
మాధవ మేష్యసి నూనం వసుధాతలతిలకం

4. క్షేమం కురుతే తవ క్షీరాబ్ధిశాయీ
శ్రీమా నఖిలాత్మా చామీకరపరిధానీ

5. హరిచరితమధు నారాయణ తీర్థముఖోద్గళితం
పరిజనమునినరమత్త భ్రమరై రాపీతం

తా. ఓఅమ్మా! సకలాంతర్వర్తియగు శ్రీకృష్ణుడు అతిశీఘ్రముగా మనయిద కువచ్చి నీఅభిప్రాయమును చెల్లించనున్నాడు. నిత్యము పుష్పమాలలచే బ్రకాశిం ను సనకాదిమునులచే బ్రణుతులందెడు ఆవసుదేవుని కుమారుడగు శ్రీకృష్ణుడు ము ముగా నిచటికివచ్చును. మహాసుందరమగు రథమున నధిష్టించి దారుకుడను సారథి గూడి నీమనోహరుండా ద్వారకానగరమునుండి వచ్చుచున్నాడు. ఓకన్యామణీ! ఇంపైన పలుకులు భాషలుగల రుక్మిణీ! యిక నీవు చింతింపకుము. భూలోకాలంకారు డగు శ్రీకృష్ణుడు ఇటకరుదెంచి నిన్ను గ్రహించగలడు. నీవందుకింతేని సందియం పకుము. శ్రీమంతుడైననాడును పాలసముద్రమునం బవళించువాడును కనకాంబరధా రియగు ఆశ్రీకృష్ణుడు నీకు మంగళము లొసంగును. నారాయణతీర్థుల ముఖమనె పద్మమునుండి శ్రీమన్నారాయణకథన మనుసుధను స్రవించుచుండ భక్తులెల్లరు పానమొనర్చి తరించుచున్నారు.

శ్లో. ద్విజముఖసరసిజగళితం హరివచనామృతం సమాపీయ,
ఆనందానుభవాఢ్యా రుక్మిణ్యాస్తే మనస్సమాధాయ.

తా. ఇట్లు ఆబ్రాహ్మణముఖపద్మమువల్లనుంచి జారెడు అమృతమాయను అతి మధురములగు శ్రీకృష్ణవాక్యములను ఆరుక్మిణి తన శ్రవణదోయిళ్ళంగొని మనస్సు తృప్తిదీరంగ్రోలి మనశ్శాంతి నొందెను.

రుక్మిణీస్వయంవరము.

1. అథ కోసల కురుపాంచాల మైథిల చేది మాగధ మత్స్య మాళవ
వంగకళింగ సౌరాష్ట్ర ఘూర్జర మహారాష్ట్ర సైంధవ కాశ్మీర

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కేరళకొంకణద్రవిడనేపాళకర్ణాటకాదిదేశాధిష్ఠితారో మహా
ప్రభావాః అతిరథమహారథాదిపద్మమహాపద్మసంఖ్యాకసైన్య
కాః రాజతజాంబూనదమహార్హవజ్రవైడూర్యమరకతాది
విచిత్రరత్న యుతానేకకోటితటిద్రత్నప్రద్యోతమాన దివ్య
విమానసమారూఢాః ధిక్కృతసురసంపదః మత్తమాతంగ
తురంగవాహనవాహినీశతపరివేష్టితాః మదనమదాపహారి
సౌందర్యశాలినః సకలకలాకుశలాఃకుండిననగరవరపరిసరస
ముదితాః పంక్తిరథా స్సమాసతే.

తా. అంత స్వయంవర దినము సమీపింపగా కోసల, కురు, పాంచాల, మిథిల, చేది, మగధ, మత్స్య, మాళవ, వంగ, కళింగ, సౌరాష్ట్ర, ఘూర్జర, మహారాష్ట్ర, సింధు, కాశ్మీర, కేరళ, కొంకణ, ద్రవిడ, నేపాళ, కర్ణాటక మొదలగు దేశాధీశ్వరులు అఖం డప్రభావముంగల అతిరథులుమహారథులైనవారలనేక పద్మమహాపద్మాది సంఖ్యలుంగల సేనలతోగూడి మేలిమిబంగారుతో జేయబడి అందు స్థాపింపబడు వజ్రవైడూర్యాదిమహా రత్నములు తటిల్లతావిరాజమానములై ప్రకాశించుచుండు దివ్యరథారోహణులై ఇం ద్రాదిదేవ సంపదలం దిరస్కరింపందగిన మదపుటేనుగులును గుఱ్ఱములు మొదలగు ననేకవాహనారూఢులై తమతమసైన్యములు తమ్ముజుట్టుకొని నడచుచుకుండినగర సమీ పమునకు వచ్చిన ఆరాజమండలము మన్మథునిదిరస్కరింపం దగిన సౌందర్యవంతులును దేవేంద్రుని తిరస్కరించెడి భోగపరాయణులును మహాధైర్యస్థైర్యములుం గలిగిన వారై యుండిరి.

శ్లో. త్రైలోక్యసంపత్కలయావతీర్ణా
యా రుక్మిణీ సాగరరాజకన్యా,
సేయం భవానీభవభావయుక్తా
సంపూజ్య నిర్యాతి సఖీసమేతా.

తా. అంత నా త్రిభువన మోహినియై యవతరించిన ఆలక్ష్మీదేవియగు రుక్మిణీదేవి పార్వతీపరమేశ్వరులం బూజించుటకై యూరు బైటనున్న శివాలయమునకేగి అందునా యుమామహేశ్వరుల నారాధించి మరలి నారాజులెల్లరుంగల స్థానమునకు తమచె లులంగూడి వచ్చెను.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. అ త్రాంతరే ద్వారవతీనగర్యా
రథేన గత్వా స రథాంగపాణిః,
ఆస్తే మహీపాలమహాసభాయాం
సూర్యో యథా దీపసహస్రమధ్యే.

తా. అట్టిసమయమునకే శ్రీకృష్ణుఁడు ద్వారకాపురమునుండి రథారూఢుఁడయి వచ్చి ఆరాజమండలము మధ్యను అనేక వేలదీపముల నడుమనూర్యమండలమునుం బోలి ప్రకాశించుచుండెను.

గ. తత్ర ఖలు వేత్ర పాణయః నిరస్తసమస్తసమ్మర్దా రుక్మిణ్యాః పరిజనాః పరితో బభూవుః.

తా. ఆరుక్మిణీదేవి దేవాలయమునుండి వచ్చుచుండగా భటవర్గము బెత్తము లు చేతంబూని వానిచే మార్గమున కడ్డముగానున్నవారల నెడలించుచు మార్గము చేయుచుండిరి.

శ్లో. పదాంగుళిన్యస్తదృశం వ్రజన్తీం
భైష్మీం ప్రతిప్రాహ చ దర్శయన్తీ,
తస్యాస్సఖీ రాజసుతాన్ క్రమేణ
వేత్రేణ విజ్ఞాపయతీవ దూతీ.

తా. అంతనారుక్మిణి తలవాల్చికొని తనపాదముల యందుంగల బొటనవ్రేళ్ళ నే జూచుకొనుచు ఆరాజమండలమధ్యమున నడచుచుండ నయ్యెడనొకచెలి ఆమె కారాజుల వేత్త్రేర జూపుచు నిట్లనియె.

౧౦. ముఖారిరాగము—అటతాళము.

1. దూతీ. కోమలాధరి రుక్మిణి కోసలాధిపతి రయం
కామసుందర మాళలయ కల్యాణిరాజకన్యకే

2. రుక్మిణీ. దూతి మాకురు విలంబం నీతిసారజ్ఞేసుందరి
భాతి కిన్న తే మామకం భావుకం మానసవృత్తం
3. దూతీ. పశ్య పాంచాలమైథిలా పార్థివా వథ సంపన్నే
నిశ్చలా విభూతి ర్యత్ర నీతి రప్యబ్జలోచనే
4. రుక్మిణీ. తారకా ఇవ దృశ్యంతే శారదచంద్రసన్నిభా
వారయ దూతి పార్థివాన్ సారవివేకచతురే
5. దూతీ. కౌరవం కలయ దేవి కురుదేశాధిప మిహ
పౌరజానపదోపేతం పద్మ పత్రవిలోచనే
6. రుక్మిణీ. అత్ర కిన్ను తే విచిత్రం చిత్రచారిత్రసంపన్నే
తత్ర తత్రాట తన్వంగి తామసీ మా భవ దూతి
7. దూతీ. మాగధమత్స్యమాళవ వంగకళింగసౌరాష్ట్ర
నగరఘూర్జరదేశ నరపాలానాలోకయ
8. రుక్మిణీ. సంతు రాజానో దూతికే సఖి సహస్రశో భువి
కిం తతో మే చల బాలే కీర్తి మాకలయ మయి
9. దూతీ. కేరళనేపాళకోంకణద్రవిడాన్ధ్రకర్ణాటకకోసలకురుపాంచాల
ధారిణీ పాలకా నవ ధారయరాజకన్యకే
10. రుక్మిణీ. చర్వితచర్వణే నాలం చక్రిణం దర్శయ బాలే
సారకమలసంకాశాక్షం శారదచంద్రసన్నిభాస్యం
11. దూతీ. సుందరం పశ్య సుందరి నందయశోదానందనం
నందనందన మాకలయ నారాయణతీర్థయతిగీతం
12. రుక్మిణీ. ద్వారకాపురీపాలకం దూరితదుర్జనజాలకం
ధీర మాకలయే కృష్ణ-వసుదేవదేవకీతనయం

దూతిక—ఓమృదుమాధుర్యములతో నొప్పియున్న యొరప్రినిమోవిగల రుక్మిణీ, మన్మథునితో తుల్యమగు సౌందర్యశాలియగు, రాజవరుడు కోసలదేశాధీశ్వరుడు, నీవిటు జూడుము.

రుక్మిణీ—దూతీ! కాలాతీత మవనీయకుము. నీవు సమస్తనీతిశాస్త్రము లెరింగినదానవే గదా! నామనోనిశ్చయమైయున్న శుభకరమగు అభిప్రాయమేదియో నీకు తెలియదు గనుకనా!

దూ—ఓపద్మనయనా! ఈపాంచాల మిథిలాదేశాధీశ్వరులం జూడుము. వీరుమహదైశ్వర్య సంపన్నులు వీరి రాజ్యమందు నీతికిని ఐశ్వర్యమునకును కొదువలేదు.

రు—ఓదూతీ! నీకు తెలియని దేదియునులేదు. ఈరాజులెల్లరును శరచ్చంద్రునియొద్ద నక్షత్రములని తలంచుము.

దూ—పద్మములవంటి విశాలనేత్రములుగల ఓరుక్మిణీ! ఈమహారాజు కురుదేశమునకధీశ్వరుడు. ఈయనదేశమందుం గల పౌరులతోను సైన్యముతోను మిత్రత్వముగా కలసియుండును.

రు—ఓదూతీ! నీచరిత్ర చిత్రమై యున్నది. నీకిచ్చట చిత్రములతో నవసరము బెట్టుకొనకుము. ఆవైపునకుం బోదమురమ్ము.

దూ—ఓదేవీ! ఇచ్చట వీరినింజూడుము. మగధ, మత్స్య, మాళవ, వంగ, సౌరాష్ట్ర, ఘూర్జర, దేశాధీశ్వరులు వీరలే.

రు—ఓసఖీ! ఈలోకమందు యెందరెందరో రాజులున్నారు. వారితోనెల్ల నాకేమిపని! లెమ్ము. యశముచు నాకొసంగుము.

దూ—రుక్మిణీ! కేరళ, నేపాళ, కొంకణ, ద్రవిడ, ఆంధ్ర, కర్ణాటాధీశ్వరుల నవలోకింపుము.

రు—దూతీ! నమలినదే నములినట్లు మాటిమాటికిం జెల్పనేలెందుకు. గొప్పకమలముల వంటి నేత్రములు గలట్టియు శరత్కాల చంద్రబింబముతో సమానముఖముగల చక్రధరుడగు అశ్రీకృష్ణునిం జూపుము.

దూ—ఓసుందరీ! భువనసుందరుడగు నాశ్రీకృష్ణుడిచ్చటం గలడు. నందునికియశోదకు ఆనందమిచ్చుటకై నందబాలునిగా రూపించి నారాయణ తీర్థులచే పూజింపంబడు అశ్రీకృష్ణునిం జూడుము.

రు—ద్వారకాపురపాలకుడగు దేవకీవసుదేవనందనుని దుష్టరాక్షసమర్దనుని రుక్మిణీదేవి గాంచెను.

శ్లో. వైదర్భీవసుదేవసూనునయనాన్యోన్యన్యవిన్యాసతో
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri
ధన్యానామపి ధన్యతాం......కన్యావరాణాం ధురి,

అన్యోన్యోపమితాని యాని భువి సంత్యన్యాని వస్తూని తత్
సర్వస్యాప్యుపమాపయంత్వితి తయోశ్చిత్తైకతాంకుర్వతే.

తా. రుక్మిణీదేవియొక్కయు శ్రీకృష్ణునియొక్కయు ప్రేమతోఁగూడుకున్న చూపులు గలియుటలో భార్యాభర్తలకుంగల అనురాగమును జూపుచు ఆకన్యావరుల మనస్సులనుగూడఁ నొకదానిలో నొకటి సయ్యోగమగు నట్లొనరించెను.

కృష్ణుడు రుక్మిణిని రథముపైనిడుకొని ద్వారక కేగుట.

శ్లో. గృహీత్వా పాణినా పాణిం రుక్మిణ్యాస్త్వరయా ప్రభుః,
ఆరోప్య స్యందనే భైష్మీం ద్వారకాం ప్రస్థితో హరిః.

తా. అట్లా రుక్మిణి తనయొద్దకు రాగానే ఆమెహస్తములు తనహస్తములతో బట్టి రథంపై నిడుకొని శ్రీకృష్ణుడు తనపురమునకు ద్వారకకుం బోవ బ్రయత్నించు చుండగా,

శ్లో. రుక్మీ తు సమరే కృష్ణం జేతు మగ్నిం పతంగవత్,
ప్రవృత్తస్తేన నిర్జిత్య రథే బద్ధః పశు ర్యథా.

తా. అగ్నిమీదికి నురికెడు పక్షివలె నాశ్రీకృష్ణునిపైకి నారుక్మిణీదేవి పెద్దన్నగు రుక్మి యుద్ధమునకుం బోవ నాకృష్ణుం డతనింబట్టి పశువునిం గొయ్యకుగట్టినట్లు తనరథమునకుం గట్టివై చెను.

శ్లో. రుక్మిణ్యా ప్రార్థితః కృష్ణో రుక్మిణం చ తదగ్రజమ్,
ప్రాగ్బంధాన్మోచయిత్వాఽథ ప్రహసన్ ద్వారకాం యయౌ.

తా. అంతదన యన్నను విడిచిపుచ్చుమని రుక్మిణి శ్రీకృష్ణునిం బ్రార్థింపగా నా కృష్ణుం డాతనిం జంపక విడిచిపెట్టి తానురుక్మిణితో గలసి మహాసంతోషముగా ద్వారకకుం జని ద్వారకావాసుల నానందింపజేసెను.

శ్లో. సమగ్రసేనయా సార్ధం మధ్యేమార్గం సమాహితః,
బలభద్రోఽఖిలాన్ జిత్వా పార్థివాన్ ద్వారకాం యయౌ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. పూర్ణముగా సైన్యసమేతులై రుక్మిణిస్వయంవరమునకు వచ్చిన రాజులు సమరాభవమున కోర్వలేక శ్రీకృష్ణరథమునకడ్డమైయుద్ధముసేయబోవ వారల నందరిని బలరాముడు నిరాయాసముగా జయించి ద్వారకలో బ్రవేశించెను.

శ్లో. రుక్మిణీసహితే కృష్ణే ద్వారకాపురమాగతే,
వసుదేవాదయస్సర్వే సంతుష్టాస్తాశ్చ యోషితః.

తా. రుక్మిణీసమేతుండై శ్రీకృష్ణుడు ద్వారకలో బ్రవేశించుటం గాంచి అచ్చటంగల వసుదేవుడు మున్నగుపురుషులు దేవకి మొదలగు స్త్రీలును పరమానందము నందిరి.

౧. తతఃఖిలు ద్వారవత్యాం సకలసురభూసుర గరుడగంధర్వ కిన్నరవిద్యాధరప్రముఖామరసహితసంపదధరీకృతేంద్రమహా సభాయాంతప్తజాంబూనదానేకకోటిచంద్రరవికాంతస్ఫటిక సంఘటిత వజ్రవైడూర్యాద్యనేకరత్నస్తంభమంటపవిరాజ మాన సురగురుస్పర్ధావర్ధిత విద్యాసద్విబుధోన్నత సంకులా యాం అనేకకోటి మహాకవివందిగాయ పరిహాసకాది లక్షణ లక్షితాయాం ఇక్షుక్షీరదధిమధు ఘృతగుడగోరోచనజీరకమ రీచికాదిమంగళద్రవ్యసంభారవత్యాం గర్గప్రభృతయః వసు దేవానుమత్యా మహాసంకల్పపూర్వకం రుక్మిణీకృష్ణయో ర్గాంధర్వవిధినా వైవాహికమహోత్సవాయ లగ్నాష్టక మారభంత.

తా. అంతట నాద్వారకయందు శ్రీకృష్ణ రుక్మిణుల వివాహార్థమై నిర్మింపబడి కల్యాణ మంటపమున సమస్త దేవతలును బ్రహ్మర్షులును గరుడ గంధర్వకిన్నరకింపురుష ఆది దేవయోనులచే నలంకరింపబడి యుండుటచే దేవేంద్రభవనమాయనం దోచుచు పుటముదీర్చిన బంగారముతో జేయబడి అనేకకోట్లు సూర్యచంద్రకాంత శిలలును స్ఫటి కములతో గూర్చిన వజ్రవైడూర్యమాణిక్యాద్యనేక రత్నఖచితమగు స్తంభములతో ప్రకాశించెడు ఆమంటపమునందు బృహస్పతివే వినుతింపబడెడు విద్యాపారగులగు బుధ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

వరులచేతను అనేకకోట్ల సంఖ్యగల మహాకవులతోను గాయక పరిహాసకాది సప్తాంగము లచే నలంకరింపంబడి చెరుకురసము పాలు పెరుగు తేనె నేయి బెల్లము గోరోచనము జీలకర్ర మిర్యములు మొదలగు మంగళద్రవ్యములుంచబడి వసుదేవుని అనుమతి ప్రకారముగా గర్గముని మొదలగు పురోహితులు శ్రీకృష్ణరుక్మిణీదేవుల (పీటలయందుం గూర్చుండబెట్టి) నాసనాసీనులం గావించి గాంధర్వవిధిగా వివాహ మొనరింపనారంభించి అందులగ్నాష్టకము లిట్లు పఠింపం దొడంగిరి.

లగ్నాష్టకము.

శ్లో. సత్యజ్ఞానసుఖస్వరూపమమలం సర్వోత్తమం నిత్యదృక్
ప్రత్యక్తత్త్వమచింత్యశక్తివిలసద్విశ్వం పరం బ్రహ్మయత్,
లోకానుగ్రహవిగ్రహస్య జగతాం నాథస్య తస్యామరాః
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
సులగ్నే సావధాన.

తా. సత్యజ్ఞానానందములకు స్వరూపమైనవాడవును కళంకరహితుడవును సమస్తవస్తుజాలమందు నుత్తముడవును ఎల్లప్పుడు నున్నవాడవును సర్వసాక్షియగు పరతత్వమై ఆలోచనకు దొరకనివాడవును సమస్తలోకములయందున ప్రకాశించు వాడవును పరబ్రహ్మమైన నీవు యీలోకమును రక్షించుటకై మానవాకృతిని భూమిని నుద్భవించిన జగన్నాథుడవైన నీకు ఈరుక్మిణిని వివాహమాడు ఈసమయమున సమస్తదేవతులు సర్వమంగళములనొసంగుదురు గాత.

శ్లో. గంగాద్యాః సరితో గ్రహాశ్చ శుభదా గంధర్వవిద్యాధరా
దిక్పాలా ఋషయశ్చ దేవమునయో దేవ్యశ్చగౌర్యాదయః,
శ్రీవత్సాంకితవక్షసస్సుమనసామగ్రేసరస్య ప్రభోః
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
సులగ్నేసావధాన.

తా. గంగాయమున మున్నగు పవిత్రనదులును సూర్యచంద్రాదిశుభ గ్రహములును గంధర్వులు విద్యాధరులు మున్నగుదేవయోనులును శ్రీవత్సమనియెడు శుభచిహ్న

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ముతో నొప్పియున్న నక్షభాగము గలిగి లెస్సయగు సామర్థ్యముచే ప్రకాశించెడు నీకును రుక్మిణికిని జరుగు ఈవివాహమందు సర్వమంగళములు నొసంగుదురు గాత.

శ్లో. యో గోపీనయనోత్పలై రనుపమైరారాధితో గోకులే
గోభిర్గోపసుతై రనేకమునిభి ర్హృత్పద్మకోశాంతరే,
మాయామానుషవిగ్రహస్య మరుతస్తే వాలఖిల్యాదయో
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
సులగ్నే సావధాన.

తా. ఓగోపాలకృష్ణా! గోపాంగనల నయనోత్పలములచే (కన్నులను కలువలచే) నర్చింపంబడుచు గోకులక్షేత్రమందు అనేకగోపాలురచేతను గోవులచేతనుమహామునులచేతను మనోపద్మాంతస్థితుడవై ఆరాధింపబడుచుండెడి మాయామానసివై వ్రిచారమొనర్చెడినీకును ఈరుక్మిణికిని వివాహసమయమగు నిప్పుడు దేవతలును వాలఖిల్యవైఖానసాదిమునులును మంగళములొసంగుదురుగాత.

శ్లో. బ్రహ్మవిష్ణు రుమాపతి శ్రృతిచయోవాణీ రమోమాయుతా
ఆదిత్యా వసవో గణాధిపముఖా రుద్రాశ్చ భద్రప్రదాః,
కాలాంభోధరదివ్య కాంతివిలసత్కాయస్య మాయావినో
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
సులగ్నే సావధాన.

తా. సరస్వతీ, లక్ష్మీ, పార్వతీ సహితులగు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులును ఆగమములును ద్వాదశసూర్యులును పదియార్వురు వసువులును విఘ్నేశ్వరుడును ఏకాదశరుద్రులును మంగళకరమగు మానుషవిగ్రహుండవును నీలమేఘకాంతులచే విరాజిల్లెడు నీకును రుక్మిణీదేవికిని జరుగుచున్న యీవివాహసమమున సమస్తశుభములనొసంగుదురు గాత.

శ్లో. వంశీనాదవినోదనందితసునందాద్యోఽనవద్యో మహాన్
నందాద్యైరభిపూజితః పరమయాభక్త్యా ముహుర్లాలితః,
యః పూర్వం కమలేక్షణస్య కమలానాథస్య తస్యామరాః

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
సులగ్నే సావధాన.

తా. ఓమహాత్మా! నీమురళీనాదగానముచే సనకసనందనాది మునులకానంద మనొసంగుచు నందుడు మున్నగు యదువృద్ధులకు ముద్దుగొల్పువాడవై మాటిమాటి కిని వారలచే పూజలనుగూడ పొందుచుండెడి ఓలక్ష్మీనాథా, కమలాయతలోచనా ! ఇప్పుడునీకును రుక్మిణికిని జరుగుచున్న వివాహమందు సర్వదేవతలును మంగళము లొ సంగుదురు గాత.

శ్లో. విద్యుత్పుంజనిభాంబరస్య విలసద్గ్రైవేయకస్య ప్రభోః
ముక్తాహారమహార్హ కౌస్తుభమణిగ్రీవస్య కృష్ణాత్మనః,
పూర్ణేందుప్రతిమాననస్యసుతరాం పూర్ణస్యభక్త్యాఽమరాః
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
సులగ్నే సావధాన.

తా. తొలకరి మెరుపులతోను నక్షత్రములతోను పూర్ణచంద్రునితోను గూడి యున్న ఆకాశమువలె ప్రకాశించెడు పీతాంబరములు ముత్యాలహారములు కౌస్తుభ మాణిక్యము మొదలగు చిహ్నములతోగూడిన కటిప్రదేశము కంఠము వక్షము ముఖ ము మున్నగు దివ్యాంగములుం గల నీలదేహముతోనొప్పియున్న ఓకృష్ణా! నీకును రుక్మిణికిని జరుగుచున్న ఈవివాహమున సమస్తదేవతలును మంగళముల నొసంగు దురు గాత.

శ్లో. మీనాంకాధికసుందరస్సురవధూదృక్చాతకాంభోధరో
గోపీమండలమండనాంచితతనుర్యస్సుందరః పూరుషః,
తస్యాఖండసుఖాత్మకస్య విదుషామేకాత్మకస్య ప్రభోః
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
సులగ్నే సావధాన.

తా. మన్మథునిం దిరస్కరించెడు చక్కదనముచే దేవకాంతల నేత్రములని కూడి చాతకపక్షులకు వర్ష మేఘమువలెఁ గనఁబడుచు (చాతకపక్షులు అంతరిక్షము

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

గా జారెడి వరషధారలనుం దప్ప నెంతదాహముఁ గల్గినను యితరనీరముఁ గ్రోలవుఁ గావున వానికి వర్షమేఘము లగపడిన, మహానందము నొందును. అట్లనే ఈ శ్రీకృష్ణుని దివ్యరూపదర్శనమునకు దేవతా స్త్రీలు సంతోషముతో గాచియుందురు. అనిభావము) గోపికాస్త్రీలు చుట్టికొనియుండ వారి నడుమ దివ్యమంగళ విగ్రహుఁడవై ప్రకాశించు వాఁడవై వారల కనంతానందము నొసంగెడు ఓకృష్ణా! నీ రుక్మిణీ వివాహ కాలమ్ము సర్వశుభములుఁ జేకూరుఁగాక.

శ్లో. యే సత్యం ప్రవదంతి సర్వభువనే యా ధర్మశీలాః స్త్రియః
పాతివ్రత్యపరాయణాస్సురభయోమందారముఖ్య ద్రుమాః,
తే సర్వే యదునాయకస్య మహతస్సర్వాత్మకస్య ప్రభోః
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్వంతు తే మంగళమ్.
సులగ్నే సావధాన.

తా. సమస్తలోకములయందుంగల సత్యవాదులును ధర్మజ్ఞులును. మహాపతివ్రతన లగు స్త్రీరత్నములును, సురలోకవాసులగు కామధేనువు కల్పవృక్షాది దేవతరువులు అన్ని మహద్వస్తువు లెల్లను యదువంశోత్తముఁడవును సర్వాత్మకుడవును నగు ఓకృష్ణా! నీకును రుక్మిణీకిని జరిగెడు వివాహమందు సర్వమంగళముల నొసఁగుగాక.

శ్లో. గర్గాద్యైర్మునిభిస్సదామితమహాశీర్వాదవర్షాంచితో
దేవై ర్వ్యోమ్ని విమానమధ్యకలితై ర్దత్తప్రసూనాంజలిః,
సంతుష్టామరసమ్యగాచరితభేరీనాదసంతుష్టవాన్
రుక్మిణ్యాస్సతతం వివాహసమయే కుర్యాత్సదా మంగళమ్.
సులగ్నే సావధాన.

తా. ఇట్లు గర్గాది మునులెల్లరు నమితములగు ఆశీర్వాదము లొనర్చుచుండ దేవతు లెల్లరు విమానములతో నంతరిక్షమందుండి దోయిళ్లతో పుష్పవర్షమునుం గురిపించుచుండ నానావిధములగు దుందుభిధ్వనులు మ్రోయుచుండ నారుక్మిణీ శ్రీకృష్ణుల వివాహమగుచున్న సమయమున నాపరమాత్మయగు శ్రీకృష్ణుడు లోకములకు మంగళము లొసంగుగాక.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

రుక్మిణీకల్యాణము.

౧౧. శంకరాభరణరాగము—అటతాళము.

ప. శ్రీవాసుదేవప్రభో పాలయమాం

1. సకలహితకర సరసగుణగణ నిగమసరసిజనియుతరసఘన
విగతభవభయ వినుతసురవర గగనసువిమల గరుడవిహారణ

2. సరసిజోదరచరణవిలసిత సరసనూపుర సాధుహితకర
తరళకుండల తాండవానన మురరిపో ఖిలమోహనాభవ

3. నిరుపమధ్వనికరపావన మురళికారవమోహితాఖిల
సురవధూగణసుందరానన కరివరావన కాంచనాంబర

4. దివ్యమంగళగోపవేష దీనపాలనవీతదోష
నవ్యతరనవనీతరసిక నరసఖానఘ నిఖిలజనక

5. దేవకీవసుదేవతనయ దేవరాజవిరచితవినయ
దేవ నారాయణానంద తీర్థవిరచితదివ్యగీత

తా. ఓవాసుదేవుఁడను పేరుగల ప్రభో! నన్నురక్షింపుము. సమస్తలోకములకు హితుఁడైనవాఁడా! రసవంతమగు గుణములుంగలిగి వేదములనెడి కమలములకు మకరందమైనవాఁడా! (వేదసారమగువాఁడా! యను భావము) దేవతులచే నుతింపఁబడి జన్మాదిదుఃఖముల నివారించువాఁడా! ఆకాశమువలె నిర్మలమై యొందునం బొందక గరుడవాహనారూఢుఁడవై విహరించువాఁడా! పద్మమయ్యేవే నాభిగాఁగలవాఁడవై పాదములయందు ప్రకాశించుచున్న అందియలు సాధుజనులకు సంతోషము నిచ్చునాదము లీనునట్లు నృత్యమొనర్చుచు కర్ణకుండలములును ముఖపద్మమును చలింపఁజేయుచున్న మురాసురాంతకా! సాటిలేని చక్కనినాదము లీనెడు మురళీగానముచే సమస్త దేవతాస్త్రీలను మోహింపఁజేయుచున్న సౌందర్యమగు ముఖముతోఁగూడి గజరాజును రక్షించిన కనకాంబరధారీ! దివ్యమంగళరూపముం గలిగి యదువంశమునంబుట్టి అర్జునునకు మిత్రుఁడవై వెన్నయందలి ప్రియముగలిగి సమస్తదోషములం దెగటార్చుచు దీనులఁబాలించుచున్న జగజ్జనకా! దేవేంద్రాదులచే పూజింపఁబడుచున్న దేవకీవసుదేవనందనా! నారాయణతీర్థయతి నుతించునటుల విహరించెడి స్వప్రకాశుఁడవైనవాఁడా.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

౧౨. కలాగణీరాగము— అటతాళము.

ప. కల్యాణం భవతు సదా కనకాంబర కనకాభే భైష్మి
1. అవలోకయ భైష్మీవదనం కృష్ణ భువనసుందర భూశశినం
నవనీతప్రియవదనం భైష్మి భవభయతారకమతిసుభదం
2. సంకల్పం కురు కంసరిపో జయ సత్యం ప్రతిధర్మాచరణం
పంకేరుహనయ నామరనరపతి పరిషది భైష్మ్యాసహ శ్రీకృష్ణ
3. భ్రూమధ్యం పరిసమ్మృజ్యాచ్యుత భూషయ భైష్మీవదనమిహ
కామం యుగనిహితాంగుళిమేనాం స్నపయహారే భైష్మీమధు
4. నవ్యసుందరపరిధానే నానఘ దేవీ మధు నాచ్ఛాదయ
దివ్యకనమణిమంగళసూత్రం దేవీ కంఠే స్థాపయ భో
5. ద్వారవతీ నగరీ తవ సుఖదా ధీర హరే రమయా భవతు
కారణ నిర్భర జగతా మసురవి దారణ నారాయణతీర్థశరణ

తా. బంగారుకాంతిగల రుక్మిణికిని కనకాంబరధారియగు శ్రీకృష్ణునికిని కల్యాణమగుగాక. ఓకృష్ణా! భూమికిదిగివచ్చిన చంద్రబింబమోయనందగు నారుక్మిణీదేవియొక్క ముఖమును జూడుము. ఓరుక్మిణీ! వెన్నయందు ప్రీతిగలిగి సర్వసంసారభయములం దొలంగించెడు ఆకృష్ణునివదనారవిందము నవలోకింపుము. కంసునివధించిన ఓకృష్ణా, ఈరుక్మిణితో గలసి జయము సత్యము ధర్మము తప్పక దేవతలను మానవులను న్నగువారల పాలింతునని ప్రతిజ్ఞ నేయుము. ఓనాళమెఱుంగని కృష్ణా! ఆరుక్మిణిదేవిముఖమందు బొమలనడుమ తిలకమునుంచుము. ఆరుక్మిణిబండికాడియందు వ్రేలునిడియున్నది. ఆకాడి రంధ్రముగుండి వుదకమునామె శిరస్సునందు నట్లుంచుము. సుందరమగు నూతనవస్త్రమును నీభార్యకుగప్పుము. నవరత్నకీలితమగు సువర్ణమంగళసూత్రము నీదేవికంఠమునకు గట్టుము. ఓఅసురాంతకా! నారాయణ తీర్థులతరింపజేయు జగత్కారణా! లక్ష్మీయవతారమగు నీగృహలక్ష్మితోగూడ ఆనందకరమగు ధైర్యముతో నీద్వారకాపురమందు సుఖముగా విహరించుము.

శ్లో. భైష్మ్యాః పాణిసరోరుహాంజలిగతా రక్తాస్తు ముక్తాః స్థితాః
యాముక్తాగతాసురంగమణయః కృష్ణేత్తమాఙ్గ స్రయాః,

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యాతా స్తస్యయదూద్వహస్యపరమంసామ్యం విశుద్ధాత్మనః
తాః కుర్వంత్వభితశ్శుభాని సతతం శ్రీకృష్ణ వైవాహికాః.

తా. ఆవివాహదంపతులగు శ్రీకృష్ణ రుక్మిణులు తలబ్రాలుబోసికొనుటలో రుక్మిణియొక్క యెర్రని చిగుళ్ళవంటి హస్తములయందు నాతలబ్రాల ముత్యములున్నపుడాహస్తరక్తిమచే యెర్రనై గన్పడి శ్రీకృష్ణునితలపైబోసిన వెంటనే తమస్వతేజమగు తెలుపునుం జెందెను. అప్పుడు చూచువారలు యెర్రనగు ముత్యములు ఈకృష్ణస్పర్శచే తెల్లనగుటకు కారణము విశుద్ధాత్ముడు శ్రీకృష్ణుడని మనకందరికిం దెల్పుచున్నవని సంతసించుచుండిరి. అట్టిలోకోత్తముడగు శ్రీకృష్ణుని వివాహము జగత్తులకు శుభంబొసంగును గాత—

౧౩. పున్నాగవరాళీరాగము—రూపకతాళము.

ప. రుక్మిణీకల్యాణం సదా దృశ్యతాం

1. కల్యాణగోపాలం కరుణాలవాలం
మాల్యాలంకృత మీడే మదనగోపాలం

2. అమరనారీగీతం ఆగమవిదితం
అమితభాగ్యోపేత మాశ్రయేఽనంతం

3. సత్యకామాదిగుణం సకలజగత్కారణం
భృత్యసంరక్షణం భవబంధమోక్షణం

4. మురళీసరళగానం మునిబృందాధీనం
శరణాగతపాలనం శరదిందువదనం

5. భవతిమిరఘనభానుం భక్తకామధేనుం
శివనారాయణతీర్థ శ్రీఘ్రఫలదానం

తా. ఈరుక్మిణీవివాహమును పూర్ణముగా జూడుడు. కరుణచే సమృద్ధిడగు ఆకల్యాణచిహ్నములుగల మదనసుందరుడగు గోపాలునియందు నెట్లున్నవో జూడుడు. ఆయనకంఠమున పుష్పహారములును కర్పూరహారములు రత్నహారములు మున్నగు శుభ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

లక్షణములచే నొప్పియున్నవి. వేదవేద్యుఁడనియు నమితలనిభాగ్యశాలియనియు నట్టి శ్రీకృష్ణుని మేము శరణిజించుచున్నామని దేవతాస్త్రీలు గానముజేయుచున్నారని భావము. సత్యకామాది గుణములు గలవాఁడును సర్వజగత్తులకు మూలమగువాఁడును సేవకులరక్షించువాఁడును సంసారదుఃఖములం దెగటార్చువాఁడును చక్కని వేణునాదము సేయువాఁడును మునులకు స్వాధీనమైయున్నవాఁడును శరణను భక్తుల బాలించువాఁడును శరత్కాల చంద్రబింబమువంటి ముఖముగలవాఁడును పాపములనియెడి చీకట్లకు సూర్యుఁడైనవాఁడును భక్తులకోరికల నొసంగుటకు కామధేనువై నారాయణతీర్థుల గాపాడెను శ్రీకృష్ణునిం జూడుఁడు.

౧౮. ఆరభీ (శంకరాభరణ) రాగము ఆది (ధవళ)—తాళము.

ప. జయ జయ బాలగోపాల జయ జయ మదనగోపాల
జయ జయ విజయగోపాల జయ జయ కల్యాణగోపాల
1. నిరుపమగుణరత్నాకాశ నిర్మలకీర్తిపూరితాశ
శరనిధిమధ్యనివేశ సారసనేత్ర లక్ష్మీశ
2. బ్రహ్మాదిసురపూజ్యపాద పాతకజాలవిభేద
బ్రహ్మణ్యదేవ ధృతవేద బలభద్రావరజ భక్తవరద
3. పరిజనహృదయప్రభావ పరిచితమురళీరావ
చరితపుణ్యైకసేవ శివనారాయణతీర్థదేవ

తా. గోపాలబాలా! నీకుజయమగుగాక. ఓ మన్మథసౌందర్యముగల గోపాలమూర్తీ! నీకుజయమగుగాక. ఓ దిగ్విజయ మొనర్చిన గోపాలా! పెండ్లికొడుకువైనగోపాలా! నీకు జయమగుగాక. ఉపమరహితమైన గుణములచే రత్నమైనవాఁడా! నిర్మలమగు ఆకాశమువంటి కీర్తిచే బూరింపబడినవాఁడా! సముద్రమధ్యమున నివసించియున్న లక్ష్మీనాథుఁడవగు పద్మలోచనా! బ్రహ్మ మొదలగు దేవతలచే పూజింపబడుచుండెడి పాదయుగళముగలవాఁడా! సమస్తపాపములం దెగటార్చువాఁడా! వేదవేత్తలగు బ్రాహ్మణులచేతను వేదములచేతను ధరింపబడినవాఁడా! బలభద్రుని తమ్ముఁడవై భక్తులం బాలించుచు సేవకజనుల హృదయములయందు ప్రకాశించుచు మురళీగానమందు విస్తారమగు నేర్పుకలిగి పుణ్యాత్ములచే సేవింపబడెడువాఁడా! నారాయణతీర్థులకు ముఖ్యదైవమగు శ్రీకృష్ణా!

CC-0 Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్లో. బ్రహ్మగ్రంథిం విధాయాగ్నిం ప్రతిష్ఠాపయ కేశవ,
కృత్వా సప్తపదం కర్మప్రధానం హోమమాచర.

తా. శ్రీకృష్ణా! బ్రహ్మముడినివేసికొని వివాహోచితమగు అగ్నిని బ్రతిష్ఠించుము. తర్వాత సప్తమపాదములం ద్రొక్కించి ఆపైప్రధానహోమము నాచరింపుము.

శ్లో. లాజహోమం తతః కృత్వా ప్రవేశంహోమమాచర,
గంధర్వపూజాం కృత్వాథ స్థాలీపాకం సమాచర.

తా. అటుపిమ్మట లాజహోమమును బ్రవేశహోమమునుం గావించి గంధర్వపూజనొనరించి స్థాలీపాకము జేయుము.

శ్లో. భుక్త్వాద్య బంధుభిస్సార్థం భక్ష్యం పాయసముత్తమమ్,
శేషహోమం కురు స్వామిన్ తతో నాగ బలిం కురు.

తా. ఓస్వామీ! బంధువులతోగూడి పరమాన్నమును భుజించి అనంతరమందు శేషహోమమొనరించి నాగబలి మహోత్సవముగూడ సేయుము.

శ్లో పుష్పశయ్యాసమారూఢో రుక్మిణ్యా రమయా సహ,
భుంక్ష్వాఽఖండసుఖం స త్వం భూమాఖ్యం కృష్ణ కేవలమ్.

తా. ఓమాధవా! అటుపిమ్మట శ్రీమహాలక్ష్మి యవతారమైన రుక్మిణీదేవి సహితముగా పువులపాన్పునం బవళించి ప్రశాంతమగు సౌఖ్యానందములం బొందుము.

౧౫. కేదారగౌళరాగము—ఆదితాళము.

1. బ్రహ్మగ్రంథిం కురు కృష్ణ త్వం
పరిహార మాయాకృతబంధం
బ్రహ్మసభాయామిహవైవాహిక
పావక మిహ సంస్థాపయభో

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

2. గురుపద స్త్వంతవమాయాశ్రిత
సప్తపదాఖ్యం విహితం కర్మ
క్లుప్తం తత్ర ప్రధానహోమం
కృష్ణ కురు త్వం కృతకృత్యోఽసి
3. లాజహోమమథకురుకృష్ణత్వం
లక్షణలక్షిత మిహ లక్ష్మ్యా
శ్రీజానేఽథ ప్రవేశహోమం
శ్రేయస్కర మాచర కృష్ణ
4. గంధర్వం సంపూజ్య చ విధినా
గరుడధ్వజ కేశవకృష్ణ
కురు విధినా స్థాలీపాకాఖ్యం
కర్మ చ కరుణారసజలధే
5. ఇష్టతమంపాయసమతిమృష్టం
పిష్టకమతిసంతుష్టమనా
ఇష్టజనై స్సహభుంక్ష్వ యథేష్టం
తుష్టింపుష్టిం కురుజగతాంభో
6. శేషశయన లీలామయవిగ్రహ
శేషహావనమిహ కురుకృష్ణ
దోషరహితకురునాగబలింభువి
భూషయ భైష్మీ మిహాభూమన్
7. లక్షణశయ్యా మధిరూఢస్త్వం
లక్ష్మ్యాసహభవ ధనపాలిన్యా
అత్రయసుఖమనుభవనిగమాంత
ర్లక్షణసంబోధితమమలం భో
8. శ్రీకల్యాణగోపాలక
రుక్మిణ్యాః కల్యాణమిదం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

శ్రీకర మిహ నారాయణతీర్థ
ప్రకటితమితి యతివరసుఖదం

తా. ఓకృష్ణా! బ్రహ్మముడివేయుము. (అనగా మాయాబంధమును విడిచి బ్రహ్మబంధమునుం బొందుము అనుట) ఈబ్రాహ్మణసభతోగూడిన వివాహవేదికయందు వివాహహోమాగ్నిని నిలుపుము. నీమాయాప్రేరితమగు కర్మలలో నేడడుగులు నెదురే గుటయనునది సప్తపదమనుచుందురు. గాన నట్లొనర్పం జేయుము. (అనగా! నీవునడ చెడి గుప్తపదములగు ఆధారస్వాధిష్ఠాది సప్తస్థానములను సతీమణికిం జూపినడిపింపుము అనుట) అటుపైని ప్రధానహోమముం జేయుము. ఓకృష్ణ! శ్రేయోదాయకమగు లాజహోమమాచరించి లక్ష్మీస్వరూపమగు రుక్మిణీదేవినింగూడి ప్రవేశహోమముగూడ నాచరింపుము. విధ్యుక్తముగాగ గంధర్వపూజ నొనర్చి ఓగరుడగమనుఁడవగు కృష్ణా! స్థాలీపాకముకూడ నొనర్పుము. కరుణాసముద్రుడవై విధిని తప్పకుము. ఓజగదానంద కరా! ఇష్టాన్నములును పరమాన్నాదులు భక్ష్యాదులును నీయిష్టబంధువులతోగూడి సంతృప్తిగా భోజనముజేయుము. అనంతశాయివైన ఓలీలామానవరూపా! శేషహోమమునుం గూడ గావించిదోషనాశనార్థమై నాగబలినింగూడజేసి రుక్మిణీదేవికి నలంకారమయి ప్రకాశించుము. సర్వలక్షణములతోగూడియున్న పాన్పునందధిష్టించి ధనాధీశ్వరియగు లక్ష్మీయవతారమైన రుక్మిణీదేవితో సర్వసౌఖ్యముల ననుభవించుము. సమస్తలోక కల్యాణదాయకమగు కల్యాణగోపాల రుక్మిణీదేవుల కల్యాణమిట్లు శ్రీనారాయణ తీర్థులు ప్రచుర మొనర్చెను.

శ్లో. ఆచార్యవచనాత్సర్వ మకరోద్యదునందనః,
వాచామగోచరాత్మాఽపి వాసుదేవస్స్వమాయయా.

తా. ఇట్లా శ్రీకృష్ణుడు వాక్కులకు చూపులకు దొరకని పరమాత్మయైనను తనమాయచే మానవరూపము నొందియున్నవాడగుటచే నాగర్గాచార్యులు చెప్పినట్లెల్లనుం జేయుచుండెను.

శ్రీకృష్ణుడు జాంబవతి మున్నగువారల బెండ్లియాడుట.

శ్లో. భైష్మీజాంబవతీ భామా సత్యా భద్రా చ లక్షణా,
కాళిందీ మిత్రవిందా చ మహిష్యోఽష్టాభవన్ హరేః.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఈక్రమముగా శ్రీకృష్ణుడు రుక్మిణీ, జాంబవతీ, నగ్నజితి, సత్య, భద్రా లక్షణా, కాళింది, మిత్రవింద, అను అష్టభార్యలనుం బరిణయం బయ్యెను.

శ్లో. ద్వారకానగరీమధ్యే సహస్రస్తంభమంటపే,
రత్నసింహాసనారూఢం సకళత్రం జగుస్సురాః.

తా. ఈసౌనమందు భార్యలతోడంగూడి ద్వారకాపుర నడుమనున్న రత్నస్థగితమగు వేయుగాళ్ళమంటపమునంగల రత్నసింహాసనాసీనుఁడై యుండెడి శ్రీకృష్ణునిగూర్చి దేవతలిట్లు నుతియించిరి.

౧౬. కాంభోజిరాగము—ఆదితాళము.

ప. ఆలోకయే రుక్మిణీ
కల్యాణగోపాలం

అ. నీలమేఘనిభాకారం
బాలార్క సమానచేలం
నీలాంబరానుజం గో
పాలంనీలాలకాంతం

1. ద్వారకాపురమంటపే
ద్వాదశాదిత్యసన్నిభే
భూరిరత్న సింహాసనే
భూసురఘనే
వీరాసనే సమాసీనం
వికసితాంబుజాననం
ధీరయోగిసేవ్యమానం
దేవకీవసుదేవసూనుం

2. శంఖదుందుభినాదితే
శతశోగంధర్వాదిగీతే
పుంఖానుపుంఖ నిగమ
బుధజనావృతే
పంకజేక్షణరంభాది
పటునటనవినోదితే
కుంకుమ కేసరవర్షితే
కోమలాకారచరితే

3. దివ్యకిరీటకుండల
దీప్తపీతాంబరధరం
నవ్యముక్తామణిహారం
నానావిహారం
అవ్యయభూతివిస్తారం
అమరనారీసురాధారం
భవ్యకౌస్తుభకంధరం
భక్తమానససంచారం

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

4. అష్టమహిషీసమేతం అమరనారీసుసేవితం
తుష్టపుష్టజనావృతం తుంబురుగీతం
ఇష్టజనసమాశ్రితం ఈశ్వరమపరాజితం
దృష్టసర్వలోకజాతం దేవరాజాదివినుతం
5. హేమముక్తామణిఛత్రం హీరరత్నకటిసూత్రం
చామరవ్యంజనావృతం శరదిందువక్త్రం
కామకోటిసమగాత్రం కనకాంగదాదివిచిత్రం
శ్యామసుందరంపవిత్రం శరణాగతోద్ధారగోత్రం
6. చంద్రాననష్టమహిషీ భామా జాంబవతీసత్యామిత్రం
విందాభద్రాలక్షణా కా ళిందీనాయకం
నందనందనమాశ్రిత బృందబృందారకవంద్యం
నందితనారాయణతీర్థ నందద మానందకందం

తా. రుక్మిణీదేవిని పెండ్లాడిన కల్యాణగోపాలునిం జూచుచున్నాను. బాలసూర్య కాంతులచే విరాజిల్లెడు వస్త్రములుం గలిగి నీలమేఘమువంటి శరీరమును నల్లనితుమ్మెదలం బోలిన కురులుంగలిగినవాడై బలరామునికి తమ్ముడైనవానిని జూచుచున్నాను. ద్వారకాపురమధ్యమున బ్రకాశించెడు వేయుగాళ్ళమంటపమందు రత్నసింహాసనమున వీరాసనముతోగూడి పండ్రెండుసూర్యబింబములేకమైన కాంతిచే విరాజిల్లుచునామంటపమందు శంఖదుందుభి మున్నగు దివ్యనినదములు మ్రోగుచుండ గంధర్వాదులు పాడుచుండ వేదపారగులగు విద్వాంసులు నిండియుండ రంభాది అప్సరాంగనలు నృత్యము జేయుచుండ అంతరిక్షమునుండి కుంకుమపుష్పకింజల్కములు వర్షించుచుండ మహామనోహరాకారముగానున్న ఆమంటపమందు శ్రీకృష్ణుడుండుటంగాంచితిని. ఇంకా ఆ శ్రీకృష్ణుడెట్లుండెనన. దేదీప్యమానమగు రత్నకిరీటకుండలముల కాంతులవెదజల్లుచు పచ్చని బంగారువస్త్రములంధరియించి నూతన (కొత్త) ముత్యములహారములు యురమందు మెరయుచుండ సమస్తలోకములయందు అచ్చట (ఆమంటపమున) గనుబడుచుండియు నాత్మారాముడై విహరించుచు నాశనములేని సంపదలచే ప్రకాశించుచు అమరులకును (దేవతలకు) వారిస్త్రీలకును ఆధారుడై గొప్పదగుకౌస్తుభమాణిక్యమును కంఠమునంగలిగి తమభక్తుల మనఃపద్మములయందు విహరించువాడై అష్టభార్యలతోగూడి రంభాదిదేవాంగనలచే సేవింపబడుచు పరమసంతోషముతో దనవారందరునుం దనచు

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ట్టురం గూర్చొనియుండ తుంబురులుపాడుచుండ మితుర్లెల్లరును ఆశ్రయించియుండ సకలమునకు నీశ్వరుడై ప్రకాశించుచు సర్వలోకములనుం దన దృష్టియందునిడికొని దేవేంద్రునిచే నుతింపబడువాడై ముత్యపుకుచ్చులతో విరాజిల్లెడు బంగారుగొడుగు గలిగి వజ్రపు మొలత్రాడు ప్రకాశింపుచుండ దివ్యచామరములచే వీవబడుచు శరత్కాల చంద్రబింబమువంటి ముఖముగలిగి కోటిమన్మథరూపుండై బంగారు కిరీటకేయూరకంకణాదులచే విచిత్రతరమగు విలాసముగలిగి నీలమేఘకాంతులచే నొప్పినసౌందర్యముతో శరణాగతుల రక్షించుటకై మంధరాద్రినిం గోవర్ధనగిరినిం ధరించినవాడై చంద్రునివంటిముఖములతో నొప్పియున్న రుక్మిణీ, సత్యా, జాంబవతీ, మిత్రవిందా భద్ర, లక్షణ, కాళిందీ యను నెనమండ్రుసాధ్వీమణులకు నాయకుండై ఆశ్రితులచే తను దేవతలచేతను నుతింపబడుచు నారాయణ తీర్థుల ఆనందమునకు మూలకారణమగు ఆనందనందనునిం గాంచుచున్నాను.

శ్లో. శ్రీగోపాలఘనాదపారకరుణాపీయూషధారా సృతా
యా నారాయణతీర్థభూధరపరిక్షిప్తా సమస్తా తదా,
సంభూయాచ్యుతభక్తభూమిషువహంత్యానందయంతీజగత్,
పాతిత్యం విధునోతు కృష్ణవిలసల్లీలాతరంగిణ్యసౌ.

తా. గోపాలకృష్ణుడనియెడు నీలమేఘమునుండి కురియుచున్న అతనిదయయను యమృతవర్షము నారాయణ తీర్థులను పర్వతమునం బడ్డదై అచ్చటినుండి మహానదిగా భక్తులను క్షేత్రములయందు ప్రవహించుటచే నానదినిమహానందముతో మజ్జనమొనర్చిన (స్నానముజేసిన అనగా ఆనారాయణ తీర్థ శ్రీకృష్ణతరఙ్గముల నానందముతో గానమొనర్చిన యనుట) మహాభక్తుల పాపనాశనమై మోక్షాది సర్వసంపదలం బొందించు గాత.

శ్లో. కామదా కామినామేషా ముముక్షూణాం చ మోక్షదా,
శృణ్వతాం గాయతాం భక్త్యా కృష్ణలీలాతరంగిణీ.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

తా. ఈశ్రీకృష్ణలీలా తరఙ్గములను వినట్టియు పాడినట్టియు భక్తజనులకు సంప దాదులయందు గోరికయున్న సంపదలును మోక్షము నందిచ్చగల్గియున్న మోక్షము నుం గలుగ జేయును.

ఇతి శ్రీనారాయణతీర్థవిరచితాయాం శ్రీకృష్ణలీలాతరఙ్గిణ్యాం శ్రీకృష్ణరుక్మిణీకల్యాణమహోత్సవవర్ణనం నామం

ద్వాదశతరఙ్గః.

ఇది ద్వాదశతరఙ్గము.

— —

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

మంగళము

శ్లో. స్వామిన్ సర్వజగన్నివాస రచితాం డోలాంసురేంద్రాదిభిః
వజ్రస్తంభవిచిత్రరత్నఖచితస్వర్ణస్థలే మంటపే,
ఆరుహ్యామరవర్యగీతమునిభిర్ధ్యేయాత్మమూర్తే హరే
లావణ్యామృతవారిధే విహర సత్కీర్తిం సువిస్తారయ.

తా. ఓస్వామీ! జగములన్నిటను నిండియున్నవాడా! నీకొరకై దేవేంద్రాది వతలచేతను నవరత్నఖచితమగు బంగారు మంటపమందున వజ్రస్తంభములయందు నొక విచిత్రమగు నుయ్యాల నిర్మింపఁబడియున్నది. దాని నధిష్టించి దేవతలచేతను భక్తజనులచేతను నుతింపబడి వారియందు నీదయానుథల వెదజల్లి పూర్ణమగు కీర్తినిం బడయుము.

౧. గౌరీరాగము—ఆదితాళము.

ప. జయమంగళం నిత్యశుభమంగళం

1. మంగళం రుక్మిణీరమణాయ శ్రీమతే
మంగళం రమణీయమూర్తయే తే
మంగళం శ్రీవత్సభూషాయ శార్ఙ్గిణే
మంగళం నందగోపాత్మజాయ

2. పూతనాకంసాదిపుణ్యజనహారిణే
పురుహూతముఖదేవహితకరాయ
సూతాయవిజయస్య సుందరముఖాబ్జాయ
శీతకిరణాదికులభూషణాయ

3. కాళీయమౌళిమణిరంజితపదాబ్జాయ
కాలాంబుదాశ్యామ దివ్యతనవే

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

కారుణ్యరసవర్షినయనారవిందాయ
కల్యాణగుణరత్నవారినిధయే

4. నవనీతచోరాయ నందాదిగోపగో
రక్షిణేగోపికావల్లభాయ
నారదమునీంద్రనుతనామధేయాయ తే
నారాయణానందతీర్థగురవే

తా. రుక్మిణీదేవికి నాథుడైన వాడవును శ్రీవత్సమనియెడు చిహ్నముచే విరాజిల్లుచు శంఖచక్రగదాఖడ్గాది ఆయుధధారియగు నందకుమారా నీకొరకు మంగళమునొసంగుచున్నాను. పూతన కంసుడు మొదలగు రాక్షసుల సంహరించినవాడా! దేవేంద్రుడు మున్నగు దేవతులకు హితమైనవాడా! అర్జునునకు సారథియైన వాఁడవును చంద్రవంశము మొదలగు వంశములకు నలంకారమైనవాడా! నీకొరకు మంగళమొసంగుచున్నాడను. కాళీయుఁడను సర్పరాట్టుయొక్క శిరోమణులకు ప్రకాశమానమునొసంగెడు పాదపద్మములు గలవాఁడా! నీలమేఘమువంటి దివ్యశరీరముఁ గలవాడా! దయారసమునుం గురియుచున్న కనుఁదమ్ములుఁ గలవాఁడా! మంగళకరములగు గుణములనియెడు రత్నములకు సముద్రమైనవాడా! నీకొఱకు మంగళము నర్పించుచున్నాను. వెన్నను దొంగలించెడువాఁడా! నందుఁడు మున్నగుగోపాలురను గోవులను రక్షించుచు గోపస్త్రీలకు నాథుఁడవైనవాడా! నారదమునివర్యునిచే నుతింపబడుచున్న నామములు గలిగి నారాయణ తీర్థులకు నానందమొసఁగెడి సద్గురురూపుఁడా! నీకొరకు మంగళము లర్పించుచున్నాను.

శ్రీ మ న్నా రా య ణ తీ ర్థ వి ర చి తా
శ్రీకృష్ణలీలాతరఙ్గిణీ సమాప్తా.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

ప్రక్షిప్తతరఙ్గములు.

౧. కల్యాణీరాగము-ఆదితాళము.

ప. బ్రూహి ముకుం దేతి
హే రసనే పాహి ముకుం దేతి

1. అక్రూరప్రియ చక్రధ రేతి
హంసనిరంజన కంసహరేతి

2. రాధారమణ హరే రా మేతి
రాజీవాక్ష ఘనశ్యా మేతి

3. కేశవ మాధవ గోవిం దేతి
కృష్ణా నంద స దానం దేతి

4. అచ్యుత కృష్ణ హరే రామేతి
హరినారాయణతీర్థప రేతి

౨. ఆరభీరాగము— ధవళతాళము.

ప. జయ జయ వైష్ణవి దుర్గే జయ జయ కల్పితసర్గే
జయ జయ తోషితభర్గే జయ జయ కుచజితదుర్గే

1. శ్రీకరసద్గుణజాలే సిందూరరంజితఫాలే
పాకశాసనమణినీలే ప్రాలేయభూధరబాలే
పాలితకిసలయచాపే పార్వతిలోకైకదీపే
కాళికకోమలరూపే ఖండితత్రిభువనతాపే

3. భక్తజనామరభూజే భాసితలోకసమాజే
CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri
రక్తమృదులపాదాంభోజే రంగదుత్తుంగవక్షోజే

4. శంకరిసత్కృపాపూరే సంభృతసన్మణిహారే
సాంకవలిప్తశరీరే సంగతాంగ కేయూరే
5. వీణావినోదిని గిరిజే విద్రుమమణిసన్నిభగిరిజే
మానితలోకసమాజే మదనగోపాలకసహజే

3. మధ్యమావతిరాగము—ఆదితాళము.

ప. మదనగోపాల తే మంగళం మందరధర తే మంగళం
1. శ్రీరమణీకుచకుంకుమపంకవిలిప్తవి శాలభుజాంతర
వారిజలోచనవల్లవయువతీ జారసదా తేమంగళం
2. కుండలయుగళీమండితమృదుతర గండస్థలతేమంగళం
భండనసముదితచండపురాసుర ఖండనచరణతేమంగళం
3. రంగదభంగవరాశ్రిమ సంగత గంగాధరతేమంగళం
అంగజజనక భుజంగమతుంగతు రంగశయనతేమంగళం
4. దినకరమండలమధ్యగ సంతత వినతామరతేమంగళం
వనజభవార్చితపాదసరోరుహ మునిజనహితతేమంగళం
5. సామజపోషణ శత్రువిభీషణ సంభృతకౌస్తుభభూషణ
కామితదాయకకమలానాయక సోమాన్వయతేమంగళం

౪. సౌరాష్ట్రరాగము—ఆదితాళము.

ప. శివ శివ భవ భవ శరణం-మమ భవతు సదా తవ స్మరణం
1. గంగాధర చంద్రచూడ-జగ న్మంగళ సర్వలోకనీడ
2. కైలాసాచలవాస-శివ కర పురహర దరహాస
3. భస్మోద్ధూళితదేహ-శంభో పరమపురుష వృషవాహా
4. పంచానన ఫణిహేష-శివ పరమపురుష మునివేష
5. ఆనందనటనవినోద-సచ్చి దానంద విదళితఖేద
6. నవవ్యాకరణస్వభావ-శివ నారాయణతీర్థదేవ

SRI JAGADGURU VISHWARADHYA
JNANA SIMHASAN JNANAMANDIR
LIBRARY
Jangamawadi Math, Varanasi
Acc. No. 5590

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri

యవనజాతకము

(తాత్పర్యసహితము)

చదువరీ !

లోకము తెనుఁగు మీఱినది. విద్యలన్నియు వెల్లడి యైనవి. మనుష్యున కైహికాముష్మికసుఖంబు లొసంగునవి శాస్త్రపఠనములు. అట్టివానిలో జ్యోతిషశాస్త్ర మొక్కటి. దీనిని ప్రతివారును స్వయముగా తెలిసికొను టత్యావశ్యకమే. కాని ప్రతివారును తెలిసియు తెలియక ముందే ధనార్జనమునకై జ్యోతిషము చెప్ప మొదలిడుటచే నీనా డీశాస్త్రమునకు గౌరవము తగ్గుచున్నది. మఱియు నీశాస్త్రమునం దిష్టముకలవారు తమరహస్యములు బయలుపడునేమోయని యితరులకు జాతకములను జూపింపకపోవుటయు కద్దు. నీకు నీజీవితమునందలి కష్టనష్టములను, సుఖదుఃఖములను, మంచిచెడ్డలను, ఫలాఫలములను, నిజానిజములను తెలిసికొన నిచ్ఛయుండకపోదు. యవనజాతకము నొకమారు రామూలాగ్రముగఁ జదివిన నీవితరుల నాశ్రయింపనక్కరలేదు. నీయంతటనీవే నీజీవితరహస్యములను దెలిసికొనఁగలవు. ప్రతివారును సులభముగా దెలిసికొన తేటతెలుగున తాత్పర్యము వ్రాయబడినది నమూనాకొకయుదాహరణము.

ప్రభవసంవత్సరఫలము.

శ్లో॥ సంగ్రహీ సర్వవస్తూనాం పుత్రసంపత్తి రేవ చ ।
దీర్ఘాయు ర్భోగసంపన్నః ప్రభవే జాయతే నరః॥

తా॥ ప్రభవసంవత్సరమున బుట్టినవాడు సమస్తవస్తువులను సంపాదించువాడును పుత్రసంపదలు కలవాడును గొప్పయాయువు కలవాడును భోగసంపన్నుడును నై యుండును.

వెల 0—8—0.

కొండపల్లి వీరవెంకయ్య, శ్రీ సత్యనారాయణ బుక్ డిపో, రాజమండ్రి.

CC-0. Jangamwadi Math Collection. Digitized by eGangotri